సంపుటము–XXI
సమావేశము–XI - 14వ శాసన సభ
నంబరు. 6

వెల : రూ. 22–00
22 మార్చి, 2018
గురువారం (పన్నెండవ రోజు)
(శక సంవత్సరము–1940
చైత్రము – 5)

ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ సమావేశం (ఉ.గం. 9.00లకు)	....	01–01
2.	వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు	....	01–41
3.	స్వల్పవ్యవధి ప్రశ్నలు – సమాధానాలు	....	41–45
4.	నిబంధన 74 క్రింద ప్రకటన – చర్చ (అనంతపురం జిల్లాలో కౌలు రైతులకు పట్టాలు జారీ గురించి)	....	45–48
5.	నిబంధన 344 క్రింద ప్రకటన – చర్చ (రాష్ట్రంలో గ్రామీణ గృహ నిర్మాణం గురించి)	....	48–80
6.	సభ సమక్షంలో ఉంచబడిన పత్రములు	....	81–81
7.	ఆర్థిక పద్దులు సభకు సమర్పణ	....	81–82
8.	శూన్యగంట (జీరో అవర్)	....	82–91
9.	ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా గౌ. ముఖ్యమంత్రిగారిచే ప్రకటన	....	91–110
10.	స్వల్పవ్యవధి చర్చ (Integrated Irrigation Development in the State)	....	110–168
11.	ఆర్థిక పద్దులు సభచే ఆమోదం	....	168–169
11.	సభ వాయిదా (మ. గం. 3.59 ని.లకు)	....	169–169

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	ః	డా. కోడెల శివప్రసాదరావు
ఉప సభాపతి	ః	శ్రీ మండలి బుద్ధప్రసాద్
కార్యదర్శి(ఇంచార్జ్)	ః	శ్రీ ఎం. విజయరాజు
ఉప కార్యదర్శులు	ః	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
సహాయ కార్యదర్శులు	ః	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీ బి.ప్రభాకర్‌రావు
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీ శ్రీనివాస్ అల్లాడి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

గురువారం, తేది.22 మార్చి, 2018

* * *

(ఉ.9.00గంటలకు సభ ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

MR.SPEAKER: Question hour. Question No.3746, Minister for Finance.

ప్రశ్న నెం.3746(101)

సర్వశ్రీ బుగ్గన రాజేంద్రనాథ్,
రాజన్న దొర పీడిక,
ఆదిమూలపు సురేష్, ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) జిల్లాల వారీ అభివృద్ధి కార్యక్రమాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు ప్రకటించిన విషయం వాస్తవమేనా; అయితే జిల్లాల వారీ ఆ వివరాలేమిటి;

ఆ) జిల్లా వారీగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసేందుకు ఇప్పటివరకు ప్రభుత్వం కేటాయించిన నిధుల మొత్తం ; ఖర్చు చేసిన నిధుల మొత్తం ఎంత?

ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నుల మరియు శాసన వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు)

అ) లేదండీ. అయితే, శాఖలకు నిధులను కేటాయించడం, ఆ తర్వాత శాఖలు జిల్లాల అవసరాలు మరియు సమతుల్య ప్రాంతాభివృద్ధిని ఆధారంగా చేసుకుని జిల్లాలకు నిధులను కేటాయించే పద్ధతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్నది.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

MR.SPEAKER: Question No.3769, Minsiter for Women Development and Child Welfare.

రాష్ట్రంలో కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు

ప్రశ్న నెం.3769(102)

శ్రీ రామకృష్ణ బాబు వెలగపూడి, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన మహిళాభ్యుదయం మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో కొత్త అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా;

ఆ) ఏ ప్రమాణాలపై అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయడమవుతున్నది;

ఇ) విశాఖ నగరంలో ఇంకా మరిన్ని అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయడం ఆవశ్యకమని ప్రభుత్వం గుర్తించిందా; అయితే, ఆ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

మహిళాభ్యుదయం మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి పరిటాల సునీత)

అ) లేదండీ.

ఆ) కొత్త అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి సంబంధించిన నిర్ణయ ప్రమాణాలను అనుబంధంలో చూపడమయింది.

ఇ) విశాఖపట్నం నగరంలో అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయడం కోసం ఎటువంటి ప్రతిపాదనలు అందలేదు. ప్రతిపాదనలు అందినట్లయితే, ఆవశ్యకత ఉన్న ప్రాంతాలలో ఏర్పాటు చేయడం కోసం కొత్త అంగన్‌వాడీ కేంద్రాలను మంజూరు చేయడానికి వాటిని కేంద్ర ప్రభుత్వానికి పంపడమవుతుంది.

మహిళాభ్యుదయం, శిశు సంక్షేమం, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల శాఖ

అనుబంధం

వరుస సంఖ్య	ప్రజెక్టు విస్తీర్ణ వివరణ	జనాభా ప్రమాణాలు	
1	గ్రామీణ/ పట్టణ ప్రాజెక్టుల కోసం ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలు	400–800	1 అంగన్ వాడీ కేంద్రం
		800–1600	2 అంగన్ వాడీ కేంద్రాలు
		1600–2400	3 అంగన్ వాడీ కేంద్రాలు
		ఆ తరువాత ప్రతి 800 గుణిజానికి అంగన్‌వాడీ కేంద్రం	
2	గ్రామీణ/ పట్టణ ప్రాజెక్టుల కోసం చిన్న తరహా అంగన్‌వాడీ కేంద్రాలు	150–400	1 చిన్న తరహా అంగన్‌వాడీ కేంద్రం
3	గిరిజన ప్రాజెక్టుల కోసం గిరిజన / నదీతీర/ డిసర్ట్ కొండప్రాంత మరియు ఇతర కష్టతరమైన ప్రాంతాల కోసం / ప్రాజెక్టులు	300–800	1 అంగన్‌వాడీ కేంద్రం
		150–300	1 చిన్న తరహా అంగన్‌వాడీ కేంద్రం

శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు (విశాఖపట్నం తూర్పు)ః ధన్యవాదాలు అధ్యక్ష. మా విశాఖ నగరంలో మూడు సర్కిళ్ల క్రింద అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. విశాఖ–1, విశాఖ–2 మరియు పెందుర్తిగంగ. ఇక్కడ సమస్య ఏమిటంటే ఒకే వార్డులో మూడు సర్కిళ్లకు సంబంధించిన అంగన్‌వాడీలు ఉండటం వలన పరిపాలన చాలా ఇబ్బందిగా ఉంది. ముఖ్యంగా ఈ అంగన్‌వాడీ సెంటర్లలో కేంద్రం నిధులు ఆపినప్పటికీ కూడా రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ కూడా సుమారు రూ.350 కోట్లు వెచ్చించి అంగన్‌వాడీ టీచర్లకు గానీ, ఆయాలకు గానీ రాష్ట్ర ప్రభుత్వం భరించడం అభినందనీయం. ఈ అంగన్‌వాడీ సెంటర్లు బాగా పనిచేస్తున్నాయా, లేదా చూసేందుకు మన ప్రభుత్వం వచ్చిన తరువాత స్మార్ట్ ఫోన్లు ఇచ్చి దాని ద్వారా సమాచారం తీసుకోవడం జరుగుతోంది. అన్న అమృతహస్తం అని గత జులైలో ప్రారంభించి గర్భిణీ స్త్రీలకు ఒక పూట భోజనం కూడా మూడవ నెల నుంచి పెట్టడం జరుగుతోంది. డెలివరీ అయిన తరువాత కూడా ఆరు నెలలపాటు ఒకపూట భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఏడు నెలల పిల్లలకు, మూడు నెలల పిల్లలకు బాలామృతం అనే పథకం కూడా

పెట్టడం జరిగింది. ఆ పిల్లలకు రోజుకి వంద గ్రాముల పోషకాహార విలువలు గల ప్యాకెట్ కూడా ఇవ్వడం జరుగుతుంది. పేద ప్రజలు నివసించే ప్రాంతాల్లో ఇన్ని సేవా కార్యక్రమాలు జరిగేటప్పుడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరిగ్గా లేదు.

అధ్యక్షా, నా నియోజక వర్గంలో సుమారు 78 అంగన్‌వాడీ సెంటర్లున్నాయి. ఈ 78 అంగన్‌వాడీ సెంటర్లలో రోజుకి సుమారుగా నమోదైన వారు 1012 మంది భోజనానికి వస్తారు. డెలివరీ అయిన మహిళలు 1453 మంది వస్తారు. ఏడు నెలల నుంచి మూడు నెలలలోపు పిల్లలు 5224 మంది వస్తారు. 3 నుంచి 6 సంవత్సరాలలోపు చదువుకునే పిల్లలు 3723 మంది వస్తారు. 3 అంగన్‌వాడీ సెంటర్లు మిక్స్ చేసి ఒక ప్రీ-స్కూలు పెట్టడం జరిగింది. అక్కడకి 2726 మంది వస్తారు. లెక్కేస్తే దాదాపుగా రోజుకి 10,000 నుంచి 12,000 మంది ఈ 78 అంగన్‌వాడీ సెంటర్లకు రావడం జరుగుతోంది. మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో 400 నుంచి 800 పాపులేషన్ ఉన్న ప్రాంతంలో ఒక అంగన్‌వాడీ కేంద్రం, 800 నుంచి 1600 పాపులేషన్ ఉన్న ప్రాంతంలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలు 1600 నుంచి 2400 మంది పాపులేషన్ ఉన్న ప్రాంతంలో 3 అంగన్‌వాడీ కేంద్రాలని ప్రకటించారు. నా నియోజక వర్గంలో సుమారుగా మూడున్నర లక్షల మంది జనాభా ఉంటారు. కానీ అంగన్‌వాడీ సెంటర్లు 78 ఉన్నాయి. మొన్న జన్మభూమిలో వచ్చిన ప్రతిపాదనల ప్రకారం మా కలెక్టర్ గారికి కొత్తగా 35 అంగన్‌వాడీ కేంద్రాలు కావాలని మా జిల్లా కలెక్టర్ గారికి లెటర్ కూడా ఇవ్వడం జరిగింది. మంత్రి గారు వారికి అందలేదని చెబుతున్నారు. దయచేసి నగర ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సరిగ్గా లేదు, చాలా వరకు అద్దె ఇళ్లల్లో ఉన్నాయి. 78 అంగన్‌వాడీ కేంద్రాల్లో సొంత భవనాలు కనీసం 10 కూడా లేవు. దయచేసి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మీద దృష్టి పెట్టాలి. కొత్త అంగన్‌వాడీ కేంద్రాలకు GVMC limits లో నిధులు కేటాయించాలి. నా నియోజక వర్గానికే కాకుండా విశాఖ నగరానికి కూడా కొత్త అంగన్‌వాడీ కేంద్రాల కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వేగుళ్ల జోగేశ్వరరావు (మండపేట)ః ధన్యవాదాలు అధ్యక్ష. అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేసే ఆయాలు గానీ, వర్కర్లు గానీ వితంతు పింఛన్లు తీసుకుంటూ ఉంటే అవి రద్దు చేయాలి, వాళ్లు ప్రభుత్వ ఉద్యోగులు అని అంటున్నారు. రేషన్ కూడా రద్దు చేయాలి, వాళ్లు తీసుకోకూడదు అని అంటున్నారు. కానీ వాళ్లకిచ్చే జీతం తక్కువ కాబట్టి వాళ్లకు ఆ అవకాశం కంటిన్యూ చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను నిర్మించడానికి రూ.7 లక్షలు మాత్రమే ఇస్తున్నారు. కానీ దాని వలన నిర్మాణం పూర్తి కాక సగంలో ఆగిపోతున్నాయి. దానిని కూడా పెంచాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు) ః నమస్కారం అధ్యక్ష. గతంలో పిల్లలకు, స్కూలుకు వెళ్లే వయస్సు వచ్చిన తరువాత ఎలిమెంటరీ స్కూలులో ఒకటవ తరగతిలో జాయిన్ చేసేవాళ్లం. ఇప్పుడున్న

ప్రస్తుత పరిస్థితిని బట్టి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న గొప్ప ఆలోచనతో మూడవ సంవత్సరం వచ్చేసరికే విద్యార్థులను అంగన్‌వాడీల్లో చేర్పిస్తున్నాం. అంటే చిన్న వయస్సు నుంచే తల్లిదండ్రుల పెంపకంలో కాకుండా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల పర్యవేక్షణలో ఆ బిడ్డలు పెరుగుతున్నారు. అందుచేత అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రజల్లో ఒక ప్రత్యేకమైన శ్రద్ధ కనబడుతోంది. ఈ అంగన్‌వాడీ కేంద్రంలో తమ పిల్లలను చేర్పించాలి, తద్వారా పిల్లలను ప్రయోజకులుగా చేసే ఒక మంచి ఇన్‌స్టిట్యూషన్ అంగన్‌వాడీ కేంద్రం అనే ఆలోచన ఇప్పుడు వచ్చింది. ముఖ్యంగా వీటికి కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా మనం క్రియేట్ చేస్తున్నాం. చక్కటి నీరిస్తున్నాం.

MR.SPEAKER: What is your question?

శ్రీ గొల్లపల్లి సూర్యారావుః అధ్యక్షా, నేను ఏమంటున్నానంటే చిన్న వయస్సులో చేర్పించే పసిబిడ్డల ఎదుగుదలకు గానీ, ఆరోగ్య విషయంలో గానీ, మానసిక స్థితిగతులను నిర్ధారించే ఈ చిన్న కేంద్రంలోనే ఈ దేశానికి అవసరమైన ఒక మంచి జ్ఞానవంతుడిని, మంచి ఆలోచనాపరుణ్ణి అందించే చిన్న కేంద్రం ఈ అంగన్‌వాడీ కేంద్రం. ఈ అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించే ఈ బిడ్డలకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలి. ఇంకా కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని ఇవ్వాలి. ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాల చుట్టూ ప్రహరీగోడ కూడా నిర్మించాలి. ప్రత్యేకమైన రక్షణ కావాలి. వీటన్నింటి మీద ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి పెట్టాలి. ముఖ్యంగా అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు చాలీ చాలని డబ్బులిస్తున్నారు. దీనిని కూడా సుమారుగా రూ.10 లక్షలు చేసి అధునాతనంగా నిర్మించాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీమతి పరిటాల సునీత (రాప్తాడు)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు రామకృష్ణబాబు గారు, జోగేశ్వరరావు గారు, సూర్యారావు గారు చాలా విషయాలు అడిగారు. ముఖ్యంగా రామకృష్ణబాబు గారు అంగన్‌వాడీ కేంద్రాలు కావాలని అడిగారు. దీనికి జిల్లా కలెక్టర్ గారి ద్వారా మాకు ప్రతిపాదనలు పంపిస్తే తప్పకుండా చేస్తామని తెలియచేస్తున్నాను. 35 అంగన్‌వాడీ కేంద్రాలు కావాలని కలెక్టర్ గారికి తెలియచేసామని చెప్పారు. ఇంకా మా దృష్టికి రాలేదు. మేము కూడా ఆ సమాచారాన్ని తెప్పించుకుని తప్పకుండా దీనిమీద యాక్షన్ తీసుకుంటాము. ఈ బడ్జెట్‌లో కూడా మేము దాదాపుగా 600 పైన కేంద్రాలు కావాలని మేము ప్రతిపాదన చేశాం. 6719 అంగన్‌వాడీ బిల్డింగులకు మేము కొత్తగా ప్రతిపాదన చేశాం. దీంట్లో భాగంగా సభ్యులకు మంజూరు చేస్తామని నేను తెలియచేస్తున్నాను. జోగేశ్వరరావు గారు, సూర్యారావు గారు అడిగారు. అంగన్‌వాడీ సిబ్బందికి పింఛన్లు ఆపేయాలని ఎలాంటి ఆదేశాలు ఇంకా ఇవ్వలేదు. గౌరవ సభ్యులు సూర్యారావు గారు అడిగిన దానికి చాలా వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో మంచి భోజనం పిల్లలకు పెట్టి, ప్రీ స్కూల్స్ కూడా ఏర్పాటు చేసి విద్య పరంగా ఇంగ్లీషు, తెలుగు రెండూ పిల్లలకు నేర్పిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు మంచి విద్యనందిస్తున్నాం.

పిల్లలకు పెట్టే ఆహారంలో ఎక్కడా ఇబ్బంది లేకుండా గుడ్డు గానీ, పాలు గానీ ఇవన్నీ సక్రమంగా అందేలా చేస్తున్నాం. ఇంకా కొంత మంది ఎన్‌జిఓలు ముందుకు వచ్చి, ఇక్కడ గౌరవ సభ్యులందరూ ఉన్నారు కాబట్టి వాళ్లు కూడా ముందుకు వచ్చి అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆహారం గానీ, అన్న అమృత హస్తంలో పెట్టినప్పుడు పిల్లలకు ఒక ఐటమ్ అదనంగా ఇవ్వాలని గౌరవ సభ్యులందర్నీ మీద్వారా నేను కోరుతున్నాను.

9.10 AM

శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు (విశాఖపట్నం పశ్చిమం) : చాలా ఇంపార్టెంట్ అధ్యక్షా. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న అంగన్‌వాడీల ద్వారా మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా మంది సేవలను అందిస్తున్న విషయం అందరికీ తెలుసు. అయితే అర్బన్ ప్రాంతంలో ముఖ్యంగా విశాఖపట్నానికి సంబంధించి ఎక్కువ మైగ్రేషన్ ఉండటం వలన ఈ లబ్ధిని అందరూ పొందాలనే ఆకాంక్షతో ఎక్కువ మంది అక్కడ ఉన్నారు. ఏదైతే విధివిధానాలకు సంబంధించి ఒక సర్వేని నిర్వహించి మాత్రమే మనం మంజూరు చేసే అవకాశం ఉంది. కాబట్టి విశాఖ నగరమంతా సర్వే నిర్వహించి అక్కడ ఎన్ని కొత్త సెంటర్లు అవసరమవుతాయో చూసి మంజూరు చేసేందుకు ప్రయత్నం చేయాల్సిందిగా కోరుతున్నాము. రెండోది మనం గర్భిణీలకు బాలింతలకు కూడా పౌష్టికాహారాన్ని అందిస్తున్నాము. దానిలో ముఖ్యంగా మా నగరంలో కొండవాలు ప్రాంతం ఉంది. కొండలెక్కి క్రిందకు వచ్చి ఆ సెంటర్ దగ్గరకొచ్చి ఆ పౌష్టికాహారాన్ని తీసుకోవాలంటే ఇబ్బందిపడుతున్నారు. గతంలో ఏ రకంగానైతే ఆహారాన్ని సరఫరా చేసేవాళ్లమో ఆ రకంగా వాళ్లకు సరఫరా చేస్తే బాగుంటుంది. ఆ విషయాన్ని ఆలోచన చేయాల్సిందిగా కోరుతున్నాను. అదే విధంగా కరెంటు విషయంలో కేటగిరీ–2లో కొన్ని సెంటర్లు ఉన్నారు. అది కేటగిరీ–7 కి మార్చినట్లయితే వాళ్లకు విద్యుత్ ఆదా అవుతుంది. అదేవిధంగా మరొక అంశం వాటర్ ప్యూరిఫైయర్స్, జివిఎంసి పరిధిలోని స్కూళ్లకు కూడా ప్యూరిఫైడ్ వాటర్ ఇస్తున్నాం. అదే విధంగా చిన్న పిల్లలు ఉండే సెంటర్లు కాబట్టి అంగన్‌వాడి సెంటర్లకు కూడా ప్యూరిఫైడ్ వాటర్ ఇచ్చే ఆలోచన ఉందా అని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ అరిమెల్లి రాధాకృష్ణ (తణుకు): అధ్యక్షా ధన్యవాదాలు. ఏపీఐపి స్కీమ్ క్రింద గత ప్రభుత్వంలో శాంక్షన్ చేసిన అంగన్‌వాడీ కేంద్రాలు వివిధ గ్రామాల్లో ఇంకా పూర్తి కాకుండా అసంపూర్తిగా ఉన్నాయి. ఆయా సెంటర్లకు గతంలో మూడున్నర లక్షల చొప్పున ఇవ్వడం జరిగింది. ఈరోజు మరొక మూడున్నర లక్షలు ఇస్తే గానీ ఆ బిల్డింగులు పూర్తికాని పరిస్థితి ఉంది. ప్రతి నియోజకవర్గంలో కూడా 20 నుంచి 25 అంగన్‌వాడీ బిల్డింగులు ఆ విధంగా ఉన్నాయి. అదేవిధంగా అర్బన్ ప్రాంతంలో ఈ మధ్య ప్రీ–ప్రైమరీ స్కూల్స్ క్రింద అప్‌గ్రేడ్ చేశారు. దాంట్లో పూర్తిగా అన్ని ఫెసిలిటీస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇంక్లూడింగ్ చెయిర్స్

టేబుల్స్‌ని కూడా గవర్నమెంటు ప్రొవైడ్ చేసింది. కానీ గ్రామాలలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు కొత్త స్కీములో రూ.7 లక్షల చొప్పున ఇచ్చినప్పటికీ ఇటువంటి అదనపు ఎమెనిటీస్ ఏమి అక్కడ ఉండటం లేదు. దానికి రీసెంట్‌గా మేము మోడల్ అంగన్‌వాడీగా చేస్తే దాదాపు రూ.10 లక్షలు ఖర్చయ్యింది. ఆ విధంగా ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌కి ఒక రూ.10 లక్షలు ఇస్తే ఇంక్లూడింగ్ చెయిర్స్ ప్లే-కిట్స్ అన్నీ కూడా ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంటుంది. గనుక ఆ దిశగా ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆలోచన చేయాలి. ఎందుకంటే చైల్డ్‌కి అయిదు సంవత్సరాల లోపు బాగా అన్ని ఫెసిలిటీస్‌ని మనం ప్రొవైడ్ చేసే వాళ్ల బ్రెయిన్ ఇంప్రూవ్‌మెంటు ఉంటుంది. ఆ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పెందుర్తి వెంకటేశ్ (రాజానగరం): సభకు నమస్కారం అధ్యక్షా. ప్రత్యేకంగా తక్కువ మంది పిల్లలు ఉన్న అంగన్‌వాడీలను మూసివేస్తారనే ప్రచారం ఈ మధ్య కాలంలో ఎక్కువగా జరుగుతోంది. గతంలో పిల్లలు ఉన్నా లేకపోయినా ఇరవై మంది ముప్పైమంది పిల్లలు ఉన్నారని చూపించేవారు. బయోమెట్రిక్ విధానం అందుబాటులోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీ సెంటర్లలలో ఎంత మంది పిల్లలు ఉన్నారనేది ఖచ్చితంగా తెలుస్తున్న నేపథ్యంలో, తక్కువ మంది పిల్లలున్న సెంటర్లను మూసివేయడం వలన చదువుకునే పిల్లలు ఇబ్బంది పడే పరిస్థితి ఉంటుంది. దానికి ప్రభుత్వం కఠినమైన నిబంధనలను ఏవైనా పెట్టి వైట్ రేషన్ కార్డు ఉన్న వారి పిల్లలు కచ్చితంగా అంగన్‌వాడీల్లో చదివించాలనే నిబంధనను పెట్టైనా సరే సెంటర్లను మూసివేయకుండా ఇంకా ఎక్కువ సెంటర్లను తెరిచే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

అదే విధంగా స్టాఫ్ ప్రాబ్లం కూడా ఉంది. పర్యవేక్షించే అధికారులు లేకపోవడం, అధికారులు ఉన్నప్పటికీ ఏదో ఒక కారణాలతో లీవ్‌లో ఉండటం వలన, అంగన్‌వాడీలను పర్యవేక్షించడం కొంత ఇబ్బందికరంగా ఉంది. ఒక వేళ ఎంపిటిసిలు/ జెడ్‌పిటిసిలు /ఎమ్మెల్యేలు/ జన్మ భూమి కమిటీ సభ్యులు వెళ్లి పర్యవేక్షిస్తే యూనియన్ తరపున వార్నింగ్‌లు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. మీరు ఎక్కువ సార్లు వచ్చి పర్యవేక్షిస్తే మేము స్ట్రైక్ చేస్తాం, మూసివేస్తామని బెదిరించిన సందర్భాలు కూడా ఉన్నాయి. వీటిమీద దృష్టి పెట్టాల్సిందిగా మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాము.

శ్రీ కిడారి సర్వేశ్వరరావు (అరకు వ్యాలీ) : ధన్యవాదాలు అధ్యక్షా. ఐసిడిఎస్ ద్వారా ఎవరైతే రక్తహీనతతో బాధపడుతున్న పేద ప్రజలందరికీ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రభుత్వం గౌరవ

ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో గౌరవ మంత్రి గారి ఆధ్వర్యంలో అందిస్తున్నారు, అందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

మా ప్రాంతంలో పంచాయిలో పదిహేను ఇరవై గ్రామాలు ఉంటాయి. ఒక పంచాయితీకి ఒకటి రెండు అంగన్‌వాడీ సెంటర్లు మాత్రమే ఉన్నాయి. ఒక గ్రామానికి మరో గ్రామానికి మధ్య మూడు కిలోమీటర్లు అయిదు కిలోమీటర్ల దూరం ఉన్న పరిస్థితి ఉంది. కాబట్టి ప్రతి గ్రామానికి కూడా ఈ కార్యక్రమాన్ని పెడితే మా ప్రాంతంలో ఇంకా ఎక్కువ మందికి ఉపయోగపడే అవకాశం ఉంటుంది. అలాగే రెండు సంవత్సరాల క్రితం విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, తూర్పు గోదావరి ప్రాంతాల్లో లింక్ వర్కర్స్‌ని కొంత మందిని డిపార్ట్‌మెంటు ద్వారా అపాయింట్ చేయడం జరిగింది. వాళ్లందర్నీ ఇప్పుడు తొలగించామని చెబుతున్నారు. వాళ్లను ఉపయోగించుకొని అయిదు నెలలు మాత్రమే జీతాలిచ్చి, మిగతా అయిదారు నెలల జీతాలను కూడా వారికి ఇవ్వడం లేదు. వాళ్లను ఎప్పటి వరకు మళ్లా పునరుద్ధరిస్తారు? వాళ్లకు ఎప్పటిలోగా అవకాశం కల్పిస్తారని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. అలాగే మా ప్రాంతంలో చాలా గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ సెంటర్లకు బిల్డింగులు లేవు. అలాగే ప్రతి గ్రామానికి అంగన్‌వాడీ సెంటర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా గౌరవ మంత్రి గారిని అదేవిధంగా ముఖ్యమంత్రి గారిని కూడా తమరి ద్వారా అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ.. Before your answer, సమాజంలో ఉన్న చిన్నారులకు సంబంధించి, ప్రీ-స్కూల్ చిల్డ్రన్స్‌కి సంబంధించి, గర్భిణీ స్త్రీలకు సంబంధించి, అంగన్‌వాడీ కేంద్రాల ప్రాధాన్యత చాలా చాలా ఎక్కువ. కానీ ఈ రోజు పరిస్థితి అంత సంతృప్తికరంగా పని చేయడం లేదనేది అందరి అభిప్రాయం. దీంట్లో కొత్తగా ప్రభుత్వం, ఇంతవరకు 90 శాతం అంగన్‌వాడి కేంద్రాలు అద్దె ఇళ్లలోనో కొట్టాల్లోనో ఉండేవి. ఇప్పుడు బిల్డింగులకు నిధులు బాగా ఇస్తున్నారు. అంత వరకు సంతోషమే. కానీ ఇచ్చే నిధులు ఏడు లక్షలు లేక ఏడున్నర లక్షలు ఇస్తున్నారు. ఆ డబ్బుతో బిల్డింగులు సరిగ్గా రావడం లేదు. అన్న అమృత హస్తం ద్వారా గర్భిణులకు భోజనాలను కూడా అక్కడే పెడుతున్నారు. వాళ్లక్కడ భోజనం చేయాలన్నా పిల్లలు కాస్త విశ్రాంతిగా కూర్చొని ఆడుకొని ఉండాలన్నా సరిపోదు. మినిమమ్ ఎనిమిది లక్షలు లేకపోతే ఆ బిల్డింగులు సరిగ్గా రావనేది ఒక సూచన. అదే విధంగా మీకు ఇందాక ఎన్‌జిఓలను ఇన్వాల్వ్ చేస్తున్నారని చెప్పారు. ఎన్‌జిఓస్, ఎన్‌ఆర్ఐస్, సిఎస్ఆర్ గ్రూప్స్, విలేజ్ ఎల్డర్స్, మదర్స్ వీళ్లందర్నీ కూడా ఇన్వాల్వ్ చేస్తే నిధులు దుర్వినియోగం కాకుండా ఇంకా బెటర్‌గా

చేయడానికి అవకాశం ఉంటుంది. గమనించాల్సిందిగా కోరుతున్నాను. Now, I will ask the Minister to reply.

శ్రీమతి పరిటాల సునీతమ్మ : అధ్యక్షా గౌరవ సభ్యులు చాలా సలహాలనిచ్చారు. అవన్నీ నేను నోట్ చేసుకోవడం కూడా జరిగింది. అంగన్‌వాడీ కేంద్రాలకు వెలుగు కార్యక్రమం ద్వారా చాలా వరకు, దాదాపు 70 పర్సెంట్ వరకు ఇప్పటికే బాత్ రూములు గానీ, ఫ్యాన్స్ గానీ, నీటి సమస్యలు కూడా లేకుండా చేశాము. ఇంకా చేయాల్సినవి చాలా వరకు ఉన్నాయి. అవి కూడా కలెక్టర్లతో మాట్లాడి తప్పకుండా పూర్తి స్థాయిలో చేయడానికి మేము ముందున్నాము. గౌరవ సభ్యులందరూ దీనికి సహకరించాల్సిందిగా ప్రత్యేకంగా కోరుతున్నాను. దీంట్లో భాగంగా చాలా వరకు అంగన్‌వాడీ బిల్డింగులు కావాలని అడిగారు. ఏడు లక్షలు కేటాయిస్తే సరిపోవడం లేదు మాకు ఎనిమిది లక్షలు కావాలని మా దృష్టికి తెచ్చారు. తప్పకుండా దీని మీద చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

అల్పాదాయ వర్గాలకు గృహ నిర్మాణం

ప్రశ్న నెం.3732(103)

సర్వశ్రీ రాజన్న దొర పీడిక,
డా. పెద్దిరెడ్డిగారి రామచంద్రారెడ్డి,
కాకాని గోవర్ధన రెడ్డి, ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన గ్రామీణ గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక నిబంధనలను విధించడం వల్ల అల్పాదాయ వర్గాలకు గృహాలను నిర్మించడంలో అపరిమిత జాప్యం జరుగుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందా?

ఆ) అల్పాదాయ వర్గాల కోసం చేపట్టిన వాటిని పూర్తి చేయడంతోపాటు గతంలో ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకం క్రింద పూర్తి చేయకుండా మిగిలిపోయిన గృహాల నిర్మాణాలను పూర్తి చేయడానికి ప్రభుత్వం ఏవేని చర్యలను చేపట్టిందా?

ఇ) అయితే, రాష్ట్రంలో గుర్తించిన అట్టి గృహాల జిల్లా వారీ గణాంకాల వివరాలేమిటి మరియు ఆ గృహాలను పూర్తి చేయడానికి విడుదల చేసే నిధుల పరిమాణమెంత?

గ్రామీణ గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి (శ్రీ కాలవ శ్రీనివాసులు)

అ) లేదండీ.

ఆ) అవునండీ, ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం క్రింద పూర్తి కాకుండా మిగిలిపోయిన గృహ నిర్మాణాలను పూర్తి చేయడానికి ప్రభుత్వం చర్యలను చేపట్టింది. పూర్తికాని గృహాలను పూర్తి చేయడానికి రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయింపుతో ప్రతి గృహానికి రూ.25,000/-ల అదనపు మొత్తాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది.

ఇ) రాష్ట్రంలోని గృహాల జిల్లా వారీ గణాంకాలు మరియు ఆ గృహాలను పూర్తి చేయడానికి విడుదల చేసే నిధుల పరిమాణం వివరాలను అనుబంధంగా సభా సమక్షంలో ఉంచడమయింది.

ప్రశ్న నెం.3732లోని (సి) ఖండానికి సమాధానం

రాష్ట్రంలోని గృహాల జిల్లా వారీ గణాంకాల వివరాలు మరియు
గృహాలను పూర్తి చేయడానికి విడుదల చేసే నిధుల పరిమాణం

వరుస సంఖ్య	జిల్లా	మిగిలిపోయిన గృహాల సంఖ్య	మిగిలిపోయిన గృహాలకు అవసరమయ్యే మొత్తం (రూ. కోట్లలో)
1	శ్రీకాకుళం	20,605	146.98
2	విజయనగరం	26,227	189.02
3	విశాఖపట్నం	24,264	177.69
4	తూర్పు గోదావరి	17,817	139.43
5	పశ్చిమ గోదావరి	9,784	73.80
6	కృష్ణా	10,545	76.49
7	గుంటూరు	11,056	84.29
8	ప్రకాశం	16,666	118.54
9	ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు	16,340	126.09
10	చిత్తూరు	31,247	226.96
11	వై.ఎస్.ఆర్. కడప	18,861	142.74

వరుస సంఖ్య	జిల్లా	మిగిలిపోయిన గృహాల సంఖ్య	మిగిలిపోయిన గృహాలకు అవసరమయ్యే మొత్తం (రూ. కోట్లలో)
12	అనంతపురం	68,505	490.91
13	కర్నూలు	36,691	259.26
	మొత్తం	**3,08,608**	**2,252.19**

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి (కొండేపి): ధన్యవాదాలు అధ్యక్షా, ఈ రోజున తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కోసం లక్షా 50 వేల రూపాయలతో గృహాలను ఇవ్వడం చాలా సంతోషం. పక్కా ఇళ్లకు నోచుకోలేని ప్రజలు కూడా చాలా మంది ఈరోజు నిర్మాణాలను చేసుకుంటున్నారు. అలాగే గత ప్రభుత్వంలో మంజూరై అసంపూర్తిగా మిగిలి పోయిన ఇళ్లకు కూడా ప్రభుత్వం పెద్ద మనస్సుతో రూ.25 వేలను ఇవ్వడం చాలా సంతోషం. ప్రభుత్వం ఇన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొత్తగా ఇచ్చిన ఎన్‌టిఆర్ గృహాల విషయంలో ప్రభుత్వం నుండి పేమెంటు విడుదల అవుతుంది కానీ బ్యాంక్ అకౌంటుకి ఆ అమౌంట్ ట్రాన్స్‌ఫరై లబ్ధిదారులకు రావడంలో జాప్యం జరుగుతోంది. దీని వల్ల ప్రభుత్వాన్ని అపార్థం చేసుకునే పరిస్థితి ఉంటుంది. ప్రభుత్వం నిధులను విడుదల చేసి కూడా లబ్ధిదారులకు అందడంలో జాప్యం జరుగుతుంది కాబట్టి, ఇక్కడ లోపం ప్రభుత్వంలో లేదు దీనిని సంబంధిత శాఖలతో మాట్లాడి లబ్ధిదారులకు నేరుగా అమౌంట్స్‌ని రిలీజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వేగుళ్ల జోగేశ్వర రావు : అధ్యక్షా, గ్రామాల్లో ఇళ్ల స్థలాల సమస్య చాలా ఎక్కువగా ఉంది. కాబట్టి టౌన్స్ లాగానే అంటే బిఎల్‌సి పథకం మాదిరిగానే గ్రామాల్లో కూడా జి ప్లస్ టు క్రింద ఇళ్లను మంజూరు చేసే ఆలోచన ఏమైనా ప్రభుత్వంలో ఉందా? ఉంటే దానిని ఎప్పటిలోగా అమలు చేస్తారో తెలియజేయాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

9.20 AM

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ..............

శ్రీ కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం): అధ్యక్షా, సభ్యులు డా. డోలా బాలవీరాంజనేయ స్వామి గారు చెప్పినట్లు ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం క్రింద గానీ, లేదా ఫ్రీ ఎన్.టి.ఆర్. 2014 సంవత్సరానికంటే ముందు వివిధ కార్యక్రమాల క్రింద మంజూరై రక రకాల కారణాల వల్ల అర్థాంతరంగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయడానికి ఒక్కొక్క ఇంటికి ఏ దశలో ఆ ఇంటి నిర్మాణం

ఆగిపోయి ఉంటే, ఆ దశ నుంచి తదుపరి ఇంటి నిర్మాణం నిమిత్తం మొత్తం పూర్తిచేయడంతో పాటు ఒక్కొక్క ఇంటికి ఏ దశలో నిర్మాణం పని ఆగిపోయి ఉంటే, ఆ దశ నుంచి ఆ పేమెంట్ ఇవ్వడంతో పాటు అదనంగా మరో రూ. 25 వేలను ఒక్కొక్క ఇంటి తదుపరి నిర్మాణానికి గానూ లబ్ధిదారుడికి ఇవ్వడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు అంగీకరించి, ఆ ప్రకారంగా ఇండ్ల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్లడం జరుగుతోంది. పేమెంట్స్ విషయంలో National Payment Corporation of India ద్వారానే లబ్ధిదారుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలోకే నేరుగా డబ్బులు జమ అవుతుంటాయి. అక్కడ కొన్ని సాంకేతికపరమైన ఇబ్బందులు అప్పుడప్పుడు వస్తోన్న మాట వాస్తవమే. దీన్ని ఎప్పటికప్పుడు మా ఐ.టి. డిపార్ట్‌మెంట్ పర్యవేక్షిస్తూ ఆ ఇబ్బందులను సరిదిద్దడం జరుగుతోంది. ఎక్కడైనా abnormal delay ఉంటే, వాటిని మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

అట్లాగే సభ్యులు శ్రీ వి.జోగేశ్వరరావు గారు అడిగినట్లు గ్రామీణ ప్రాంతాల్లో అంటే ఎక్కడైతే మండల కేంద్రాల్లో గానీ, జిల్లా కేంద్రాల్లో గానీ స్థలాల కొరత తీవ్రంగా ఉంటుందో, లేదా స్థలాల ధర అధికంగా ఉంటుందో, ఆయా ప్రాంతాల్లో జి+2 మోడల్‌లో ఇండ్ల నిర్మాణం చేసి పేదలకు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. ప్రయోగాత్మకంగా రెండు వేల ఇండ్లను చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో ఆ తరహా ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం ప్రతిపాదనలను సిద్ధం చేసింది. వాటికి గౌరవ ముఖ్యమంత్రి గారు త్వరలోనే ఆమోదముద్ర తెలిపితే ఆ తరువాత రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలకు కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరించడానికి అవకాశం ఉంటుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: రాధాకృష్ణ గారూ.

శ్రీ ఎ.రాధాకృష్ణ: ధన్యవాదాలు అధ్యక్షా, 2014 సంవత్సరానికి ముందు రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది పేదలకు ప్రభుత్వం ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. కానీ, లబ్ధిదారులకు తెలియకుండా ఇంటి నిర్మాణానికి సంబంధించిన బిల్లుల మొత్తాన్ని కూడా డ్రా చేసుకున్న సంఘటనలను మనమందరం కూడా చూశాం. అటువంటిదేమైనా ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? ఒకవేళ వచ్చినట్లైతే ఎన్ని ఇండ్లు అటువంటివి ఉన్నాయి? ఎందుకంటే, చాలా మంది కూడా ఈరోజుకు మా దగ్గరకు వస్తున్నారు. వారి రేషన్ కార్డ్ నంబర్ కంప్యూటర్‌లో కొడితే ఇళ్లు తీసుకున్నట్టుగా ఉంటుంది గానీ ఫీల్డ్‌లో వాళ్లు ఇండ్లు నిర్మించుకోలేదు. ఇప్పటికీ వాళ్లు పూరి గుడిసెలోనే నివసిస్తున్నారు. అటువంటి దానిమీద ప్రభుత్వం ఏ విధమైన చర్య తీసుకుందో తెలియజేయాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ.........

శ్రీ కాలవ శ్రీనివాసులు: అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ఎ.రాధాకృష్ణ గారు ప్రస్తావించిన అంశం వాస్తవం. ఎందుకంటే, 2014 సంవత్సరానికంటే ముందు లబ్ధిదారులకు తెలియకుండానే 15 బస్తాల సిమెంట్ వాళ్లకు ఇచ్చినట్టుగా గానీ లేదా కొంత మంది లబ్ధిదారులకైతే ఇండ్లు కట్టుకోకుండానే బిల్లులు చెల్లించినట్టుగా రికార్డుల్లో ఉన్నాయి. సదరు లబ్ధిదారులకు ఈరోజు మనం క్రొత్తగా ఇండ్లు ఇవ్వాలంటే సాధ్యం కావడం లేదు. రాష్ట్రమంతా ఈ సమస్య ఉంది. కానీ, ప్రభుత్వం లెక్కల్లో ఎవరికైనా ఒకసారి ప్రభుత్వపరంగా ఇల్లు మంజూరైన తరువాత మళ్లీ అదే లబ్ధిదారుడికి ఇల్లు మంజూరుచేయడం సాధ్యం కాదు కాబట్టి అందులో ఆ విధమైన సాంకేతిక ఇబ్బందులున్నాయి. కానీ, వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని నిజమైన లబ్ధిదారుడు ఎవరైతే 15 బస్తాల సిమెంట్ గానీ, లేదా మొదటి బిల్లు రూపంలో మొత్తం తీసుకుని ఉంటాడో ఆ మొత్తాన్ని తిరిగి ప్రభుత్వానికి కడితే వాళ్లకు తిరిగి ప్రభుత్వపరంగా ఇల్లు మంజూరు చేసే అవకాశాన్ని పరిశీలన చేస్తున్నాం. తప్పకుండా త్వరలోనే దాని మీద గౌరవ ముఖ్యమంత్రి గారితో చర్చించి ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

MR. SPEAKER: Question No. 3694 Minister for Tourism..

రాష్ట్రంలో శిల్పారామాలు

ప్రశ్న నెం.3694(104)

శ్రీ వి. ప్రభాకర్ చౌదరి,ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన పర్యాటక శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో ప్రభుత్వం ఏ ప్రాంతాలలో శిల్పారామాలను ఏర్పాటు చేసింది;

ఆ) వాటి నిర్వహణలో లోపాలు ఉన్నాయన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తేవడమయిందా; ఆ వివరాలేమిటి;

ఇ) వివిధ శిల్పారామాల వార్షిక ఆదాయం, ఉద్యోగులకు ఇస్తున్న జీతాలు మరియు భత్యాల వివరాలేమిటి;

ఈ) సదరు శిల్పారామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన పర్యాటక శాఖ మంత్రి (కుమారి భూమా అఖిల ప్రియ) గారి సమాధానం:

అ) రాష్ట్రంలో ఈ క్రింది ప్రదేశాలలో ప్రభుత్వం శిల్పారామాలను ఏర్పాటు చేసింది.

1. తిరుపతి
2. కడప
3. విశాఖపట్టణం
4. పులివెందుల
5. పుట్టపర్తి మరియు
6. అనంతపురము

ఆ) కొన్ని నిర్వహణ సమస్యలను గుర్తించడమయింది.

ఇ) శిల్పారామాల వార్షిక ఆదాయం మరియు సిబ్బంది జీత భత్యాల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

వరుస సంఖ్య	శిల్పారామం పేరు	2017-18లో వార్షిక ఆదాయం (రూ. లక్షలలో)	చెల్లించిన జీతాలు మరియు భత్యాలు (రూ. లక్షలలో)
1.	తిరుపతి	164.32	46.38
2.	కడప	77.93	37.76
3.	విశాఖపట్టణం	48.63	32.99
4.	అనంతపురము	47.67	36.53
5.	పులివెందుల	23.84	24.29
6.	పుట్టపర్తి	0.81	10.26
	మొత్తం	354.81	188.21

ఈ) విశాఖపట్టణం, తిరుపతి, కడప మరియు అనంతపురములలో ప్రస్తుతమున్న శిల్పారామాల అభివృద్ధి పనులను చేపట్టడానికి 2017-18 బడ్జెట్ క్రింద ప్రభుత్వం ఇతర సహాయక గ్రాంటుగా రూ. 5.00 కోట్ల మొత్తాన్ని మంజూరు చేసింది. పనులు పురోగతిలో ఉన్నాయి.

తదుపరి, మార్కెట్ ధోరణిలో మరియు ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుంటూ ప్రభుత్వం ప్రతీ శిల్పారామానికి వాటి ఏకీకృత అభివృద్ధి కోసం ఒక బృహత్ ప్రణాళికను రూపొందించాలని శిల్పారామం సొసైటీని ఆదేశించింది. బృహత్ ప్రణాళికను రూపొందిండం కోసం వాస్తు శిల్పకారులు / కన్‌సల్టెంట్లను జాబితాపరచడం కోసం ఆసక్తి వ్యక్తీకరణ (ఇఓఐ) ను కోరుతూ సొసైటీ ఇప్పటికే చర్యను ప్రారంభించింది.

***

కుమారి భూమా అఖిల ప్రియ (ఆళ్ళగడ్డ): ధన్యవాదాలు అధ్యక్షా, మొదటి అ) ప్రశ్నకు సమాధానం రాష్ట్రంలోని ఈ క్రింది ప్రదేశాల్లో ప్రభుత్వం శిల్పారామాలను ఏర్పాటుచేయడం జరిగింది. అందులో 1. తిరుపతి 2. కడప 3. విశాఖపట్టణం 4. పులివెందుల 5. పుట్టపర్తి మరియు 6. అనంతపురము. ఆ) ప్రశ్నకు సమాధానం క్రింద కొన్ని నిర్వహణ సమస్యలను గుర్తించడమయింది. ఇ) ప్రశ్నకు సమాధానం శిల్పారామాలకు సంబంధించిన ఇన్‌కం, అక్కడ పనిచేసే సిబ్బంది యొక్క జీత,భత్యాలు క్రింద వివరాలను ఇవ్వడం జరిగింది. ఆరు శిల్పారామాలకు కలిపి annual income during 2017-18 చూసుకుంటే, రూ. 354.81 లక్షలు, అదే విధంగా salaries and allowances చూసుకుంటే రూ. 188.21 లక్షలు. అదే విధంగా ఈ) ప్రశ్నకు సమాధానం విశాఖపట్టణం, తిరుపతి, కడప మరియు అనంతపురములలో ప్రస్తుతమున్న శిల్పారామాల developmental works కోసం రూ. 5.00 కోట్లు 2017-18 బడ్జెట్‌లో శాంక్షన్ చేయడం జరిగింది. గవర్నమెంట్ శిల్పారామం సొసైటీ పరిధిలోని ప్రతి ఒక్క శిల్పారామానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను తయారుచేయమని చెప్పి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: ప్రభాకర్ చౌదరి గారూ...........

శ్రీ వి.ప్రభాకర్ చౌదరి (అనంతపూర్ అర్బన్): ధన్యవాదాలు అధ్యక్షా, అనేక ప్రాంతాల్లో ప్రజల ఆహ్లాదం కోసం, మానసిక ప్రశాంతత కోసం పార్కులను గానీ, ఆట స్థలాలను గానీ అదే విధంగా ఇతరత్రా ఎమ్యూజ్‌మెంట్స్‌ను గానీ ఏర్పాటుచేయవల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. అందులో భాగంగా రాష్ట్రంలోని ఆరు ప్రాంతాల్లో శిల్పారామాలను ఏర్పాటుచేసినట్లుగా గౌరవ మంత్రి గారు సమాధానం క్రింద చెప్పారు. అందులో పుట్టపర్తి మరియు పులివెందులలో తప్ప మిగిలిన శిల్పారామాల్లో కూడా ఆదాయం వస్తున్నట్టుగా గౌరవ మంత్రి గారు చెప్పిన లెక్కల ప్రకారం బాగా పూర్తిగా అర్థమవుతోంది. అందులోభాగంగా మనం అప్పుడప్పుడు కేంద్రం గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ నిధులు మంజూరు చేసినప్పుడు construction ఏదైనా శిల్పారామాల్లో జరగడానికి, వాటిల్లో infrastructure ను డెవలప్ చేయడానికి నిధులు వినియోగించడం ఒక ఎత్తైతే నిర్వహణ అనేది ప్రధానమైనది. ఎందుకంటే,

కుటుంబ సమేతంగా చాలా మంది శిల్పారామాలకు పోయినప్పుడు విద్యుత్ సరఫరా అక్కడ సరిగా లేకపోతే ఇబ్బంది పడే పరిస్థితి ఉంటుంది. ఆరు శిల్పారామాల్లో జనరేటర్స్ పెడితే సబబుగా ఉంటుందనేది నా అభిప్రాయం. ఎందుకంటే, శిల్పారామాన్ని సందర్శించిన తరువాత అక్కడ నుంచి చీకట్లో సుదూర ప్రాంతాలకు వెళ్లాలన్నా, నగరానికి తిరిగి వెళ్లాలన్నా కుటుంబ సమేతంగా ఇబ్బంది పడే పరిస్థితిని మనం అధిగమించవచ్చు. అదే విధంగా అక్కడ విద్యుత్ దీపాల నిర్వహణలో కూడా లోపాలున్నాయి. ఎందుకంటే, అక్కడ లైట్స్ లేకపోవడం వల్ల భయానక పరిస్థితుల్లో గాడాంధకారంలో సందర్శకులు శిల్పారామాల్లో సంచరించాలన్నా, అక్కడి పరిసరాల్లో వివిధ అనుభూతిని పొందాలంటే చాలా కష్టతరంగా ఉంది. కాబట్టి దాని మీద కూడా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. తరువాత చెట్లు. చెట్ల పెంపకం విషయంలో నీటిని సరఫరా చేయవల్సిన అవసరం ఉంది. డ్రిప్ ఇరిగేషన్ విధానం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లోని వ్యవసాయ భూమికి, పంటలకు ప్రభుత్వం నీటిని అందిస్తోంది. అదే తరహాలో శిల్పారామాల్లో పెంచే చెట్లకు అవసరమైన నీటిని డ్రిప్ ఇరిగేషన్ ద్వారా అందించే విషయంలో కూడా ప్రభుత్వం దృష్టి సారించాల్సిన బాధ్యత ఉంది. ఆ తరువాత శిల్పారామం సందర్శనకు వచ్చే చిన్న పిల్లలు ఆడుకునే ఆట వస్తువులు చెడిపోతే, వాటిని మరమ్మత్తు చేయాల్సిన అవసరముంది. మొన్న రీసెంట్‌గా అనంతపురం నందు ఒక సంఘటన జరిగింది. శిల్పారామ సందర్శనకు వచ్చిన ఒక పిల్లవాడు ఒక రైలులో పోతుంటే, ఒక స్లైడ్ నుంచి క్రిందకు వస్తుంటే, ఆ పిల్లవాడు చెయ్యి కోసుకోవడం జరిగి, ఆసుపత్రికి వైద్యం నిమిత్తం పోయిన సందర్భం కూడా ఉంది. అంటే, వాటి నిర్వహణలో లోపం ఉందని ప్రస్ఫుటంగా కనబడుతోంది. గౌరవ మంత్రి గారు కూడా అంగీకరించారు. వెంటనే అలాంటి ఆదాయం వచ్చే వాటిపైన నెలసరి వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని వ్యయం చేసేట్టుగా ప్రభుత్వపరంగా నిర్ణయం తీసుకుంటే, నిర్వహణ నిమిత్తం నిధులను ప్రభుత్వం కేటాయిస్తే, తద్వారా నిర్వహణ మరింతగా సమర్ధవంతంగా ఉంటే తప్పకుండా మరింతగా శిల్పారామాలపై ఆదరణ పెరగడానికి అవకాశం ఉంటుంది. అదే విధంగా పౌరులకు మనం సహకరించిన వారమవుతాం, ఆదుకున్న వాళ్లమవుతామని చెప్పి మీ ద్వారా ప్రభుత్వాన్ని అర్ధిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారూ...........

కుమారి భూమా అఖిలప్రియ: అధ్యక్షా, ఈ శిల్పారామాన్ని హైదరాబాద్ నగరంలో 1922 లో ఏర్పాటుచేయడం జరిగింది. శిల్పారామం యొక్క main objectives ఏమిటంటే, రూరల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన Crafts గానీ, Arts గానీ, Fine arts తదితర వాటిని protect చేయడానికి ఈ శిల్పారామాలను ఏర్పాటుచేయడం జరిగింది. కళాకారులు వాళ్ల యొక్క కళలను ప్రదర్శించుకోవడానికి అదే విధంగా ఒక platform ను క్రియేట్ చేయాలనే ఉద్దేశంతో దానికి సంబంధించిన కొన్ని ఎగ్జామ్‌పుల్స్ చెబుతాను. మనం శిల్పారామం వెళ్లితే, డ్రాయింగ్ వేసే వాళ్లు, రకరకాలుగా పెయింటింగ్స్ వేసేవాళ్లు, పిల్లలు ఆడుకునే బొమ్మలను తయారుచేసేవాళ్లు, లేకపోతే షోకేస్‌లో పెట్టుకునే బొమ్మలు తయారుచేసేవాళ్లు, స్టిచ్చింగ్ బట్టలు, తరువాత బుట్టలు తయారుచేసేవాళ్లు different materials

తో వాటిని తయారుచేసేవాళ్లు ఉంటారు. వాళ్లందరికి కూడా ఈరోజు మధ్యవర్తులు లేకుండా కస్టమర్స్‌కు నేరుగా వాళ్లు తయారుచేసిన వస్తువులను అమ్ముకోవడానికి ఒక ప్లాట్‌ఫార్మ్‌ను క్రియేట్ చేయడానికి కూడా ఈ శిల్పారామం అనేది ఎంతగానో ఉపయోగపడుతుంది. అదే విధంగా ఇప్పుడు మన కల్చర్‌ను గానీ, మన హెరిటేజ్‌ను గానీ ప్రజలకు ఒక అవగాహన కల్పించడానికి అదే విధంగా వచ్చే జనరేషన్ వాళ్లకు కూడా మన కల్చర్ గురించి మర్చిపోకుండా ఉండటానికి శిల్పారామాలు దోహదపడతాయి. అక్కడ ఉన్న సెటప్‌నంతా చూస్తే కూడా పాత రోజుల్లో మన గ్రామాలు ఏ విధంగా ఉంటాయో అదే విధంగా సెటప్ చేయడం జరుగుతుంది. అదే విధంగా శిల్పారామం అంటే కేవలం హైదరాబాదు నందు మాత్రమే మనం వినడం, చూడటమనేది జరిగేది. ఇప్పుడు ప్రాఫిట్ మేకింగ్ అంటే కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు మన రాష్ట్ర విభజన జరిగిన తరువాత ప్రతి ఒక్క జిల్లాలో ఒక శిల్పారామం ఏర్పాటు జరగాలని చెప్పి ఆదేశాలివ్వడం కూడా జరిగింది. దాని మీద శిల్పారామం సొసైటీ వాళ్లు కూడా వర్క్ చేస్తున్నారు. ప్రతి ఒక్క జిల్లాలో శిల్పారామాన్ని ఏర్పాటుచేయడానికి అన్ని ఏర్పాట్లు తయారుచేసుకోవడం జరుగుతోంది. ఇందాక నేను చెప్పినట్టుగా విశాఖపట్టణం, తిరుపతి, కడప, పులివెందుల, పుట్టపరి, అనంతపురం నందు already శిల్పారామాలు ఉన్నాయి. కొన్ని మంచి కండీషన్స్‌లో ఉన్నాయి. మరి కొన్నింటిలో కొన్ని ప్రాబ్లమ్స్ ఉన్నాయి. కొన్నింటిలో సరైన ఇన్‌కం రాకపోవడం వల్ల అవి కొంత నష్టాల్లో నిర్వహింపబడుతున్నాయి. శిల్పారామాల సందర్శనకు వచ్చే సందర్శకులకు మౌలిక సదుపాయాలను కల్పించడంలో ప్రభుత్వం ఇవాళ ఆరు శిల్పారామాలను ఆధునీకరించడానికి గానూ రూ. 5.00 కోట్లు works take up చేయడం నిమిత్తం ప్రభుత్వం నిధులను విడుదల చేయడం జరిగింది. అక్కడ కూడా ongoing works ఇంకా జరుగుతున్నాయి. అదే విధంగా క్రొత్తగా రాష్ట్రంలో మరో మూడు శిల్పారామాలు under construction లో ఉన్నాయి. విజయనగరం మరియు గుంటూరు నందు రెండింటిలో రెండు శిల్పారామాలకు 13th Finance Commission ఇచ్చిన గ్రాంట్స్ క్రింద మంజూరు జరిగింది. విజయనగరం నందు ఏర్పాటు చేయబోతున్న శిల్పారామానికి రూ. 193.00 లక్షలు, గుంటూరు నందు ఏర్పాటుచేయబోతున్న శిల్పారామం నిర్మాణానికి రూ.150.00 లక్షలు గ్రాంట్ చేయడం జరిగింది. మొదటి దశ క్రింద ఈ రెండు శిల్పారామాలు ఈ మార్చి మాసాంతానికి ఆయా శిల్పారామాల నిర్మాణ పనులు కంప్లీట్ అయి సందర్శకులకు అందుబాటులోకి రాబోతున్నాయి. కాకినాడలో Ministry for Textiles క్రింద ఈ ఫండ్స్‌ను రిలీజ్ చేయడం జరిగింది. రూ. 2.30 కోట్లు నిధులతో అక్కడ కూడా శిల్పారామం 2018, ఆగష్టు మాసాంతానికంతా పనులు పూర్తి అవుతుంది. క్రొత్తగా మరోరెండు శిల్పారామాలను కర్నూలు నందు మరియు శ్రీకాకుళం నందు ప్రభుత్వం ఏర్పాటుచేయాలని ప్రతిపాదించింది. కర్నూలులో already land ను allot చేయడం కూడా జరిగింది. త్వరలోనే అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కూడా ఇవ్వడం జరుగుతుంది. కర్నూలు నందు ఏర్పాటుచేయబోతున్న శిల్పారామం నిర్మాణ పనులను త్వరలోనే మొదలు పెట్టడం కూడా జరుగుతుంది. అదే విధంగా శ్రీకాకుళం నందు కూడా ల్యాండ్‌ను ఐడెంటిఫై చేయడం జరిగింది.

9.30 AM

పశ్చిమగోదావరి, ప్రకాశం, నెల్లూరులో ఇంకా ల్యాండ్ అలాట్‌మెంట్ జిల్లా కలెక్టర్ల నుంచి మాకు రాలేదు. తప్పకుండా జిల్లా కలెక్టర్లతో మాట్లాడి ల్యాండ్ అలాట్‌మెంట్ చేయాలని వారికి ఆదేశాలిస్తాము. అదేవిధంగా, అమరావతిలో కూడా ఒక మెగా శిల్పారామాన్ని నిర్మించాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించడం జరిగింది. దీనికోసం 50 ఎకరాలు కావాలని సి.ఆర్.డి.ఏ. కమీషనరుకు కూడా మేము ఆదేశాలిచ్చాము. త్వరలోనే భూమిని ఏర్పాటుచేస్తామని వారు హామీనిచ్చారు. మెగా శిల్పారామానికి సంబంధించిన ఒక మాస్టర్‌ప్లాన్‌ను కూడా వారు తయారుచేయడం జరుగుతోంది. ప్రత్యేకంగా ఈ మెగా శిల్పారామంలో చూసుకుంటే, కళాకారులకు శిక్షణా కేంద్రాలు, డార్మిటరీస్, హాస్టళ్లు, ఫుడ్‌కోర్టులు, యాంఫీ థియేటర్ కూడా ఏర్పాటుచేస్తాము. ఏవైతే ఆర్గనైజేషన్లకు సంబంధించిన సమస్యలు ఉన్నాయో వాటన్నింటినీ త్వరలోనే రెక్టిఫై చేస్తాము. సిబ్బందికి కూడా శిక్షణ మరియు రీస్కేలింగ్ ఇవ్వాలని మేము ఆలోచించడం జరిగింది. ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వం మరియు స్వచ్ఛందసంస్థలతో కలిసి పనిచేయాలనే ఆలోచనలో మేము ఉన్నాము. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ (ఎన్.ఐ.ఎఫ్.టి.), నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్.ఐ.డి.) సంస్థలతో కూడా టైఅప్ అవుతాము.

అధ్యక్షా, ఇంతకుముందు సభ్యులు శ్రీ ప్రభాకర్ చౌదరి గారు మాట్లాడుతూ, అనంతపురంలో వారు ఐడెంటిఫై చేసిన కొన్ని సమస్యల గురించి చెప్పారు. వాటిని నోట్ చేసుకోవడం జరిగింది. వాటి గురించి అధికారులకు చెప్పి వెంటనే అక్కడ జనరేటర్లు సమస్య మరియు విద్యుత్ సమస్య లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని నేను హామీ ఇస్తున్నాను.

MR. SPEAKER: Question No. 3922, Deputy Chief Minister for Revenue.

బద్వేలు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు

ప్రశ్న నెం. 3922 (105)
శ్రీ తిరివీది జయరాములు, ఎం.ఎల్.ఏ.

గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి (రెవెన్యూ) శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాజంపేట ప్రధాన కార్యాలయం, రెవెన్యూ డివిజను సుమారు 30 కి.మీ. దూరంలో ఉన్నందున రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడమయిందా;

ఆ) అయితే, బద్వేలు రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటుచేసి, సదరు కొత్త రెవెన్యూ డివిజన్‌లో డివిజన్ స్థాయి కార్యాలయాలన్నింటిని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా;

ఇ) అయితే, సదరు ప్రాసెస్‌ను ఎప్పటిలోగా ప్రారంభించి, పూర్తి చేయడమవుతుంది?

గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి (రెవెన్యూ) శ్రీ కంబాలపాడు ఈడిగ కృష్ణమూర్తి:

అ) అవునండీ.

ఆ) మరియు ఇ) బద్వేలు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు సంబంధించిన అంశం పరిశీలనలో ఉంది.

మిస్టర్ స్పీకర్: జయరాములు గారూ.....

శ్రీ తిరివీది జయరాములు (బద్వేల్): అధ్యక్షా, ధన్యవాదాలు. బద్వేలు నియోజకవర్గం రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోకి వస్తుంది. కలశపాడు మండలంతోపాటు నా నియోజకవర్గంలో మొత్తం ఏడు మండలాలు ఉన్నాయి. కలశపాడు నుండి రాజంపేటకు పోవాలంటే 150 కిలోమీటర్ల దూరం ఉంది. రానుపోను దాదాపు 300 కిలోమీటర్ల దూరం ఉంది. అంత దూరం ప్రయాణం చేయడానికి రైతులు అక్కడ ఎక్కువగా ఇబ్బందిపడుతున్నారు. అక్కడ భూమికి సంబంధించిన సమస్యలు కూడా చాలా ఎక్కువగా ఉన్నాయి. బద్వేలులో సరిపడేంత స్థలం కూడా ఉంది. అక్కడ ప్రభుత్వానికి ఖర్చు కూడా ఎక్కువ కాదు. తెలుగుగంగకు సంబంధించిన 25 ఎకరాల భూమి అక్కడుంది. భవనాలు కట్టుకోవడానికి, డివిజన్‌ను ఏర్పాటు చేసుకోవడానికి అక్కడ మంచి సౌకర్యాలు ఉన్నాయి. ఆ దస్త్రం దాదాపు 12 సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉంది. వీలైనంత త్వరలో ఆ ఫైల్‌ను క్లియర్ చేయాలని తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: రామకృష్ణారెడ్డి గారూ...

శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి (అనపర్తి): అధ్యక్షా, మా నియోజకవర్గానికి సంబంధించి 4 రెవెన్యూ మండలాలు ఉన్నాయి. 3 రెవెన్యూ డివిజన్లు ఆ 4 మండలాల్లో ఉన్నాయి. 2 మండలాలు రామచంద్రాపురం డివిజన్, 1 మండలం పెద్దాపురం డివిజన్‌లో, 1 మండలం కాకినాడ డివిజన్‌లో ఉండడం వల్ల ప్రజలు గానీ, ప్రజాప్రతినిధులు గానీ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ 4 మండలాలను ఒకే రెవెన్యూ డివిజన్ పరిధిలోకి తీసుకువచ్చే ప్రతిపాదన ఏదైనా ఉందా అనేది గౌరవ మంత్రిగారిని అడుగుతూ, ఆ విధంగా చేయవలసిన అవసరం కూడా ఉందనేది మీద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: సూర్యారావు గారూ,

శ్రీ గొల్లపల్లి సూర్యారావు: అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లాలో ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతం కాకుండా పెద్దాపురం, కాకినాడ, రాజమండ్రి, అమలాపురం 4 రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. అమలాపురం డివిజన్‌లో సుమారు 18 మండలాలు, 260 గ్రామాలున్నాయి. అమలాపురం డివిజన్‌ను చాలా పెద్ద రెవెన్యూ డివిజన్‌గా చెప్పవచ్చు. ఇది ప్రత్యేకంగా ఉన్న దీవి ప్రాంతం. ఇక్కడ మాకు ఏదైనా అభివృద్ధి గానీ, సంక్షేమం గానీ, ప్రభుత్వ కార్యక్రమాలు రావాలంటే, చాలా ఇబ్బంది పడే నేపథ్యం ఉంది. అందుకని, రాజోలును కేంద్రంగా చేసుకుని పి.గన్నవరం, రాజోలు, మామిడికుదురు వంటి సుమారు 8 లేదా 9 మండలాలను ఒక డివిజన్‌గా పెట్టుకుంటే, పరిపాలన సౌలభ్యం, ప్రజలయొక్క అవసరాలను తీర్చుకోవడానికి వీలుంటుంది. ఎప్పుడైనా ప్రభుత్వం కొత్త డివిజన్లను ఏర్పాటుచేయాలని అనుకున్నప్పుడు రాజోలు నియోజకవర్గాన్ని రెవెన్యూ డివిజన్ హెడ్‌క్వార్టర్‌గా చేసే ప్రతిపాదన లేదా అటువంటి ఆలోచన చేయాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: ఉప ముఖ్యమంత్రి గారూ....

శ్రీ కంబాలపాడు ఈడిగ కృష్ణమూర్తి (పత్తికొండ): అధ్యక్షా, కడప జిల్లా కలెక్టరు గారు పరిపాలనా సౌలభ్యం కోసం ప్రస్తుతం ఉన్న కడప, రాజంపేట, జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్లను విభజించి బద్వేలు డివిజన్‌ను ఏర్పాటుచేయడం కోసం ప్రతిపాదన పంపించడం జరిగింది. ప్రభుత్వ పరిశీలనలో దాదాపు 16 కొత్త రెవెన్యూ డివిజన్లు ఏర్పాటుచేసే ప్రతిపాదనలు ఉన్నాయి. అనంతపురం జిల్లాలో గుంతకల్, శ్రీకాకుళం జిల్లాలో పాతపట్నం, విశాఖపట్నం జిల్లాలో చింతపల్లి మరియు చోడవరం,

విజయనగరం జిల్లాలో బొబ్బిలి, చీపురుపల్లి, పశ్చిమగోదావరి జిల్లాలో భీమవరం, కృష్ణా జిల్లాలో నందిగామ, గుంటూరు జిల్లాలో బాపట్ల, ప్రకాశం జిల్లాలో మార్టూరు, దర్శి, చిత్తూరు జిల్లాలో శ్రీకాళహస్తి, కుప్పం, కడప జిల్లాలో బద్వేలు, కర్నూలు జిల్లాలో పత్తికొండ, ఆత్మకూరు మొత్తం 16 డివిజన్లు ఏర్పాటుచేయడం కోసం ప్రతిపాదనలు సంబంధిత కలెక్టర్ల వద్ద నుంచి వచ్చాయి. త్వరలోనే వాటన్నింటినీ పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటాము. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి కాబట్టి ఒక నిర్ణయం తీసుకున్న తర్వాత గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ప్రజల నుంచి అభ్యంతరాలను కోరతాము. ఆ అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత ఈవిషయంలో తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

MR.SPEAKER: Question No. 3791, Minister for Finance.

ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి స్థాయి పెంచడం

ప్రశ్న నెం.3791 (106)
శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ, ఎం.ఎల్.ఏ.

గౌరవనీయులైన ఆరోగ్య మరియు వైద్య విద్యశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) 50 పడకల ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా స్థాయిని పెంచే ప్రతిపాదనలకు సంబంధించి ప్రభుత్వం ఎటువంటి చర్యలను ప్రారంభించలేదన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, అందుకు సంబంధించిన అనుమతిని ఎప్పటిలోగా ఇవ్వడమవుతుంది మరియు ఎప్పటిలోగా పనులను ప్రారంభిస్తారు?

గౌరవనీయులైన ఆరోగ్య మరియు వైద్య విద్యశాఖ మంత్రి (గౌరవ ముఖ్యమంత్రి గారి తరఫున) శ్రీ యనమల రామకృష్ణుడు:

అ) లేదండీ, శాఖాధిపతుల నుండి అందిన ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి.

ఆ) సి.హెచ్.సి.ల స్థాయిని పెంచడం గురించి ప్రభుత్వం సమగ్ర నివేదికను కోరింది. ధర్మవరం సి.హెచ్.సి. వాటిలో ఒకటిగా ఉంది. నివేదిక అందిన మీదట, శాఖల సిబ్బంది విధానాన్ని అధ్యయనం చేయడానికి, శాఖలలో సిబ్బంది ఆవశ్యకతలను హేతుబద్ధం చేసి, సానుకూలం చేయడానికి మరియు శాఖల మధ్య కార్యక్రమాలలో సమన్విత చర్యను కల్పించడానికి ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి కమిటీ సమర్పిస్తున్న నివేదికను పురస్కరించుకుని ఆ అంశాన్ని పరిశీలించడమవుతుది.

మిస్టర్ స్పీకర్: సూర్యనారాయణ గారూ...

శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ (ధర్మవరం): అధ్యక్షా, ధర్మవరం నియోజకవర్గంలో ఉన్న ధర్మవరం పట్టణంలోనే దాదాపు 1.50 లక్షలమంది జనాభా ఉన్నారు. అంతేగాక, చుట్టుప్రక్కల దాదాపు 10 మండలాల నుంచి కూడా ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వస్తారు. గౌరవ ముఖ్యమంత్రి గారు తేది. 06.08.2016 నాడు చేనేత రుణమాఫీ కోసం ధర్మవరం వచ్చారు. ధర్మవరంలో ఉన్న 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా చేస్తున్నామని ఆనాడు పబ్లిక్ మీటింగ్‌లో గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించారు. గౌరవ ముఖ్యమంత్రిగారికి తమరిద్వారా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కేవలం నలుగురు డాక్టర్లు మాత్రమే మా ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. ఈ 11 నెలలకే దాదాపు 2,59,484 మంది ఔట్‌పేషెంట్లు, 12057 మంది ఇన్‌పేషెంట్లు, ధర్మవరం ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నారు. దాదాపు 650 డెలివరీలు, 44960 బ్లడ్ టెస్ట్‌లు, 1133 ఎక్స్‌రేలు, 645 అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరీక్షలు, 759 ఇ.సి.జి. పరీక్షలు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించడం జరిగింది. కేవలం 4 మంది డాక్టర్లు మాత్రమే వీటన్నింటినీ నిర్వహిస్తున్నారు. ధర్మవరంలో చేనేత కార్మికులు, ఉపాధి హామీ కూలీలు ఎక్కువగా ఉన్నారు. చుట్టుప్రక్కల 10 లేదా 12 మండలాల నుంచి కూడా వైద్యం కోసం ధర్మవరం పట్టణానికి వస్తున్నారు. ధర్మవరం ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా చేస్తే, తప్పకుండా దాదాపు 35 మంది డాక్టర్లు, 35 మంది నర్సులు, 20 మంది టెక్నికల్ అసిస్టెంట్లు వస్తారు. ఎందుకంటే, అక్కడ చాలామంది చేనేత కార్మికులు రసాయనాలు వంటివి వాడడం వల్ల అనారోగ్యం పాలై చాలామంది ఇబ్బందిపడుతున్నారు. మా వద్ద కదిరి ఆసుపత్రికి ఈ 11 నెలలకు 1.50 లక్షలు, గుంతకల్‌లో 2.16 లక్షలు, హిందూపూర్‌లో 2.94 లక్షలు ఔట్‌పేషెంట్లు వస్తుండగా, వీరి కోసం 15 లేదా 20 మంది డాక్టర్లు చొప్పున ఆయా ఆసుపత్రుల్లో ఉన్నారు. అంతేగాక, ధర్మవరం ఆసుపత్రికి వచ్చే చాలామంది పేదవారు ప్రయివేటు

ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉంది. ధర్మవరం ఆసుపత్రిలో డాక్టర్లు తక్కువగా ఉండడం వల్ల చాలామంది పేషెంట్లు వైద్యం చేయించుకోకుండా వెనుకకు పోయే పరిస్థితి ఉంది. కాబట్టి మంత్రిగారు దయచేసి గౌరవ ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చిన విధంగా ధర్మవరం ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా చేయాలని తమరిద్వారా నేను వారిని కోరుతున్నాను.

9.40 AM

హాస్పిటల్‌కు వచ్చే రోగులలో ప్రతి రోజు 900మంది రోగులను చూడగలుగుతున్నారు మిగిలిన 500 నుండి 600 మంది రోగులు వెనుకకు పోయే పరిస్థితి వస్తుంది కాబట్టి దీనిపై చర్యలు తీసుకుని దీనిని అప్‌గ్రేడ్ చేసి 35మంది డాక్టర్లు, 35 మంది నర్సులు, 20 మంది టెక్నికల్ స్టాఫ్‌ను కూడా నియమించాలని కోరుకుంటున్నాను.

అలాగే ముదిగుబ్బ మండలంలో కూడా 30 పడకల హాస్పిటల్ స్థాయి నుండి 50 పడకల స్థాయికి పెంచాలని కోరుకుంటున్నాం. అదే విధంగా ముఖ్యమంత్రి గారు గతంలో కొత్త చెరువునకు వచ్చినప్పుడు ఆ హాస్పిటల్‌ను 30 పడకల హాస్పిటల్‌గా చేస్తామని కూడా చెప్పడం జరిగింది. దయచేసి ఆ కొత్త చెరువు హాస్పిటల్‌ను తప్పకుండా 30పడకల హాస్పిటల్‌గా చేయాలని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః పార్థసారథి గారు..

శ్రీ బి.కె.పార్థసారథి (పెనుకొండ)ః అధ్యక్షా ధన్యవాదాలు, మా పెనుగొండలో హాస్పిటల్ చూసినట్లైతే బాగా ఫ్లోటింగ్ ఉండే హాస్పిటల్ అయితే ఇప్పటి వరకు అది 30 పడకల హాస్పిటల్‌గానే ఉంది. మంత్రి గారికి చాలా సార్లు విజ్ఞప్తి చేశాం. అదే విధంగా ఈరోజు కియా పరిశ్రమ రావడం వలన ఫ్లోటింగ్ అనేది విపరీతంగా పెరిగిపోయింది. అదేవిధంగా తరచుగా అక్కడ యాక్సిడెంట్స్ కూడా జరుగుతున్నాయి జాతీయ రహదారి కూడా ఉంది. అనంతపురం వరకు హైవే ఉంది అక్కడ ఆ రోడ్డు వేయడంలో కూడా చాలా పొరపాట్లు చేశారు. ఫ్లై ఓవర్స్ లేనందువలన తరచూ యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి.

MR.SPEAKER; Now, what is your supplementary ఫ్లై ఓవర్స్ కు ఏమి సంబంధం అండి.

శ్రీ బి.కె.పార్థసారథి ః దాంట్లో చిన్న...

మిస్టర్ స్పీకర్ ః చెప్పండి.

శ్రీ బి.కె.పార్థసారథి ః రోగులు విపరీతంగా హాస్పిటల్‌కు వస్తున్నటువంటి సందర్భంలో 30పడకల హాస్పిటల్‌ను చాలాసార్లు 100పడకల హాస్పిటల్‌గా మార్చాలని విజ్ఞప్తి చేశాం. ఇదేమైనా ప్రభుత్వ

పరి శీలనలో ఉందా పరిశీలనలో ఉంటే ఎప్పటిలోగా ఈ హాస్పిటల్‌ను 100పడకల హాస్పిటల్‌గా మారుస్తారని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః జయరాములు గారు..

శ్రీ టి. జయరాములు ః అధ్యక్షా, బద్వేలు పట్టణంలో 30పడకల హాస్పిటల్ గతంలో ఉండగా దానిని అర్థాంతరంగా పడిపోతుందనే కారణం చూపి 30పడకల హాస్పిటల్ తీసివేసి సీమాంక్ అనే ఇంకొక చిన్నపిల్లల హాస్పిటల్‌లో చేర్చడం జరిగింది. ఆ హాస్పిటల్‌కు వెళ్లేందుకు కనీసం దారి సౌకర్యం కూడా లేదు. అదేవిధంగా ఆ చుట్టుప్రక్కల ప్రాంతం దాదాపు 30గ్రామాలు ఉన్నాయి. ఆ గ్రామల ప్రజలంతా కూడా అక్కడకు వచ్చి వైద్యం చేయించుకుంటున్నారు. ఇప్పుడు చాలా ఇబ్బందులకు గురి అవుతు న్నారు. దానిని 50 పడకల హాస్పిటల్‌గా చేయాలని గతంలో కోరడం జరిగింది. తప్పకుండా సాయం చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః చాంద్ భాషా గారు..

శ్రీ ఎ. చాంద్ భాషా (కదిరి) ః అధ్యక్షా కదిరిలో దాదాపు పది మండలాలకు కలిపి 100పడకల హాస్పిటల్ ఉంది. అక్కడ ఎంతమంది సిబ్బంది ఉండాలో అంతమంది లేరు. ప్రధానంగా గైనకాలజిస్ట్ ఒక్కరే ఉండటం, ఆమెకు ప్రెజర్ ఉండటం, పది మండలాల నుండి వచ్చే బాలింతలుకు పెద్ద ఎత్తున ఇబ్బందులు కలుగుతున్నాయి. గతంలో కూడా నేను వైద్య, ఆరోగ్య శాఖకు తెలియజేశాను. నూరు పడ కలు కలిగిన హాస్పిటల్‌లో ఒక్క గైనకాలజిస్ట్ ఉండటం చాలా ఇబ్బందులు ఉంటున్నాయి.

అదేవిధంగా పేదలు ప్రైవేట్ హాస్పిటల్‌కు వెళ్లి కాన్పులు చేయించుకోవడానికి దాదాపు రూ.20 వేల నుండి రూ.30వేలు ఖర్చు అవుతుంది. చాలా భారంతో కూడుకున్న పని కాబట్టి మా ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతం, పేదలు ఉంటారు కాబట్టి మరో ఇద్దరు గైనకాలజిస్ట్‌లను నియమించాలని కోరుతు న్నాను, గత సంవత్సరం నుండి చెబుతున్నాను. గైనకాలజిస్ట్‌లను నియమించనందున ప్రసవాల నిమిత్తం హాస్పిటల్‌కు వచ్చే మహిళలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. మీ ద్వారా మంత్రి వర్యులకు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః యామినిబాల గారు..

శ్రీమతి యామిని బాల (శింగనమల)ః అధ్యక్షా, నారపాల మండలం హెడ్ క్వార్టర్‌లో 30పడకల హాస్పిటల్‌ను గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించడం జరిగింది దాదాపు మూడు సంవత్సరాలు అవు తుంది. నారపాల మండలం సెంటర్ ఉంది అధిక జనాభా కలిగి ఉంది. పక్క నియోజకవర్గం ధర్మవరం, తాడిపత్రి లేదా అనంతపురం హెడ్ క్వార్టర్స్‌కు, సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లి అక్కడ వైద్య చేయించుకునే

పరిస్థితి ఉంది. దయచేసి ప్రాధాన్యతా క్రమంలో నారపాలముప్పై పడకల హాస్పిటల్ నిర్మించే క్రమంలో ఉందా దయచేసి గౌరవ మంత్రి వర్యులకు మీ ద్వారా తెలియజేయడం ఏమంటే మేము పెద్ద హాస్పి టల్‌ను కోరడం లేదు ప్రాథమికంగా ముప్పై పడకల హాస్పిటల్‌ను అడిగాము దయచేసి మా నియోజకవ ర్గంకు ముప్పై పడకల హాస్పిటల్‌ను కేటాయించవలసిందిగా కోరడం అయినది. ధన్యవాదములు.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారు..

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినది రెండు ముఖ్యమైన విషయాలు ఒకటి అప్‌గ్రేడేషన్ ఆఫ్ హాస్పిటల్స్, దానికి సంబంధించినంత వరకు ముఖ్యమంత్రి గారు హామీలు ఇచ్చారని గౌరవ సభ్యులు చెబుతున్నారు. ముఖ్యమంత్రి గారే స్టేట్ లెవల్ కమిటీ వేశారు. కమిటీ రిపోర్టు కోసం ఎదురు చూస్తున్నాం, రిపోర్టు రాగానే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రెండవది చాలా పీఏసీలలో సిబ్బంది లేరు అంటున్నారు, ఇటీవల అనుమతులు అనుమతులు ఇచ్చాం, ఒక వేళ రీఆర్గనైజేషన్ చేసుకున్న తరువాత ఇంకా సిబ్బంది కావాలంటే గవర్నమెంట్ కన్సిడర్ చేస్తుంది.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నంబరు 3702, postponed at the request of the Member. క్వశ్చన్ నంబర్ 3857 మినిస్టర్ ఫర్ ఫైనాన్స్..

మారుమూల ప్రాంతాలలో పిహెచ్‌సిలు

ప్రశ్న నెం.3857(108)

శ్రీ ఉన్నం హనుమంతరాయ చౌదరి,ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) మారుమూల ప్రాంతాలలో పిహెచ్‌సిలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా;

బి) అయితే, ఏర్పాటు చేయాలని ప్రతిపాదించిన పిహెచ్‌సిల వివరాలేమిటి?

గౌరవ ముఖ్యమంత్రి గారి తరఫున ఆర్థిక, ప్రణాళిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు) గారి సమాధానం

ఎ) అవునండీ.

బి) వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

శాసనసభ్యులు శ్రీ ఉన్నం హనుమంతరాయ చౌదరి గారు ఇచ్చిన నోటీసు
ప్రశ్న నెం. 3857లోని (బి) ఖండానికి సమాధానం

వరుస సంఖ్య	విషయం
1.	విశాఖపట్నం జిల్లా, చోడవరం(మండలం), వెంకన్నపాలెం(గ్రామం)లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
2.	కడప జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గం, దేవగుడి (గ్రామం)లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
3.	ప్రకాశం జిల్లా, వెలిగండ్ల (మండలం), పండువ నాగులవరంలో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
4.	అనంతపురము జిల్లా, కళ్యాణదుర్గం, నారాయణపురంలో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
5.	అనంతపురము జిల్లా, కళ్యాణదుర్గం, చెర్లోపల్లిలో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
6.	నెల్లూరు జిల్లా, బాగోలు (మండలం), జువ్వలదిన్నె (గ్రామం)లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
7.	గుంటూరు జిల్లా, పిడుగురాళ్ల (మండలం), తుమ్మలచెరువులో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
8.	అనంతపురము జిల్లా, కళ్యాణదుర్గం (మండలం), యెనమలదొడ్డిలో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
9.	అనంతపురము జిల్లా, గొడిసెలపల్లిలో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
10.	గుంటూరు జిల్లా, రొంపిచెర్లలో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
11.	ప్రకాశం జిల్లా, రాయవరంలో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
12.	విశాఖపట్నం జిల్లా, నక్కపల్లి (మండలం), చినదొడ్డిగల్లులో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
13.	అనంతపురము జిల్లా, రాప్తాడు నియోజకవర్గం, మాధాపురంలో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
14.	కృష్ణా జిల్లా, విసన్నపేట (మండలం), పుట్రేలులో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
15.	తూర్పు గోదావరి జిల్లా, పత్తిపాడు (మండలం), లింగంపర్తిలో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
16.	నెల్లూరు జిల్లా, కోవూరు (మండలం), పోతిరెడ్డిపాలెం (గ్రామం)లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
17.	నెల్లూరు జిల్లా, ముత్తుకూరు (మండలం), ముసునూరివారిపాలెం (గ్రామం)లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
18.	చిత్తూరు జిల్లా, సోడం (మండలం), పలమంద (గ్రామం)లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
19.	నెల్లూరు జిల్లా, పొదలకూరు (మండలం), తొండేరు (గ్రామం)లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
20.	తూర్పు గోదావరి జిల్లా, గోకవరం (మండలం), జి. కొత్తాల్‌పల్లిలో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
21.	ప్రకాశం జిల్లా, కనిగిరి (మండలం), తాళ్లూరులో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
22.	శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం (మండలం), పెద్దసీధిలో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
23.	శ్రీకాకుళం జిల్లా, సురుబుజ్జి (మండలం), పురుషోత్తపట్నంలో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
24.	ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, అల్లూరు (మండలం), ఉత్తర మోపూరు (గ్రామం)లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.

---

25. తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి గ్రామీణ (మండలం), శాటిలైట్‌లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
26. విచోడవరంలో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
27. చిత్తూరు జిల్లా, శ్రీకాళహస్తి (మండలం), ఎగువవీధి (గ్రామం)లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
28. తూర్పు గోదావరి జిల్లా, తాళ్లరేవు (మండలం), గడిమోగ (గ్రామం)లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
29. గుంటూరు జిల్లా, తుళ్లూరు (మండలం), మందడం (గ్రామం)లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
30. ప్రకాశం జిల్లా, దర్శి (మండలం), కొత్తపల్లి (గ్రామం)లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
31. శ్రీకాకుళం జిల్లా, పొందూరు (మండలం), లోలుగు (గ్రామం)లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
31. కడప జిల్లా, నందలూరు (మండలం), చిన్నయ్యగారిపల్లి (గ్రామం)లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
33. నెల్లూరు జిల్లా, చేజర్ల (మండలం), నాగుల వెల్లటూరు (గ్రామం)లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
34. ప్రకాశం జిల్లా, మార్కాపూర్ (మండలం), రాయవరంలో ప్రతిపాదిత పిహెచ్‌సి.
35. అనంతపురము జిల్లా, నార్పలలోని పిహెచ్‌సి స్థాయిని పెంచడం.
36. విశాఖపట్నం జిల్లా, భీమిలి (మండలం), చిప్పాడు (గ్రామం)లో ప్రతిపాదిత పిహెచ్‌సి.
37. ప్రకాశం జిల్లా, వాలేటివారిపాలెం, నలదలపూర్‌లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
38. చిగురుకోటలో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
39. జివిఎంసి, పెదజాలరి పేట, 7వ వార్డులో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
40. శ్రీకాకుళం జిల్లా, కళ్లేపల్లిలో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
41. గుంటూరు జిల్లా, క్రోసూరు (మండలం), అందుకూరులో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
42. ప్రకాశం జిల్లా, మార్టూరు (మండలం), వాలపర్లలో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
43. నెల్లూరు జిల్లా, పొదలకూరు (మండలం), తొండేరు (గ్రామం)లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
44. అనకాపల్లి మండలం, కుంద్రంలో కొత్త పిహెచ్‌సి మంజూరు.
45. అనంతపురము జిల్లా, రాయదుర్గం, బొమ్మనహాల్ (మండలం), దర్గా హొన్నూరు (గ్రామం)లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
46. చిత్తూరు జిల్లా, సత్యవేడు (మండలం), చామర్తికండ్రిగ (గ్రామం)లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
47. బొబ్బిలిలోని బొబ్బిలి మండలం, గోపాలరాయుడుపేటలో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
48. నెల్లూరు జిల్లా, కొండాపురంలో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి.
49. అనంతపురము జిల్లా, గుంతకల్ (మండలం), పాతకోట చెరువు (గ్రామం)లో పిహెచ్‌సి మంజూరు.

మిస్టర్ స్పీకర్ ః హనుమంత రాయ చౌదరి గారు..

శ్రీ ఉన్నం హనుమంతరాయ చౌదరి (కళ్యాణదుర్గం) ః అధ్యక్షా మారు మూల ప్రాంతంలో ఉన్నటువంటి.. కొన్ని పీహెచ్‌సీలను చేయమని అడగటం జరిగింది. అందులో రెండు మూడు సమాధానాల్లో ఎనుముల దొడ్డి, నారాయణపురం, చెర్లోపల్లి కూడా పరిగణనలోకి తీసుకుందామని చెప్పారు. కాకపోతే నూతిమడుగు, ములకనూరు కూడా చాలా దూర ప్రాంతాలు అటువంటి ప్రాంతాల్లో కూడా ఇవ్వాలని కోరుతునాము. అదేవిధంగా కమ్మతూర్ హాస్పిటల్ అనంతపురం నుండి 80 నుండి 90 కి.మీ.ల దూరంలో ఉంది. మా నియోజకవర్గం నుండి కూడా దాదాపు 30 నుండి 35 కి.మీల దూరం కర్ణాటక

బార్డర్ ఉంది. కంబదూర్ లేదు పావగడ నియోజకవర్గంనకు రెండు మూడు కి మీ.ల దూరం వస్తుంది. అది కూడా పెద్ద ఊరు కాబట్టి తప్పకుండా దానిని 30పడకల హాస్పిటల్‌గా చేయమని కోరు తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః జనార్ధన్ రెడ్డి గారు..

శ్రీ బి.సి. జనార్ధన్ రెడ్డి (బనగానపల్లె) ః మా నియోజకవర్గంలో దాదాపు ఆరు పీహెచ్‌లు ఉండగా నాలుగు పీహెచ్‌సీలలో మాత్రమే సిబ్బంది ఉన్నారు. దాదాపు రెండు సంవత్సరాలు కిందట కట్టిన పీహెచ్ సీల్లో సిబ్బంది లేక పీహెచ్‌సీలు నిరుపయోగంగా పడి ఉన్నాయి. అసాంఘిక శక్తులు అక్కడకు వెళ్లి రాత్రి సమయాల్లో ఆ పీహెచ్‌సీలను పాడు చేయడం, డోర్లు తీసివేయడం జరుగుతోంది. గత అసెంబ్లీ సమావే శాల సమయంలో కూడా తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేశాను. ఏవైతే పీహెచ్‌సీలు కట్టిన తరువాత వెంటనే అక్కడ డాక్టర్లును నియమించి ప్రజలకు సౌకర్యంగా ఉంచాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతు న్నాను. ఇక్కడ ఉండే పీహెచ్‌సీల్లో మంది డాక్టర్లు ఉన్నప్పటికీ సిబ్బంది కొరత చాలా ఉంది. దయచేసి ఆ సిబ్బంది కొరత తీరుస్తారని మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః బుచ్చయ్య చౌదరి గారు..

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి గ్రామీణం)ః అధ్యక్షా, రాజమహేంద్రవరం నగరం నుండి కొన్ని వేల మందిని రిహాబిలేట్ చేయడం జరిగింది. శాటిలైట్ సిటీ అది చంద్రన్న నగరం, రామ చంద్ర నగరం రెండు చోట్ల రాజీవ్ గృహకల్ప అక్కడ దాదాపు 55వేల జనాభా ఉన్నారు. అందరూ కూడా down trodden people రిహాబిలేట్ చేసి అక్కడ పెట్టాం. అక్కడ సరైన వైద్య సౌకర్యాలు లేవు. ఈ మధ్య ముఖ్యమంత్రి గారు అక్కడకు వచ్చినప్పుడు అక్కడ పరిస్థితి చూసి పీహెచ్‌సీ శాంక్షన్ చేస్తామ న్నారు. అధ్యక్షా, మాజీ మంత్రి గారు ఇక్కడే ఉన్నారు అది వారికి కూడా తెలుసు మళ్లా అక్కడ ఒక పది వేల జనాభా కలుస్తున్నారు. హౌసింగ్ నిర్మాణం అవుతుంది దాదాపు 60 నుండి 70వేల మందికి సరైన సదుపాయాలు లేని పరిస్థితి దయచేసి దానిమీద మంత్రి గారు.. ఒక్క సారి మంత్రి గారు వింటే బెటర్ అండి. ఇన్ ఛార్జ్ ఎవరైతే ఉన్నారో వారు నోట్ చేసుకుని.. మాజీ మంత్రి గారు కూడా వారికి తెలుసు కనుక వారికి చెబితే బటర్. బహుశా ఒక 50 సార్లు వారి ఆఫీసు చుట్టూ తిరిగాను. అది ముఖ్యమంత్రి గారు ఇచ్చిన వాగ్ధానం కనుక తక్షణం దానిని మంజూరు చేయవల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః సత్యనారాయణ మూర్తి గారు..

శ్రీ బండారు సత్యనారాయణ మూర్తి (పెందుర్తి)ః ధన్యవాదాలు అధ్యక్షా, రాష్ట్రంలో వైద్యవిధాన పరిషత్తు ఏమో వైష్ణవాలయం అయింది, పీహెచ్‌సీ ఏమో శివాలయం అయింది. గవర్నమెంట్ అంతా కూడా ఏపివివిపి.. ఏపివివిపి (ఆంధ్రప్రదేశ్ వైద్య విధానపరిషత్) బడ్జెట్ వచ్చినా ఏ బడ్జెట్ వచ్చినా ఫండ్ వచ్చినా పీహెచ్‌సీకి వచ్చేసరికి బడ్జెట్‌లో సమస్య వస్తుంది.చాలా హాస్పిటల్స్‌లో గత ఇరవై సంవత్సరాలుగా

ఏదైతే డెంటల్ ఎక్విప్‌మెంట్ ఉన్నాయో .. సిక్... దానిపై బడ్జెట్ లేదు. ఫైనాన్స్ వైద్యం రెండూ ఒకే చోట ఉన్నాయి. అందుచేత లక్ష్మీదేవి, వైద్యం రెండూ ఒకేచోట ఉన్నాయి. తమ ద్వారా గౌరవ ఆర్థిక మంత్రి గారిని కోరుతున్నాను. పీహెచ్‌సీలను కూడా అటు అప్‌గ్రేడ్ కాని బలోపేతం గాని ఎక్విప్‌మెంట్స్ ఇచ్చి ఎప్పుడో పాత నలభై, యాభై సంవత్సరాల కాలం నాటి పీహెచ్‌సీలకు కొత్త భవనాలు ఇచ్చే ఆలోచన కాని ఆధునిక పరికరాలు ఇచ్చే ఆలోచనలు ఉండాలని గౌరవ మంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నాను.

9.50AM.

మిష్టర్ స్పీకర్ః సత్యప్రసాద్‌గారు.

శ్రీ అనగాని సత్యప్రసాద్ (రేపల్లె)ః థాంక్యూ అధ్యక్షా, ఈ రాష్ట్రం ఆరోగ్యవంతంగా ఉండాలని చెప్పి, ఆరోగ్యాంధ్రప్రదేశ్ చేయాలని చెప్పి గౌరవ ముఖ్యమంత్రిగారు పెద్ద ఎత్తున మనకు ఎన్‌టిఆర్ ఆరోగ్య సేవలు కావచ్చు, దాంట్లో రానివి కూడా, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా గాని, బీమా ద్వారా గానీ అందర్నీ ఆదుకోవడం చూస్తున్నాము. అయితే ఈ రిమోట్ ఏరియాల్లో పిహెచ్‌సిలు అభివృద్ధి చేయడం చాలా అవసరం. ముఖ్యంగా మాది తీర ప్రాంతం. రేపల్లె నుంచి గుంటూరు రావడానికి రెండు గంటలు పడుతుంది. అక్కడి నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న తీర ప్రాంతం 9,000 జనాభా ఉన్న ఊళ్లల్లో కూడా మాకు పిహెచ్‌సీలు లేవు. సభ్యులు డా. కామినేని శ్రీనివాసరావుగారు మంత్రిగా ఉన్నప్పుడు ఆయన దృష్టికి కూడా మేము తీసుకెళ్లాము. వారు తప్పకుండా చేస్తామని హామీ కూడా ఇచ్చారు. కొత్తపాలెం, దిండిపాలెం, అడవలదీవి, ఒక్కో గ్రామంలో 9,000 జనాభా ఉంది. ఎందుకంటే క్షేత్ర స్థాయిలో ప్రతీ ఒక్క పథకం కూడా అమలు చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచన ఉంది కాబట్టి తప్పకుండా పిహెచ్‌సిలను పెట్టాలని మీద్వారా కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్ః మినిష్టరుగారు.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో చాలా సమస్యలు ఉన్నాయి కాబట్టే లాస్ట్ ఇయర్ బడ్జెట్ కంటే ఈ సంవత్సరం బడ్జెట్‌లో దాదాపు రూ.1000 కోట్లు పెంచాము. దాదాపు రూ.8,500కోట్లు ఈ సంవత్సరం బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. ఇందాక క్వశ్చన్ కూడా పిహెచ్‌సీలకు సంబంధించిందే వచ్చింది. అప్‌గ్రెడేషన్స్ గాని, పిహెచ్‌సిలు గాని, మిగతా అర్బన్ సబ్ సెంటర్స్‌లో ఏవైతే ఖాళీలున్నాయో వాటన్నిటినీ కూడా ఫిలప్ చేయటానికి చర్యలు తీసుకుంటున్నాము. అందుకే స్టేట్ లెవెల్ కమిటీ వేశాము అని ఇందాక సమాధానంలో కూడా చెప్పడం జరిగింది. ఇప్పుడు అనంతపురం జిల్లా గురించి మాట్లాడారు. దాంట్లో ఇవన్నీ కూడా ప్రపోజల్స్ ఉన్నాయి. ఈ ప్రపోజల్స్ అన్నీ కూడా పరిశీలనలో ఉన్నాయి. దాదాపు 49 ప్రపోజల్స్ ఉన్నాయి. సభ్యులు బుచ్చయ్య చౌదరిగారు చెప్పినట్లు

తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి గ్రామీణ (మండలం), శాటిలైట్‌లో ప్రతిపాదిత కొత్త పిహెచ్‌సి ఉంది. అదేవిధంగా అర్బన్ ఏరియాలో సబ్‌సెంటర్ అడిగారు. అవన్నీ కూడా పరిశీలనలో ఉన్నాయి. ఎందుచేతంటే ఇప్పటికే చాలా రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ విపరీతంగా అవుతుంది. అయినప్పటికీ కూడా హెల్త్‌కు సంబంధించింది కాబట్టి ప్రత్యేక దృష్టితో గౌరవ సభ్యులు చెప్పినవన్నీ కూడా, అప్‌గ్రేడేషన్ చేయటం గాని, కొత్త పిహెచ్‌సీలు పెట్టడం గాని, రిమోట్ ఏరియాల్లో కూడా పిహెచ్‌సిలు పెట్టాలనేది ప్రభుత్వం ఆలోచనగా ఉంది. అందుకనే State Level Committee ఇవన్నీ కూడా పరిశీలిస్తున్నాము. అందుకనే ఈ సంవత్సరం రూ.1,000 కోట్లు పైన బడ్జెట్ కూడా పెంచడం జరిగింది.

MR. SPEAKER: Question No.3645 (109), Minister for Mines.

కడప జిల్లాలో ఇనుము & ఉక్కు కర్మాగారం

ప్రశ్న నెం.3645(109)

సర్వశ్రీ
శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి,
శ్రీ రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి,
శ్రీ పోచిమరెడ్డి రవీంధ్రనాద్ రెడ్డి,
శ్రీ అమ్జత్ భాషా షేక్ బెపరి – ఎం.ఎల్.ఏ.లు.

గౌరవనీయులైన గనులు మరియు భూగర్భ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) వై.ఎస్.ఆర్ కడప జిల్లాలో ఐరన్ మరియు స్టీల్ ఫ్యాక్టరిని ఏర్పాటు చేయడానికి ఏదేని డి.పి.ఆర్ సాధ్య సాధ్యతల నివేదికను తయారు చేయడమవుతున్నదా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేనట్లయితే, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేపట్టేందుకు ఏదేని ప్రతిపాదన ఉందా;

గౌరవనీయులైన గనులు మరియు భూగర్భ శాఖ మంత్రి (శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు) గారి సమాధానం

అ) అవునండీ.

ఆ) కేంద్ర ప్రభుత్వ పి.ఎస్.యు గా ఉన్న మెస్సర్స్ మెకాన్ ఆర్థిక పరమైన సాధ్యా సాధ్యతల నివేదికను తయారు చేసి నివేదికను కెంద్ర ప్రభుత్వ స్టీల్ మంత్రిత్వ శాఖకు సమర్పించడమయింది.

ఇ) లేదండీ.

Met logical & Engineering Consultancy అనే ఒక పి.ఎస్.యు Steel Ministry, Government of India కింద పనిచేసే వాళ్లకి ఈ ఫిజిబిలిటీ రిపోర్టు తయారుచేసే బాధ్యత అప్పజెప్పటం జరిగింది. అది డ్రాఫ్ట్ రిపోర్టు కూడా ఇప్పటికే Steel Ministry, Government of India కు సమర్పించడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: మల్లికార్జున రెడ్డి గారు.

శ్రీ మేడా వెంకట మల్లికార్జున రెడ్డి (రాజంపేట): ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు కడప ఉక్కు కర్మాగారం గురించి మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఈ ఉక్కు కర్మాగారం మన ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం ఎలా జీవనాడో, అలాగే ఈ కడప జిల్లాకు, రాయలసీమకు కూడా ఉక్కు కర్మాగారం అనేది జీవనాడి లాంటిది. ఈ ప్రాజెక్టుకు కావలసిన అవసరాలన్నీ కూడా, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి దాదాపు రూ.25,000 కోట్లు ఖర్చు అవుతుందని అంచనాలు ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ మధ్య కాలంలో 29సార్లు ఢిల్లీకి వెళ్లి ఈ కర్మాగారం గురించి అడగడం, పోరాడటం జరుగుతోంది. నిజంగా ముఖ్యమంత్రిగారికి మేము ధన్యవాదాలను తెలియజేస్తున్నాము. ఎందుకంటే రాయలసీమపైన, కడప జిల్లాపైన అంత ప్రాముఖ్యతను చూపించి ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారు చేస్తున్న కృషికి రాయలసీమలో మేము చాలా సంతోష పడుతున్నాము. కాబట్టి ఈ ఉక్కు కర్మాగారానికి కావలసినవన్నీ కూడా లైమ్‌స్టోన్, ఖనిజ నిక్షేపాలు, తగినంత నీరు పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి తప్పనిసరిగా A.P. Re-organization Act లో ఉన్న ప్రకారం మనకు ఉక్కు కర్మాగారము ఇచ్చి తీరాల్సిందేనని చెప్పి కోరుకుంటూ, అలాగే మన బిజెపి నాయకులు కూడా ఇక్కడ ఉన్నారు. వారు కూడా తప్పనిసరిగా దీని గురించి ప్రయత్నించి కడప ఉక్కు కర్మాగారాన్ని సాధించవలసిందిగా కోరుకుంటున్నాము.

మిస్టర్ స్పీకర్: ఎస్.వి. మోహన్‌రెడ్డిగారు.

శ్రీ ఎస్.వి.మోహన్‌రెడ్డి (కర్నూలు)ః ధన్యవాదాలు అధ్యక్షా. సభ్యులు మల్లికార్జునరెడ్డిగారు చెప్పినట్లు రాయలసీమ పారిశ్రామికంగా చాలా వెనుకబడి ఉంది. అటువంటి తరుణంలో ఈ ఉక్కు కర్మాగారాన్ని ఓపెన్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విశాఖపట్నంలో ఉక్కు కర్మాగారం వస్తే ఏవిధంగా అభివృద్ధి చెందిందో, అదేవిధంగా రాయలసీమ కూడా ఆ విధంగా అభివృద్ధిచెందడానికి అవకాశం ఉంది. ముఖ్యంగా గాలి జనార్ధనరెడ్డిగారు అప్పట్లో కట్టిన ఇండస్ట్రీ. ఆరోజు ఆయనకు జైలుకు పోవడం వలన అది మూతపడటం జరిగింది. కేంద్రప్రభుత్వం సాధ్యాసాధ్యాల మీద కూడా నివేదిక అడిగారు. ఆ నివేదిక కూడా సమర్పించారు. ఇది సాధ్యమవుతుంది, దీనివలన చాలా ఉపయోగం ఉంది, దీనికి కావలసిన Iron ore, ఖనిజ సంపద, నీరు కూడా అందుబాటులో ఉందని చెప్పడం జరిగింది. కాబట్టి కేంద్రప్రభుత్వం మీద రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలి. ఒత్తిడి తీసుకొచ్చి సాధించుకోవల్సినటువంటి అంశం ఇది. ముఖ్యంగా రాయలసీమకు ఇది చాలా ఉపయోగకరమైనది. కాబట్టి దీనిమీద ప్రభుత్వం గట్టిగా... ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం దానిని పెట్టాలంటే వేల కోట్లు కావాలి. ఆర్థికంగా లోటు ఉంది. దానికి కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొని రావాలి. విష్ణుకుమార్ రాజుగారు, బిజెపి నాయకులు కూడా దీనిమీద దృష్టి పెట్టాలి. రాయలసీమకు అది జీవనాడి. దీనిమీద ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుంది, ఒత్తిడి తీసుకొచ్చేదాంట్లో ప్రభుత్వం ఏ దశలో ఉందనేది తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః పల్లె రఘునాథరెడ్డిగారు.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి)ః అధ్యక్షా, గతంలో వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కడప జిల్లాలో ఒక స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటుచేస్తాము, లక్షలాది కోట్లు పెట్టుబడులు పెడతాము, లక్షలాదిమందికి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి లేనిపోని ఆశలు, భ్రమలు కల్పించారు. 12,000 ఎకరాల భూమిని బ్రాహ్మణి స్టీల్ పేరుతో రైతుల పొట్టలు కొట్టి సేకరించారు. తర్వాత ఆయన హామీని నిలబెట్టుకోలేదు. దాని అతీ లేదు గతీ లేదు, పట్టించుకున్న పాపాన పోలేదు. నిరుద్యోగులను నిట్టనిలువున మోసం చేశారు. కేంద్రంలో ఉన్న అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, అప్పటి బిజెపి ప్రభుత్వం ఇద్దరూ ఈ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు భిన్నంగా ఈ రాష్ట్రాన్ని అడ్డుగోలుగా విభజించారు. విభజన చట్టంలో ఒక సహాయం చేస్తామని చెప్పారు. కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుచేస్తాము, అక్కడ లక్షలాది మందికి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవాళ హామీ ఇవ్వడం జరిగింది. మిత్రపక్షం కదా, తప్పకుండా సహాయం చేస్తారని ఇప్పుడు చాలామంది నమ్మారు. అప్పుడేమో వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు మోసం చేశారు, ఇప్పుడేమో బిజెపి ప్రభుత్వం మోసం చేసే ప్రయత్నం చేస్తోంది.

నాలుగు సంవత్సరాలు అయింది, ప్రపోజల్స్ పంపించాము. విభజన చట్టంలో 19 అంశాలున్నాయి. దాంట్లో కడప ఉక్కు కర్మాగారం ఒకటి. దీనిమీద రాయలసీమలో ఉండే ప్రజలంతా ఆశలు పెట్టుకున్నారు. ఎందుకంటే విశాఖపట్నంలో ఫ్యాక్టరీ వస్తే ఏవిధంగా అభివృద్ధి చెందిందో ఈ కడప జిల్లాలో వస్తే చుట్టుపక్కల ఉన్న అనంతపురం, చిత్తూరు, కర్నూలు జిల్లాలు కూడా అభివృద్ధి చెందుతాయని ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికైనా ఒకటే ఈ వేదిక ద్వారా అడుగుతున్నాను అధ్యక్షా. ఈ ఉక్కు కర్మాగారాన్ని... మా బిజెపి నాయకులు ఇక్కడ ఉన్నారు. బిజెపి పార్టీ ఫ్లోర్ లీడరు కూడా ఇక్కడ ఉన్నారు. నిన్న కూడా పట్టిసీమ మీద మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. ఒక చిన్న ఏదో టెక్నికల్ నష్టం వస్తేనే ఎంతో బాధపడ్డాడు.

MR. SPEAKER: Please...

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః లక్షల కోట్ల రూపాయలు వచ్చే దానిమీద వీళ్లు కూడా దృష్టి కేంద్రికరించాలి. కేంద్రప్రభుత్వం ఇప్పటికైనా దానిమీద స్పందించి తొందరగా ఇవ్వాలి. అదే సమయంలో మంత్రిగారిని అడిగేదేమంటే ఎంత భూమి సేకరించారు, డిపిఆర్ పంపించారా, దాంట్లో ఎన్ని కోట్ల పెట్టుబడి మనం అడిగాము, ఎన్ని ఉద్యోగాలు వస్తాయో దానిని కూడా సవివరంగా చెప్పమని మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టరుగారు

శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు (బొబ్బిలి)ః అధ్యక్షా, ఇది A.P. Re-organization Act 2014లో సెక్షన్ 93 కింద 13వ షెడ్యూల్‌లో 3వ పాయింటు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కింద ఒక స్టీల్ ప్లాంట్‌ను కడప జిల్లాలో పెట్టాలని ఉంది. ఆరు నెలల లోపల ఫిజిబిలిటీ రిపోర్టును తయారుచేసి ఇవ్వమని చెప్పడం జరిగింది. దానిప్రకారంగా ముందు ఈ ఫిజిబిలిటీ రిపోర్టు అనేది తయారుచేయటం Steel Authority of India Limited కి కేంద్రప్రభుత్వం అప్పజెప్పటం జరిగింది. మరి వాళ్లు ఇది ఫిజిబిలిటీ లేదు, Financial viability లేదు అని ఒక రిపోర్టు ఇవ్వటం, వెంటనే రాష్ట్రప్రభుత్వం స్పందించి SAIL Authority of India Limited ఈ రిపోర్టు తయారుచేయటంలో అంత సామర్థ్యత లేదు, వాళ్లు తయారుచేసినది కరెక్టుగా లేదని కేంద్రప్రభుత్వాన్ని కన్విన్స్ చేయటం,

10.00 AM

కన్విన్స్ చేసిన తరువాత కేంద్ర ప్రభుత్వం కూడా కొంత అంగీకరించి ఒక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి ఒక స్టీల్ ప్లాంట్ ఈ రీఆర్గనైజేషన్ చట్టంలో ఉందో, ఆ ప్రభుత్వ రెప్రజెంటేటివ్, మన రాష్ట్ర ప్రభుత్వం తరపునుంచి M.D., APMDC Representative, అదేవిధంగా Steel Ministry లో SAIL, Mecon వీరందరితోనూ ఒక టాస్క్‌ఫోర్స్‌ను Joint Secretary, Ministry of Steel ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ టాస్క్‌ఫోర్స్ తొలి మీటింగ్‌లోనే రిపోర్ట్ కరెక్ట్ కాదు, కచ్చితంగా లేదని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం జరిగిందో, దానికి అంగీకరించి ఈ SAIL ని తొలగించి Mecon సంస్థకు అప్పగించడం జరిగింది. ఈ Feasibility Report తయారు చేసి, blast furnace technology ద్వారా Steel Plant establish చేయాలంటే ఏమి చేయాలో చెప్పారు. దాని ప్రకారంగా అప్పటి నుంచి Mecon సంస్థ బాధ్యత తీసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏవిధంగా ఉందో.. ముఖ్యంగా ఏదైతే పదేపదే చెప్పడం జరుగుతుందో, స్టీల్ ప్లాంట్ రావాలంటే captive mines ఉంటే ఫీజిబిలిటి చాలా ఇంప్రూవ్ అయ్యే పరిస్థితి ఉంటుంది. ఒకటి availability of raw material, ఇక్కడ ప్రధానంగా రా మెటీరియల్ iron ore, కాబట్టి availability చూపిస్తున్నాం. Minimum feasibility ఉండాలంటే 3 million tons capacity steel plant పెట్టాల్సిన అవసరం ఉంది.3 million tons capacity కంటే 4.5 Million Metric Tons iron ore అవసరమై ఉంటుంది. అది కూడా 30 సంవత్సరాలకు ఉండాల్సిన అవసరం ఉంది. అదంతా కూడా మాకు ఉంది. అనంతపూర్ జిల్లాలో గానీ, లేకపోతే ప్రకాశం జిల్లాలో గానీ, చిత్తూర్ జిల్లాలో గానీ ఉందని చాలా స్పష్టంగా చెప్పాం. ఏవైతే ఆపరేషన్‌లో ఉండే మైన్స్ అనంతపూర్ జిల్లాలో ఉన్నాయని చూపించి, ఈ మైన్స్ అన్నీ కూడా captive purpose కు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కూడా చాలా స్పష్టంగా చెప్పాం. మరలా టాస్క్‌ఫోర్స్ మీటింగ్ నవంబర్ నెలలో జరగడం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి నన్ను కూడా ఆహ్వానించడం జరిగింది. ఆనాటి Science and Technology Minister Mr.Chowdary garu అందరూ కూడా Minister for Steelతో టాస్క్‌ఫోర్స్ మీటింగ్ జరగడం, ఆ మీటింగ్‌లో.. వైజాగ్‌లో ఒక Auto Grade Steel Plant ను మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నామని, దాని గురించి రాష్ట్ర ప్రభుత్వ ఏమి చేస్తుందో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఏదైతే విభజన చట్టంలో ఉందో కడప స్టీల్ ప్లాంట్ గురించి ముందు మాట్లాడండి, ఆ స్టీల్ ప్లాంట్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రజలందరూ కూడా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం గురించి, దానికి అదనంగా విశాఖపట్నంలో ఇస్తే ఇవ్వండి గానీ కడప స్టీల్ ప్లాంట్ కచ్చితంగా ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలియపరచడం జరిగింది. దాని ప్రకారం మెకాన్ మరలా రావడం, ఏదైతే ఇక్కడ సదుపాయాలు ఉన్నాయో, రా మెటీరియర్ సంపద

ఉందో స్వయంగా చూడడానికి మెకాన్ టీం జనవరి 4, 5 రావడం జరిగింది. కడప జిల్లాలో మైన్స్, భూమిని చూపించామో వాటిని పరిశీలించారు.

అదేకాకుండా ఇందాక గౌరవసభ్యులు చెప్పినట్లుగా విద్యుత్‌కు సంబంధించి, నీటికి సంబంధించిన railway siding కి భూమి కానీయ్యండీ, ఇవన్నీ వారు కోరడం జరిగిందో అవన్నీ ఇస్తామని చెప్పడం జరిగింది. ఇప్పటికే రిపోర్టు తయారైంది, డ్రాఫ్ట్ రిపోర్ట్ స్టీల్ మినిస్ట్రీకి ఇవ్వడం జరిగింది. Last Task Force meeting December 27 న జరిగింది, తరువాత జరగలేదు. ఈసారి Task Force meeting జరిగితే పూర్తిస్థాయిలో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏవైతే చేయాలో అవన్నీ కూడా చేయడం జరిగింది. వారు ఏవైతే డౌట్స్ రైజ్ చేసారో, మన తరపునుంచి కోరారో అవన్నీ కూడా తెలియపరచడం జరిగింది. అలాగే వయబిలిటి కూడా పూర్తి స్థాయిలో ఉండే అవకాశం ఉంది. Captive Mines, enough raw material ఉంది.

(ఈ సందర్భంలో బీజేపిపార్టీ ఫ్లోర్ లీడర్ శ్రీ విష్ణుకుమార్ రాజు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

MR.SPEAKER: Question No. 3757 (110) Minister for HRD.

(Interruptions from Sri P.Vishnu Kumar Raju, BJP Floor Leader)

No please. Please be seated Vishnu Kumar Raju garu.

రాష్ట్రంలో కొత్త ప్రభుత్వ జూనియర్ కళాశాలల స్థాపన

ప్రశ్న నెం.3757(110)

శ్రీ పంచకర్ల రమేష్ బాబు,ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) ప్రభుత్వ జూనియర్ కళాశాలలు లేని మండలాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా;

ఆ) అయితే, కనీసం రాబోయే విద్యా సంవత్సరంలో ఇప్పటికే సర్వే పూర్తయిన మండలాలలో జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేసేందుకు ఏవైనా ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయా?

గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాస రావు)

అ) అవునండీ.

ఆ) ఇతర మండలాల కంటే కళాశాలలు లేని మండలాలకు ప్రాధాన్యం ఇవ్వడమవుతుంది, అంతేగాక ఎక్కువ ప్రతిపాదనలు అందినట్లయితే సాధ్యాసాధ్యతా నివేదికను పరిశీలించిన తరువాత మంజూరు కోసం అనుమతించడమవుతుంది.

మిస్టర్ స్పీకర్ ః రమేశ్ బాబు గారూ.

శ్రీ పంచకర్ల రమేశ్ బాబు (ఎలమంచిలి)ః ధన్యవాదాలు అధ్యక్షా, గౌరవ మంత్రి గారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు లేని మండలాలలో ప్రభుత్వం జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా అంటే అవునండీ అని మంత్రి గారు సమాధానమిచ్చారు. మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో కూడా విద్యకు పెద్దపీట వేసి రూ.25,003 కోట్లు కేటాయింపులు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని, ఆర్థికమంత్రి గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

ఇప్పుడే కాదు, ఎప్పుడు కూడా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వచ్చినా విద్యకు పెద్దపీట వేసి గత సంవత్సరం గానీ, ఈ సంవత్సరం గానీ, గతంలో ప్రభుత్వం ఉన్నప్పుడు అనేక కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు, జూనియర్ కాలేజీలు ఇచ్చిన ప్రభుత్వం ఈ తెలుగుదేశం ప్రభుత్వం. ఈ ప్రభుత్వంలో ఉన్నత విద్య కోసం గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు బీసీ, ఎస్టీ, కాపు కార్పోరేషన్ల ద్వారా ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే వారికి రూ.10 లక్షలు ఇవ్వడం కూడా పెద్దఎత్తున పేదవిద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకుంటున్నారన్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను.

గత సంవత్సరం కూడా విద్యాశాఖ ద్వారా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ స్కూళ్లల్లో క్లాస్ రూమ్స్‌కు, ఫర్నీచర్, టాయ్‌లెట్స్, కాంపౌండ్ వాల్స్‌కు, ప్లేగ్రౌండ్స్‌కు గానీ రూ.5 కోట్లు ఖర్చు పెట్టిన విషయం తెలియజేస్తూ, దానికి గానూ ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. నా నియోజకవర్గానికి రూ.30 కోట్లు కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారిని, విద్యా శాఖ మంత్రి గారిని అభినందిస్తున్నాను. అందరికీ కూడా మంత్రి గారు లెటర్స్ రాసి, ఎవరెవరికి ఎంతెంత కేటాయించారో తెలియజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

విద్యకు పెద్దపీట వేస్తున్న ఈ ప్రభుత్వంలో ప్రయివేటు కాలేజీల్లో చదివే విద్యార్థులు మండలాల్లో, గ్రామాల్లో ఆ ఫీజలు కట్టుకోలేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. పరిశీలిస్తామన్నారు, పరిశీలించడం కాకుండా ప్రతి మండలంలో కూడా ఒక జూనియర్ కాలేజీని ఏర్పాటు చేసి, పేదవారు ఇప్పటికి కూడా కార్పోరేట్ కాలేజీల్లో, ప్రయివేటు కాలేజీల్లో ఫీజులు కట్టలేని పరిస్థితుల్లో ఉన్నారు కాబట్టి వారందరికి కూడా విద్యావకాశాలు కలగజేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః జయనాగేశ్వర రెడ్డి గారూ.

డా.బి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు)ః ధన్యవాదాలు అధ్యక్షా, విద్యకు ప్రాధాన్యం ఇవ్వడం ఈ ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం. అదే విధంగా, మండలాల్లో ఎక్కడైతే కాలేజీలు లేవో వాటి ప్రతిపాదనలు తీసుకోవడం జరుగుతుందని చెప్పిన మంత్రివర్యులు గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 'నీరు–చెట్టు' కార్యక్రమానికి ముఖ్యమంత్రి గారు వచ్చినపుడు నందవరం మండలంలో జూనియర్ కాలేజీని ఇస్తామని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. ఇప్పటికి రెండు సంవత్సరాలు అయ్యింది. ఈ సంవత్సరమన్నా కనీసం ప్రారంభోత్సవం జరిగేటట్లుగా, కాలేజీని పరిగణలోకి తీసుకుంటారా అని తమరి ద్వారా మంత్రివర్యులను అడుగుతున్నాను.

మా ఎమ్మిగనూరులో ఉర్దూ జూనియర్ కాలేజ్ మంజూరు చేశారు, కానీ ఫ్యాకల్టీ లేరని పలుసార్లు మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చాను. ఆ ఫ్యాకల్టీని కూడా.. గెస్ట్ ఫ్యాకల్టీ అని చెప్పారు, ఆ ఫ్యాకల్టీనైనా ఇస్తారా, ఈ జూనియర్ కాలేజీని ప్రారంభిస్తారా అని తమ ద్వారా మంత్రివర్యులను అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః వెంకటేశ్ గారూ.

శ్రీ పెందుర్తి వెంకటేశ్ ః అధ్యక్షా, ప్రతి మండలానికి ఒక జూనియర్ కాలేజీ ప్రతిపాదన ఉందని మంత్రిగారు చెప్పారు. ప్రతిపాదనలు పంపడానికి అక్కడున్న ప్రయివేటు జూనియర్ కాలేజీలను పరిగణిస్తున్నారు. ఆ ప్రయివేటు జూనియర్ కాలేజీలను దృష్టిలో పెట్టుకొని, ఆ మండలానికి ఇన్ని కాలేజీలు ఇచ్చాం, అక్కడ విద్యార్థుల సంఖ్య లేదని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. ఏవైతే ప్రయివేటు జూనియర్ కాలేజీలను ఇచ్చామో అక్కడ సరైన లెక్చరర్ లేకపోవడం, లెక్చరర్స్ లేకపోవడం వల్ల విద్యార్థులు ఆసక్తి చూపించడం లేదు. ప్రయివేటు జూనియర్ కాలేజీలలో ఏవైతే ఇంజనీరింగ్ విద్యార్థులకు ఎలా ఇస్తున్నామో అలాగ ప్రభుత్వ ఫీజులతో 25 శాతం మంది విద్యార్థులకు అవకాశం కల్పించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఆ రకంగా విద్యార్థులకు మేలు చేసినవారమవుతాం. ఇంజనీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు అన్నీ ఉన్న నా రాజానగరం నియోజకవర్గంలో రాజనగరం మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం చాలామందిని బాధపడేలా చేస్తోంది. ఇబ్బందులు పడుతున్నారు. అటు ప్రయివేటు జూనియర్ కళాశాలను కూడా, వారిపై చర్యలు తీసుకుంటూ, వారు స్టాఫ్‌ను పెంచేవిధంగా, విద్యార్థులకు అవకాశం కల్పించాలని మంత్రివర్యులను కోరుతూ ధన్యవాదాలు.

10.10AM

మిస్టర్ల్ స్పీకర్ః శ్రీ గద్దె రామ్మోహన్‌రావు గారూ.

శ్రీ గద్దె రామ్మోహన్‌రావు (విజయవాడ తూర్పు)ః స్పీకర్ సార్, మొట్టమొదటగా నేను శ్రీ గంటా శ్రీనివాసరావు గారిని, అధికారులను, శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని నా నియోజకవర్గంలో జూని యర్ కళాశాలను శాంక్షన్ చేసి, బిల్డింగుకి కావాల్సిన నిధులన్ని సంవత్సరంలోపే సమకూర్చి దానితో బాటు ఫ్యాకల్టీను కూడా ఇచ్చారు, దానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు విజ యవాడ కార్పొరేషన్ వారు కూడా స్థలం ఇచ్చారు. విజయవాడ కార్పొరేషన్ వారు 10 out of 10 గ్రేడ్ వచ్చిన 10వ తరగతి విద్యార్థులకు ఒక రెసిడెన్షియల్ వ్యవస్థను ఏర్పాటు చేసి ఇంటర్మీడియట్ కాలేజీని ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉంది. ఇప్పుడున్న డిగ్రీ కాలేజీని అప్‌గ్రేడ్ చేసి, దానికి మీద భవన నిర్మా ణం కూడా చేపట్టే ఆలోచన ఏమైనా ఉందా అని మంత్రిగారిని కోరుతున్నాను. ఆ ప్రాంతం అంతా వెను కబడినది. దాని వలన ఆ ప్రాంతం అంతా అభివృద్ధి చెందుతుంది. 10గ్రేడ్ వచ్చిన విద్యార్థులకు మనం సర్వీసు చేసినట్టు అవుతుంది. వారికి రెసిడెన్షియల్ వ్యవస్థను కల్పించడానికి గౌరవ మంత్రి

శ్రీ పి. నారాయణగారు అన్ని కూడా సమకూర్చుతానని అన్నారు. అందువలన మన రాష్ట్రంలో భవన నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: శ్రీ ముప్పిడి వెంకటేశ్వరరావు గారూ.

శ్రీ ముప్పిడి వెంకటేశ్వరరావు (గోపాలపురం): అధ్యక్షా, మా నియోజకవర్గానికి గౌరవ ముఖ్య మంత్రిగారు వచ్చినప్పుడు జూనియర్ కళాశాల లేదు. ఎస్సీ రిజర్వ్డ్ నియోజకవర్గం. పేద విద్యార్థులు ఎక్కువగా ఉన్న నియోజకవర్గం కాబట్టి జూనియర్ కళాశాల నియోజకవర్గంలో ఎక్కడా లేదనడం వలన ఇటీవలే జూనియర్ కళాశాలని మంజూరు చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారికి, విద్యాశాఖ మంత్రిగారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కానీ ఈసంవత్సరం నుంచి క్లాసులు ప్రారంభించాల్సిన అవసరముంది. కానీ టీచింగ్, నాన్ టీచింగ్గానీ ఇప్పటివరకు నియామకం జరగ లేదు. కానీ టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ లేకపోవడం వల్ల ఈ సంవత్సరం నుంచి ప్రారంభమయ్యే జూని యర్ కళాశాలకి ఇబ్బంది అవుతోంది. దయచేసి కాలేజీని ఏవిధంగా అయితే మంజూరు చేశారో అలాగే అక్కడ పోస్టులను కూడా వెంటనే మంజూరు చేయాలని చెప్పి తమరి ద్వారా మంత్రివర్యులను కోరుతు న్నాను. ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ.

(ఆ సందర్భంలో చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు : (మైకు లేకుండా) అధ్యక్షా, నా నియోజకవర్గంలో జూనియర్ కాలేజి లేదు.

శ్రీ గంటా శ్రీనివాసరావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు ...

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కో–ఆపరేట్ ...

(ఆ సందర్భంలో చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం) : (మైకు లేకుండా) అధ్యక్షా, మా నియోజకవర్గంలో ఒక్క జూనియర్ కాలేజీ లేదు. ఒక స్కూల్ అప్‌గ్రేడ్ కూడా చేయలేదు.

MR.SPEAKER : Problem is there in every mandal and in every constituency. Please...

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు : (మైకు లేకుండా) అధ్యక్షా,మంత్రిగారు నా నియోజకవర్గంలో ఒకటి కూడా జూనియర్ కాలేజీ లేదు.

శ్రీ గంటా శ్రీనివాసరావు (భీమిలి): అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ రమేష్ బాబు గారు , శ్రీ జయ నాగేశ్వర రెడ్డిగారు, శ్రీ పెందుర్తి వెంకటేష్ గారు, శ్రీ గద్దె రామ్మోహనరావుగారు, శ్రీ ముప్పిడి వెంకటేశ్వర రావు గారు వీళ్లందరు మాట్లాడారు.

(ఆ సందర్భంలో చాలా మంది గౌరవ సభ్యులు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు)

గౌరవ సభ్యులు చెప్పినట్లుగా మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో 3260 జూనియర్ కాలేజీలు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి. ప్రభుత్వ కాలేజీలు 450, ఎయిడెడ్ జూనియర్ కాలేజీలు 124, ప్రైవేటు, unaided వచ్చి 2193 మొత్తం అన్ని కలిపి 3260 జూనియర్ కాలేజీలు ఉన్నాయి. వీటితోబాటు బిసి, ఎస్సీ, ఎస్టీ, కెజిబివి, మోడల్ కాలేజీల్లో కూడా ఇంటర్మీడియట్ క్లాసులు మొదలు పెట్టాం. ఇంటర్మీడియట్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. అయితే కొన్ని మండలాల్లో అటు ప్రభుత్వ జూనియర్ కాలేజీ లేని మండలాలు కొన్ని ఉన్నాయి, అసలు ఏ ప్రైవేటు కాలేజీలు లేని మండలాలు కొన్ని ఉన్నాయి. వీటిల్లో ఖచ్చితంగా కనీసం ప్రతీ మండలానికి ఒక జూనియర్ కాలేజీలు ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చర్యలు తీసు కుంటుంది. ప్రభుత్వం ఇప్పటివరకు 59 ప్రపోజల్స్ వివిధ మండలాల నుంచి అందాయి. వాటిని ఫిజిబిలిటీ కూడా చేసి ఎగ్జామిన్ చేస్తున్నాం. 44 ఎలిజిబుల్‌గా వచ్చాయి.మిగతా 15కి అయితే ఫిజిబిలిటి లేదు. ప్రభుత్వం కొన్ని నార్మ్‌లు పెట్టింది., కాలేజీ టూ కాలేజీ దూరంగానీ అవన్నీ తీసుకొని, స్టూడెంట్స్ strength హైస్కూల్స్‌ని తీసుకొని ఫిజిబిలిటిని డిసైడ్ చేస్తాం. ఏదైతే ఫిజిబిలిటి ఉందో తప్పకుండా కాలేజీలు ప్రారంభిచాలనే ఉద్దేశంతో ఉన్నాం. వీటితోబాటు సభ్యులు చెప్పినవి కొన్ని, గౌరవముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీలు కొన్ని, నేను చూసి అక్కడ ఖచ్చితంగా కాలేజీలు కావాలని

ఫిజిబిలిటీ తెలుసుకొని రెడీ ఉన్న కాలేజీలు కొన్ని ఉన్నాయి. ఇవన్నీ కూడా సాధ్యాసాధ్యాలను పరిశీలించి వచ్చే అకడమిక్ ఇయర్‌కి ఎక్కడైతే ఫిజబిలిటి ఉందో వాటిల్లో జూనియర్ కాలేజీలు మొదలు పెట్టాలని అనుకుంటున్నాం. గౌరవ సభ్యులు అడిగిన ఇష్యూలకు సంబంధించి ఫిజిబిలిటీ ఉంటే తప్పనిసరిగా కన్సిడర్ చేస్తాం.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ అవర్ ఈజ్ ఓవర్ . నౌ షార్ట్ క్వశ్చన్ నెం. 232 మినిస్టర్ ఫర్ ఇండస్ట్రీస్.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 232 శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి,
ఎం.ఎల్.ఎ.,

గౌరవనీయులైన పరిశ్రమలు, చక్కెర శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) నెల్లూరు జిల్లాలోని కొవ్వూరు సహకార చక్కెర ఫ్యాక్టరీని మూసివేసిన విషయం వాస్తవమేనా ;

బి) అయితే, సదరు ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించే ప్రతిపాదన ఏదైనా ఉందా ;

సి) సదరు ఫ్యాక్టరీలో చాలా సంవత్సరముల నుండి పనిచేస్తున్న కార్మికులకు జీతాలను చెల్లించడం లేదన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా ;

డి) అయితే, దీనికి సంబంధించి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి ?

పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి గారు

సమాధానం

ఎ) అవునండీ.

బి) లేదండీ.

సి) అవునండీ. 5-07-2017 తేదీన జరిగిన సమావేశంలో చక్కెర రంగం ఎదుర్కొనే సమస్యలు/వివాదాలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన మంత్రివర్యుల బృందం (జిఓఎం) దృష్టికి సదరు విషయాన్ని తీసుకురావడమయింది.

డి) మంత్రివర్యుల బృందం 5-07-2017 తేదీన జరిగిన తమ సమావేశంలో కొవ్వూరు సిఎస్ఎఫ్ లిమిటెడ్‌తో సహా (6) ఖాయిలాపడ్డ సహకార చక్కెర ఫ్యాక్టరీలకు సంబంధించిన పెండింగులో ఉన్న వేతనాల చెల్లింపు, సంస్థాగత బకాయిల క్లియరెన్స్ మొదలైనటువంటి అంశాలన్నింటినీ చర్చించి, రాష్ట్ర కఠినమైన ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రభుత్వం ఎటువంటి ఆర్థిక సహాయాన్ని అందించే స్థితిలో లేదని తెలియజేసింది.

మిస్టర్ స్పీకర్ : శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి గారు.

శ్రీ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (కోవూరు): అధ్యక్షా, మొట్టమొదటగా మీ ద్వారా గౌరవ మంత్రి గారికి వాస్తవాలు అంగీకరించి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదు కాబట్టి 17కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాల్సిన కార్మికులకు ఆర్థిక పరిస్థితి బాగోలేదని ఇబ్బంది పెట్టేటువంటి ప్రయత్నం చేయడాన్ని దయచేసి .. మంత్రిగారు మాకు కూడా తెలుసు. ఈ రోజు రాష్ట్రం విడిపోయింది. ఈరోజు ఈ రాష్ట్రం అనేక ఆర్థిక సంక్షోభాల్లో ఉంది. అయినప్పటికీ కార్మికుల యొక్క వేతనాలు చెల్లించే విషయంలో తప్పనిసరిగా ప్రభుత్వం చొరవ చూపించాల్సిన అవసరముంది. ఈరోజు నెల్లూరు కార్పొరేషన్‌కి కూత వేటు దూరంలో సుమారుగా 126 ఎకరాల విస్తీర్ణంలో ఈరోజు కొవ్వూరులో షుగర్ ఫ్యాక్టరీ ఉన్న విష యాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇది ఒకసారి చూస్తే 1976-79 సంవత్సరంలో ఈ ఫ్యాక్టరీని నిర్మాణం చేయడం. అనేక సంవత్సరాల పాటు బ్రహ్మాండంగా జాతీయ అంతర్జాతీయ అవార్డులు వచ్చిన టువంటి సంస్థ ఈ కొవ్వూరు షుగర్ ఫ్యాక్టరీ. ఇటువంటి సంస్థకి గత పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేసి పాలక వర్గాలను నియమించకపోవడం వలన మరి ఆనాడు ఎండీలు పనిచేస్తున్నటువంటి వ్యక్తులు అవినీతికి, అరాచకానికి పాల్పడి పూర్తిగా దోపిడీ విధానాల వల్ల ఫ్యాక్టరీలో దారుణంగా ఇబ్బంది పడే పరిస్థి తిని ఈసందర్భంగా గుర్తు చేస్తున్నాను. గత ఐదు సంవత్సరాల నుంచి ఈ ఫ్యాక్టరీని ముంచేటువంటి పరిస్థితి జరిగింది. ఈరోజు చెరకు పండించేటువంటి రైతులు అయోమయంలో ఉండే పరిస్థితిలో ఉన్నారు. దీనితోబాటు అక్కడ ఉన్న మిషనరి అంతా కూడా తుప్పు పట్టిపోయి దేనికి కూడా పనికిరాన టువంటి పరిస్థితి ఏర్పడుతోంది. ఈరోజు ఇబ్బందులు ఉన్నాయి. రాష్ట్రం విడిపోయింది, ఆర్థిక సంక్షోభంలో ఉంది, అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా జన్మభూమి, మాఊరు కార్యక్రమంలో షుగర్ ఫ్యాక్టరీ ఉన్న ప్రాంతంలో సభను ఏర్పాటు చేసినప్పుడు స్వయంగా ఆయన హామీని ఇచ్చారు. ఆ హామీని దయచేసి అమలు చేయండి. రైతుల పక్షాన పనిచే యండి. రైతులకు ఈరోజు 7కోట్ల రూపాయలు. రైతులకు చెల్లించాల్సిన 7కోట్లరూపాయల బకాయిల్ని తెలుగు దేశం ప్రభుత్వం 2014వ సంవత్సరం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో రైతుల పక్షాన ఈ ప్రభుత్వం పనిచేసి తప్పనిసరిగా ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి, ఆర్థిక సంక్షోభం ఉంది అయినప్పటికీ కూడా రైతాంగానికి 7కోట్ల రూపా యలు మరి వాళ్లకు ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించినటువంటి పరిస్థితిని కూడా ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. నేను ఈ సందర్భంగా మనవి చేసేది తప్పనిసరిగా ఈ ఫ్యాక్టరిని తెరిపించేటువంటి

విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీనీ నెరవేర్చాలి. అదేవిధంగా కార్మికులు రోడ్డున పడేటువంటి పరిస్థితి ఉంది.

ఉ.10.20

వారి బిడ్డలను చదివించుకోలేక, వైద్య సదుపాయం పొందులేక చక్కెర కర్మాగారం కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. వారు చక్కెర కర్మాగారం కార్మికులు కావడంతో వారికి తెల్ల రేషన్ కార్డులు కూడా జారీ చేయడంలేదు. దానివలన కార్మికులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి తప్పనిసరిగా చక్కెర కర్మాగారాన్ని పునరుద్ధరించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎస్.అమరనాథరెడ్డి (పలమనేరు)ః అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలోని చక్కెర కర్మాగారాల పరిస్థితి చాలా ఇబ్బందిగా ఉంది. నేను కూడా చెరకు పండించే రైతునే, గ్రామంలోనే ఉంటాను కాబట్టి అన్ని విషయాలు తెలుసు. అందులో ఉండే సాధకబాధకాలు కూడా నాకు తెలుసు. గౌరవసభ్యులు చెప్పినట్లు కోవూరు చక్కెర కర్మాగారం అప్పులలో నడుస్తున్నది. ఈమధ్యనే భూసేకరణలో రూ.77లక్షలు ఆ కర్మాగారానికి వస్తే అందులో రూ.66లక్షలు ఉద్యోగుల పిఎఫ్ అకౌంట్‌లో వేసి మిగతావి జీతాలకు చెల్లించాం. అవి పోను ఇంకా రూ.30 లక్షలు బ్యాంక్ అకౌంట్‌లో జమ చేయడం జరిగింది. ఆ విషయంలో కూడా వారినే నిర్ణయం తీసుకోమని చెప్పడం జరిగింది. రాష్ట్రంలో పది సహకార చక్కెర కర్మాగారాలు ఉంటే వాటిలో ఆరు కర్మాగారాల ఆర్థిక పరిస్థితి బాగాలేక మూతపడ్డాయి. వీటికి సంబంధించి గతంలో నిపుణుల కమిటీని నియమించడం జరిగింది. ఆయా కర్మాగారాలను పునరుద్ధరించడానికి క్యాప్టివ్ పవర్ జనరేషన్‌తోబాటు డిస్టిల్లరీ ఏర్పాటుచేస్తే గానీ వాటిని పునరుద్ధరించలేమని చెప్పారు. ఆ తరవాత వీటి విషయంలో కేబినెట్ సబ్ కమిటీని కూడా వేయడం జరిగింది. కేబినెట్ సబ్ కమిటీ కూడా ఆ కర్మాగారాలు సహకార చట్టం ప్రకారం ఏర్పాటుకావడంతో ప్రభుత్వం వాటిలో నేరుగా జోక్యం చేసుకోవడానికి వీలు లేదు కాబట్టి సహకార చక్కెర కర్మాగారాల సర్వసభ్య సమావేశం ఏర్పాటుచేసి ఆ ఫ్యాక్టరీలను పునరుద్ధరించడానికి వారి నుంచి సూచనలు, సలహాలు ఇవ్వమని కోరాం, కానీ ఆ కర్మాగారాల నుంచి సూచనలు, సలహాలు రాలేదు. ఆ కర్మాగారాలను పునరుద్ధరించి అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులకు భద్రత కల్పించడంతోబాటు రైతులకు, ఉద్యోగులకు అందవలసిన బకాయిలు ఇప్పించే విషయం పరిశీలిస్తున్నాం. రెండు కర్మాగారాలకు చెరకు తోలిన రైతులకు బకాయిలు రూ.15.5కోట్లు ఉంటే వాటిని చెల్లించడానికి ముఖ్యమంత్రిగారు నిధులు విడుదల చేశారు. ఖాయిలాపడిన సహకార కర్మాగారాలలో పనిచేస్తున్న కార్మికులకు, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వాటిని పునరుద్ధరిండంతోబాటు వారికి ఇబ్బంది లేకుండా చేయడం జరుగుతున్నది. అదే విధంగా మంత్రుల బృందం సూచించిన విధంగా సహకార చక్కెర కర్మాగారాలు సర్వసభ్య సమావేశం ఏర్పాటుచేసుకొని వారి నుంచి

సూచనలు, సలహాలు వస్తే గానీ ప్రభుత్వం చర్యలేమీ తీసుకోలేని పరిస్థితి ఉందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Now, Calling Attention under Rule 74. Deputy Chief Minister (Revenue) will make a Statement regarding "Issuance of Pattas to ryots in Anantapur District."

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తిః అనంతపురంలో రైతులకు పట్టాలను జారీచేయడానికి సంబంధించి శాసనసభ్యులు శ్రీ వి.హనుమంతరాయ చౌదరిగారు 74వ నియమం కింద ఇచ్చిన నోటీసు నెం.58కు సావధాన తీర్మానం.

అధ్యక్షా, అనంతపురం జిల్లా తంగేడుకుంట శోత్రియ గ్రామాన్ని తేది.15.05.1979లో ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ గ్రామంలో ఎ.8,476.44 సెంట్ల భూమి ఈకింది విధంగా ఉందిః

పట్టా డ్రై	– ఎ.3944.81సెంట్లు
పట్టా వెట్	–ఎ.47.75సెంట్లు
ఇనాం డ్రై	–ఎ.19.34సెంట్లు
ఇనాం వెట్	– ఎ.1.88సెంట్లు
ఇ.డబ్ల్యు డ్రై	–ఎ.150.90సెంట్లు
పోరంబోకు	–ఎ.4310.76సెంట్లు

ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తర్వాత శోత్రియదారులు గానీ, రైతులు గానీ వారి హక్కులను నిరూపించుకోవడానికి ముందుకు రాలేదు. 2013వ సంవత్సరంలో జాయింట్ కలెక్టర్ మరియు సెటిల్మెంట్ ఆఫీసర్ ఈ భూములను సర్వే చేయడంకోసం ఆరు బృందాలను ఏర్పాటుచేశారు. తంగేడు కుంటతోబాటు శివారు గ్రామాలలో దండోరా వేయడం జరిగింది. రైత్వారీ పట్టాలకోసం దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరడం జరిగింది. 582 మంది రైతులు ఎ.1375.93 సెంట్ల భూమికి రైత్వారీ పట్టాలు ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది. అందులో పరిశీలన తరవాత 307 మంది వ్యక్తులు సమర్పించిన దరఖాస్తులను ఆమోదించి ఎ.772.15 సెంట్ల భూమికి రైత్వారీ పట్టాలు మంజూరు చేయడం జరిగింది.

రెండో విడతగా ఓబులదేవరచెరువు తహశీల్దారు మరియు ఎస్టేట్ మేనేజర్ సమర్పించిన ప్రతిపాదనలు పరిశీలించిన పిదపఎ.177.02సెంట్ల భూమికి రైత్వారీ పట్టాలుమంజూరు చేయడం జరిగింది.

ఇంకా ఎ.369.323సెంట్ల భూమికి సంబంధించి 252 క్లైయింలు సరైన పత్రాలు లేక పెండింగ్‌లో ఉన్నాయి.

మిగులు భూములలో ఉన్న రైతులనుంచి అభ్యర్థనలు వచ్చిన వెంటనే వాటిని పరిశీలించి పరిష్కరిస్తాం. శోత్రియదారుల వారసులనుంచి ఎ.1728.14సెంట్ల భూమికోసం మొత్తం 20 క్లైయింలు పెండింగ్‌లో ఉన్నాయి. హక్కుదారులు, సాగుదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు చూపించకపోవడంవల్ల పార్టీషన్ డీడ్‌గా గానీ, వారి వారసుల వాటాల వివరాలు గానీ, అలాగే శోత్రియదారులనుంచి కొనుగోలు చేసిన భూముల వివరాలు, లింక్ డాక్యుమెంట్లు మొదలైన వివరాలు సమర్పించకపోవడంవల్ల రైత్వారీ పట్టాలకోసం క్లైయింలు పెండింగ్‌లో ఉన్నాయి.

బుక్కపట్నం మండలంలోని నర్సింపల్లి తాండాలో ఆర్‌ఓఎఫ్‌ఆర్ చట్టం ప్రకారం పట్టాలు మంజూరు చేయాల్సిందిగా 56 విన్నపాలు వచ్చాయి. బుక్కపట్నం రేంజ్‌లోని చెర్లోపల్లి రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాకు సంబంధించి ఎ.77.76సెంట్ల భూమిగా గుర్తించడం జరిగింది. తేది.31.12.2016న 52 మంది లబ్ధిదారులతో అధికారులు గ్రామసభ నిర్వహించడం జరిగింది. తేది.28.04.2017వ మరలా సబ్-డివిజన్ స్థాయి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. 45మంది లబ్ధిదారులకు సంబంధించిన సర్వే పని పూర్తయింది. ఏడుగురు లబ్ధిదారులకు సంబంధించిన పని జరుగుతున్నది. ఇది పూర్తయిన వెంటనే తర్వాత పట్టాల జారీకోసం జిల్లా స్థాయి అధికారుల కమిటీ ముందు ఉంచడం జరుగుతుంది. ఆర్‌ఓఎఫ్‌ఆర్ షెడ్యూల్డు తెగలు, ఇతర సంప్రదాయక అటవీ నివాసితుల అటవీ హక్కుల గుర్తింపు చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ వి.హనుమంతరాయ చౌదరిః అధ్యక్షా, ముందుగా అసైన్‌మెంట్ కమిటీ మీటింగులు పెట్టాలని నేను చాలాసార్లు అడిగాను. మంత్రిగారు మాట్లాడుతూ వాటిని రద్దు చేయలేదని అన్నారు. కానీ అక్కడ ఉన్నవారు ఎవరూ ఇవ్వడంలేదు. మా నియోజకవర్గంలో అయ్యగారిపల్లి శోత్రియంలోని రెండు సర్వే నంబర్లలో ఇప్పటికీ పట్టాలు ఇవ్వడంలేదు. సీగలపల్లి గ్రామం రాష్ట్ర సరిహద్దులోనిది. అది కుందేడు మండలంలో ఉంది. ఆ సరిహద్దు గ్రామానికి పరశురామపురం రెండు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఆ గ్రామంలోనివారికి ఎవరికీ తెలియక వారెవరూ పట్టాలు తీసుకోలేదు. వారు చాలాకాలం నుంచి భూములు సాగుచేసుకుంటున్నారు. మనం కొత్తగా తెచ్చిన చట్టం ప్రకారం వారి పాసుపుస్తకాలను రద్దు చేసిన విషయం కూడా వారికి తెలియదు. ఆ విషయం మంత్రివర్యులకు కూడా నేను చెప్పాను. ఆర్‌డీఓ జన్మభూమి కార్యక్రమంలో వచ్చినపుడు కోరగా సర్వే కూడా చేసి సిద్ధంగా ఉంది. కాబట్టి దయచేసి అసైన్ మెంట్ కమిటీ సమావేశం నిర్వహించి వారికి కూడా పట్టాలు ఇప్పించాలి. అలాగే అండేపల్లి గ్రామంలో కూడా భూములున్నాయి. అసైన్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించి ఆ రెండు గ్రామాలలో పట్టాలు ఇప్పించాలని, పట్టాదారులకు పాసుపుస్తకాలు ఇప్పించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథరెడ్డిః అధ్యక్షా, అనంతపురం జిల్లా ఓబులదేవరచెరువు మండలంలో తంగేడు కుంట గ్రామంంలో పది శివారు గ్రామాలకు సంబధించిన వందలాది రైతులకు సంబంధించిన అతి ప్రధానమైన సమస్య. శోత్రియదారులనుంచి 1930నుంచి రైతులు భుములు కొనుక్కొని వ్యవసాయం చేసుకుంటున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఉద్యమాలు చేశారు, కానీ వారికి రైత్వారీ పట్టాలు ఇవ్వలేదు. వారికి పట్టాలు ఇవ్వకపోవడంవలన ఇన్‌పుట్ సబ్సిడీ గానీ, బీమా గానీ, రైతు రుణమాఫీ గానీ, ఇన్‌పుట్ సబ్సిడీగానీ, బ్యాంకుల నుంచి రుణంగానీ, వేరశనగ విత్తనాలతోబాటు ప్రభుత్వ రైతులకు చేకూర్చే ప్రయోజనాలు అనంతపురం జిల్లాలోని ఈ ఒక్క గ్రామానికే అందడంలేదు. 1999 నుంచి 2004వరకు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారి సహకారం వలన 320మందికి పట్టాలిచ్చారు.

10.30 AM

అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాల్లో వారి గురించి పట్టించుకున్న పాపాన పోలేదు.దీనిలో ఇంకా కొంత మంది మిగిలిపోయారని గౌరవ ఉపముఖ్యమంత్రి గారు చెప్పారు. దానికి రెండు కారణాలున్నాయి. లింకు డాక్యుమెంటు లేదనే కారణంతో కొంత మందికి ఇవ్వలేదు. లింకు డాక్యుమెంట్లు అంటే 1988 నుంచి తీసుకుంటుంది కాబట్టి అవి రిజిస్ట్రార్ ఆఫీసులో ఎక్కడా దొరకడం లేదు. ఒరిజినల్ డాక్యుమెంట్లు అంటే ఇవి తాతల కాలంలో రిజిస్టర్ అయ్యాయి. అవి కూడా కొన్ని దొరకడం లేదు. నేను ఉప ముఖ్యమంత్రి గారిని తమరి ద్వారా అడిగేదేమంటే జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారిని నియమించి, అక్కడ ఒక కమిటీ వేసి, ఎంక్వైరీ వేసి, గ్రామసభలు ఏర్పాటు చేసి ఎవరికైతే అర్హత ఉందో, ఎవరికైతే హక్కు ఉందో అటువంటి వాళ్లకు పట్టాలు ఇవ్వాలి. కాలయాపన చేయకుండా నిర్దుష్ట సమయం పెట్టి నెల పెడతారా, రెండు నెలలు పెడతారా తప్పనిసరిగా వాళ్లందరికీ ప్రయోజనాలు చేకూరాలి. ఎందుకంటే దేశంలో ఉండే రైతులందరికీ మనం సాయం చేస్తున్నాం. ఆ గ్రామాలకు మాత్రం రాయితీలు వర్తించడం లేదు. దీనిని ప్రధాన సమస్యగా గుర్తించి ఆ విధంగా చేయాలి.

అధ్యక్షా, నర్సింపల్లి తండా, మదురవేలి తండాకు సంబంధించిన సమస్య గురించి ఉప ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆ అటవీ ప్రాంతంలో గిరిజనులు వ్యవసాయ భూములు చేసుకుంటున్నారు. RoFR Act క్రింద కొంత మందికి విచారణ చేశారు. Village Level Committees, Division Level Committees ఏర్పాటు చేశారు. కానీ District Level Committee ఏర్పాటు చేయలేదు. ఎవరికైనా మిగిలిపోతే దీనిని కాలయాపన చేయకుండా ఉప ముఖ్యమంత్రి గారు అన్నీ రెడీగా ఉన్నాయని సమాధానమిచ్చారు కాబట్టి దయచేసి దీనిమీద 15 రోజులో, 20 రోజులో సమయం తీసుకుని చేయాలి. మూడవ విషయం ఇక్కడ బి.సి.లు కూడా ఉన్నారు. RoFR Act క్రింద

75 సంవత్సరాలు దాటితే వాళ్లకు ఇవ్వొచ్చని నిబంధన ఉందని చెప్పారు. కాబట్టి బి.సి.లకు కూడా ఇవ్వాలి. చివరిగా పచ్చిక బయళ్లు ఉన్నాయి. చాలా సంవత్సరాలుగా వ్యవసాయ భూములు సాగు చేసుకుంటున్నారు. ఆ రైతులు కూడా అనంతపురం జిల్లాలో చాలా మంది ఉన్నారు. వ్యవసాయ భూములు ఏళ్ల తరబడి చేసుకుంటున్నారు. వాళ్లకు అర్హత ఉంది. హక్కుంది. నియమ, నిబంధనలు కూడా వర్తిస్తాయి. వాళ్లకు కూడా ఎక్కడైతే పచ్చిక బయళ్లు ఉన్నాయో ఆ అప్లికేషన్స్ ఎన్ని ఉన్నాయో దానిని కూడా చేయమని అడుగుతున్నాను. అధ్యక్షా, చివరిగా నాలుగు సంవత్సరాలైంది. అసైన్‌మెంటు కమిటీలు ఏర్పాటు చేయలేదు. చాలా మంది ఎదురు చూస్తున్నారు. న్యాయబద్ధమైన కోరిక ఇది. ఉప ముఖ్యమంత్రి గారు ఇక్కడే ఉన్నారు. దయచేసి అసైన్‌మెంటు కమిటీల విషయంలో ఒక నిర్ణయం తీసుకుని ఈ సంవత్సరంలో ఎవరికైతే అర్హత ఉందో, ఎక్కడ అవసరం ఉందో వాళ్లకు ఇచ్చే ప్రయత్నం చేయాలని తమరి ద్వారా ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.కృష్ణమూర్తి: అధ్యక్షా, బుక్కపట్నం మండలంలోని నర్సింపల్లి తండాలో ఏ తగాదా లేదు. పూర్తిగా సర్వే చేయడం జరిగింది. వారికి సంబంధించిన క్లెయిమ్స్ అన్నీ ఇప్పటి వరకు మంజూరు చేయడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. సభ్యులు చెప్పినట్లుగా బి.సి.లకు కూడా దీనిలో స్థానముంది కాబట్టి వారికి కూడా RoFR క్రింద షెడ్యూల్డ్ తెగలకు మరియు ఇతర సంప్రదాయక అటవీ నివాసితులు పోను వీళ్లకు ఇవ్వడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. తంగేడుకుంట గ్రామంలో కొన్ని సంవత్సరాల నుంచి వ్యవసాయం చేసుకుంటున్నారు. గౌరవ సభ్యులు హనుమంతరాయ చౌదరి గారు చెప్పిన విషయం వాస్తవం. వాళ్లు ఎప్పటి నుంచో వ్యవసాయం చేసుకుంటున్నారు కాబట్టి కొంత వరకు సెటిల్‌మెంట్లు జరిగాయని కూడా వారే చెప్పారు. దాదాపుగా పెండింగ్‌లో ఉన్నవి మాత్రమే 252 క్లెయిమ్స్ పెండింగులో ఉన్నాయి. నేను గౌరవ సభ్యుల సూచన మేరకు ఆర్‌డిఒ ఆధ్వర్యంలో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి రెండు లేదా మూడు నెలల్లో సమగ్ర విచారణ జరిపి అర్హులకు పట్టాలిచ్చేలా ఆదేశాలిస్తాము. గౌరవ సభ్యులు కూడా అర్హులైన లబ్ధిదారులను గుర్తించడంలో సహకరించవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, గతంలో అసైన్‌మెంటు కమిటీలు యాక్టివ్‌గా లేవని చెప్పినప్పుడు నన్ను చాలా మంది సభ్యులు తప్పుపట్టారు. సంయుక్త రాష్ట్రంలో ఉన్న అసైన్‌మెంటు కమిటీలు అట్లాగే ఉన్నాయి గానీ అవి యాక్టివ్‌లో లేవు. సభ్యులు అసైన్‌మెంటు కమిటీలు తప్పనిసరిగా వేసి వాటిని యాక్టివ్ చేయాలని వారు కోరడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లి అసైన్‌మెంటు కమిటీలు ఏర్పాటు చేసే విధంగా నేను చర్య తీసుకుంటాను.

MR.SPEAKER: Now under Rule 344 of the Business Rules, to raise the matter regarding "Rural Housing in the State"

UIR 344

గృహనిర్మాణ శాఖ

శ్రీ యుతులు గౌరవ శాసన సభ్యులు శ్రీ వి. ప్రభాకర చౌదరి, శ్రీమతి ఉప్పులేటి కల్పన, శ్రీమతి డా. కిమిడి మృణాళిని, శ్రీ బోండా ఉమా మహేశ్వర రావు మరియు శ్రీ అయితాబత్తుల ఆనందరావు గార్లు గ్రామీణ గృహ నిర్మాణము గురించి రూలు 344 క్రింద ఇచ్చిన నోటిసు నెంబరు: 76 కు గ్రామీణ గృహ నిర్మాణము మరియు సమాచార & పౌర సంబంధాల శాఖామంత్రి గారి ప్రకటన. తేది: 22.03.2018.

శ్రీ కాలవ శ్రీనివాసులు :-

I. పరిచయము:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము గృహనిర్మాణ పధకానికి అత్యున్నత ప్రాధాన్యతను ఇచ్చుచున్నది. అర్హులైన అందరికి 2022 నాటికి ఇంటివసతి కల్పించాలని నిర్ణయించడమైనది. ఇందులోభాగంగా "ఎన్.టి.ఆర్ గృహనిర్మాణ పధకము ద్వారా దారిద్ర్య రేఖకు దిగువనవున్న వారికి గృహములు మంజూరుచేసి, వాటిని లబ్దిదారులే స్వయముగా నిర్మించుకునే విధముగా చర్యలు చేపట్టడమైనది.

వివిధ పధకాలద్వారా మంజూరైన గృహనిర్మాణాలను చేపట్టడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము గృహనిర్మాణ సంస్థను (APSHCL) నోడల్ ఏజెన్సీగా నిర్ణయించడమైనది. ఈ సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ మరియు కేంద్రప్రభుత్వ అనుసంధానముతో వివిధ పధకములు అమలుచేయుచున్నది.

II. ఎ) గృహనిర్మాణ సంస్థ ద్వారా అమలు చేయుచున్న వివిధ గృహనిర్మాణ పధకములు:

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆర్ధికసహాయముతో క్రింద కనపరచిన గృహనిర్మాణ పధకములు రాష్ట్రంలో చేపట్టబడుచున్నవి.

1. ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహనిర్మాణ పధకము - యం.జి.యన్.ఆర్.ఇ .జి.యస్.నిధుల అనుసంధానముతో.
2. ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహనిర్మాణం (గ్రామీణ్) – ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్) మరియు యం.జి.యన్.ఆర్.ఇ .జి.యస్.నిధుల అనుసంధానముతో.
3. ఎన్.టి.ఆర్ .అప్ గ్రేడేషన్ పధకము.
4. ఎన్.టి.ఆర్. పట్టణ గృహనిర్మాణం – ప్రధానమంత్రి ఆవాస్ యోజన(పట్టణ) నిధుల అనుసంధానముతో - బి.యల్.సి. పధకము.

5. హుద్ హుద్ తుఫాను బాధితులకు ఎన్.టి.ఆర్. ప్రత్యేక గృహనిర్మాణ పధకము
6. ఎన్.టి.ఆర్. గృహనిర్మాణ పధకమునకు ముందు మంజూరైనవి.
   i) ఇందిరా ఆవాస్ యోజన (ఐ.ఎ.వై) గృహములు.
   ii) లింటల్ లెవెల్ /రూఫ్ లెవెల్ దశలలో ఉన్న గృహములు.
   iii) బేస్ మెంటు క్రింది స్థాయి / బేస్ మెంట్ స్థాయి దశల గృహములు.

II. (బి) **1983–84 నుండి 2018 – 19 వరకు గృహముల యూనిట్ విలువ (రూపాయిలలో)**

సంవత్సరము	కేటగిరి	పధకము పేరు	సబ్సిడి	ఋణము	లబ్ధిదారుని వాటా	ప్రభుత్వము మంజూరు చేసిన యూనిట్ విలువ.
1983-84	గ్రామీణ	గ్రామీణ శాశ్వత గృహ నిర్మాణ పధకము	2750	3000	250	**6000**
	పట్టణ	పట్టణ శాశ్వత గృహ నిర్మాణ పధకము	1000	7700	300	**9000**
1994-95	గ్రామీణ	గ్రామీణ శాశ్వత గృహ నిర్మాణ పధకము	4750	5000	250	**10000**
	పట్టణ	పట్టణ శాశ్వత గృహ నిర్మాణ పధకము	1000	11700	300	**13000**
1999-2000	గ్రామీణ	గ్రామీణ శాశ్వత గృహ నిర్మాణ పధకము	7000	10000	500	**17500**
	పట్టణ	పట్టణ శాశ్వత గృహ నిర్మాణ పధకము	3000	20000	2000	**25000**
2003-04	గ్రామీణ	గ్రామీణ శాశ్వత గృహ నిర్మాణ పధకము	7000	15000	500	**22500**
	పట్టణ	పట్టణ శాశ్వత గృహ నిర్మాణ పధకము	3000	25000	2000	**30000**
2004-05	గ్రామీణ	గ్రామీణ శాశ్వత గృహ నిర్మాణ పధకము	7000	17500	500	**25000**
	పట్టణ	పట్టణ శాశ్వత గృహ నిర్మాణ పధకము	3000	35000	2000	**40000**
2011-12	గ్రామీణ	గ్రామీణ శాశ్వత గృహ నిర్మాణ పధకము	13200	31300	500	**45000**
	పట్టణ	పట్టణ శాశ్వత గృహ నిర్మాణ పధకము	6000	47000	2000	**55000**
2012-13	గ్రామీణ	గ్రామీణ శాశ్వత గృహ నిర్మాణ పధకము	13200	31300	500	**45000**
	పట్టణ	పట్టణ శాశ్వత గృహ నిర్మాణ పధకము	6000	47000	2000	**55000**
2013-14	గ్రామీణ	గ్రామీణ శాశ్వత గృహ నిర్మాణ పధకము	20500	47500	2000	**70000**
	పట్టణ	పట్టణ శాశ్వత గృహ నిర్మాణ పధకము	9000	66000	5000	**80000**
2015-16 నుండి 2018-19 వరకు	గ్రామీణ	గ్రామీణ శాశ్వత గృహ నిర్మాణ పధకము	150000	0	0	**150000**
2016-17 & 2017-18	పట్టణ	పట్టణ శాశ్వత గృహ నిర్మాణ పధకము	250000	75000	25000	**350000**

III. (ఎ) జూన్ 2014 నుండి పథకముల వారీగా పూర్తి అయిన ఇండ్లు.

క్రమ సంఖ్య	సంవత్సరము	పథకము	మంజూరైన ఇండ్లు	ప్రాజెక్టు విలువ (రూ.కోట్లలో)	జూన్ 2014 నుండి పూర్తి అయిన ఇండ్లు	ఖర్చు అయిన నిధులు (రూ.కోట్లలో)
	ఎన్.టిఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకము					
1	2015-16	ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహనిర్మాణ పథకము	86	1.29	86	1.29
2	2015-16	ఎన్.టి.ఆర్ ప్రత్యేక గృహనిర్మాణ పథకము(హుద్ హుద్)	**9,170**	**396.01**	**7036**	307.64
3	2016-17	ఎన్.టి.ఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకము	2,00,000	3000.00	134740	1256.56
4	2016-17	ఎన్.టి.ఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకము(గ్రామీణ్)	72,885	1457.70	20936	329.20
5	2016-17	ఎన్.టి.ఆర్ పట్టణ గృహనిర్మాణ పథకము(బి.ఎల్.సి)	31,401	1099.04	19470	445.19
6	2017-18	ఎన్.టి.ఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకము	2,00,000	3000.00	38580	441.63
7	2017-18	ఎన్.టి.ఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకము(గ్రామీణ్)	48,058	961.16	213	5.96
8	2017-18	ఎన్.టి.ఆర్ పట్టణ గృహనిర్మాణ పథకము(బి.ఎల్.సి)	126939	4442.87	0	0.82
9	2018-19	ఎన్.టి.ఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకము	2,00,000	3000.00	0	160.77
		మొత్తము	**888539**	**17358.07**	**221061**	**2949.06**
10	**ఎన్.టి.ఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకము మునుపటివి**		440426	2839.06	199480	1643.93
	పథకముల మొత్తము		**1328965**	**20197.13**	**420541**	**4592.99**

III. (బి) 2015–16 నుండి 2017–18 వరకు సాధించిన ఇళ్ళ ప్రగతి

సంవత్సరము	పూర్తి అయిన గృహములు			
	గ్రామీణ	పట్టణ	మొత్తం	ఖర్చు అయిన నిధులు (రూ.కోట్లలో)
2015-2016	62,584	2,967	65,551	503.38
2016-2017	47,851	5,016	52,867	668.51
2017-2018 (01.04.2017 నుండి 28.02.2018 వరకు)	245982	24137	270119	2970.48
మొత్తం:	**356417**	**32120**	**388537**	**4142.37**

III. (సి) 2017–18 సంవత్సరములో సాధించిన ఇళ్ళ ప్రగతి

క్రమ సంఖ్య	పథకము	పూర్తి అయిన ఇండ్లు	ఖర్చు అయిన నిధులు (రూ.కోట్లలో)
1	ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహనిర్మాణ పథకము	178324	1709.99
2	ఎన్.టి.ఆర్. పట్టణ గృహనిర్మాణ పథకము (పి ఎం ఎ వై ㅁ బి.ఎల్.సి)	24137	434.60
3	ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహనిర్మాణ పథకము (గ్రామీణ్)	22296	447.63
4	ప్రీ ఎన్.టి.ఆర్. గృహనిర్మాణము	44362	378.26
	మొత్తం:	**270119**	**2970.48**

2017-18 సంవత్సరమునకు రూ 1714.87.కోట్లు బడ్జెట్ కేటాయించగా, ఇప్పటికే రూ 2970.48.కోట్లు ఖర్చు చేయడం జరిగింది. మరియు దీనికి అదనముగా ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ గ్రాంట్ నుండి రూ. **400 కోట్లు** ఖర్చు చేయడమైనది. గౌ ||ముఖ్యమంత్రి గారు గృహనిర్మాణ సంస్థ కు అవసరమైన ఋణంను ఆర్థిక సంస్థల నుండి పొందుటకు అనుమతించినారు. రాష్ట్రం ఎంతటి ఆర్థిక ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నా ,ప్రభుత్వం గృహ నిర్మాణానికి పెద్ద పీట వేసి , నిధుల కొరత లేకుండా అన్ని చర్యలు తీసికొన్నది.

III (డి) 2018–19 సంవత్సరము లో గృహ నిర్మాణమునకు ఆర్థిక కేటాయింపులు:

(ఎ) **2018–19** ఆర్థిక సంవత్సరానికి గాను గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.3679.53 కోట్లు కేటాయించినది.

వ. నెం	పథకం	బడ్జెట్ లో కేటాయించిన నిధులు (రూ. లక్ష ల లో)			
		సి ఎ ఎస్ పి (కేంద్ర ప్రభుత్వ వాటా)	సబ్సిడీ (Under SDP)	ఋణము (under SDP)	మొత్తము బడ్జెట్
1	2	3	4	5	6
I	రెవెన్యు వ్యయము				
1	ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహనిర్మాణ పథకము	---	30707.00	---	30707.00
2	ఎన్.టి.ఆర్. పట్టణ గృహనిర్మాణ పథకము (పి ఎం ఎ వై ౼ బి.ఎల్.సి)	109642.00	73094.66	---	182736.66
3	ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహనిర్మాణ పథకము (గ్రామీణ్)	38371.32	27080.88	---	65452.20
4	మేనేజిరియల్ సబ్సిడీ	---	12500.00	---	12500.00
5	కాస్ట్ డైరక్టరేట్	---	29.87	---	29.87
6	కాస్ట్ ఆఫ్ హౌసింగ్ సెక్రటేరియట్	---	247.74	---	247.74
7	ఇళ్ళ కొరకు భూమి కొనుగోలు వ్యయము	---	50000.00	---	50000.00
8	ఆర్థిక సంస్థలకు తిరిగి చెల్లింపులు	---	18402.00	---	18402.00
	మొత్తము రెవెన్యు వ్యయము	**148013.32**	**212062.15**	**0.00**	**360075.47**
II	మూలధన వ్యయము				
1	లోన్ ఫర్ హౌసింగ్	0.00	0.00	7877.81	7877.81
	మొత్తము మూలధన వ్యయము	**0.00**	**0.00**	**7877.81**	**7877.81**
	మొత్తము హౌసింగ్ బడ్జెట్ ఎస్టిమేషన్ 2018-19	**148013.32**	**212062.15**	**7877.81**	**367953.28**

(బి) **పైన తెలిపిన బడ్జెట్ నుండి 2018-19 ఆర్థిక సంవత్సరములో సాధించాల్సిన గృహముల ప్రగతి** (పథకముల వారీగా)

1). ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహనిర్మాణ పథకము -- 2,00,000 గృహములు
2). ప్రీ ఎన్.టి.ఆర్. గృహనిర్మాణ పథకము -- 1,87,189 ,,
3) ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహనిర్మాణ పథకము (గ్రామీణ్) -- 50,000 ,,
4) ఎన్.టి.ఆర్. పట్టణ గృహనిర్మాణ పథకము (పి ఎం ఎ వై ౼ బి.ఎల్.సి) -- 1,26,939 ,,

----

మొత్తము -- **5,64,128** ,,

- **2018–19** ఆర్థిక సంవత్సరానికి గాను 5,64,128 గృహముల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.3679.53 కోట్లు కేటాయించినది. దీనిలో షెడ్యుల్ కులములకు గాను రూ. 853.3 కోట్లు మరియు షెడ్యుల్ తెగలకు రూ. 294.02 కోట్లు కేటాయించినది. గృహనిర్మాణ సంస్థ కు నిధుల సమీకరణ కొరకు రూ. 6189 కోట్ల వరకు ఆర్థిక సంస్థల నుండి ఋణము తీసుకొనుట కొరకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం జరిగినది.

02.06.2014 నుండి ప్రగతి నివేదిక:

- 02.06.2014 నుండి 6,88,539 గృహములు ఎన్ టి ఆర్ గృహ నిర్మాణ పధకము క్రింద (**2018–19** ఆర్ధిక సంవత్సరమునకు కి సంబంధించిన 2,00,000 గృహములు మినహాయించి) రూ. 14,361.68 కోట్ల ప్రాజెక్టు వ్యయము తో మంజూరు చేయగా, వాటిలో 2,21,061 గృహముల నిర్మాణము పూర్తి అయినది.
- దీనికి అదనముగా ఎన్టీఆర్ పధకమునకు ముందు ఉన్న 4,40,426 గృహములను, రూ. 2839.06 కోట్ల వ్యయము తో పూర్తి చేయుటకు నిర్ణయించగా అందులో 1,99,480 గృహముల నిర్మాణం పూర్తి కాబడినవి.
- పధకముల వారీ గా ప్రగతి మరియు వ్యయము వివరములు

వ. సం	పధకము	నిర్మాణము చేపట్టబడిన గృహములు	పూర్తి అయిన గృహములు	ఇంకా పూర్తి కావలసిన గృహములు
	ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహ నిర్మాణ పధకము			
1	ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహ నిర్మాణ పధకము 2015-16	86	86	0
2	ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహ నిర్మాణ పధకము 2016-17	200000	134740	65260
3	ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహ నిర్మాణ పధకము (గ్రామీణ) 2016-17	72885	20936	51949
4	ఎన్.టి.ఆర్. పట్టణ గృహ నిర్మాణ పధకము (బి ఎల్ సి) 2016-17	31401	19470	11931
5	ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహ నిర్మాణ పధకము 2017-18	200000	38580	161420
6	ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహ నిర్మాణ పధకము (గ్రామీణ) 2017-18	48058	213	47845
7	ఎన్.టి.ఆర్ ప్రత్యేక గృహనిర్మాణ పధకము(హుద్ హుద్)	9170	7036	2134
8	ఎన్.టి.ఆర్. పట్టణ గృహ నిర్మాణ పధకము (బి ఎల్ సి) 2017-18	126939	0	126939
	మొత్తము (2017-18 వరకు)	**688539**	**221061**	**467478**
	ప్రీ ఎన్.టి.ఆర్. గృహనిర్మాణ పధకము			
8	ప్రీ ఎన్.టి.ఆర్. గృహనిర్మాణ పధకము	440426	199480	240946
	ప్రీ ఎన్.టి.ఆర్. మొత్తము గృహములు	**1128965**	**4,20,541**	**708424**
	ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహ నిర్మాణ పధకము 2018-19	200000	**0**	**200000**
	మొత్తము	**13,28,965**	**4,20,541**	**9,08,424**

IV. ఎన్.టి.ఆర్ గృహ నిర్మాణ పథకముల ముఖ్యాంశములు:

(ఎ) **ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహ నిర్మాణ పథకము – యం.జి.ఎన్.ఆర్.ఇ.జి.యస్. నిధుల అనుసంధానముతో:**

పథకము యొక్క ముఖ్య అంశములు:

(ఎ) **నిర్మాణ పద్ధతి** : లబ్ధిదారుడు స్వయముగా నిర్మించుకొనుట

(బి) **ఇటి వైశాల్యం:** 200 చ.అ.లు తక్కువ కాకుండా మరియు 750 చ.అ.లు మించకుండా, మరుగుదొడ్డి వైశాల్యము అదనము .

(సి)**ఇటి విలువ:** రూ.1,50,000/- ల యూనిట్ విలువతో యం.జి.యన్.ఆర్.ఇ.జి.యస్. నిధుల అనుసంధానముతో ఈ క్రింది తెలుపబడిన విధముగా మంజూరు చేయబడినది.

	వివరములు	రూ.ల లో
i.	రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడి	: 92,000
ii.	రాష్ట్ర ప్రభుత్వ అదనపు సబ్సిడి (మరుగుదొడ్డి నిర్మాణానికి)	: 3,000
iii.	యం.జి.యన్.ఆర్.ఇ.జి.యస్. పథకము అనుసంధానము ద్వారా	: 55,000
	మొత్తం యూనిట్ విలువ	**: 1,50,000**

(డి) మహాత్మాగాంధి గ్రామీణ ఉపాధిహామీ పథకము

	అనుసంధాన వివరములు	: (రూ.ల లో)
i.	90 రోజుల పనిదినములకు	: 17,460
ii.	ఇటుకలు / బ్లాకుల తయారీ కొరకు	: 25,540
iii.	మరుగుదొడ్డి నిర్మాణము కొరకు	: 12,000
	మొత్తము	**: 55,000**

(ఇ) **వివిధ రకముల నమూనా ప్లాన్లు** : వివిధ ప్రాంతాల భౌగోళిక పరిస్థితులకు అనుకూలించే విధముగా సూచనాత్మక ప్లానులను లబ్ధిదారులకు అందుబాటులో ఉంచడమైనది.

బి) ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహ నిర్మాణం (గ్రామీణ్) – ప్రధానమంత్రి ఆవాసయోజన (గ్రామీణ్) మరియు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీపథకముల అనుసంధానముతో.

(ఏ) 2016–17 సంవత్సరము నుండి కేంద్రప్రభుత్వం ఇందిరా అవాస్ యోజన పథకమును రూపాంతరముతో పి.ఎమ్.ఎ.వై (గ్రామీణ్) పథకముగా ప్రవేశపెట్టడం జరిగినది.

(బి)పి.ఎమ్.ఎ.వై.(జి) మరియు యం.జి.యన్.ఆర్.ఇ.జి.యస్. పథకముల అనుసంధానంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ఎన్.టి.ఆర్. గ్రామీణ గృహనిర్మాణ పథకము (గ్రామీణ్) నామకరణముతో నూతన గృహనిర్మాణ పథకమును మొదలుపెట్టడం జరిగినది.

(సి) నిర్మాణ పద్ధతి: లబ్ధిదారుడు స్వయముగా గృహ నిర్మాణము చేపట్టవలసియున్నది.

(డి) ఇంటి వైశాల్యము: సరళీకృత గృహ నమూనాతో 275 చదరపు అడుగుల నుండి 750చదరపు అడుగుల వరకు మరుగు దొడ్డితో కలిపి గృహ నిర్మాణము చేపట్టవచ్చును.

(ఇ) ఇంటి మంజూరు విలువ: పి.యం.ఏ.వై. మార్గదర్శకములననుసరించి ఇంటి నిర్మాణ విలువ సమతల / మైదాన ప్రదేశాలలో రూ.1,20,000/- మరియు ఇంటిగ్రేటెడ్ యాక్షన్ ప్లాన్ (ఐ.ఏ.పి.) జిల్లాల్లో అనగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం మరియు తూర్పుగోదావరి జిల్లాలలో రూ.1,30,000/-లుగా మంజూరు చేయబడును. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో చేపట్టు ఈ పథకము యొక్క నిధులు విడుదల 60:40 నిష్పత్తిలో ఉండును. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ఈ పథకము క్రింద ఇంటి మంజూరు విలువను మైదాన మరియు ఐ.ఏ.పి. ప్రాంతములలో సమానముగా రూ.2,00,000/-లుగా నిర్ణయించి యం.జి.యన్.ఆర్.జి.యస్. అనుసంధానముతో అమలు చేయుచున్నది.

ఇంటి మంజూరు విలువ వివరములు: (రూ.లలో)		**Plain** జిల్లాలకు	**IAP** జిల్లాలకు
కేంద్ర ప్రభుత్వ సబ్సిడి	:	72,000	78,000
రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడి	:	48,000	52,000
మహాత్మాగాంధి గ్రామీణ ఉపాధిహామీ పథకము అనుసంధానము ద్వారా	:	58,260	58,260

రాష్ట్ర ప్రభుత్వ అదనపు సబ్సిడి (మరుగుదొడ్డి నిర్మాణానికి)	:	3,000	3,000
రాష్ట్ర ప్రభుత్వ ఋణము	:	18,740	8,740
మొత్తం యూనిట్ విలువ	:	**2,00,000**	**2,00,000**

(ఎఫ్) మహాత్మాగాంధి గ్రామీణ ఉపాధిహామీ పథకము అనుసంధాన వివరములు:(రూ.లలో)

90 రోజుల పనిదినములకు	:	17,460
ఇటుకలు/బ్లాకుల తయారి కొరకు	:	28,800
మరుగుదొడ్డి నిర్మాణము కొరకు	:	12,000
మొత్తము	:	**58,260**

(జి) కేటగిరీల వారీగా కేటాయింపుల వివరములు: షెడ్యూలు కులములు మరియు షెడ్యూలు తెగలువారికి – 60%, అల్ప సంఖ్య వర్గముల వారికి – 5.98% మరియు మిగిలిన గృహములు ఇతరులకు – 34.02%. పై కేటగిరీల వారీ కేటాయింపులలో 3% గృహములను దివ్యాంగులకు (కనీసం 40% అంగవైకల్యం) మంజూరు చేయవలెను.

(హెచ్) లబ్దిదారుల ఎంపిక మరియు గృహముల మంజూరు: కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ 13 అంశముల మినహాయింపు తదుపరి అందజేసిన 2011 వ సంవత్సరము సామాజిక ఆర్థిక కుల గణన (యస్.ఇ.సి.సి.) సమాచారం ప్రకారం లబ్దిదారుల జాబితాను గ్రామసభలలో నిర్ధారించిన తదుపరి లబ్దిదారులను ఎంపిక చేసి గృహములను మంజూరు చేయవలసియున్నది.

సి) ఎన్.టి.ఆర్ పట్టణ గృహ నిర్మాణ పథకము □ ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) పథకంతో అనుసంధానము – బెనిఫిషియరి లెడ్ కన్ స్ట్రక్ షన్ (బి.యల్.సి)

- ఈ పథకము క్రింద కుటుంబ సంవత్సర ఆదాయము 3 లక్షల రూపాయల వరకు ఉన్న పట్టణ పేదలు వ్యక్తిగతముగా ఇళ్ళు నిర్మించుకొనుటకు అవకాశం కల్పిస్తుంది.
- ఇట్టి లబ్ధిదారులందరిని ఇంటిమంజూరు కొరకు గుర్తించి సమగ్ర నివేదికను సమర్పించ వలసి వుంటుంది.
- కేంద్రప్రభుత్వ వాటాగా ప్రతి ఇంటికి 1.50 లక్షల రూపాయిలు ఆర్థిక సహాయం చెల్లిస్తుంది.
- ఈ పథకము క్రింద ఇంటి వైశాల్యము 30 చ.మీలకు తగ్గకుండా ఉండవలెను.
- పట్టణ పేదలు స్వంత పక్కా ఇల్లు భారత దేశంలో ఎక్కడా కలిగి ఉండనివారు.

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థను లబ్ధిదారులచే నిర్మించు ఇళ్ళు నిర్మాణము కొరకు (బి.యల్.సి) కార్యనిర్వాహక సంస్థగా ఉత్తర్వులు జారీ చేసినది.

క్రమ సంఖ్య	వివరములు	యూనిట్ విలువ (రూ. లక్షలలో)
1	భారత ప్రభుత్వం సబ్సిడి	1.50
2	ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సబ్సిడి	1.00
3	లబ్ధిదారుల వాటా	0.25
4	బ్యాంకు ఋణము	0.75
	మొత్తం:	**3.50**

- **కేటగిరీల వారీగ కేటాయింపులు**: సవివర ప్రాజెక్ట్ నివేదిక (డి.పి.ఆర్) లో రూపొందించిన కేటగిరీ ప్రతిపాదనల ప్రకారంగా ఇండ్లు మంజూరు చేయబడినవి.
- **నిర్మాణ పద్ధతి**: లబ్ధిదారులు స్వంతముగా నిర్మించుకొనవలెను.
- **ఇంటి లోపల వైశాల్యము (కార్పెట్ ఏరియా)** : ఇళ్ళను 30 చ.మీ. (323 చ.అ) తక్కువ కాకుండా నిర్మించుకొనుటకు, వివిద నమూనా ప్లాన్లు లబ్ధిదారులకు అందుబాటులో కలవు.
- **అర్హత**: లబ్ధిదారులు పురపాలక ప్రాంతాల పరిధిలో నివసించే వారైయుండి, ఆధార్ కార్డ్ కలిగియుండాలి. పురపాలక ప్రాంతాలపరిధిలో లబ్ధిదారులు స్వంత / ప్రభుత్వం కేటాయించిన స్థలం కలిగి ఉండాలి. భారత దేశంలో ఎక్కడా పక్కా గృహము కలిగి వుండరాదు.
- **బ్యాంకు ద్వారా ఋణసహాయం**: ఋణం అవసరమైన లబ్ధిదారులకు బ్యాంకులు ద్వారా ఋణ సౌకర్యం అందించుటకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకొంటుంది.
- **నిర్మాణ దశల వారీగా చెల్లింపులు**:

గృహనిర్మాణ స్థాయి	గృహ నిర్మాణ సంస్థ ద్వారా (రూ. లక్షలలో)	లబ్ధి దారుని స్వంత ఖర్చు /బ్యాంకు ఋణం (రూ. లక్షలలో)	మొత్తం (రూ. లక్షలలో)
బేస్ మెంట్ లెవల్	0.25	0.75	1.00
రూఫ్ లెవల్	0.75	0.25	1.00
రూఫ్ లెవల్ నుండి రూఫ్ పూర్తి స్థాయి	1.00	-	1.00
రూఫ్ పూర్తి స్థాయి నుండి ఇంటి నిర్మాణ ము పూర్తి	0.50	-	0.50
మొత్తం	**2.50**	**1.00**	**3.50**

డి) **హుద్ హుద్ తుఫాన్ బాధితుల కొరకు ఎన్.టి.ఆర్ ప్రత్యేక గృహ నిర్మాణము:**

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము హుద్ హుద్ తుఫాన్ బాధితుల కొరకు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతములలో 9,170 గృహములు రూ. 396.01 కోట్ల విలువతో మంజూరు చేయడమైనది.
- ఒక్కొక్క ఇంటికి గ్రామీణ ప్రాంతములలో రూ.3.98 లక్షల నుండి రూ.5.36 లక్షలు మంజూరు చేయుట జరిగినది.
- హుద్ హుద్ తుఫాన్ బాధితులకు నిర్మించుచున్న కాలనీలలో మౌలిక సదుపాయములు సమకూర్చుటకు గాను రూ.80.00 కోట్ల రూపాయిల నిధులు మంజూరు చేయడమైనది.
- ఈ పథకమునకు మంజూరు కాబడిన మొత్తము రూ.476.01 కోట్లు (రూ.396.01 + రూ.80.00) 50:50 నిష్పత్తిలో ప్రభుత్వము మరియు దాతలు భరించునట్లుగా నిర్ణయించడమైనది.
- పైన తెలిపిన యూనిట్ విలువలలో గ్రామీణ ప్రాంత లబ్దిదారులనుండి రూ.5000/- చొప్పున మరియు పట్టణ ప్రాంత లబ్దిదారులనుండి రూ.10,000/- చొప్పున లబ్దిదారుల వాటా గా వసూలు చేయవలసియున్నది.

ఇ) **ఎన్.టి.ఆర్ అప్ గ్రేడేషన్ పథకము (గృహ మరమ్మత్తులు):**

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము 2004 సంవత్సరము కంటె ముందు నిర్మించి నివాస యోగ్యముగా లేని ఇళ్ళ మరమ్మత్తులకు గాను రూ.150.00 కోట్లు మంజూరు చేసినది.
- లబ్దిదారుల ఎంపిక జిల్లా అధికార యంత్రాంగము ద్వారా జన్మభూమి కమిటీ అధ్వర్యంలో జరుగుతుంది.
- ఇంటి మరమ్మత్తు కొరకు ఒక్కొక్క ఇంటికి గరిష్టముగా రూ. 10,000/- అర్ధికసహాయం మంజూరుచేయడం జరుగుతున్నది.

ఎఫ్) **బి.బి.ఎల్/బి.ఎల్ మరియు ఎల్.ఎల్/ఆర్.ఎల్ గృహములు:**

(ఎ) గత ప్రభుత్వ హయాంలో మంజూరు కాబడి లింటల్ / రూఫ్ లెవల్ స్థాయిలో నిలిచి పోయిన 1,15,801 ఇళ్ళు మరియు బి.బి.ఎల్/బి.ఎల్ స్థాయిలో నిలిచి పోయిన 1,78,108 ఇళ్ళు పూర్తి చేయుటకు యూనిట్ కాస్ట్ కు అదనముగా ప్రతి ఇంటికి రూ.25,000/- ఈ

ప్రభుత్వం ద్వారా అందచేయబడుతోంది. ఇందుకు గాను ప్రభుత్వం రూ. 500.00 కోట్లు ప్రత్యేకముగా గౌ ముఖ్యమంత్రి గారు అనుమతించారు.

(బి) అదనముగా మంజూరు చేయబడిన రూ.25,000/- సబ్సిడి ని ఉపయోగించుకొని ఇంతవరకు (41551) మంది లబ్ధిదారులు సుమారు రూ. 100 కోట్ల రూపాయలు లబ్ధి పొందియున్నారు

V. శంఖుస్థాపన మహోత్సవాలు (26.02.2018 నుండి 12.03.2018 వరకు):

- రాష్ట్ర ప్రభుత్వము ఎన్ టి ఆర్ గృహ నిర్మాణ పధకముల కింద మంజూరు కాబడి, ఇంకను మొదలు పెట్టని గృహములను, లబ్ధిదారులకు అవగాహన కల్పించి శంఖుస్థాపన మహోత్సవములు తేది 26.02.2018 నుండి 12.03.2018 వరకు పెద్ద ఎత్తున చేపట్టబడినవి. ఇందులో భాగంగా 1.50 లక్ష ల లబ్ధిదారులకు ఇంటి మంజూరు పత్రములు అందచేయబడినవి.
- రాష్ట్రస్థాయి కార్యక్రమమును అనంతపురం లో గౌరవనీయులైన గ్రామీణ గృహనిర్మాణం మరియు సమాచార పౌర సంబంధాలు శాఖల మంత్రి వర్యులు ప్రారంభం చేయగా నియోజకవర్గ స్థాయి మరియు గ్రామ పంచాయితి/ వార్డు స్థాయిలలో శంఖుస్థాపన మహోత్సవములను వివిధ జిల్లాలలోని ఆయా ప్రాంతములలో గౌరవనీయులైన శాసనసభ్యులు మరియు ప్రజాప్రతినిధులచే భారీయెత్తున నిర్వహించడమైనది.
- ప్రభుత్వము ప్రతి సంవత్సరము గృహ ప్రవేశ కార్యక్రమములు మూడు పర్యాయములు అనగా జున్ 8వ తేదీన ప్రస్తుత ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా, అక్టోబర్ నెల మొదటి సోమవారం రోజున ప్రపంచ ఆవాస్ దినోత్సవం సందర్భంగా మరియు జనవరి లో సంక్రాంతి సందర్భమున పెద్ద ఎత్తున నిర్వహించుటకు నిర్ణయించడమైనది.
- ప్రపంచ ఆవాస దినోత్సవము మరియు మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా 02,అక్టోబర్,2017 తేదిన యన్.టి.ఆర్. నూతన గృహ ప్రవేశ మహోత్సవాలు కార్యక్రమమును పండుగ వాతావరణంలో నిర్వహించి 1,01,396 గృహములను ప్రారంభించడం జరిగింది మరియు త్వరలో మరొక 1,68,000 పూర్తి అయిన గృహముల గృహప్రవేశములు నిర్వహించుటకు నిర్ణయించడమైనది.
- వనం – మనం పథకములో భాగంగా 2.50 లక్షలు పూర్తి అయిన గృహముల ఆవరణలో మొక్కలు నాటబడినవి.

VI. 10 లక్షల గృహముల పూర్తి చేయు ప్రణాళిక :

- ప్రస్తుత ప్రభుత్వం రెండు సంవత్సరములలో 10 లక్షల గృహములు పూర్తిచేయుటకు కృత నిశ్చయముతో ఉంది. క్రింది కనబరిచిన ప్రణాళిక ప్రకారము గృహములు పూర్తిచేయుటకు చర్యలు తీసుకొనడమైనది.

జూన్ , 2018	-	మొత్తం 5.00 లక్షలు
జనవరి, 2019	-	మొత్తం 10.00 లక్షలు

VII. ప్రజా సాధికార సర్వే – నిరాశ్రయుల జాబితా తయారు

- కేంద్ర ప్రభుత్వం సామాజిక కుల గణన సర్వే 2011 ప్రకారము ఇల్లు లేని 5.83 లక్షల కుటుంబాల జాబితాను పంపగా, 2.48 లక్షల కుటుంబాలను అర్హులుగా గ్రామ సభలలో వడపోత ద్వారా నిర్ధారించడమైనది. దీనివలన ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్) పథకము క్రింద రాష్ట్రానికి తక్కువ సంఖ్యలో ఇళ్ళు కేటాయించబడుచున్నవి.
- రాష్ట్రానికి లబ్ది చేకూర్చడంలో భాగంగా ప్రజా సాధికార సర్వే నందు గుర్తించిన 31.53 లక్షల పక్కా నివాసము లేని కుటుంబాల అర్హతలను ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్) పథకము గ్రామ సభల యందు వడపోత ద్వారా గుర్తించి, ఇందులో 20.99 లక్షల అర్హులైన జాబితాను కేంద్ర ప్రభుత్వం వెబ్ సైట్ నందు పొందు పరచడమైనది.
- పై జాబితాను అనుసరించి ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ్) పథకము క్రింద సవరించిన కేటాయింపులు చేయాలని మరియు లబ్దిదారులను ఎపిక చేయుటకు అనుమతి ఇవ్వాలని గౌరవనీయులైన ముఖ్యమంత్రివర్యులు దేశ ప్రధానమంత్రి వర్యులను కోరడమైనది.

VIII. గృహ నిర్మాణములో అమలు చేయుచున్న పారదర్శక విధానములు:

1. మంజూరు మొదలుకొని బిల్లుల చెల్లింపు తదితరములన్నియు హౌసింగ్ కార్పొరేషన్ వెబ్ సైట్ (apgovhousing.apcfss.in) నందు ఆన్ లైన్ ద్వారా నిర్వహించబడుతున్నవి.
2. లబ్దిదారులు తమ ఇంటిని తామే (మధ్యవర్తిత్వం లేకుండా) నిర్మించుకొనుచున్నారు. జి+ నిర్మాణములకు మాత్రము ఈ-ప్రోక్యుర్ మెంటు ద్వారా కాంట్రాక్ట్ పద్ధతి న నిర్మాణములు చేపట్టుట జరుగుతున్నది.
3. రాష్ట్ర ప్రభుత్వము జి.ఓ. నెం. 10 తేది 10.11.2017 ద్వారా అత్యధికముగా 750 చదరపు అడుగుల వరకు నిర్మించుకొనబడిన అన్ని గృహములకు (ఎన్ టి ఆర్ రూరల్ హౌసింగ్ ,

ఎన్ టి ఆర్ రూరల్ హౌసింగ్ (గ్రా) మరియు ప్రి ఎన్ టి ఆర్ హౌసింగ్ గృహములకు) చెల్లింపులు చేయుటకు ఉత్తర్వు లు జారీ చేయడమైనది.

4. రాష్ట్ర ప్రభుత్వము జి.ఓ. నెం. 94 తేది 20.11.2017 ద్వారా ఉమ్మడి గోడలు తో గృహములు నిర్మించుకొన్న గృహములకు వాటి అర్హత ఆధారంగా (ఎన్ టి ఆర్ రూరల్ హౌసింగ్ మరియు ఎన్ టి ఆర్ రూరల్ హౌసింగ్ (గ్రా) గృహములకు) చెల్లింపులు చేయుటకు ఉత్తర్వు లు జారీ చేయడమైనది.
5. రాష్ట్ర ప్రభుత్వము జి.ఓ. నెం. 405 తేది 17.11.2017 ద్వారా ఎన్ టి ఆర్ పట్టణ గృహ నిర్మాణములకు విడి విడి గా బిల్డింగ్ ప్లాన్ ఆమోదము పొందుట నుండి మినహాయింపు ని ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయడమైనది.
6. ఎన్ టి ఆర్ గృహ నిర్మాణము కొరకు అవసరమైన నిధుల సమీకరణకు వివిధ ఆర్థిక సంస్థల నుండి ఋణము పొందుట కొరకు ప్రభుత్వము అనుమతి ఇవ్వడమైనది.
7. 2014 సంవత్సరమునకు ముందు పూర్తి కాకుండా మిగిలి యున్న గృహములను పూర్తి చేసుకొనుటకు గాను రూ. 25000/- అదనముగా చెల్లించుటకు ఉత్తర్వులు జారీ చేయడమైనది.
8. **ఆన్ లైన్ బిల్లుల చెల్లింపు:** ఆధార్ అనుసంధానము గావించిన వ్యక్తిగత బ్యాంకు ఖాతా ద్వారా మాత్రమే లబ్ధిదారునికి నిర్మాణ దశల వారీగా బిల్లులు చెల్లించ బడుచున్నవి.
9. **జియోట్యాగింగ్:** లబ్ధిదారులకు బిల్లులు చెల్లించుటకుగాను నాలుగు దశలలో జియోట్యాగింగ్ చేయడం జరుగుచున్నది. ఇందు వలన గృహ నిర్మాణము చేయకుండా బిల్లులు చెల్లించుటకు అవకాశం లేకుండా చేయడమైనది.
10. ప్రభుత్వము సిమెంట్ తయారీదారులతో సంప్రదింపులు జరిపి లబ్ధిదారులకు మార్కెట్ ధర కంటె తక్కువగా అనగా బస్తా ఒకింటికి రూ.250/ రూ.240 ధరకే లబ్ధిదారులకు సిమెంట్ సరఫరా చేయుచున్నది. గృహనిర్మాణ ఖర్చును తగ్గించుటకు గాను
అతి తక్కువ ధరతో గృహనిర్మాణ సామగ్రి ని నిర్మితి కేంద్రముల ద్వారా తయారు చేసి పంపిణి చేయుట జరుగుచున్నది.
11. ఎన్ టి ఆర్ రూరల్ హౌసింగ్ మరియు ఎన్ టి ఆర్ రూరల్ హౌసింగ్ (గ్రా) గృహములకు ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా రూ. 55000/- మరియు రూ. 58260/- నిధులు మంజూరు చేయుటకు అనుసంధానించడమైనది.

(రూపాయల లో)

వ. సం	పని పేరు	ఎన్ టి ఆర్ రూరల్ హౌసింగ్	ఎన్ టి ఆర్ రూరల్ హౌసింగ్ (గ్రా)
1	90 పని దినముల నైపుణ్యం లేని కూలి	17,460	17,460
2	ఇటుక తయారీ విలువ	25,540	28,800
3	మరుగు దొడ్డి	12,000	12,000
	మొత్తము	**55,000**	**58,260**

శ్రీ వి.ప్రభాకర్ చౌదరిః ధన్యవాదాలు అధ్యక్ష. రాష్ట్రంలో రూ.50,000 కోట్లతో 19 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి గావించాలని, 2022 కి ఎట్టి పరిస్థితుల్లో ఈ రాష్ట్రంలో గుడిసెలు లేని రాష్ట్రంగా దీనిని తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. గృహ నిర్మాణం ఆవశ్యకత గురించి ఒకసారి ఆలోచించవలసిన అవసరముంది. 1983కు పూర్వం గ్రామీణ ప్రాంతాలకు పోతే తాటాకు, ఈతాకులతో, ప్లాస్టిక్ కవర్లతో అది పైకప్పులుగా వేసుకుని దయనీయమైన పరిస్థితులతో సహజీవనం చేసే పరిస్థితుల్లో దళితులు కావచ్చు, సమాజంలో ఉన్న ఇతర నిరుపేదలు కావచ్చు, ఎండకు ఎండి, వర్షానికి నాని ఒకవేళ రాత్రి కూలి, నాలి చేసుకుని పడుకుంటే చిల్లులు పడిన పైకప్పుల నుంచి చలి జ్వరం వస్తే ఉదయమే కూలి, నాలి చేసుకునేందుకు విధి లేని పరిస్థితుల్లో పస్తులతో చావలేక, అనారోగ్యంతో బ్రతుకు జీవుడా అంటూ జీవన్మరణ సమస్యగా బతికే పరిస్థితిని చాలా ప్రభుత్వాలు రాష్ట్రంలో గానీ, కేంద్రంలో గానీ గతంలో గుర్తించారు. అందులో భాగంగా గరీబి హటావో అనే నినాదం, వెట్టిచాకిరి నిర్మూలన నినాదంతో అనేక ప్రభుత్వాలు గతంలో ఉండవచ్చు. కానీ పేదవాడి కలలు నిజం చేయాలని, వారికి శాశ్వతమైన స్థిర నివాసం ఏర్పాటు చేయాలనే ఆలోచన విధానం రాకపోవడం ఈ దేశంలో ఈ రాష్ట్రంలో దురదృష్టమైన విషయం. కాలక్రమేణా 1983లో నందమూరి తారకరామారావు గారు రాష్ట్రంలో ఒక రాజకీయ ప్రభంజనం సృష్టించిన సందర్భంలో పేదవాడి కళ్లల్లో ఆనందం చూడాలని కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో ఈ రాష్ట్రంలో ఒకే ఒక్క సిద్ధాంతంతో పేదవాడి ముంగిట ప్రభుత్వం అనే లక్ష్యంతో, ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆనాడు ప్రయత్నం చేస్తే, అధికారంలోకి వస్తే వెంటనే చెప్పిన మాటకు కట్టుబడి ఆయన ఆ ఆశయాన్ని ఆచరణ యోగ్యం చేయాలని, కార్యరూపం దాల్చడానికి చేసినటు వంటిది ఈ దేశంలో ఆనాటి నందమూరి తారకరామారావు గారి సారథ్యంలోని తెలుగుదేశం ప్రభుత్వం తప్ప ఏ ప్రభుత్వాలు ఈ దేశంలో చేయలేదని మీద్వారా సభకు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, అందులో

భాగంగా ఆరోజు లక్ష ఇళ్లు రూ.6000 తో ఆనాటి ధరలను బట్టి, ఆనాటి ఆర్థిక పరిస్థితులను బట్టి నిర్ణయం తీసుకున్న తరువాత అనేకమైన మార్పులు వచ్చాయి.

గత ప్రభుత్వాలు 14 లక్షల ఇళ్లు కట్టాం అని ఒక నినాదం తీసుకు వచ్చారు. రామన్న రాజ్యం, రాజన్న రాజ్యం అనే నినాదంతో ప్రజల్లోకి పోయిన సందర్భం ఉంది. మేము కూడా ఎన్నికల్లో అనేక గ్రామాలకు పోతే చాలా చోట్ల మాకు ఇళ్లు ఇవ్వలేదు, మంజూరు కాలేదు కానీ రుణం ఉన్నామని అధికారులు అడుగుతున్నారు. మా బ్యాంకుల్లో డబ్బులు జమ అయినా మాకు డబ్బులు రాలేదనే బాధను చాలా మంది వ్యక్తపరిస్తే రాష్ట్ర ప్రభుత్వం పూర్తి వివరాల్లోకి పోతే మా గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ కాల్వ శ్రీనివాసులు దానిమీద పూర్తిగా అధ్యయనం చేసిన తరువాత అవన్నీ కేవలం పుస్తకాల్లో, ప్రభుత్వ లెక్కల్లో ఉన్నాయి తప్ప భూమి మీద ఎక్కడా ఆ ఇళ్లు లేని పరిస్థితి ఉంది. అంటే రూ.4150 కోట్లు ఈరాష్ట్రంలో దుర్వినియోగమైంది. దీనికి బాధ్యులెవరు? బాధ్యులైతే తప్పించుకున్నారు గానీ బాధితులు వాళ్ల కడుపు మంట, వాళ్ల గుండెల్లో మండే ఆగ్రహానికి జవాబు ఇవ్వాల్సిన బాధ్యత ఎవరిది? విలాసవంతమైన భవనాల్లో లేకపోయినా నివాస యోగ్యమైన భవనాలు ఇవ్వాలనే ఆలోచనలో ఉన్న ప్రభుత్వం వెంటనే గతాన్ని దృష్టిలో పెట్టుకుని ఇలాంటి అవకతవకలకు, అన్యాయాలకు, అక్రమాలకు తావులేని రాష్ట్రంగా, నిజాయితీగా లబ్ధిదారులే ప్రయోజనం పొందాలని ఆలోచనతో నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని ఈ ప్రభుత్వం అనేక మార్పులు తీసుకుని వచ్చింది. అందులో భాగంగా జియోట్యాగింగ్ అక్కడ అది ఉంటే తప్ప కాదు.

(బెల్)

పారదర్శకంగా ఉండాలని లబ్ధిదారులకే నేరుగా వారి అకౌంట్లలోకి డబ్బులు వేయడం, ఈ విధంగా అనేకమైన కార్యక్రమాలను తీసుకున్న ఈ సందర్భంలో గృహ నిర్మాణా శాఖ మంత్రి గారిని నేను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. గృహ నిర్మాణ సంస్థ పుట్టినప్పటి నుంచి ఎప్పుడూ జరగని రీతిలో కేవలం ఒక ఏడాదిలో రూ.3300 కోట్లను ఖర్చు పెట్టిన ఆ చరిత్ర ఈ రాష్ట్రంలో మనకు మిగిలిపోయింది. ఈ విధంగా మూడు లక్షల ఇళ్లను ఒక ఏడాదిలో పూర్తి చేసిన ఘనత ఈ రాష్ట్రంలో ఈ ప్రభుత్వానికే దక్కింది. మనం కర్ణాటక, తమిళనాడు అనేక ప్రాంతాలకు పోతున్నాం. ఆర్థికంగా మనకన్నా బాగున్నా అక్కడి పరిస్థితులను చూస్తే కొంత మంది ప్రజలు పూరి గుడిసెల్లో ఈరోజు కూడా ఉన్న పరిస్థితి. కానీ మన రాష్ట్రానికి వచ్చేసరికి ఆ పూరి గుడిసెలు అంతరించే ఒక ప్రక్రియను చేపట్టినందుకు నేను ప్రభుత్వాన్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

10.40 AM

ఆఖరికి తమరి ద్వారా ప్రభుత్వానికి రెండు సూచనలు చేయాలనుకుంటున్నాను. ఎవరైతే ఆ రూ.4 వేల కోట్ల దుర్వినియోగంలో భాగస్వాములయ్యారో వాళ్ల మీద ఏదైనా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఉపక్రమిస్తే రాబోయే తరాలు కూడా, ఏదైనా తప్పు చేస్తే, దుర్వినియోగం చేస్తే చట్టం ఉందనే భయం వస్తుంది. దాని మీద ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీమతి ఉప్పులేటి కల్పన (పామర్రు) : ధన్యవాదాలు అధ్యక్ష. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గృహ నిర్మాణ పథకం అనేది ఎంతో పారదర్శకంగా జరుగుతుంది. ఈ గృహ నిర్మాణ పథకంక్రింద గతంలో మన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవనీయులు స్వర్గీయ అన్న ఎన్‌టి రామారావు గారు ప్రతి పేదవాడికి కూడు, గూడు, బట్ట అనేవి ఖచ్చితంగా ఉండాలని ఆ రోజు పక్కా గృహాలను ప్రారంభించిన ఘనత మన అన్న స్వర్గీయ ఎన్‌టి రామారావు గారికే దక్కింది. ఆ రోజు నుంచి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినపుడల్లా, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో గృహ నిర్మాణం అనేది ఎంతో పారదర్శకంగా జరుగుతూ వచ్చింది. అయితే ఈసారి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2022 కల్లా 9 లక్షల గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని, ప్రతి సంవత్సరం, ప్రతి నియోజక వర్గానికి దాదాపు 1250 ఎన్‌టిఆర్ గృహాలను రూరల్ హౌసింగ్ క్రింద మంజూరు చేయడం, అదేవిధంగా అర్బన్ హౌసింగ్ క్రింద కూడా కొన్ని వేల సంఖ్యలో గృహాలను నిర్మించడం జరుగుతోంది. అయితే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పది సంవత్సరాల కాలంలో భూమి మీద ఇళ్లు లేవు గానీ దాదాపు 14 లక్షల ఇళ్లను చూపించి బిల్లులు చేసుకున్నారు. కానీ భూమి మీద మాత్రం ఆ ఇళ్లు కనిపించలేదు. మరి దానికి మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జియోట్యాగింగ్ పద్ధతిని ప్రవేశ పెట్టి ప్రతి స్టేజీలో కూడా జియో ట్యాగింగ్ చేసి, జియో ట్యాగింగ్ అయిన తర్వాత బిల్లుల్ని ఇవ్వడం జరుగుతుంది. దాంట్లో భాగంగా ఈరోజు మన ప్రభుత్వం ఎంతో వేగంగా చేయించడమే కాకుండా గతంలో ఉన్న అనేక నిబంధనల్ని సడలించడం కూడా జరిగింది. మొదట్లో 550 చదరపు అడుగుల వరకు మాత్రమే అనుమతినిచ్చినప్పుడు మేమందరం ముఖ్యమంత్రి గారిని అభ్యర్థిస్తే వారు పెద్ద మనస్సు చేసుకొని దానిని 750 చదరపు అడుగులకు పెంచడం జరిగింది. అదే విధంగా ఇద్దరు, తండ్రి–కొడుకులు గానీ తల్లి–కొడుకులు గానీ అన్నదమ్ములు గానీ, ఇద్దరు ప్రక్కప్రక్కన కట్టుకున్నట్లయితే కామన్‌వాల్ ఇచ్చే విధంగా నిబంధనల్ని సడలించి ఆ లబ్ధిదారులకు లాభం చేకూరే విధంగా చేయడం జరిగింది.

గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గృహ నిర్మాణాల నిమిత్తం ఎస్సీలకు రూ.95 వేలు, బీసీలకు రూ.75 వేలు, ఎస్టీలకు లక్షా 5 వేలు మాత్రమే ఇవ్వడం జరిగింది. దాంట్లో 50 శాతం మాత్రమే

సబ్సిడీని ఇచ్చారు. కానీ ఈరోజు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఈ ప్రభుత్వం పెద్ద మనసు చేసుకొని, పేదలు ప్రతి ఒక్కరు కూడా ఇల్లు కట్టుకోవాలి, ఎవరు ఇబ్బంది పడకూడదని భావించి రూ.1,50,000/- లు పూర్తిగా సబ్సిడీనిచ్చి కట్టిస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది తెలుగుదేశం ప్రభుత్వమేనని సభకు తెలియజేస్తున్నాను. అంతేకాకుండా గత 2017-18 బడ్జెట్‌లో రూ.1452 కోట్లను కేటాయించగా దానికి మూడు రెట్లు పెంచి ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.4752 కోట్లను గృహ నిర్మాణానికి కేటాయించడం జరిగింది. ఇంకొక విషయమేమంటే చాలా మంది ఇళ్ల స్థలాలు లేక గృహ నిర్మాణాలను చేసుకోలేక పోతున్నారనే విషయాన్ని మన ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళితే ఆయన పెద్ద మనసు చేసుకొని, వాళ్లకు అనుకూలంగా వారి ఇళ్ల స్థలాల కోసమని రూ.575 కోట్లను కేటాయించి వాళ్లకు ఇళ్ల నిర్మాణం చేసే విధంగా ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇది చాలా గొప్ప నిర్ణయం. ప్రతి పేదవాడు దీనిని మనసులో పెట్టుకొని ఈరోజు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మేము ఇళ్లు కట్టుకోగలుగుతున్నామని చాలా సంతోషిస్తున్నారు. ప్రతి గ్రామంలో కూడా ఇంకా చిన్న చిన్న బిల్లులు రావడంలో కొద్దిగా ఆలస్యమవుతుంది. ఆ విషయాన్ని గౌరవ గృహ నిర్మాణ శాఖామంత్రిగారికి గౌరవ ముఖ్యమంత్రి గారికి తమరి ద్వారా విన్నవిస్తున్నాను. ముఖ్యంగా ఎన్ఆర్ఇజిఎస్ నుండి వచ్చే రూ.55 వేల బిల్లులు చాలా ఆలస్యమవుతున్నాయి. జాప్యం జరగకుండా కొంచెం త్వరగా బిల్లులు వచ్చే విధంగా చూడాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బొండా ఉమామహేశ్వర రావు (విజయవాడ సెంట్రల్): ధన్యవాదాలు అధ్యక్షా ఇవాళ గృహ నిర్మాణం అంటే రాష్ట్రంలో గానీ దేశంలో గానీ ఈ భూమి మీద పుట్టిన ప్రతి వ్యక్తికి తను చనిపోయే లోపు సొంత ఇంట్లో ఉండాలని ఆశపడతాడు. ఇవాళ పేదవాళ్ల కలను సాకారం చేసే దిశగా రాష్ట్రంలోని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం వల్ల ఇవాళ అనేక రకాలుగా పేదవాళ్లకు అటు గ్రామీణ ప్రాంతంలో గానీ, పట్టణ ప్రాంతంలో గానీ, గృహ వసతిని కల్పించడం జరుగుతుంది. దీనికి ముందు గతంలో ఉన్న ప్రభుత్వాలను కూడా తీసుకున్నట్లయితే, చాలా దుర్మార్గం, ఆ రోజు ఉన్న పరిస్థితుల్లో ఇష్టారీతిగా ప్రజల దగ్గర నుంచి వాళ్ల పేర్లు ఆధార్ కార్డులు లేకపోతే రేషన్ కార్డ్ వివరాలను తీసుకొని, వాళ్ల పేర్లు మీద పేపర్ మీద మాత్రమే ఇళ్లు ఉన్నాయి. ప్రాక్టికల్‌గా గ్రౌండ్ లెవల్లో ఇళ్లు లేని సందర్భంలో 2014లో ఈ రాష్ట్రం ఏర్పడటం, ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చూస్తే, 14 లక్షల పై చిలుకు ఇళ్ల విషయంలో అవకతవకలు జరిగాయని గుర్తించి ప్రభుత్వం నివ్వెరబోయింది. ఇంకొక దురదృష్టకరమైన విషయమేమంటే, ఇవాళ ప్రభుత్వ రికార్డ్సులో వాళ్లకు ఇళ్లు

ఉన్నట్లు ఉంది. ఆధార్ కార్డ్‌ని ఎప్పుడైతే లింక్-అప్ చేశామో వాళ్లకు ఇళ్లు ఉన్నట్లు రికార్డ్స్‌లో ఉంది. వాళ్లకు గత ప్రభుత్వాలు చేసిన దుర్మార్గం వల్ల వాళ్లకు అప్పుడు ఇళ్లు లేవు. కానీ ప్రస్తుతం వాళ్లకు ఇల్లు శాంక్షన్ చేయాలంటే రికార్డ్స్‌లో ఇల్లు ఉన్నట్లు ఉంది. దాని మీద ఎంక్వైరీ పూర్తి చేయడం, చర్చ కూడా జరిగింది. అంటే గత ప్రభుత్వాల్లో ఏమి జరిగిందనేది ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అందుకనే ఇవాళ గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సామాన్యుడికి రక్షణ కల్పించాము. ఇవాళ పేదవాడు ఇంటి కోసం అప్లై చేసుకుంటే అతని ఆధార్‌కార్డ్‌ని అనుసంధానం చేయడం వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికీ 2022 లోపు ఇల్లు కట్టించాలనే ఒక లక్ష్యం పెట్టుకొని ఈ ప్రభుత్వం పని చేస్తోంది. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు అయ్యింది. ఈ రాష్ట్రంలో గానీ దేశంలో గానీ ప్రపంచంలో గానీ ఒకే రోజు లక్ష ఇళ్ల గృహ ప్రవేశాలు జరగడమనేది చరిత్రలో ఎక్కడా మనం చూడలేదు. కనీసం వినలేదు కూడా. అంటే 2017 అక్టోబర్, 2వ తారీకున నా నియోజకవర్గంలో ఆరోజు పెద్దఎత్తున ఒక పండుగ వాతావరణంలో లక్ష మందికి, లక్ష ఇళ్ల గృహ ప్రవేశాలు చేయడం జరిగింది. ఆ ఇళ్లు కూడా గత ప్రభుత్వాలు కట్టినట్లు ఏదో తూతూ మంత్రంగా కట్టినవి కావు. బ్రహ్మాండంగా వాళ్లకి ఇంట్లో సకల సదుపాయాలను ఏర్పాటు చేసి, అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేసి ఇవ్వడం వల్ల, పేదవాళ్లకి పెద్దఎత్తున ప్రభుత్వం చేసిన కార్యక్రమం వల్ల వాళ్ల సొంతింటి కలను నెరవేర్చిన ప్రభుత్వం. ఇవాళ అన్ని రకాలుగా పేద వాళ్ల విషయంలో, ఇళ్ల విషయంలో ప్రభుత్వ పరంగా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల అక్రమాలు అన్యాయాలు అవినీతి అనేది లేకుండా పేదవాళ్లకి గృహాలను మంజూరు చేస్తున్నాం.

10.50AM

అధ్యక్షా, మొన్ననే కేంద్రం అలాగే భారతీయ జనతా పార్టీ నాయకులు కూడా ఒక మాట మాట్లాడారు. హరిబాబు గారు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రూ. 7,092.00 కోట్లు దాదాపు పది వేల కోట్ల రూపాయల వరకు రూరల్ హౌసింగ్ కొరకు మేం రిలీజ్ చేశామని అన్నారు. కానీ, ఇది ఏ మాత్రం కరెక్టు కాదు. ఇచ్చిందేమో రూ. 1,038.00 కోట్లు, కానీ, చెప్పేది మాత్రం రూ. 10 వేల కోట్లు అని హరిబాబు గారు ఆ రోజున ఒక డాక్యుమెంట్‌ను రిలీజ్ చేశారు.

(ఆ సందర్భంలో సభ్యులు శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారు సభ్యులు శ్రీ బొండా ఉమామహేశ్వరరావు గారి వైపు చూడసాగారు)

సభ్యులు శ్రీ పి. విష్ణుకుమార్ రాజు గారు కూడా ఇప్పుడు నా వైపు చూస్తున్నారు. అటువైపు నుంచి, ఇటువైపు నుంచి చూస్తున్నారు. ఇప్పుడు అందులోని వాస్తవాన్ని కూడా నేను ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

ఇవాళ ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం రూ. 1 లక్ష 50 వేలు గృహ నిర్మాణం నిమిత్తం మంజూరు చేస్తూ పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజానీకానికి ప్రభుత్వం అండగా నిలబడుతూ, ప్రధాన మంత్రి రూరల్ హౌసింగ్ నుంచి గానీ అన్ని రకాలుగా ప్రతి రూపాయిని కూడా పేదవాడి ఇంటి నిర్మాణం విషయంలో లబ్ధి చేకూర్చే విధంగా ప్రభుత్వం చేస్తోంది. అట్లాగే, పట్టణ రూరల్ హౌసింగ్ అనే సబ్జక్ట్ మీద రూల్ 344 క్రింద ఈరోజు సభ ముందు చర్చకు వచ్చింది. దయచేసి పేదవాళ్లకు పట్టణాల్లోనైనా సరే, గ్రామీణ ప్రాంతాల్లోనైనా సరే ఇండ్లు లేని వారందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం పనిచేస్తోంది కాబట్టి హౌసింగ్ అనేది పట్టణాల్లో చూస్తే మొన్ననే మంత్రి నారాయణ గారు ఓపెన్ చేశారు. తిరుపతిలో గానీ, నెల్లూరులోగానీ మనం చూశాం. ప్రభుత్వం నిర్మిస్తోన్న గృహాలు బ్రహ్మాండంగా ఉన్నాయి. ఆ ఇండ్లు ఎలా ఉన్నాయంటే, middle class పైన above middle class, above poverty line గొప్పవాళ్లుండే అపార్ట్‌మెంట్లల్లో నివాసం ఉండే వాళ్లలాగా బ్రహ్మాండమైనటువంటి tiles flooring, sanitary materials గానీ,commodes గానీ, western commodes గానీ, ట్యాప్స్ గానీ సీలింగ్‌తో కలిపి బ్రహ్మాండంగా ఇచ్చారు. దాని మీద ఇంకా కొంచెం ప్రభుత్వం దృష్టి పెట్టి విజయవాడలో మొన్ననే ఎ.పి.టిడ్కో ద్వారా దాదాపుగా గృహాలను శాంక్షన్ చేస్తున్నామని అన్నారు. దానికి దాదాపు 20 వేల గృహాల వరకు విజయవాడలో మంజూరుచేశామని అన్నారు. నెక్స్ట్ అవి టెండర్‌దశలో ఉన్నాయని అన్నారు. దయచేసి ఈ సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అటు రూరల్ హౌసింగ్ గానీ, ఇటు అర్బన్ హౌసింగ్ గానీ పేద ప్రజానీకం కోసం ఈ ప్రభుత్వం పనిచేస్తోంది కాబట్టి మనందరి ఉద్దేశం కూడా ఒకటే కాబట్టి ఎక్కడైతే గ్రామీణ ప్రాంతంలో మనం దాదాపు 35 లక్షల ఇండ్లను ఈ ఐదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం నిర్మించడానికి ప్రణాళికలను వేసుకుని ఇప్పటికే అనేక ఇండ్లను నిర్మించి పేద ప్రజలకు ఇవ్వడం జరిగింది. అదే ప్రయారిటీ క్రింద పట్టణ ప్రాంతంలో కూడా అది G+4 or G+5 or G+8 or G+9 ఏదో ఒక నమూనాలో చూసుకుని వెంటనే విజయవాడ తదితర పట్టణాల్లో సత్వరమే హౌసింగ్‌ను టేకప్ చేసి, నిర్మాణానంతరం వాటిని పట్టణాల్లో నివసించే నిరుపేదలకు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టవల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: మృణాళిని గారూ............

శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి): అధ్యక్షా, ఈరోజు రూరల్ హౌసింగ్ మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఆనాడు గౌరవ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు

అప్పటి ముఖ్యమంత్రివర్యులు శ్రీ నందమూరి తారకరామారావు గారు ఈ రాష్ట్రంలో కూడు, గుడ్డ, గూడు అనే నినాదంతో ప్రతి పేదవాడికి కూడా శాశ్వత గృహ నిర్మాణం కావించాలనే ఉద్దేశంతో ఈ గృహ నిర్మాణ కార్యక్రమాన్ని శాశ్వతంగా నిరుపేదలకు కల్పించే విధానంలో ప్రారంభించడం జరిగింది. ఆనాడు వారు ఒక లక్ష ఇండ్లను ఇండ్లులేని నిరుపేదలకు ప్రభుత్వం తరఫున ఇవ్వడం జరిగింది. ఇప్పటికి కూడా మనంగ్రామాల్లోకి వెళ్తే శాశ్వత గృహాలను చూపించి ఎన్.టి.రామారావు గారు ఇచ్చిన ఇల్లు అని పేద వాళ్లు మనకు తెలియజేయడం జరుగుతోంది. అలాంటి నేపథ్యంలో ఈరోజున 2014 సంవత్సరం తరువాత మరల మొన్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రతి ఒక్క వ్యక్తికి సొంత ఇల్లు అనేది ఒక కల. ఆ కలను సాకారం చేయాలి, గతంలో లాగా ఇల్లంటే కేవలం నాలుగు గోడలు, స్లాబు, పడుకుంటే కాళ్లు చాపుకోవడానికి కూడా సరిపోనటువంటి ఇల్లు అనే విధంగా కాకుండా మనం మంచి ఇంటిని పేదవాడికి ఇవ్వాలనే ఆలోచన చేసి ఆ ఇంటి నిర్మాణం నిమిత్తం రూ. 1.50 లక్షలు మొత్తం free of cost క్రింద ఎక్కడ కూడా బ్యాంకు లోను గానీ, బెనిఫిషరీ కంట్రిబ్యూషన్ గానీ లేకుండా free of cost లో ఇచ్చారు. అదే గతంలో చూసుకుంటే, రూ. 70 వేల చొప్పున ఒక్కో ఇంటి నిర్మాణానికి సంబంధించిన ఇంటికి గానూ అందులో సబ్సిడీ కేవలం రూ. 20,500/- లు మాత్రమే ఉండి, మిగతాదంతా బ్యాంకు లోన్ గానీ బెనిఫిషరీ కంట్రిబ్యూషన్ క్రింద గానీ ఉండేది. గృహ నిర్మాణం విషయంలో ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన తరువాత పేదవాళ్లకు కూడా ఒక అవేర్‌నెస్ వచ్చింది. మేం కూడా ఇంటిని చాలా చక్కగా కట్టుకోవాలి, ఏ విధంగానైతే గౌరవ ముఖ్యమంత్రి గారు చెబుతున్నారో, ఆ విధంగా ప్రభుత్వం ఇచ్చిన డబ్బుకు కొంత వాళ్లు కూడా కంట్రిబ్యూట్ చేసుకుని ఇంటిని చాలా చక్కగా కట్టుకుంటున్నారు. అవకాశం ఉంటే గ్రామాల్లో రెండు బెడ్‌రూమ్స్ ఇండ్లను కూడా నిర్మించుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇండ్ల విషయంలో అసలు కిచెన్ ప్లాట్‌ఫార్మ్ అనేది కనిపించేది కాదు. వండుకునే సామాగ్రి ఎక్కడ పెడతారో కూడా తెలియదు. అలాంటి పరిస్థితుల నుంచి ఈరోజున ప్రతి వంట గదిలోకూడా కిచెన్ ప్లాట్‌ఫార్మ్స్ గానీ, wardrobes, bed rooms లో wardrobes గానీ, అదే విధంగా హాల్‌లో టి.వి.స్టాండ్స్ వంటి వాటిని నిర్మించుకుంటున్నారు. ఎందుకంటే, గృహప్రవేశాలు చేసిన 2017, అక్టోబర్ 2వ తారీఖున అన్ని ఇండ్లకు వెళ్లి చూస్తే చాలా సంతోషంగా వాళ్లు మమ్మల్ని ఆహ్వానించి, వాళ్ల ఇండ్లల్లో గృహ ప్రవేశాలు చేసుకుని ఆ ప్రసాదాలను కూడా మాకు పెట్టే పరిస్థితి కనబడింది.అటువంటి పరిస్థితుల్లో కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు మరొకటి కూడా ఆలోచించారు. కేవలం ప్రభుత్వం తరఫున పేదవాళ్లలు ఇల్లు ఇవ్వడమే కాకుండా ఇండ్ల నిర్మాణమనేది కూడా అవినీతిరహితంగా, చాలా ట్రాన్స్‌పరెంట్‌గా జరగాలనే విధానంలో జియోట్యాగింగ్ అనే విధానాన్ని ప్రారంభించి గృహ నిర్మాణంలో జియో ట్యాగింగ్‌ను నాలుగు దఫాలుగా చేసి అవినీతికి తావు లేకుండా ఇల్లు కట్టకుండానే ఇల్లు కట్టేశామని చూపించే విధానానికి అవకాశం లేకుండా జియో ట్యాగింగ్,ఆధార్‌తో అనుసంధానం, అదే విధంగా వాళ్ల బ్యాంక్ అకౌంట్స్‌తో కూడా ఆధార్‌ను అనుసంధానం చేసుకుంటూ రియల్ టైమ్ గవర్నెన్స్‌లో వాళ్ల యొక్క satisfactory levels ను కూడా 1100 నంబర్ ద్వారా తెలుసుకోవడం గానీ, ఇంకా సమస్యలు తెలుసుకోవడం గానీ

ఈ గృహ నిర్మాణ కార్యక్రమాలను ముఖ్యమంత్రి గారి dash board తో అనుసంధానం చేయడం గానీ, ఇవన్నీ చేస్తూ గృహ నిర్మాణ కార్యక్రమాన్ని రాష్ట్రంలో అవినీతిరహితంగా, ట్రాన్స్‌పరెంట్‌గా జరిగే విధానంలో పనులు అత్యాద్భుతంగా జరుగుతున్నాయి. అయితే, ఇప్పుడు మనం చెప్పుకుంటూ, గతంలో గృహ నిర్మాణం విషయంలో అనేక అవకతవకలు జరిగాయి. 2004-2014 సంవత్సరాల మధ్య కాలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వ హయాంలో ఎంత అవినీతి జరిగిందంటే, రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 14 లక్షల 40 వేల ఇండ్లు ఎక్కడ ఉన్నాయో కూడా తెలియనటువంటి పరిస్థితి ఉండింది. దాని విలువ రూ. 4,150.00 కోట్లు. ఈరోజున మేం గ్రామాల్లోకి వెళ్లి విస్తృతంగా పర్యటిస్తున్నాం. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో గానీ, దళిత తేజం తెలుగుదేశం కార్యక్రమంలో గానీ మేం గ్రామాలకు వెళ్లేటప్పుడు ప్రతి గ్రామంలో కూడా పేదవాళ్లు ముందుకు వచ్చి మాకు ఇల్లు కావాలని అడుగుతున్నారు. ఆధార్ నంబర్, రేషన్ కార్డు తీసుకుని కంప్యూటర్ ద్వారా వివరాలను హౌసింగ్ డేటాలోకి అప్‌లోడ్ చేసిన వెంటనే, వీళ్లకు గతంలో ఇల్లు శాంక్షన్ అయిపోయింది, బిల్లు పేమెంట్ అయిపోయిందనే వివరాలు తెలుస్తున్నాయి. అది చాలా ఇబ్బందికరమైనటువంటి పరిస్థితి. చివరకు ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో కూడా విడిచిపెట్టలేదు. ఆ విధంగా ఆనాడు ఎస్సీ, ఎస్టీ బెనిఫిషరీ ఇండ్లల్లో కూడా అక్రమాలు చోటు చేసుకున్నాయి. ఇలాంటి నేపథ్యంలో నిరుపేదలు చాలా బాధపడుతున్నారు. ఇల్లు లేకున్నా కట్టుకున్నట్టుగా చూపిస్తున్నారు, బిల్లు వేయనప్పటికి కూడా బిల్లు చెల్లింపు జరిగినట్టుగా వివరాలను కంప్యూటర్‌లో చూపిస్తున్నారని నిరుపేదలంతా నివ్వెర పోతున్నారు. అంటే, గత ప్రభుత్వంలో జరిగిన నిర్వాకం ఇది అని మేం చెబుతున్నాం. అయితే, ఆ సందర్భంగా వాళ్లు కోరుకునేదేమిటంటే, ఎలాగు మీరు దీనిపైన ఎంక్వైరీ జరిపించారు. 14 లక్షల 40 వేల ఇండ్లు లేవని అంటున్నారు కనుక అలాంటి అక్రమాలకు పాల్పడిన అధికారులెంత మంది మీద మీరు విజిలెన్స్ ఎంక్వైరీ జరిపి క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు, క్రొత్తగా మరొకసారి వెరిఫై చేయించి ఇండ్లను మంజూరుచేయవల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇది ఏ ఒక్క గ్రామంలో ఎదురౌతోన్న సమస్య కాదు. నియోజకవర్గ పరిధిలో ఉన్న రెండు వందల గ్రామాల్లో మాకు ఇలాంటి సమస్యలున్నాయి. నేనే కాదు, అదే రీతిలో సహచర శాసనసభ్యులు కూడా చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కూడా ఈ సమస్య ఉంది. దీని పైన కూడా ప్రభుత్వాన్ని, గౌరవ మంత్రివర్యులను కూడా కోరుకుంటున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టిలో కూడా అంశాన్ని పెట్టి రాబోయే కాలంలో వాళ్లకు ఏ విధంగా న్యాయం చేస్తారనే విధానంలో కూడా ఆలోచించాలి. రెండవది ప్రధానమంత్రి ఆవాస్ యోజన......

మిస్టర్ స్పీకర్: ఆనందరావు గారూ............

శ్రీమతి కిమిడి మృణాళిని: సార్, ఒక సెకండ్...........

MR. SPEAKER: Please conclude.........

శ్రీమతి కిమిడి మృణాళిని: అధ్యక్షా, ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రింద గ్రామీణంలో 1 లక్ష 20 వేల ఇండ్లను సెంట్రల్ గవర్నమెంట్ మన రాష్ట్రానికి మంజూరు చేసింది. అయితే ఆ నార్మ్స్‌లో sag data లో ఉన్న ఇండ్లు మాత్రమే అని ఇవ్వడం జరిగింది. ఈ sag data అనేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఆ సర్వే అనేది జరిగింది. ఆనాడు సక్రమంగా జరగలేదు. ఈరోజున ఈ ప్రభుత్వ హయాంలో జరిగిన పల్స్ సర్వే అనేది గౌరవ ముఖ్యమంత్రి గారు చేయించినటువంటి సర్వే. అందులో సుమారు 30 లక్షల మంది ఇండ్లు కావాలని కోరుకోవడం జరిగింది. అందులో కూడా గ్రామ సభలు నిర్వహించి ఎవరైతే సుమారు 21 లక్షల మంది eligible beneficiaries ఉన్నారో వాళ్లందరిని కూడా Prime Minister గారి డేటాలో అప్‌లోడ్ చేయడం మన శాఖ ద్వారా జరిగింది. వాళ్లకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణంలో ఇండ్లు మంజూరు చేయాలని కోరుకుంటున్నాం. అలాగే ముందు మాట్లాడినటువంటి సభ్యులు కూడా కోరుతున్నారు. మాకు చీపురుపల్లి నియోజకవర్గం ఉంది. అది మేజర్ పంచాయతి. అక్కడ 25 వేల గృహాలు అవసరం. అక్కడ స్థలాలు దొరకడం ఇబ్బందిగా ఉన్న నేపథ్యంలో గ్రామీణ హౌసింగ్ కూడా G+1 గానీ, G+2 లో గానీ మాకు ఇండ్లు కట్టించాల్సిందిగా మా ప్రాంతంలో ఉన్నటువంటి పేదవాళ్లు కోరుకుంటున్నారు. వాళ్లకు కూడా మీరు అవకాశం ఇవ్వవల్సిందిగా సభ ద్వారా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: ఆనందరావు గారూ..........

శ్రీ అయితాబత్తుల ఆనందరావు (అమలాపురం): ధన్యవాదాలు అధ్యక్షా, ఈ రూరల్ హౌసింగ్, గ్రామీణ గృహ నిర్మాణానికి సంబంధించిన చర్చలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు పేదలందరు కూడా ఎక్కువగా గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్నారు. అలాంటి సందర్భంలో ఆనాడు 1983వ సంవత్సరంలో మొట్టమెదటిసారిగా స్వర్గీయ అన్న శ్రీ నందమూరి తారకరామారావు గారు పేదలకు ఆ రోజున రూ.6 వేల ఖర్చుతో ఈ గృహాలను మంజూరు చేసే కార్యక్రమాన్ని ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎప్పుడూ ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే ఒక పద్ధతి ప్రకారం ఎటువంటి అవినీతికి, అక్రమాలకు అవకాశం లేకుండా లబ్ధిదారుడికి లాభం చేకూర్చేలాగా ఈ గృహాలను నిర్మించి మంజూరు చేసే విధానం కొనసాగుతోంది. ఇప్పుడు కూడా ఏ గ్రామానికి పోయినా, ఏ వీధికి పోయినా మంచి గృహాలు ఈరోజున మనకు దర్శనమిస్తున్నాయంటే అందుకు కారణం, ఈ గృహాల మంజూరుకు గౌరవ ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వం, గౌరవ మంత్రి గారు వీరందరూ తీసుకున్న చర్యలే. గ్రామాలు ఈనాడు క్రొత్త గృహాలతో కళ కళలాడుతున్నాయి కాబట్టి ఒకసారి మీ ద్వారా మంత్రి గారికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే, ఇందులో చిన్న చిన్న ఇబ్బందులున్నాయి. గృహాలకు సంబంధించిన బిల్లులు ఏవైతే ఉన్నాయో ఆ బిల్లులను ఒక ఏజెన్సీ ద్వారా తయారుచేస్తున్నారు.

11.00 AM

అలా ఇచ్చినపుడు లబ్ధిదారుని అక్కౌంట్‌లో ముందు ఒక రూపాయిని ఆన్‌లైన్‌లో జమచేస్తారు. ఆ రూపాయి జమ అయిన తర్వాత మిగిలిన అమౌంట్‌ను పంపిస్తారు. కొంతమంది లబ్ధిదారులకు ముందుగా వచ్చిన రూపాయి వారి అక్కౌంట్‌లో పడినప్పటికీ మిగిలిన మొత్తం జమ కావడం లేదు. దీనికి కారణం, ఆ బిల్లులు చెల్లించే ఏజెన్సీ కొంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం లేదా వారు ఫాలో అప్ సరిగా చేయకపోవడం వల్ల ఆవిధంగా జరుగుతోంది. ఆ ఏజెన్సీ చేసే తప్పువల్ల ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వచ్చే అవకాశముంది. లబ్ధిదారులు కూడా పూర్తి డబ్బులు గురించి వేచిచూస్తూ చాలా ఇబ్బంది పడుతున్నారు.

అధ్యక్షా, 1995 సంవత్సరానికి ముందు కోస్తా ప్రాంతంలో అప్పటి ప్రభుత్వం సుమారు రూ. 9 వేలతో గృహాలను మంజూరు చేసింది. ఆ గృహాలన్నీ పిల్లర్స్ లేకుండా కేవలం ఇటుకలతో, పైన తాటివాసాలు వేసి బంగాళ పెంకులతో నిర్మించారు. ఆ గృహాలన్నీ ఇప్పటికీ గ్రామాల్లో అలానే ఉన్నాయి. అవి తుఫాను ప్రాంతంలో ఉన్నాయి కాబట్టి ఆ గృహాలు చాలావరకూ పాడైపోయాయి. ఆ కాలనీల్లో ఎక్కువగా ఎస్సీలు, బీసీలు ఉన్నారు. ఆ గృహాలను తిరిగి మళ్లీ ఈ పథకం ద్వారా పునర్నిర్మాణం చేయాలని తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, జియోట్యాగింగ్ చేయడం వల్ల ఒక మంచి ప్రయోజనం ఉంది. ఈ విధానం పెట్టినపుడు చాలామంది కొత్తగానూ, ఇబ్బందిగానూ ఫీలయ్యారు. జియోట్యాగింగ్ విధానం ఎందుకు పెట్టారని ప్రజలు మమ్మల్ని అడిగారు. ఆ విధానం పెట్టడం వల్లనే ఆనాడు రాజశేఖరరెడ్డి గారు సుమారు 14.50 లక్షల ఇళ్లు కొల్లగొట్టారు. లబ్ధిదారులకు తెలియకుండా వారి రేషన్‌కార్డు లేదా ఆధార్‌కార్డు తీసుకుని వారి పేరుమీద సిమెంటు, ఐరన్, ఇటుక మొదలైనవన్నీ తీసుకుని ఆ కాంగ్రెస్ దళారులు దొంగిలించారు కాబట్టి గృహనిర్మాణ పథకంలో సుమారు రూ. 4150 కోట్ల అవినీతి జరిగింది. అప్పుడు మోసపోయిన లబ్ధిదారులంతా లబోదిబోమని అంటున్నారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఎటువంటి అవినీతి జరగకుండా ఉండాలంటే, ఇంటి ఖాళీస్థలాన్ని జియోట్యాగింగ్ తీసుకుని, మళ్లీ లింటల్ లెవల్లో, రూఫ్ లెవల్లో ఇన్ని స్థాయిల్లో జియోట్యాగింగ్ తీయడం వల్ల ఎవరి ఇల్లు వారికే వస్తుందని మేము చెప్పాము. అలాగే, ఈ ప్రభుత్వంలో పేదవాడు నిశ్చింతగా ఎందుకు ఉంటాడంటే, ఆ స్థలంలో ఇల్లు కట్టుకున్నా, కట్టుకోకపోయినా అతని పేరుమీద ఉన్న స్థలం లేదా ఇల్లును కాంగ్రెస్ ప్రభుత్వంలో మాదిరిగా ఎవరూ దొంగిలించడానికి అవకాశం లేదు. అందుకని, ఇది చాలా మంచి విధానం. ఈ జియోట్యాగింగ్ విధానం వల్ల ప్రతి పేదవాడు తన ఇల్లు తను మాత్రమే పొందుతున్నాడు. ఎక్కడా దుర్వినియోగం కావడం లేదు.

అధ్యక్షా, నా నియోజకవర్గంలో అమలాపురం పట్టణంలో గానీ, చల్లపల్లి అనే గ్రామంలో గానీ స్వచ్ఛంద సంస్థలతో కలిపి కొన్ని ఇళ్లను నిర్మాణం చేశారు. ఆ నిర్మాణం చేసినపుడు శ్లాబు కొత్తవిధానంతో చేశారు. ఆర్.సి.సి. శ్లాబు కాకుండా బంగాళాపెంకు, సిమెంటు కలిపి శ్లాబును నిర్మించడం జరిగింది. ఆ శ్లాబులన్నీ పూర్తిగా కారిపోయి ఆ గృహాలు నివాసయోగ్యంగా లేవు. అటువంటి గృహాలను కూడా ఎంక్వైరీ చేసి వాటిని కూడా ఈ పథకం ద్వారా నిర్మించినట్లయితే చాలా ఉపయోగకరంగా ఉంటుందని తమరిద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, చాలా గ్రామాల్లో నేడు అన్‌ఆక్యుపైడ్ హౌస్ సైట్స్ ఉన్నాయి. వీటన్నింటికీ ఇప్పుడు మనం పట్టాలు ఇస్తాము కాబట్టి వాటిని కాలనీల మాదిరిగా ప్రతిపాదిస్తే బాగుంటుంది. నా నియోజకవర్గంలో సుమారు 60 గ్రామాలకు 40 గ్రామాల్లో అన్‌ఆక్యుపైడ్ హౌస్ సైట్స్ ఉన్నాయి. వాటిని తిరిగి మళ్లీ పేదవాడికి అప్పజెప్పినపుడు ఒక్కొక్క లేఅవుట్‌లో 100 లేదా 150 లేదా 200 ఇళ్లపట్టాలు ఇస్తాము కాబట్టి వాటిని మోడల్ కాలనీలుగా, చంద్రన్న కాలనీలుగా పెడితే చాలా బాగుంటుంది. అందరూ కూడా వెళ్లి వెంటనే గృహాలను నిర్మించుకుంటారు. కాలనీలుగా పెట్టడం వల్ల రహదారులు, కరెంటు, డ్రైనేజి, త్రాగునీరు మొదలైనవన్నీ వస్తాయి. ప్రభుత్వం ఇప్పుడు ఉన్న స్థలాలను కొనడానికి చాలా ఇబ్బంది పడుతుంది కాబట్టి నిరుపయోగంగా ఉన్న అన్‌ఆక్యుపైడ్ స్థలాలన్నింటినీ తక్షణం గృహనిర్మాణశాఖ ద్వారా హ్యాండోవర్ చేసుకుని పట్టాలు, ఇళ్లు కూడా పేదప్రజలకు వారే ఇస్తే ఎంతో బాగుంటుంది. ప్రతి నియోజకవర్గంలో వేలాది సంఖ్యలో ఇటువంటి ఇళ్లు పేదవారికి ఇవ్వవచ్చని ఇది అత్యంత ముఖ్యమైన విషయమని తమరిద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, నేడు ఒకేసారి లక్ష ఇళ్లు గృహప్రవేశం చేయడమంటే ప్రపంచంలోనే ఒక రికార్డుగా చెప్పవచ్చు. గతంలో రూ. 4150 కోట్లను అవినీతి చేసినటువంటి ఆనాటి ముఖ్యమంత్రిగారి కుమారుడు ప్రస్తుత ప్రతిపక్షనాయకుడు వై.యస్.జగన్మోహన్‌రెడ్డిగారు గ్రామాల్లోకి వెళ్లి ఇంకా నీతులు చెబుతున్నాడంటే, ఇది చాలా దుర్మార్గం. ఆనాడు పేదవాడిని వారు దోచేయడం జరిగింది. పేదవారికి గృహనిర్మాణం అనేది చాలా మంచి పథకం. ఈ గృహనిర్మాణ పథకం వల్ల ప్రతి గ్రామంలో నేడు పండుగ వాతావరణం నెలకొంది. ఈ రాష్ట్రప్రభుత్వం పేదవాడి కోసం కూడా ఇళ్లను చాలా అందంగా, బాగా నిర్మిస్తోంది కాబట్టి నేను తమరిద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన విషయాలను ప్రభుత్వం తప్పకుండా పరిశీలించాలని కోరుకుంటూ శెలవుతీసుకుంటున్నాను.

MR. SPEAKER: Sesha Rao garu, two minutes please.

శ్రీ బూరుగుపల్లి శేషారావు (నిడదవోలు): అధ్యక్షా, ధన్యవాదాలు. సంక్షేమం మరియు అభివృద్ధి గురించి మాట్లాడుకోవాలంటే స్వాతంత్ర్యం వచ్చిన 35 సంవత్సరాల తర్వాత ఆనాడు పేదవాడి సంక్షేమం గురించి, పేదరిక నిర్మూలన గురించి ఆలోచించిన ఒక మహనీయుడు, గొప్ప నాయకుడు అన్న శ్రీ నందమూరి తారక రామారావు గారు. అంతకుముందు చాలా సంక్షేమ కార్యక్రమాలు చేశారు గానీ వాటిలో చాలా వైఫల్యాలు మరియు చాలా అవినీతి ఉండేది. అటువంటి పరిస్థితుల్లో ప్రతి పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అంటే ప్రతి ఒక్కరికీ తిండి ఉండాలి, నీడ ఉండాలి, కట్టుకోవడానికి బట్ట ఉండాలనే నినాదంతో ఆనాడు అన్న శ్రీ నందమూరి తారక రామారావు గారు అటువంటి మంచి సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడితే, ఆయన ఆశయాలను నిజం చేస్తూ, నేడు మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రతి పేదవాడికి శాశ్వత గృహాన్ని అందివ్వాలనే సంకల్పంతో ముందుకు వెళుతున్నారు. గత ప్రభుత్వాలు ఒక ఇంటి నిర్మాణం కోసం రూ. 70 వేలిస్తే, నేడు ఏవిధమైన బకాయిలు లేకుండా సబ్సిడీ రూపంలో రూ. 1.50 లక్షలిచ్చి పేదవారు మంచి నాణ్యమైన ఇళ్లను నిర్మించుకోవడం కోసం ఈ రాష్ట్రప్రభుత్వం సహకరిస్తోంది. ఈ బృహత్తరమైన కార్యక్రమం చాలా పారదర్శకంగా జరుగుతోంది. 2004-14 సంవత్సరాల మధ్య కాలంలో చాలా గృహాలు నిర్మించుకోకుండా అవినీతి జరిగి ఆ గృహాలు ఎక్కడ ఉన్నాయో కూడా తెలియనటువంటి పరిస్థితి ఉండేదని చాలామంది గౌరవసభ్యులు చెప్పడం జరిగింది. 2004-14 సంవత్సరాల మధ్య కాలంలో జరిగిన తప్పులకు ప్రజలు నేటికీ ఇబ్బందిపడుతున్నారు. ఆనాడు పేదవారి కోసం గృహాలను ముందుగా మంజూరుచేసి, మార్కింగ్ చేసి, ఫొటో పెట్టుకుని, ఆ తర్వాత నిర్మించడం కాకుండా, వారు గృహాలు నిర్మించుకున్న తర్వాత మంజూరుచేసేవారు. వారు దోపిడీ చేయడం కోసం ఆనాడు ఆ మార్గాన్ని ఎంచుకున్నారు. దానివల్ల కొంతమంది ఆధార్‌కార్డులు, తెల్లరేషన్ కార్డులు దుర్వినియోగం జరిగి, చివరిలో 2013-14 సంవత్సరం సమైక్యాంధ్ర ఉద్యమం జరిగినపుడు కొంతమందికి ఇళ్లు మంజూరుకాక చాలా ఇబ్బందిపడ్డారు. ఆనాడు 10 సంవత్సరాలు వారు చేసిన అవినీతి గానీ, ఇబ్బంది గానీ ఏదో ఏలిననాటి శని మాదిరిగా మన కూడానే వస్తోంది. అటువంటి అవినీతికి వారు పాల్పడ్డారంటే, దానిని ఎవరూ క్షమించరు. 2013-14 సంవత్సరంలో ఆనాడు మంజూరు లేకుండా గతంలో జరిగిన పద్ధతిలోనే ఎవరైతే జెన్యూన్‌గా గృహాల నిర్మాణం చేసుకుని ఉన్నారో వారిని ఆదుకోవలసిన పరిస్థితి ఉంది. ఈ విషయాన్ని ఆనాటి పద్ధతిలోనే గౌరవ ముఖ్యమంత్రిగారు చూస్తానని చెప్పారు. దానిని తప్పకుండా పరిశీలించాలని తమరిద్వారా నేను వారిని కోరుతున్నాను.

అధ్యక్షా, మన ప్రభుత్వం పేదప్రజల కోసం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను చాలా బ్రహ్మాండంగా చేస్తోంది. గ్రామస్థాయిలో చిన్నచిన్న సమస్యలు ఉన్నాయి. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజలకు తెలియకుండా వారి ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు దుర్వినియోగం చేసి గృహనిర్మాణ పథకానికి లింకేజి చేయడం జరిగింది. ఇప్పుడు వారికి ఇళ్లు ఇద్దామంటే, వారి ఆధార్‌కార్డు ఎక్కడో రిజిస్టర్ అయిందని చెప్పే పరిస్థితి ఉంది. ఇటువంటి కేసులను మనం రెక్టిఫై చేయడానికి లేదా కరెక్షన్

చేయడం కోసం తప్పకుండా ఒక వ్యవస్థను ఏర్పాటుచేసుకోవాలి. ఇదివరకే రిజిస్టర్ అయి, మంజూరు చేసిన తర్వాత పేమెంట్ ఇచ్చేటపుడు పేమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా లేదా నేషనల్ పేమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా అనే ఒక సంస్థకు ఆధార్‌కార్డును లింక్‌చేస్తారు. మనం ఆధార్‌కార్డును లింక్ చేసినా, అన్నీ కరెక్టుగా ఉన్నా కూడా ఆ సాఫ్ట్‌వేర్‌లో ఉన్న లోపాలవల్ల అది తీసుకోవడం లేదు. బ్యాంకులో ఆ ఆధార్‌కార్డు లింకేజి కాకపోవడం వల్ల 1 లేదా 2 శాతం మంది కొంచెం ఇబ్బందిపడుతున్నారు. మైక్రోలెవల్‌లో ఎక్కడైనా కూడా శాచ్యురేషన్ లెవల్‌కి సేవలను తీసుకువెళ్లాలి, ప్రతి పేదవాడు ఆనందంగా ఉండాలనేది మన గౌరవ ముఖ్యమంత్రి గారి లక్ష్యం కాబట్టి గౌరవ మంత్రిగారు మరియు అధికారులు కొంచెం సున్నితంగా వ్యవహరించి పేదవాడి సమస్యల పట్ల వెంటవెంటనే పరిష్కారం దిశగా అడుగులు వేయాలని తమరిద్వారా నేను కోరుతున్నాను.

అధ్యక్షా, వాస్తవానికి గృహనిర్మాణ పథకం అనేది గొప్ప సంక్షేమ కార్యక్రమం. ఆనాడు పేదవారి కోసం వారు ఏర్పాటుచేసిన కాలనీల్లో ఇళ్లను ఇష్టమొచ్చినట్లు వారికి కావలసిన వాళ్లకు అమ్ముకుని రకరకాలుగా చేశారు.

11.10 AM

ఆవేళ కాలనీస్ ఏర్పాటు చేసి కావాల్సిన వాళ్లకు, ఇంకొకరకు అమ్ముకుని, రకరకాలు చేశారు. దాంట్లో కూడా ఈ రోజు నిజంగా అవన్నీ కరెక్ట్ చేసి మళ్లా పట్టాలు ఇస్తున్నాము. కరెక్ట్ చేసుకుని వాటి న్నింటిని ఒక పద్ధతిగా తీసుకు వస్తున్నాము. ఏదైతే భూ సేకరణ జరిగి పట్టాలు ఇచ్చి ఇళ్లు ఇచ్చామో అక్కడ మౌలిక సదుపాయాలను కూడా మనం అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది కాబట్టి అక్కడ ఉన్న రహదారులు, తాగునీరు, విద్యుత్ కు సంబంధించి హౌసింగ్ మంత్రి వర్యులు కొంచం దృష్టి పెట్టా లని కోరుకుంటూ మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారు..

శ్రీ కాలవ శ్రీనివాసులు : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో అత్యంత ప్రాధాన్యం గల విషయంగా ఈ పేదలకు పక్కా ఇంటి నిర్మాణ కార్యక్రమాన్ని అమలు చేస్తుంది. నాకు తెలిసి భారతదేశంలో సామాన్యుడికి ఒక సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలి పూరి పాకల్లో గుడిసెల్లో వారు ఉండ రాదు అనే ఒక సత్సంకల్పంతో భారతదేశంలో మొదటి సారిగా 1983లో మహాను భావుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు ఈ పక్కా ఇళ్ల కార్యక్ర మాన్ని ప్రారంభం చేశారు. దీని తరువాత ఈ కార్యక్రమం ఇప్పుడు మనం అమలు చేస్తున్న కార్యక్ర మాల వరకు కొనసాగుతోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ నవ్యాంధ్ర 13 జిల్లాల్లో పక్కా ఇళ్ల నిర్మాణ

కార్యక్రమానికి చూపుతున్న శ్రద్ధ కాని అమలు విధానంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి చేస్తున్న పద్ధతి కాని దేశానికే ఒక ఆదర్శం.

ఎందుకంటే పునాది దశ నుండి నాలుగు సార్లు జియో ట్యాగింగ్ చేసి ఫోటోలు తీసి అందరూ చూసిన తరువాతనే బిల్లులు మంజూరు చేయడం జరుగుతోంది. ఆ బిల్లులు కూడా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు మాత్రమే చేరుతాయి తప్ప ఏ ఒక్కరికీ కూడా మధ్యలో ఒక్క రూపాయ కూడా దీనికి సంబంధించి చూసే అవకాశం లేదు అనే విషయాన్ని మీ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను. సభ్యులందరూ కూడా చాలా విషయాలు సభ దృష్టికి తీసుకు వచ్చారు. అమలు పరుస్తున్న పారదర్శక విధానాల మీద మాట్లాడారు. ఈ సంవత్సరంలో చాలా వేగంగా అత్యంత పకడ్బందీగా ఈ గృహ నిర్మాణ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం, ఇప్పటికే ఏడాది కాలంలో మూడు లక్షల ఇళ్లను మనం నిర్మించాం. దీనికి సుమారు రూ.3370కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఈ ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ 1979 జులైలో ప్రారంభం అయితే సంస్థ చరిత్రలో రూ.3370కోట్లు ఒక సంవత్సరం ఖర్చు పెట్టడం ఒక చరిత్ర అధ్యక్షా. అంటే అనేక ఆర్థిక సమస్యలు ఉన్నా అడుడుఅడుగునా ఇబ్బందులు వెంటాడుతున్నా ముఖ్యమంత్రి గారు సామాన్యుని సొంత ఇంటి కలను నెరవేర్చడానికి ఎక్కడా డబ్బు సమస్య రాకుండా చూడ గలుగుతుంది కాబట్టే ఈ కార్యక్రమాన్ని ఇంత శరవేగంగా మేము అమలు చేయగలుగుతున్నాం. ఈ సంవత్సరం 2018–19 తీసుకుంటే బడ్జెట్ రెండింతలు చేశారు.

గత సంవత్సరం రూ.1714.87 కోట్ల కేటాయిస్తే మేము రూ.2970.48 కోట్లు ఖర్చు చేశాం మాది కాకుండా ఉపాధి నిధులు సుమారు రూ.400కోట్ల జత చేసి రూ.3370.48 కోట్ల రూపాయలు ఈ సంవత్సరం ఖర్చు చేస్తే వచ్చే 2018–19 ఆర్థిక సంవత్సరానికి ఇప్పుడు ఇచ్చిన నిధులకు రెట్టింపు కాన్నా ఎక్కువుగా రూ.3679.53 కోట్లు కేటాయించడం జరిగింది. ఇది కాకుండా హడ్కో ద్వారా కాని లేదా బ్యాంకులు ద్వారా కాని వివిధ ఆర్థిక సంస్థల ద్వారా రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ రూ.6189కోట్లు సేకరించుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. తద్వారా మాకు రూ.9,868 కోట్లు నిధులు అందుబాటులో ఉన్నాయని కూడా గౌరవ సభ్యులకు నేను మనవి చేస్తున్నాను. ఎందుకు ఈ విషయాన్ని చెబుతున్నాను అంటే పేమెంట్స్ విషయంలో కొంత ఆలస్యం జరుగుతుంది అట్లాగే నేషనల్ పేమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా అనే ఒక ఏజన్సీకి ఇచ్చారు. దానివల్ల ఈ కార్యక్రమం కొంత మంద కోడిగా సాగే ప్రమాదం వచ్చిందని కూడా కొంత మంది సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. నేషనల్ పేమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండయా అనేది కేంద్ర ప్రభుత్వ సంస్థ మనం నిధులన్నీ ఆ సంస్థ ద్వారానే

చెల్లిస్తున్నాము. ఎందుకంటే అత్యంత పారదర్శకంగా నేరుగాలబ్ధిదారుని బ్యాంకుఖాతాలోకి చేరుతున్న సందర్భంలో ఈ సంస్థ సేవలను మనం ఉపయోగించుకోవడం జరుగుతుంది.

దీని వలన సాంకేతిక పరంగా కొన్ని సమస్యలు ఎదురవుతున్న మాట వాస్తవమే అవి చాలా తక్కువుగా ఉన్నాయి. అవి మూడు శాతం కన్నా తక్కువుగా ఉన్నాయి కాబట్టి వాటిని ఎప్పటికప్పుడు ఫిర్యాదులు వచ్చిన వెంటనే ఎ.ఈ లాగిన్ లో కాని, డీ.ఈ లాగిన్‌లో కాని లేదా పీ.డీ లాగిన్ లో గాని కనిపించిన వెంటనే హెడ్ ఆఫీసుకు తెలియజేస్తారు. దానికి సంబంధించిన సమస్యల్ని తీర్చడానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఉపాధి హామీ నిధుల విడుదల్లో జాప్యం జరుగుతోందని కల్పన గారు చెప్పారు. కొంత వాస్తవమే అధ్యక్షా, మీకు తెలుసు కేంద్ర ప్రభుత్వం నుండి అడుగడుగునా.. రాష్ట్రానికి హక్కుగా రావల్సిన నిధులు ఈ ఉపాధి హామీ అనేది డిమాండ్ డ్రివెన్ ప్రోగ్రామ్ అధ్యక్షా. కూలీలకు... ఎక్కడ అవసరం ఉంటే అక్కడ మనం ఈ నిధులను వినియోగించుకునే హక్కు చట్టం ఇచ్చింది. పార్లమెంట్ బిల్లు పాస్ చేస్తే చట్టం చేసింది. ఉపాధి హామీ చట్టం ఉంది. ఆ చట్టం ద్వారా గ్రామీణ పేదలకు లభించిన హక్కును కూడా సక్రమంగా అమలు చేయలేనటువంటి పరిస్థితుల్లో ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ఉండటం వల్లనే ఈ ఉపాధి హామీ నిధుల విడుదలలో జాప్యం జరుగుతున్న మాట వాస్తవం.

ఈ మధ్య కాలంలో సుమారు రూ.300కోట్లు నిధులు మేము సకాలంలో ఇవ్వలేమని కేంద్రం చెబితే గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రం నుండి వాటిని విడుదల చేసి తక్షణమే కూలీలకు బిల్లులు కూడా చెల్లించమని ఆదేశించిన విషయాన్ని గౌరవ సభ్యులకు మీ ద్వారా మనవి చేస్తున్నాను. గతంలో ఇల్లు ఇవ్వకుండానే బిల్లులు అట్లాగే బుక్కుల్లో ప్రభుత్వ లెక్కల్లో నిర్మించి నేల మీద కనపించని ఇళ్లు ఇవన్నీ కూడా చాలా సందర్భాల్లో మనం సభలో చర్చించుకున్నాం. మళ్లీ మళ్లీ దానిని గురించి చర్చిస్తే, చర్విత చర్వణమే అవుతుంది. మళ్లా దానికి సంబంధించి కూడా చర్యలు ఎప్పటికప్పుడు తీసుకుంటున్నాం. ఇందులో సమస్య ఏమంటే ఇల్లు మంజూరయ్యి బిల్లు చెల్లించినట్లు ప్రభుత్వ రికార్డుల్లో ఉందో కనీసం పేదవాళ్లకు ఆ విషయమే తెలియదు. నాకు ఇల్లు వచ్చింది, నా పేరుతో సిమెంట్, డబ్బులు రిలీజ్ అయింది అనే విషయం కనీసం వాళ్లకు తెలియదు. ఆనాటి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ముసుగులో దళారులు యధేచ్ఛగా ఈ పేదవాని సొమ్మును దోసివేయడం జరిగింది కాబట్టి ఈ రోజు మనకు ఈ సమస్య వచ్చింది ఈ సమస్యను ఇప్పటికే గౌరవ సభ్యులు పలువురు మా దృష్టికి తీసుకువచ్చి నందువలన త్వరలోనే ముఖ్యమంత్రి గారితో చర్చించి దీనిమీద ఒక స్పష్టత అంటే ఎవరైతే అమాయకులు ఉన్నారో వారికి తెలియకుండా వారి పేరుతో నిధులు దుర్వినియోగం అయ్యాయో అట్లాంటి నిరుపేదలకు అమాయకులకు న్యాయం జరిపించేందుకు ఏ రకమైన మార్గాలు ఉన్నాయో వాటిని అన్వేషించి

ముఖ్యమంత్రి గారితో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేసుకుంటున్నాను.

జియో ట్యాగింగ్ ఆధార్ అనుసంధానం వీటి వలన కొన్ని చిన్నచిన్న సమస్యలు ఉన్నా మనకు చాలా మేలు జరుగుతుంది ఎందుకంటే ఆనందరావు గారు చెప్పినట్లు ఈ జియో ట్యాగింగే లేకపోతే చాలామంది ఇప్పుడు కూడా మనమీద వత్తిడి తీసుకువచ్చి క్షేత్ర స్థాయిలో అక్రమాలు అవకతవకలు జరి గేందుకు ఆస్కారం ఉండేది.

11.20AM.

కానీ, మరి అట్లాంటివేమీ లేకుండా ఈ జియోట్యాగింగ్ విధానాన్ని ప్రవేశపెట్టి అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా ఈ కార్యక్రమాన్ని అమలుచేయడం జరుగుతోంది. కాబట్టి అవినీతికి ఆస్కారం లేకుండా ఈ కార్యక్రమం ముందుకుపోతోంది. ఈ జియోట్యాగింగు అనేది 2014లో 11వ నెలలో మనం ప్రారంభించాం. ఈ 2004, 2005 నుంచి 2014-15 వరకు మొత్తం 41,37,606 ఇండ్లు నిర్మిస్తే వాటన్నిటికీ కూడా జియోట్యాగింగు చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ తర్వాత ఖమ్మం జిల్లా నుంచి కొన్ని ముంపు మండలాలు కలిస్తే ఆ మండలాల్లో ఉన్న 26,347 ఇండ్లకు సంబంధించి కూడా జియోట్యాగింగు చేయాలని నిర్ణయించాం. మొత్తం కలిపి 41,63,953 ఇండ్లకు జియోట్యాగింగ్ చేయాలని సంకల్పిస్తే ఇప్పటిదాకా అంటే ఈ కార్యక్రమం 2004-2015వరకూ జరిగితే 33,72,751 ఇండ్లకు జియోట్యాగింగ్ చేయడం జరిగింది.

అట్లాగే ఆధార్ అనుసంధానం. సుమారు 85 శాతం ఇండ్లకు ఆధార్ అనుసంధాన కార్యక్రమం పూర్తి అయింది. మిగతా ఇండ్లకు కూడా ఆధార్ అనుసంధానం చేయాల్సిన అవసరం ఉంది. ఇవేకాకుండా, మన రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌టిఆర్ గారి పేరుతో నిర్మిస్తున్న ఇండ్లల్లో ప్రతీ సంవత్సరం 2 లక్షల ఇండ్లు గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఇస్తూ ఉన్నాం. కేంద్రప్రభుత్వం కూడా ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామిణ్ పేరుతో మనకు ఇప్పటికే 1,23,112 ఇండ్లు ఇవ్వడం జరిగింది. ఇవికాకుండా పట్టణాల్లో ఎవరికైతే సొంతంగా స్థలాలు ఉండి, ఆ స్థలాల్లో వాళ్లు ఇండ్లు నిర్మించుకోడానికి ముందుకొస్తారో అట్లాంటి వాళ్ల కోసం కూడా పట్టణాల్లో BLC పథకం కింద ఇండ్లు నిర్మించి ఇస్తూ ఉన్నాం. ఇవన్నీ మనకు న్యాయంగా, అంటే గ్రామీణ జనాభాకు అనుగుణంగా రావలసిన ఇండ్లు కేంద్రం నుంచి మనకు రావడం లేదు. దానికి ప్రధాన కారణం 2011వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, అంటే ఈ విభజన, సమైక్యాంధ్ర ఉద్యమం లేదా అటువైపు తెలంగాణ ఉద్యమం, ఈ

ఉద్యమాల నేపథ్యంలో గాని, అప్పుడున్న ప్రభుత్వం చాలా బలహీనమైన ప్రభుత్వం, ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వం ఉన్న కారణంగా ఈ లబ్దిదారుల ఎంపిక చాలా దారుణంగా జరిగింది.

తమరి ద్వారా సభ్యులకు చిన్న ఉదాహరణ చెబుతాను. మన పక్క రాష్ట్రం అయిన ఒడిశా గ్రామీణ జనాభా 3,49,51,234. వాళ్లకు ఆ ఒడిశాలో కేంద్రప్రభుత్వం నుంచి ఇండ్లకు అర్హులైనవారు ఎంతమంది అంటే 41,83,472 మంది. ఆ ప్రకారం ఇప్పటిదాకా, ఈ మూడు సంవత్సరాల కాలంలో కేంద్రప్రభుత్వం ఒడిశా రాష్ట్రానికి 7,36,600 ఇండ్లు మంజూరు చేసింది. అదే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ జనాభా 3,47,76,389 మంది. అయితే మన 13 జిల్లాల నవ్యాంధ్రలో కేవలం 5,85,808 మంది మాత్రమే కేంద్రప్రభుత్వం ఇచ్చే పక్కా ఇండ్ల నిర్మాణాలకు అర్హులుగా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తేలిస్తే ఇప్పుడు కేంద్రప్రభుత్వం మనకు ఇప్పటిదాకా కేవలం 1,23,112 ఇండ్లను మాత్రమే ఇచ్చింది. మనం ప్రతీ సంవత్సరం రెండు లక్షల ఇండ్లు ఇస్తున్నాము. కేవలం రాష్ట్ర ప్రభుత్వ ఖజానా నుంచి ఖర్చు పెట్టే డబ్బులతో ప్రతీ సంవత్సరం రెండు లక్షల ఇండ్లు ఎన్‌టిఆర్ పేరుతో ఇస్తూ ఉంటే, ఇప్పటికే ఆరు లక్షల ఇండ్లను మనం మంజూరుచేస్తే, మనకు కేవలం 1,23,112 ఇండ్లను మాత్రమే కేంద్రం ఇచ్చిందనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

మా మిత్రులు శ్రీ బోండా ఉమా మహేశ్వరరావుగారు చెప్పారు కేంద్రం నుండి గ్రామీణ గృహ నిర్మాణ కార్యక్రమానికి ఏదో రూ.10,000 కోట్లు ఇచ్చామని హరిబాబుగారు చెప్పారని అన్నారు. మరి గ్రామీణులకు సంబంధించి 1,23,112 ఇండ్లు తప్ప మనకేమీ రాలేదు. మనం ఇప్పటిదాకా ఆరు లక్షల ఇండ్లు ఇచ్చాము. ఇది కాకుండా 9,000 ఇండ్లు హుదుద్ తుపాన్ బాధితులకు కూడా నిర్మించి ఇవ్వడం జరిగింది. మరి ఈ ప్రకారంగా కేంద్రం ఒకవైపు అందించాల్సిన సహాయాన్ని అందించకుండా ఇబ్బందులు పెడుతూ ఉంది. ఈమధ్యనే మనం ప్రజా సాధికారత సర్వే పేరుతో అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించాం. అందులో 31 లక్షల మంది మాకు ఇండ్లు కావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తే ఆ జాబితా మొత్తం జిల్లా కలెక్టర్లకు పంపించి, క్షేత్ర స్థాయిలో గ్రామసభలు పెట్టి లబ్ధిదారులను కేంద్రప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్ధారిస్తే ఈ రాష్ట్రంలో 20,99,000 మంది అర్హులని తేలారు. మీరు కూడా వీళ్లందర్నీ అర్హులుగా గుర్తించండని చెప్పాం. మనం కేంద్రానికి పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాము. కానీ, ఆ లెక్కల్ని పరిగణలోకి తీసుకోడానికి కేంద్రప్రభుత్వం ఇంతవరకూ ముందుకు రావడం లేదు. కేవలం అప్పుడెప్పుడో 2011లో తప్పులతడకగా సాగిన ఆ డేటా ఆధారంగానే గృహాలు ఇస్తాం తప్ప, మీ డేటాను మేము పరిగణలోకి

తీసుకోము అని చెబుతూ ఉన్నారు. అట్లాగే ఈ సంవత్సరంలో మనం అనేక కీలకమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

గృహ నిర్మాణ విస్తీర్ణాన్ని 750 చదరపు అడుగులకు పెంచడం జరిగింది. గతంలో 400 చదరపు అడుగులు ఉండేది, 400 నుంచి 500 చేశాం, 500 నుంచి 750 చదరపు అడుగులకు పెంచడం జరిగింది.

పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇండ్లకు మునిసిపాలిటీల్లోగాని, అట్లాగే కార్పోరేషన్లలో గాని బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్స్ నుంచి మినహాయింపు ఇచ్చాం. అంతేకాకుండా 2014కు పూర్వం మంజూరై, వివిధ దశల్లో ఆగిపోయిన ఇండ్లను పూర్తిచేయడానికి రూ.500 కోట్లు ప్రత్యేకంగా గ్రాంటు మంజూరుచేసి ఒక్కో ఇంటికి అదనంగా రూ.25,000లు ఇవ్వాలని నిర్ణయించాం. ఇట్లా రకరకాల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఉధృతంగా ముందుకు తీసుకువెళ్లాలనేదే ముఖ్యమంత్రిగారి సంకల్పం. ఆయన సంకల్పం మేరకు ఈ కార్యక్రమం రాష్ట్రంలో అమలవుతూ ఉంది. ఈమధ్యనే "శంకుస్థాపన" కార్యక్రమాలు అని 26.02.2018 నుంచి 12.03.2018 వరకు 15 రోజుల పాటు రాష్ట్రంలో చేశాము. తమరు (గౌరవ సభాపతినుద్దేశించి) కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తమరితోపాటు సుమారు 12 మంది మంత్రులు పాల్గొన్నారు. అట్లాగే ఒక పార్లమెంటు సభ్యులు, 77 మంది శాసనసభ్యులు, 11మంది శాసన మండలి సభ్యులు వీళ్లందరి భాగస్వామ్యంతో వేలాది గృహాలకు మనం "శంకుస్థాపన" కార్యక్రమాలు పూర్తిచేసుకోవడం జరిగింది. దీనితోపాటు ఈ సంవత్సరంలో ముఖ్యమంత్రిగారు ఒకటే ఆదేశించారు. 2019 జనవరి 15 నాటికి 10 లక్షల ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఆ ఆదేశాల మేరకు, ఆ లక్ష్య సాధన దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ గృహ నిర్మాణ శాఖ గాని లేదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ గృహ నిర్మాణ సంస్థ గాని ఈ కార్యక్రమాల్ని క్షేత్రస్థాయిలో అమలుచేస్తూ ఉంది. ఆయా ప్రాంతాల్లో ఈ గ్రామీణ గృహ నిర్మాణ సంస్థ గాని, ఈ కార్యక్రమాల అమలులో దానికి సభ్యులందరూ కూడా వాళ్ల వాళ్ల సహకారం అందజేస్తూ ఉన్నారు. కాబట్టి ఇదే సహకారంతో, వీళ్లందరి సహాయ సహకారాలతో, ప్రజల భాగస్వామ్యంతో అవినీతిరహితంగా, అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా ఈ గృహ నిర్మాణ కార్యక్రమాలను పూర్తిచేసి 2022 నాటికి ప్రతీ పేదవాడికి సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా చంద్రబాబునాయుడిగారి నాయకత్వంలో తెలుగుదేశం ప్రభుత్వం ముందుకు సాగుతోందని మీద్వారా సభ్యులందరికీ మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

MR. SPEAKER: Now, papers included in the agenda are deemed have been laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE

1) A copy of the 17th Annual Report of the Eastern Power Distribution Company of Andhra Pradesh Limited for the year 2016-17, as required under Section 394 of the Companies Act, 2013.

2) A copy of the Annual Accounts and Audit Report of the Andhra Pradesh State Road Transport Corporation for the year 2013-14 (01.04.2013 to 01.06.2014), as required under Section 33 (4) of the Road Transport Corporation Act, 1950.

3) A copy of the Second Annual Report of the Amaravati metro Rail Corporation Limited for the year 2016-17 as required under Section 395 of the Companies Act, 2013.

16.22032018

11.30 AM

MR.SPEAKER: Now, moving of Demands for Grants.

MS.BHUMA AKHILA PRIYA: (on behalf of the Minister for Municipal Administration and Urban Development, Urban Water Supply and Urban Planning and Urban Housing) Sir I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.7740,80,00,000/- under Demand No.XVII (17) - Municiapl Administration and Urban Development."

MS.BHUMA AKHILA PRIYA: (on behalf of the Minister for Panchayat Raj, Rural Development, Information Technology and Communications) Sir I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.8871,95,82,000/- under Demand No.XXXI (31) - Panchayat Raj."

MS.BHUMA AKHILA PRIYA: (on behalf of the Minister for Panchayat Raj, Rural Development, Information Technology and Communications) Sir I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.14705,35,15,000/- under Demand No.XXXII (32) - Rural Development."

MR.SPEAKER : Demands moved.

Now, Zero Hour. K.Ramakrishna garu.

'జీరో అవర్'

శ్రీ కురుగొండ్ల రామకృష్ణ (వెంకటగిరి): అధ్యక్షా, మాకు సైదాపురం నుంచి రాపూరుకు, రాపూరు నుంచి పొదలకూరుకు వెళ్లడానికి సింగిల్ రోడ్డు ఉంది. ఆ రోడ్డులో ప్రతిరోజు ఐదు వేల వాహనాలు తిరుగుతున్నాయి. దీనిని పరిశీలించి త్వరితగతిన డబుల్ రోడ్డు వేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారూ.

శ్రీ ఎస్.అమరనాథ్ రెడ్డి : సభ్యులు చెప్పినవి నోట్ చేసుకున్నాం అధ్యక్షా, తప్పకుండా చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ స్పీకర్ : ఈరన్న గారూ.

శ్రీ కె. ఈరన్న (మడకశిర): ధన్యవాదాలు అధ్యక్షా, మడకశిర నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతం. వర్షాలు సరిగా రాక పంటలు కూడా సరిగా పండవు. కర్నాటక రాజధాని బెంగళూరుకు అత్యంత సమీపంలో మడకశిర నియోజకవర్గం ఉంది. 40,000 నుంచి 50,000 మంది ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లారు. మా ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పంతో ఉంది. కానీ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి మూడు గ్రామాల నుంచి గౌడనహల్లి, ఆర్.అనంతపురం, చత్రం పంచాయతీల నుంచి దాదాపు 1,600 ఎకరాల భూమిని APIIC వారు తీసుకున్నారు.

(ఈ సమయంలో ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో వహించారు)

కానీ ఆ రైతులకు ఇంతవరకు దాదాపు రూ.15 కోట్లు డబ్బులు ఇవ్వాలి. వారికి డబ్బులు ఇవ్వకుండా, వారి పేరున భూమీ లేకుండా చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం రెండోసారి ఈ సభలో ప్రస్తావనకు వచ్చింది. దానికి సమాధానం సంబంధిత మంత్రివర్యులు గారు చెప్పారు. త్వరగా పరిశ్రమలు వస్తాయి, భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇస్తామని చెప్పారు కానీ ఇంతవరకు ఇవ్వలేదు. మీ ద్వారా డిమాండ్ చేస్తున్నాను. భూములు కోల్పోయిన రైతులు ఎంతమంది ఉన్నారో వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించి వారిని ఆదుకోవాలని తమ ద్వారా గౌరవ మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : మినిష్టర్ గారూ.

శ్రీ ఎస్.అమరనాథ్ రెడ్డి : సభ్యులు చెప్పినవి నోట్ చేసుకున్నాం అధ్యక్షా, తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పంచకర్ల రమేశ్ బాబు : ధన్యవాదాలు అధ్యక్షా, విశాఖపట్నం జిల్లాలో శారదా నది నాలుగు నియోజకవర్గాలు నర్సీపట్నం, చోడవరం, అనకాపల్లి, ఎలమంచిలి మీదుగా ప్రవహిస్తోంది. గతంలో వచ్చిన వరదలకు ఈ growings అన్నీ damage అయి, విపరీతంగా ఎప్పుడైన వర్షాలు పడినా, వరదలు వచ్చినా కూడా ముంపుకు ప్రాంతాలు ఎక్కువగా గురవుతున్నాయి. ఈ వేసవి కాలంలో రిపేర్లు మొదలెట్టినట్లైతే వర్షాకాలం వచ్చేసరికి పంటలను, గ్రామాలను ముంపుకు గురికాకుండా కాపాడినట్లు అవుతుంది. దయచేసి ఈ వేసవి కాలంలో పనులు మొదలు పెట్టాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : మినిష్టర్ గారూ.

శ్రీ ఎస్.అమరనాథ్ రెడ్డి : అధ్యక్షా, సభ్యులు చెప్పినవి నోట్ చేసుకున్నాం. తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : బి.కె.పార్థసారథి గారూ.

శ్రీ బి.కె.పార్థసారథి : ధన్యవాదాలు అధ్యక్షా, మా పెనుకొండ నియోజకవర్గంలో సోమందేపల్లి మండలంలో నడింపల్లె అనే ఎలవ కులుస్థుల వంద కుటుంబాలు ఉన్నాయి. అయితే ఆ కులస్థులకు ఏలాంటి కుల ధృవీకరణ పత్రం అనేది ఇవ్వడం లేదు. అదేవిధంగా ఈ ఎలవ కులానికి చెందిన వారంతా కూడా దాదాపు మా అనంతపురం జిల్లాలో హిందూపూర్, మడకశిర, పెనుకొండ ప్రాంతాలలో దాదాపు 1,200 కుటుంబాలు ఉన్నాయి. వీరంతా పొరుగున ఉన్న కర్నాటక రాష్ట్రంలో పెళ్లిళ్ళు కూడా చేసుకున్నారు, సంబంధ భాంధవ్యాలు ఉన్నాయి. అయితే కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వకపోవడంతో ఇటు ఉద్యోగాలు చేయాలన్నా, చదువుకున్న విద్యార్థులకు సర్టిఫికేట్ ఇవ్వాలన్నా చాలా సమస్యగా ఉంది.

కర్నాటక రాష్ట్రంలో వీరిని బీసీ-ఏ గా గుర్తించి కుల ధృవీకరణ పత్రాలు కూడా ఇవ్వడం జరుగుతోంది. వీరికి తగిన న్యాయం చేయాలని, గెజిట్‌లో పొందుపరచి, బీసీ-ఏ గా గుర్తించి, తప్పనిసరిగా కులధృవీకరణ పత్రాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది.

గౌరవ ముఖ్యమంత్రి గారు ఆనాడు ప్రతిపక్షంగా ఉన్నప్పుడు 'వస్తున్నా మీ కోసం' పాదయాత్రలో సోమందేపల్లి మండలానికి వచ్చిన సందర్భంలో వారి దృష్టికి తీసుకొరావడం జరిగింది. తగిన న్యాయం చేస్తామని చెప్పారు. వీరిని తప్పనిసరిగా బీసీ-ఏ గా గుర్తించి గెజిట్ నందు నమోదు చేయించి కుల ధృవీకరణ పత్రం ఇప్పించాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : మినిస్టర్ గారూ.

శ్రీ ఎస్.అమరనాథ్ రెడ్డి : అధ్యక్షా, సభ్యులు చెప్పినవి నోట్ చేసుకున్నాం. సంబంధిత శాఖకు తెలియజేసి పరిష్కారం చేయడం జరుగుతుంది.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : రామాంజనేయులు గారూ.

శ్రీ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) (భీమవరం): అధ్యక్షా, మా భీమవరం నియోజకవర్గం ఆక్వా రంగంలో ఎంతో అభివృద్ధి చెందుతోంది. ఎంత అభివృద్ధి చెందుతుందంటే ఇతర

రాష్ట్రాల నుంచి గుజరాత్ రాష్ట్రం నుంచి కూడా భీమవరానికి వచ్చే సరుకు తీసుకొని ప్రాసెస్ చేసుకొని ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ప్రాసెస్ చేయడానికి ప్లాంట్లు సరిపోవడం లేదు. ఒకేసారి రైతులు క్యాచింగ్‌కు వచ్చినపుడు ప్రాసెసింగ్, సరైన రేటు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే ప్రాసెసింగ్ ప్లాంట్లను నిర్మించినట్లైతే ఈ ఆక్వా రంగం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది. వెంటనే ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకొని మాకు Processing Plants, Mega Food Parks నిర్మించాలని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : మంత్రి గారూ.

శ్రీ ఎస్.అమరనాథ్ రెడ్డి : గౌరవ సభ్యులు చెప్పినవి నోట్ చేసుకున్నాం అధ్యక్షా. తప్పకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : బోడె ప్రసాద్ గారూ.

శ్రీ బోడె ప్రసాద్ (పెనమలూరు) : ధన్యవాదాలు అధ్యక్షా, ఈ సమస్య మీ నియోజకవర్గం నుంచి మా నియోజకవర్గం దాకా ఉంది. కృష్ణానది కరకట్ట నుంచి ఎయిర్‌పోర్ట్ లింక్ రోడ్డు అంటే అవనిగడ్డ, నాగాయలంక, చెర్లపల్లి, మొవ్వ గ్రామాల నుంచి కరకట్టకు వచ్చి, ఎయిర్‌పోర్ట్ లింక్ రోడ్డు మద్దూరు నుంచి ఉప్పులూరు దాకా ఆర్ అండ్ బి రోడ్డు దాదాపు రెండు మూడు గ్రామాలకు.. ఏదైనా యుద్ధం జరిగి ధ్వంసం అయితే ఎలా ఉంటుందో అలా రోడ్డు ధ్వంసం అయ్యింది.

పుష్కరాల సందర్భంగా రోడ్డు నిర్మాణం చేస్తామని పికింగ్ చేశారు. అందులో వచ్చిన నిధులు, రెండు కిలోమీటర్లు పిక్ చేస్తే ఒక కిలోమీటర్ వరకే వచ్చి ఆ రోడ్డును అంతటితో ఆపేశారు. ఇది ఆర్ అండ్ బి రోడ్డు. దివిసీమ నుంచి కరకట్ట మీదుగా ఎయిర్‌పోర్ట్‌కు 10 నిమిషాలు, మద్దూరు నుంచి ఈడుపుగల్లు, గన్నవరంకు 10 నిమిషాలు మాత్రమే, ఆ రోడ్డు నిర్మాణం చేస్తే ఎయిర్‌పోర్ట్‌కు కనెక్టివిటి రోడ్డు ఉంది కాబట్టి.. అలాగే మరొక ఆర్ అండ్ బి రోడ్డు కాటూరు, నందమూరు క్రాస్‌రోడ్డు ధ్వంసం అయిపోయి పూర్తిగా ప్రయాణానికి అనుకూలంగా లేదు. వాటికి ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించి పనులు చేయాలని మంత్రి గారిని కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ : మంత్రి గారూ.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు (మైలవరం) ః అధ్యక్షా, నోట్ చేశాం, తగు చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ ః గీత గారూ.

(ఈ సమయంలో సభా నాయకుడు సభలోకి ప్రవేశించారు)

శ్రీమతి మీసాల గీత (విజయనగరం)ః ధన్యవాదాలు అధ్యక్షా, రాష్ట్రంలో కుక్కలు, పందులు ఎక్కువగా ఉన్నాయని, అవి మరీ ముఖ్యంగా అర్బన్ ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి, వాటిని తగ్గించడానికి, కుక్కలు, పందుల బెడద ప్రజలకు లేకుండా ఉండడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇంతకుముందు గౌరవమంత్రివర్యులు నారాయణ గారు తెలియజేశారు. వాటి వల్ల ఇంకా ఇబ్బంది అయితే ఉంది.

విజయనగరం మునిసిపాలిటీలోని కుక్కలకు సంబంధించి స్టెరిలైజేషన్ కార్యక్రమం చేపడితే ఇంచుమించు 2,000 కుక్కలకు చేయడం జరిగింది. తరువాత వాటికి చేయాలంటే ఎవరైతే పందుల పెంపకందార్లు ఉంటారో, ఎవరైనా సిబ్బంది వస్తే, వారిని అడ్డుకొని వారిపై అటాక్ జరుగుతున్న పరిస్థితుల్లో వారు ముందుకు రావడం లేదు. ఏదైనా చర్యలు తీసుకుంటామని చెప్పిన వాటిని అమలు చేయాలని, ప్రజలను ఆ ఇబ్బంది నుంచి తప్పించాలని మీ ద్వారా కోరుతున్నాను

మిస్టర్ డెప్యూటి స్పీకర్ ః మంత్రి గారూ.

శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు (బొబ్బిలి) ః అధ్యక్షా, నోట్ చేయడం జరిగింది, సంబంధిత మంత్రివర్యులకు తెలియపరచడం జరుగుతుంది.

11.40AM

మిస్టర్ డెప్యూటి స్పీకర్ః శ్రీ జి. సూర్యనారాయణ గారూ.

శ్రీ జి.సూర్యనారాయణ (ధర్మవరం)ః ధన్యవాదాలు అధ్యక్షా, మా ధర్మవరం మున్సిపాలిటీలో గౌరవ మంత్రిగారు ఎల్ఈడి బల్బులను పెట్టించి ఒక సంవత్సరం అవుతోంది, అప్పటి నుంచి ఇప్పటివ రకు మెయింటినెన్స్ లేక దాదాపు 40శాతం బల్బులు పనిచేయడం లేదు, దీనికి సంబంధించి ప్రజల

నుంచి చాలా కంప్లైంట్స్ వచ్చాయి, ఏదైతే 40శాతం ఎల్ఈడి బల్బులు ఉన్నాయో వాటిని రెక్టిఫై చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: మంత్రిగారు.

శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు: గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు నోటు చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియపరుస్తాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: శ్రీ బి. చిరంజీవులు గారు.

శ్రీ బొబ్బిలి చిరంజీవులు (పార్వతీపురం): అధ్యక్షా, మా నియోజకవర్గం బాగా వెనుకబడినది అయితే మా పార్వతీపురం పట్టణానికి గతంలో శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు సిఎంగా ఉన్నప్పుడు పార్వతీపురానికి బైపాస్ మంజూరు అయ్యింది. జనాభా ప్రాతిపదికన చూస్తే అప్పుడు ఉన్న జనాభా 30,40వేల మంది ఈరోజుకి లక్ష జనాభావరకు పెరగడం జరిగింది. అటు ఒరిస్సా రాష్ట్రం, ఇటువైపు శ్రీకాకుళం జిల్లా, ఇటు వైపు కొలాపుట్టి ఇవన్నీ వెళ్లే ప్రాంతం రెవెన్యూ డివిజన్ అయినందున, పార్వతీపురానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అలాగే ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: మంత్రిగారు.

శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు: గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు నోటు చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియపరుస్తాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్: శ్రీమతి పీతల సుజాత గారూ.

శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి): ధన్యవాదాలు అధ్యక్షా. మా చింతలపూడి నియోజకవర్గంలో 30పడకల ఏరియా ఆసుపత్రి ఉంది. రోజురోజుకి ఈ ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్నందున పేషంట్లు కూడా పెరిగిపోతున్నారు. ఆ ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఆ ఆసుపత్రిని 100పడకల ఆసుపత్రిగా చేయాలని అడుగుతున్నారు. ఏరియా ఆసుపత్రికి ఆరు మండలాల నుంచి పేషంట్లు వస్తున్నారు. కాబట్టి 100పడకల ఆసుపత్రి చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. అంతేగాకుండా జంగారెడ్డి గూడెం కూడా ఉంది, అదొక సపరేటు డివిజన్, అది నా నియోజకవర్గ పరిధిలోనే ఉంది. ఇక్కడ కూడా అశ్వరావు పేట నుంచి తడ వరకు కూడా నేషనల్ హైవే ఉంది. నేషనల్ హైవే పక్కన ఈ ఆసుపత్రి ఉండటం వల్ల

ఏజెన్సీ ఏరియా అంతా కూడా ఆ చుట్టుపక్కల ఉండటం చే త దాదాపుగా 20మండలాల నుంచి పేషంట్లందరూ కూడా అక్కడకి వచ్చే పరిస్థితి ఉంది. కాబట్టి సియా మెషీన్స్ అత్యవసరంగా ఏర్పాటు చేయవలసిన అవసర ముందని ఆసుపత్రి superintendant వాళ్లు కోరడం జరిగింది. ఎందుకంటే యాక్సిడెంట్‌లు జరుగుతున్నాయి. ఇమ్మీడియట్‌గా సియా మెషీన్స్ ఏర్పాటు చేయాలి. డయాలసిస్ సెంటర్‌ని కూడా అక్కడ ఏర్పాటు చేయాలి. అక్కడ గైనకాలజీ, జనరల్ ఫిజిషియన్, డెంటిస్ట్ గానీ, ఆర్థోపెడిక్, పిడియాట్రిషియన్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి. కాబట్టి వెంటనే ఆ ఖాళీలను భర్తీ చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ః మంత్రిగారు.

శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావుః గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు నోటు చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియపరుస్తాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ః శ్రీ వనమాడి వెంకటేశ్వరరావు గారు, శ్రీ జయరాములు గారు...

(శ్రీ వనమాడి వెంకటేశ్వరరావు గారు, శ్రీ జయరాములు గార్లు సభలో అందుబాటులో లేరు)

శ్రీ గన్ని వీరాంజనేయులు (ఉంగుటూరు) ః అధ్యక్షా మా నియోజకవర్గంలోనే కాదు ఇది జిల్లాలోనే సమస్య. డ్వాక్రా సోదరిమణులకు మిగతా జిల్లాల్లో 5లక్షల వరకు లోను పరిమితి ఉంటే వెస్ట్ గోదావరిలో బాగా prompt గా కట్టే డ్వాక్రాసంఘాలకు ఏడున్నర నుంచి 10లక్షల వరకు రుణాలు ఇస్తున్నారు. బ్యాంకులన్ని ఐదు లక్షల రూపాయల వరకే ప్రభుత్వం వడ్డీ రాయితీ ఉందని అంతకు మించి ఇవ్వమనేది డ్వాక్రా సంఘాల యొక్క వారి విన్నపం. మరి సంబంధిత మంత్రిగారు దానిమీద ఎవరైతే prompt కట్టే డ్వాక్రా సంఘాల సోదరిమణులు ఎవరైతే ఉన్నారో upto 10lakhs వరకు వడ్డీ రాయితీ ఇప్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ః మంత్రిగారు.

శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావుః గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు నోటు చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియపరుస్తాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్ః శ్రీ బండారు మాధవనాయుడు గారు.

శ్రీ బండారు మాధవనాయుడు (నరసాపురం)ః అధ్యక్షా, మా నర్సాపురం నియోజకవర్గంలో ఇరిగేషన్‌కి సంబంధించి నల్లిక్రీక్ ఒకటి ఉంది. ఆ నల్లిక్రీక్ ద్వారా గతంలో మత్స్య సంపద వచ్చేది. ఆప్రాంతలో ఉన్న వారు మత్స్య సంపద మీద బాగా ఆధారపడేవారు. గత దశాబ్ద కాలం నుంచి నల్లిక్రీక్ పూడిపోవడం జరిగింది. అది పూర్తిగా పూడికపోవడం ద్వారా ఆ మత్స్య సంపద అంతా కూడా పూర్తిగా అంతరించిపోవడం జరిగింది. దాని వలన మత్స్యకారులు అందరూ కూడా ఉపాధి కొల్పోయే పరిస్థితి ఉంది. ఆ ప్రాంతంలో వర్షాలు వచ్చినా, వరదలు వచ్చినా, ఆ నల్లిక్రీక్ అనుకున్నటువంటి గ్రామాలు కూడా ముంపుకి గురౌవడం తద్వారా ఆ ప్రాంతంలోని ప్రజానీకం చాలా తీవ్రమైన నష్టానికి గురౌవుతున్నారు. అదిగతంలో మా నియోజవర్గానికి గౌరవ ముఖ్యమంత్రిగారు ఏరువాక అనే కార్యక్రమానికి విచ్చేసినప్పుడు అక్కడున్న మత్స్యకారులందరూ రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి హామీ ఇవ్వడం కూడా జరిగింది వెంటనే పూడిక తీయిస్తామని చెప్పి దానికి అనుగుణంగా అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కూడా వచ్చింది. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ వచ్చి దాదాపు సంవత్సరం గడుస్తోంది అయినా ఇప్పటివరకు ఇరిగేషన్ సంబంధించి అధికారులు కాలయాపన చేస్తూ టెండర్లు పిలవలేదు. అక్కడి గ్రామస్థులు గానీ, మత్స్యకారులు గానీ Dredging work చేయాలని చెప్పి ఎదురు చూస్తున్నారు. దయచేసి మీ ద్వారా ప్రభుత్వాన్ని ఆ టెండర్ వర్కులు పిలిపించి ఆ పనులు చేపట్టాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మంత్రిగారు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు నోటు చేసుకోవడం జరిగింది. తగు చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః ఫిలిప్స్ గారు.

SRI PHILLIP C TOCHER (Nominated Member-Anglo Indian): Thank you Hon'ble Speaker sir; for giving me this opportunity.

I would like to bring to your notice a request mad by Pastors working in independent Churches. Sir. First of all, Christians in the State are extremely happy with the Budget that our Hon'ble Chief Minister has granted to them. Sir, this is the highest Budget ever granted to the Christian community. Sir, but they are also making a request. Sir, a number of Independent churches are there, in which the pasters are not being given stiphend similar to the stiphend being given in the case of Muslim clergy.

Therefore Sir, they have requested me to bring the same to your notice and through you to the notice of the Hon'ble Minister requesting for sanction of monthly Stiphend to Independent pasters, but not to the Pasters working in main line churches. Sir, the mainline churches are doing well and they can afford that burden due to their sound financial position. Only in independent Churches poor pasters are there and they need monthy stiphend.

Sir, I request the Hon'b;e Minister, through you to kindly consider the request made by Pastors of independent churches. Thank you Sir. .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః మంత్రిగారు.

శ్రీ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు నోటు చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియపరుస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః శ్రీ వాసుపల్లి గణేష్ గారూ.

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ (విశాఖపట్నం దక్షిణం)ః అధ్యక్షా, ఇద్దరు మినిష్టర్లకు సంబంధించినది. Minister for Women and Child Welfare అలాగే MA & UD Minister. ఏదైతే అంగన్‌వాడీ సెంటర్స్ ఉన్నాయో 110 మున్సిపాలిటీల్లో కూడా ఈ మధ్యకాలంలో గౌరవ మంత్రి వర్యులు శ్రీ పి.నారాయణ గారు అన్ని Pre-schools గా చేస్తామని చెప్పడం జరిగింది. కొన్ని ఆల్‌రెడీ ఎస్టాబ్లిష్ చేయడం జరిగింది. మంచి రిజల్ట్స్ కూడా వచ్చాయి.

(ఆ సందర్భంలో గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మనం పట్టణాల్లో ఉన్న అంగన్‌వాడీలకు 3వేల రూపాయలు ఇస్తున్నామో, కొంతమంది ఆ ఏర్పాటు చేసే వాళ్లు డబ్బు మీద ఆశతో ఒక దగ్గర వెయ్యి, రెండు వేల రూపాయలతో అద్దెకు తీసుకొని కేవలం ఒక షెడ్డుల్లో గాని, చిన్న ఇళ్లల్లోగానీ కనీసం టాయిలెట్స్ సదుపాయాలు లేనివాటిలో ఏర్పాటు చేస్తున్నారు. దానివల్ల మన ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. మేము ఎప్పుడైతే ఈవన్నీ విజిట్ చేస్తున్నామో లేనివన్నీ షాప్స్ చెబుతున్నారు, అవి కల్పితమని మాకు తెలుసు. గౌరవ మంత్రి శ్రీ పి. నారాయణ గారికి నేను ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను. ప్రధానంగా ఉండే ప్రీ స్కూల్స్‌గా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఏదైతే ముఖ్యంగా మా విశాఖపట్నంలోని జివిఎంసి స్కూల్స్ ఉన్నాయి. కొన్ని రూంలు చాలా ఖాళీగా ఉన్నాయి. దాంట్లో ప్లే గ్రౌండ్స్ ఉన్నాయి, దాంట్లో టాయిలెట్స్ సదుపాయం కూడా ఉంది, అన్ని సౌకర్యాలు

ఉన్నప్పుడు మనమేందుకు ఆ స్కూల్స్ ఉపయోగించుకోకూడదు.। దయచేసి దీనినిదృష్టిలో పెట్టుకోవాలి. ఈ ముఖ్యంగా పట్టణాల్లో అంగన్‌వాడీ సెంటర్లు నర్సరీ, ఎల్‌కెజీ, యూకేజీ మెర్జ్ చేసి మూడు సెంటర్లు ఒక దాంట్లో పెడదామని అనుకున్నామో అటువంటివి జివిఎంసి స్కూల్స్ ఖాళీగా ఉన్న రూమ్స్‌ని వాడుకుంటే మంచి సదుపాయాలు కూడా ఉంటాయి కాబట్టి ఇవన్నీ 110 మున్సిపాలిటీల పైన శ్రద్ధ తీసుకుంటే బాగుంటుందని మనకు మంచి పేరు వస్తుందని తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారూ.

శ్రీ ఎన్. అమర్‌నాథ్‌రెడ్డి ః అధ్యక్షా, అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు నోటు చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియపరుస్తాను.

శ్రీ బూరుగుపల్లి శేషారావు (నిడదవోలు)ః అధ్యక్షా, నిడదవోలు నియోజకవర్గం మండలం తాడి మండలం గ్రామంలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉంది. ఇది చాలా పాత ఆరోగ్య కేంద్రం. అక్కడ సర్వీసులు, డాక్టర్లు అందరు బాగున్నారు. బాగా వైద్యం జరుగుతుంది. కాకపోతే పూర్వం నిర్మించిన బిల్డింగు అవడం వల్ల అది deliberated condition లో ఉండటం వల్ల కొంచెం ప్రమాదం జరిగే పరిస్థితి ఉంది. దానికి కొద్దిగా నిధులు మంజూరు చేసి నూతన భవనాలు నిర్మించాలని చెప్పి గతంలో హెల్త్ మినిస్టర్ గారికి,సెక్రటరిగారిని అప్రొచ్ అయ్యి కోరడం జరిగింది. నూతన భవనాన్ని మంజూరు చేసి నిర్మించే విధంగా చూడాలని హెల్త్ మినిష్టర్ గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారూ.

శ్రీ ఎన్. అమర్‌నాథ్‌రెడ్డి ః అధ్యక్షా, అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు నోటు చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రిగారికి తెలియపరుస్తాను.

MR. SPEAKER: Today is World Water Day. ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ ఇస్తారు.

ఉ.11.50

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం)ః అధ్యక్షా, 1992లో ఇదే రోజున పర్యావరణం, అభివృద్ధిపై ఐక్యరాజ్యసమితి సదస్సు జరిగింది. ఆ తరవాత 1993నుంచి ప్రపంచమంతా ప్రపంచ జలదినోత్సవం కింద కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇప్పటికి 25 సంవత్సరాలు పూర్తి కావడంతో సిల్వర్ జూబ్లీ చేసుకొనే పరిస్థితి వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రపంచ

జలదినోత్సవం జరుపుకుంటున్నారు. రాబోయే రోజులలో ఇదే మాదిరిగా ఉంటే నీటి కొరత వస్తుందని ప్రపంచ జలదినోత్సవం జరుపుకుంటున్నాం. మానవజాతికి చాలా సమస్యలు వస్తాయి, అభివృద్ధి ఆగిపో తుంది. దీనిపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలి. అదే సమయంలో నీటి గురించి అందరూ ఆలో చించాలి. పరిశుభ్రమైన నీటిని సమాజానికి అందించే బాధ్యత మనది అనే విధంగా చర్చించడానికి ఈ కార్యక్రమాలు చేశారు. ప్రపంచ జలదినోత్సవం సందర్భంగా ఎంత మంది వీలైతే అంతమంది ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు. సరస్సుల దగ్గర, నదుల దగ్గర, చెరువుల దగ్గర, రిజర్వాయర్ల దగ్గర సింపోజియాలు పెట్టడం, సందేశాలు ఇవ్వడంతోబాటు అసలు లక్ష్యం ఏమంటే ఎక్కడికక్కడ పోటీలు నిర్వహించి ప్రజల సహకారంతో, ప్రజల చైతన్యంతో నీటిసమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో ముందుకు పోయారు.

World Water Day Themes

- 1993 - "Water for Cities".
- 1994 - "Caring for our Water Resources is Everybody's Business".
- 1995 - "Women and Water".
- 1996 - "Water for Thirsty Cities".
- 1997 - "The World's Water: Is there enough".
- 1998 - "Groundwater - The Invisible Resource".
- 1999 - "Everyone Lives Downstream".
- 2000 - "Water for the 21st century".
- 2001 - "Water for Health".
- 2002 - "Water for Development".
- 2003 - "Water for Future".
- 2004 - "Water and Disasters".
- 2005 - "Water for Life 2005-2015".
- 2006 - "Water and Culture".
- 2007 - "Coping with Water Scarcity".
- 2008 - "Sanitation".
- 2009 - "Trans Waters".
- 2010 - "Clean Water for a Healthy World".
- 2011 - "Water for cities: responding to the urban challenges".
- 2012 - "Water and Food Security".
- 2013 - "Water Co - operation".
- 2014 - "Water and Energy".
- 2015 - "Water and Sustainable Development".
- 2016 - "Water and Jobs".
- 2017 - "Water and Waste water".

- The theme for this year i.e. 2018 is "Nature for Water". ఈవిధంగా కార్యక్రమాలను తీసుకున్నారు. అందుకే నేను ఇంతకు ముందు నీరు-మీరు అనే కార్యక్రమం పెట్టాను. సమ్మైక్యాంధ్రప్రదేశ్‌లో దీనికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చాం. అదే విధంగా నీరు-ప్రగతి అనే కార్యక్రమం తీసుకొని గడచిన మూడు నాలుగు సంవత్సరాలుగా నీటిమీద పెద్దఎత్తున ప్రజాచైతన్యం తీసుకొస్తున్నాం, ప్రజల భాగస్వామ్యం తీసుకొస్తున్నాం. దీనివలన ప్రజలకు మంచి ఫలితాలు వచ్చే పరిస్థితి వచ్చింది.

మన రాష్ట్రంలో గోదావరి నది ప్రవహిస్తుంది కానీ ఆ నీటిని పక్కనున్న ప్రాంతాలు వినియోగించుకోలేకపోవడంతో దానివలన కరవు వచ్చి చాలామంది చనిపోయారు. అవన్నీ చూసిన తరవాత అప్పటి బ్రిటీష్ ప్రభుత్వంలో ఇక్కడ చేయవలసిన అవసరం లేకపోయినా గోదావరి నదిపై ధవళేశ్వరం వద్ద బ్రహ్మాండమైన బ్యారేజ్ నిర్మించి గోదావరి డెల్టా రైతాంగం హృదయాలలో పూర్తిగా నిలిచిపోయిన వ్యక్తి సర్ ఆర్థర్ కాటన్. నీటికి అంత ప్రాధాన్యత ఉంటుంది. గోదావరి జిల్లాలలో ఏ ఇంటికి వెళ్లినా పెద్దలకు పిండం పెడతారు, పూజ చేస్తారు, అదే సమయంలో కాటన్ దొర గారిని తలచుకుంటారు. అదే విధంగా ప్రకాశం బ్యారేజ్‌కు డైవర్షన్ నీరు తెచ్చినందువలన కృష్ణా డెల్టా తయారైనది. అదే విధంగ పెన్నానదిపై బ్యారేజ్ కట్టి నీరిచ్చారు కాబట్టి అక్కడ కూడా డెల్టా వచ్చింది. కాబట్టి ఆ ప్రాంతాలు నూతనమైన సంస్కృతికి, నాగరికతకు నాంది పలికే పరిస్థితి వచ్చింది. ఆర్థికాభివృద్ధికి దోహదం చేసే పరిస్థితి వచ్చింది.

ఆ విధంగా చూసినపుడు కృష్ణా నదిలో నీరు ఉంది కాబట్టి ఆ నీటిని వాడుకోవడం మన హక్కు అని మొట్టమొదటగా చెప్పినది ఎన్టీ రామారావుగారు. ఆ తరవాత అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. హంద్రీ-నీవా, గాలేరు-నగరి, కెసి కెనాల్, తెలుగుగంగలను తీసుకొచ్చి వాటికి నాంది పలికారు. అదే విధంగా కె.ఎల్.రావు గారిని కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రజలు ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటారు. ఆరోజు నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నిర్మించడానికి ఆయన దోహదం చేశారు. రాయలసీమకు వెళితే శివరామకృష్ణయ్యగారిని ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటారు. దానికి కారణం వారు అపుడు చూపించిన చొరవ, వారు చేసిన ప్రయత్నాలే. అందుకోసం ఈ ప్రభుత్వం చాలా స్పష్టంగా ఆలోచించి మన రాష్ట్రంలోని నదుల గురించి అవగాహన పెంచుకొని మన రాష్ట్రంలో 40,817 చెరువులు మైనర్ ఇరిగేషన్ శాఖలో ఉన్నాయి. 2500టీఎంసీల నీరు ప్రతి సంవత్సరం గోదావరి నుంచి సముద్రంలో కలుస్తున్నాయి. అలాగే కృష్ణానదిపై ఎగువ రాష్ట్రాలు ఎక్కడికక్కడ ఆనకట్టలు నిర్మించడంవలన కూడా మనకు నీటి ఇబ్బందులు వస్తున్నాయి. అవన్నీ దృష్టిలో పెట్టుకొని మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కువ శ్రద్ధ జలవనరులకిచ్చాం, నీరు-ప్రగతికిచ్చాం. ప్రతి సోమవారం నేను టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఎక్కువ శ్రద్ధ చూపడంతో ఈరోజు

దేశంలో రూ.52,400కోట్లు నీరు–ప్రగతి మీద నాలుగు సంవత్సరాలలో ఖర్చు పెట్టిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వమని మీకు తెలియజేస్తున్నాను.

మన రాష్ట్రంలో 402లక్షల ఎకరాలు ఉంది. మనం సరిగా ఉపయోగించుకుంటే 199లక్షల ఎకరాలలో పంటలు పండించుకోవచ్చు. ఇప్పటికే 104 లక్షలకు ఎకరాలకు చేశాం, ఇంకా 94లక్షల ఎకరాలకు చేయాల్సి ఉంది. అందుకోసం 52 ప్రాజెక్టులను ప్రణాళికాబద్ధంగా 52 ప్రాజెక్టులు తీసుకొని అందులో ప్రయారిటీ చేసి ఇప్పటికే ఏడు ప్రాజెక్టులు పూర్తి చేశాం. ఆ ప్రాజెక్టులకు ఒక పద్ధతి ప్రకారం పూర్తి చేయాలని నిర్ణయించాం. ఇప్పటికే ప్రారంభించిన ప్రాజెక్టులను చూస్తే పురుషోత్తపట్నం, శారదానదిపై ఆనకట్ట నిర్మించాం, పోగొండ రిజర్వాయర్‌ను చింతలగూడెం దగ్గర చేశాం, పశ్చిమ గోదావరిలో ఎర్రకాలువ చేశాం, కండలేరు లిఫ్ట్ ఇరిగేషన్‌ను ప్రారంభించాం. గండికోట సి.బి.ఆర్.లిఫ్ట్ చేశాం, ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్, సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్ సహా 8 ప్రాజెక్టులను ఇప్పటికే ప్రారంభించాం. గోరకల్లు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కూడా సిద్ధమైనది.

12.00 PM

అధ్యక్షా, అవుకు టన్నెల్, పులి కనుమ లిఫ్ట్ ఇరిగేషన్, పెద్దపాలెం లిఫ్ట్ ఇరిగేషన్, చినసాన లిఫ్ట్ ఇరిగేషన్, ఈ ఆరు తయారుగా ఉన్నాయి. ఇవన్నీ పూర్తైతే 13 ప్రాజెక్టులు ఇప్పటికే రెడీ అయి కొన్ని ఇనాగ్యురేషన్ అయిపోయాయి. ఇంకా కొన్ని ఇనాగ్యురేట్ చేయవలసిన అవసరముంది. రాబోయే నాలుగైదు నెలల్లో జూన్ లోపల పూర్తి చేయబోయే ప్రాజెక్టులు వంశధార ప్రాజెక్టు ఫేజ్.2, స్టేజ్.2 ఇది హీరామండలం రిజర్వాయర్ నుంచి దీనిని ఇచ్చేందుకు రెడీ అవుతోంది. వంశధార, నాగావళి interlinking of rivers పూర్తి అవుతుంది. పులిచింతల ఈ సీజన్‌లోనే అంతా రెడీ అయింది. ఈ సీజన్‌లోనే ఇనాగ్యురేట్ చేస్తాం. కొండవీటి వాగు పంపింగ్ స్కీము రెడి అవుతున్నది. గుండ్లకమ్మ రిజర్వాయర్, కొరిశపాడు లిఫ్ట్ ఇరిగేషన్, అడవిపల్లి రిజర్వాయర్ ఇది హంద్రీనీవా ఫేజ్.2 లో వస్తుంది. నెల్లూరు బ్యారేజీ, సంగం బ్యారేజీ, హంద్రీనీవా ఫేజ్.2 కింద కుప్పం బ్రాంచ్ కెనాల్, S.H.32 road works, గండికోట రిజర్వాయర్, ఫుల్ రిజర్వాయర్‌ని నీళ్ల కోసం తీసుకుపోవడం, మారాల రిజర్వాయర్ ప్యాకేజీ నెం.12, చెర్లోపల్లి రిజర్వాయర్ ప్యాకేజీ నెం.25, మడకశిర బ్రాంచ్ కెనాల్ beyond గొల్లపల్లి, పూలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ఇవన్నీ 29 ప్రాజెక్టులు అవుతాయి. ఈ 29 ప్రాజెక్టులు జూన్ లోపల పూర్తి చేసి ఈ సంవత్సరమే నీళ్లు ఇవ్వడానికి అన్ని విధాలుగా పనులు జరుగుతున్నాయి, ఇవి పూర్తవుతాయని నేను మీకు తెలియచేస్తున్నాను.

(ఈ సందర్భంలో టిడిపి సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)

అధ్యక్షా, 23 ప్రాజెక్టులను తీసుకున్నాం. ఆఫ్‌షోర్ రిజర్వాయర్, మహేంద్రతనయ, తారకరామ తీర్థ సాగరం, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, హీరా మండలం రిజర్వాయర్ నుంచి ఇచ్ఛాపురం వరకు హైలెవల్ కెనాల్, గోదావరి, పెన్నా లింక్ ఫేజు-I, చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీము, వైకుంఠపురం దగ్గర

ఒక బ్యారేజీ కట్టి అక్కడి నుంచి అమరావతికి నీళ్లు ఇవ్వడం, తాగడానికి నీళ్లు ఇవ్వడం ఇదొక ప్రాజెక్టు. వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్ 1, టన్నెల్ 2, హెడ్ రెగ్యులేటర్ ఇవన్నీ ఈ సంవత్సరమే పూర్తి చేసి, ఎట్టి పరిస్థితుల్లో ఈ సంవత్సరం కరవు ప్రాంతమైన ప్రకాశం జిల్లాకు నీళ్లు ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది.

సోమశిల - స్వర్ణముఖి లింక్ కెనాల్ నుంచి ఆల్తూరుపాడు రిజర్వాయర్ పెట్టి అక్కడి నుంచి తిరుపతికి మల్లెమడుగు, బాలాజి, వేణుగోపాల్ సాగర్, మూడు రిజర్వాయర్లను పూర్తి చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. గాలేరు నగరి సుజల స్రవంతి ఫేజ్.2 కింద కడప నుంచి కోడూరు వరకు కడప నుంచి తీసుకు వెళ్లడానికి రెడీ అవుతుంది. ఇది కాకుండా హంద్రీనీవా ఫేజ్-I లో PABR డ్యాము వరకు కాలువ వెడల్పు చేస్తే ఎక్కువ నీళ్లు వచ్చి దాని వలన ఉపయోగపడుతుంది. అది కూడా పూర్తవుతుంది. ఇది కాకుండా జీడిపల్లి నుంచి భైరవానితిప్ప ప్రాజెక్టు, జీడిపల్లి నుంచి అప్పర్‌పెన్నార్ ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్, ఇవి రెండూ టెండర్లు పిలిచాం. Western Taluks of Kurnool, పత్తికొండ, డోన్, ఆలూరు ఈ మూడు నియోజక వర్గాలకు 30, 40 చెరువులకు నీళ్లిచ్చే అవకాశం ఉంటుంది. ఇది కూడా టెండర్లు పిలవమని ఆదేశాలిచ్చాం. తొందరలోనే టెండర్లు పిలుస్తారని నేను మీకు తెలియచేస్తున్నాను. ఇది కాకుండా చిత్తూరు జిల్లాలో మూలపల్లి వరకు నాలుగు చెరువులకు నీళ్లు ఇవ్వడం కోసం పెట్టాం. వేదావతి ప్రాజెక్టు మొన్ననే ఇన్వెస్టిగేషన్ అంతా ప్రారంభమైంది. మూడు నెలల్లో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి టెండర్లు పిలుస్తాం. గుండ్రేవుల రిజర్వాయరుకి అంతర్‌రాష్ట్ర సమస్య ఉంది. వాళ్లతో కూడా మాట్లాడుతున్నాం. ఇవి కూడా తోటపల్లి పాత రెగ్యులేటరీ ఉంది. దీనిపైన రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్‌కి ఆధునీకరణ కావాలి. దీనిని కూడా పూర్తి చేయవలసిన అవసరముంది. మొత్తం 52 ప్రాజెక్టులకు రూ.43,509 కోట్లకు గాను ఇప్పటికి ఖర్చు పెట్టింది రూ.13,117 కోట్లు. ఇంకా రూ.30,302 కోట్లు ఖర్చు పెట్టి ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది.

(అధికార పక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ బల్లలు చరిచారు)

ఇవి పూర్తైతే 17,00,302 ఎకరాల కొత్త ఆయకట్టు వస్తుంది. 39 లక్షల ఎకరాలు ఇప్పుడుండే ఆయకట్టు స్థిరీకరణ వస్తుంది. ఇది ఒక చరిత్ర. గోదావరి, పెన్నా నదులను లింక్ చేయాలి. వీటిని లింక్ చేసి ఎక్కడికక్కడ నీటిని సమర్థవంతంగా మనం వినియోగించుకోగలిగితే నిన్ననే నేను చెప్పాను. ఈ రాష్ట్రంలో కరవు అనే మాట లేకుండా చేసే అవకాశం వస్తుంది.

అధ్యక్షా, నీరు – చెట్టు కార్యక్రమం మీద పెద్ద యెత్తున శ్రద్ధ పెట్టాం. ఇప్పటికే రూ.11,000 కోట్లు ఖర్చు పెట్టాం. 70 కోట్ల క్యూబిక్ మీటర్ల పని చేయించాం. 1071 క్యాస్కేడ్స్ అభివృద్ధి చేశాం. 64122 చెక్‌డాములు కట్టాం. 6,50,000 ఫామ్‌పాండ్స్ దేశంలో ఎక్కడా కట్టని విధంగా, దేశంలోనే నెం.1 రాష్ట్రంగా, కేరాఫ్ అడ్రస్‌గా ఫామ్ పాండ్స్ కట్టడంలో మన రాష్ట్రం ఉంటుంది. ఆ విధంగా మనం

ఫామ్‌పాండ్స్ కట్టాం. Percolation tanks 17,104 చేశాం. Harvesting structures 6 లక్షలు చేశాం. Soil moisture conservation structures 63,604 చేశాం. మొత్తం అన్ని శాఖలను మైనర్ ఇరిగేషన్ గానీ, రూరల్ డెవలప్‌మెంటు గానీ, ఫారెస్టు డిపార్ట్‌మెంటు గానీ, అందర్నీ భాగస్వాములను చేసి రూ.11035.01 కోట్లను పెట్టి ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఎక్కడికక్కడ జల సంరక్షణ ఉద్యమం తీసుకున్నాం. తేది.12.02.2018 నుంచి మొదలై తేది.07.06.2018 వరకు 116 రోజుల పాటు ఈ కార్యక్రమం చేస్తున్నాం. అన్ని చెరువులు కాస్కేడ్స్ అభివృద్ధి చేస్తున్నాం. పూడికలు తీస్తున్నాం. జంగిల్ క్లియరెన్స్ చేస్తున్నాం. చివరి భూములకు నీళ్లు పోవడానికి ఎక్కడికక్కడ కాలువలను రిపేర్ చేయమని ఆదేశాలిచ్చాం. చెక్‌డ్యాములు కట్టమన్నాం, ఫామ్‌పాండ్స్ కట్టమన్నాం. సబ్ సర్ఫేస్ డ్యాముల కోసం ముందుకు పోతున్నాం. ఫారెస్టు ఏరియాలో contour trenches చేస్తూ ముందుకు పోతున్నాం. అక్కడ కూడా చెక్‌డ్యాములు పెడుతున్నాం. ఇవన్నీ పెద్దయెత్తున చేస్తూ ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. ఇవన్నీ జరిగితే చాలా వరకు మనకు ఉపయోగముంటుంది. ఇది కాకుండా జల నిర్వహణ కూడా మనం తీసుకున్నాం. ఒక పక్కన భూగర్భ జలాలు పెంచడం, ఏ ఊరిలో వర్షం పడితే ఆ ఊరిలో ఎక్కడికక్కడ చెక్ డ్యాములు గానీ, ఫామ్‌పాండ్స్ గానీ, చెరువులు నింపడం గానీ ఇవన్నీ చేసి భూగర్భ జలాలు పెంచాలనే ఒక ఆలోచన పెట్టుకున్నాం. అదే సమయంలో వాటర్ మేనేజిమెంటు మీద మనం పెద్దయెత్తున ముందుకు పోయి, దేశంలో ఎంతో మంది మాట్లాడినా నదుల అనుసంధానం మొట్ట మొదటి సారిగా మన రాష్ట్రంలో చేశాం. పోలవరం పారడానికి సమయం పడుతుంది. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి, కృష్ణ రెండు నదులు అనుసంధానం చేసి... అన్ని ప్రాంతాలను మనం కాపాడుకోగలిగాం. కృష్ణా డెల్టాలో వాడే నీళ్లు శ్రీశైలంలో వాడాం. శ్రీశైలంలో నిలబెట్టుకుని అక్కడి నుంచి మీరు చూస్తే పోతిరెడ్డిపాడు నుంచి 90 టిఎంసీల నీళ్లిచ్చాం. టిజిపికి 39 టిఎంసీలు, కె.సి.కెనాల్ నిప్పుల వాగుకు 25 టిఎంసీలు, ఎస్ఆర్‌బిసి జిఎన్ఎస్ఎస్‌కి 26.33 టిఎంసీలు ఇచ్చాం. వెలిగోడులో 17 టిఎంసీలు నిలువచేసే పరిస్థితికి వచ్చాం. టిజిపి కింద 96,961 ఎకరాలు కృష్ణా జిల్లాలో మనం కాపాడుకోగలిగాం. కడపలో కూడా నీళ్లిచ్చి కాపాడాం. గోరకల్లులో 7.74 టిఎంసీలు పెట్టాం. అవుకులో 2.47 పెట్టాం. మైలవరంలో 6.34 టిఎంసీలు, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో 3.67 టిఎంసీలు, పైడిపాలెంలో 1 టిఎంసీ, వేమికొండ 0.5 టిఎంసీ, సర్వారాయసాగర్‌లో 0.30 టిఎంసీ, ఇవన్నీ కాకుండా మొదటిసారి గండిగోటకు 8.27 టిఎంసీ నీళ్లు తీసుకుపోయిన ఘనత ఈ తెలుగుదేశం ప్రభుత్వానిదని నేను తెలియచేస్తున్నాను.

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఒకప్పుడు చాలా మంది అడిగితే నేను ఈ అసెంబ్లీలో ఒకటే మాట చెప్పాను. కుప్పానికి నీళ్లు తీసుకు వెళతాం, రాయలసీమ మొత్తం నీళ్లు తీసుకు వస్తాం, రాష్ట్రం మొత్తం నీళ్లిస్తాం, ప్రతిపక్షమనే వివక్ష ఎక్కడా లేదు కుప్పం కంటే ముందు పులివెందులకు నీళ్లిస్తామని చెప్పడం జరిగింది. పులివెందులకు నీళ్లిచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిది. మాటలు చెప్పడం కాదు చేసి చూపించామని నేను

మీకు తెలియచేస్తున్నాను. ముచ్చుమర్రి ద్వారా 33 టిఎంసీల నీళ్లు లిఫ్ట్ చేయడం, ఇవి మొత్తం మీరు చూస్తే ఒక పద్ధతి ప్రకారం మనం ఇవన్నీ చేశాం.

12.10 PM

ఇంకోప్రక్కన ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఉండే ప్రాజెక్టులన్నీ మూతపడ్డాయి. గందరగోళం చేశారు. ఎవరు పట్టించుకోలేకపోయారు. 447 స్కీమ్స్ రివైజ్ చేశాము. 106 స్కీమ్స్ కొత్తగా తీసుకొచ్చాము. రెండు కలిపితే రూ.1100 కోట్లు ఖర్చు పెట్టి రూ.4 లక్షల 50 వేల ఎకరాలకు నీళ్లిచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిదని నేను మీకు తెలియజేస్తున్నాను. ఇంకోప్రక్కన గ్రౌండ్ వాటర్ గురించి నేను చెప్పాను. ఇన్ని కార్యక్రమాలను చేసిన తర్వాత మీరు చూస్తే, ఈరోజు 1.6 మీటర్ల గ్రౌండ్ వాటర్ పెరిగింది. లాస్ట్ ఇయర్ కురిసిన వర్షపాతం చూస్తే 29 పర్సెంట్ తక్కువ పడింది. ఈ సంవత్సరం మళ్లీ వర్షపాతం 13.6 శాతం తక్కువ పడింది. ఈ రెండు సంవత్సరాల్లో వర్షపాతం తక్కువ నమోదైనా 1.6 మీటర్ల గ్రౌండ్ వాటర్ పెరిగింది. దీని వల్ల వ్యవసాయానికి కరెంటు వాడకం తగ్గింది. దాదాపు రూ.600 కోట్లు ఆదా అయ్యే పరిస్థితి వచ్చింది. ఇప్పటికి కూడా మెంబర్స్ అందరినీ కోరుతున్నాను. గ్రౌండ్ వాటర్ పైన శ్రద్ధ పెట్టాలి. మీ డ్యాష్ బోర్డ్స్ అన్నింటిలో మీకు ఉంది. అది చూస్తే Zero to Eight 214 మండలాలు ఉన్నాయి. Eight to Fifteen 187 మండలాలు ఉన్నాయి. 15 నుంచి 20 వరకు 69 మండలాలు ఉన్నాయి. 20 మీటర్ల కంటే ఎక్కువ 200 మండలాలు ఉన్నాయి. 670లో నా ఆలోచన ఒక్కటే ఈ రాష్ట్రంలో ఎక్కడికక్కడ నీటిఎద్దడి లేకుండా సమర్థవంతంగా చేయాల్సిన అవసరం ఉంది. భూగర్భ జలాలను బాగా పెంచాల్సిన అవసరం ఉంది. అందుకనే నీరు-ప్రగతి ఒక ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకుపోవాలి. ఈ రోజు ప్రపంచ వాటర్ దినోత్సవం. ఈ సందర్భంగా ఈ హౌసులో ఉండే ప్రతి ఒక్కరం ఆలోచించాల్సింది, నీరు లేనప్పుడు బాధపడటం కాదు. అలాంటి నీటిని ఏ విధంగా పరిరక్షించుకోవాలనేది ఆలోచించాలి. నేనొక మాట చెప్పాను. ఎవరైతే మనం మాట్లాడుతున్నామో, ఈ నీటి విషయంలో మాటలు కాకుండా ప్రతి ఒక్కరం అసోసియేట్ కావాల్సిన అవసరం ఉంది. విభజన జరిగిన సమయంలో ఆ రోజు చాలా సమస్యలు ఉన్నాయని అందరూ భయపడిపోయారు. ఒకప్రక్క తుఫాన్ మరొకప్రక్క రాయలసీమలో నీళ్లు లేవు ఎడారిగా మారిపోతుంది. రాళ్లసీమగా మారిపోతుందంటే, ఆ రోజు ఒక దృఢ సంకల్పంతో చెప్పాను. తప్పకుండా రాయలసీమను పరిరక్షించే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటాం. నాలుగైదు సంవత్సరాల్లో రిజల్ట్స్ చూపిస్తామని చెప్పాం. ఈరోజు గర్వంగా చెప్పగలుగుతున్నాను. ఆ రోజు మనం తీసుకున్న పనుల వల్ల ఈరోజు రాయలసీమలో కరువు అనే మాట లేకుండా చేసే పరిస్థితికి వస్తున్నాం. అయితే దీనిని ఆసరాగా తీసుకొని ఈరోజు

మనం చేయాల్సింది మహా సంగమానికి శ్రీకారం చుడుతున్నాం. ఈ మహా సంగమం ద్వారా వంశధార–నాగావళి అనుసంధానం కావాలి. గోదావరి ఉత్తరాంధ్ర సుజలస్రవంతి ద్వారా శ్రీకాకుళానికి నీళ్లు తీసుకుపోయే పరిస్థితి రావాలి. గోదావరి నుంచి కృష్ణాకు పట్టిసీమ ద్వారా నీళ్లొచ్చాయి. రేపు గ్రావిటీతో నీళ్లు రావాల్సిన అవసరం ఉంది. పట్టిసీమ నుంచి గోదావరి నుంచి పెన్నాకు నీళ్లు తీసుకెళ్లాలి. పెన్నాకు నీళ్లు తీసుకెళితే పెన్నాలో మీరు చూస్తే, ఇప్పటికే సోమశిల రిజర్వాయర్ ఉంది, కండలేరు రిజర్వాయర్ ఉంది, దాదాపు 150 టిఎంసి అక్కడ పెట్టుకునే అవకాశం ఉంది. అక్కడి నుంచి తిరుపతి వరకు నీళ్లు వెళతాయి. రేపు ఏదైనా ఇబ్బంది వస్తే అవసరమైతే రాజంపేట ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ చేయగలిగితే గాలేరు–నగరికి కూడా నీళ్లిచ్చే పరిస్థితి వస్తుంది. అంటే నదులు అనుసంధానం smart water grids కూడా మనం ఏర్పాటు చేసుకోవాలి. ఇవన్నీ చేసుకోగలిగితే నాకు ఏ మాత్రం అనుమానం లేదు. ఒక కోటి 99 లక్షలు అంటే దాదాపు రెండు కోట్ల ఎకరాలకు ఈ రాష్ట్రంలో నీళ్లిచ్చే అవకాశం ఉంటుందని నేను మీకు తెలియజేస్తున్నాను. ఒక ప్రక్క నీరివ్వడం ఇంకొక్కప్రక్క నీటిని సమర్థవంతంగా ఉపయోగించి, నేను నిన్న కూడా వ్యవసాయం మీద మాట్లాడుతూ చెప్పాను. వ్యవసాయంలో ఆల్ ఇండియా లెవల్లో మూడు పర్సెంట్ గ్రోత్ ఉంటే మనది 18 పర్సెంట్ గ్రోత్ రేటు ఉంది. అంటే ఆరు రెట్లు ఎక్కువగా పెరిగింది. అదే మాదిరిగా దిగుబడి కూడా దేశంలో నెంబర్ ఒన్‌గా వచ్చాము. దానికంతటికీ మళ్లా నీళ్లు కావాలి. నీళ్లు ఉంటేనే ఇవి సాధ్యం. నీళ్లు నాగరికతకు చిహ్నం. ఈరోజు కొన్ని కొన్ని దేశాలను చూస్తున్నాం. నీళ్లు తక్కువగా ఉండే ఇజ్రాయేల్ దేశంలో సముద్రం నుండి నీళ్లు తీసుకొని desalination చేసి పంటలు పండించి అక్కడ్నుంచి ఎక్స్‌పోర్ట్ చేసే పరిస్థితికి వస్తున్నారు. భగవంతుడు మనకు నీళ్లిచ్చాడు. కానీ రాష్ట్రమంతా లేదు. కొన్ని ప్రాంతాల్లో కరువు ఉంది. తక్కువ వర్షపాతం ఉంది. కొన్ని ప్రాంతాల్లో వర్షం బాగానే ఉంది. కానీ ఒక్కొక్కసారి అనుకున్న సమయంలో వర్షం పడదు. కొన్ని ప్రాంతాల్లో పై రాష్ట్రం నుండి వర్షపు నీరొచ్చి చివరి రాష్ట్రం గనుక సముద్రంలోకి పోతుంది. అందుకనే ఈ థీమ్‌లో మీరు చూస్తే డౌన్ స్ట్రీమ్ ఏవైతే ఉన్నాయో, lower riparian rights కోసం ఒక థీమ్ పెట్టి ప్రపంచం మొత్తం డిస్కస్ చేశారు. కృష్ణా నదిలో మన వాటర్‌ను మనం కాపాడుకోవాలి. మనం దిగువ రాష్ట్రంలో ఉన్నాం. Lower riparian States ఉన్నాయి. ఎప్పుడైతే దిగువనున్నామో పై వాళ్లు మనకు రావాల్సిన నీళ్లను కూడా వాడుకుంటే మనం ఇబ్బందులపాలయ్యే పరిస్థితి వస్తుంది. ఒక ప్రక్క మన హక్కుల కోసం పోరాడుతునే మరోప్రక్క చాలా స్పష్టంగా దీనిని మనం ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఉందని నేను మీకు తెలియజేస్తున్నాను. అందుకే ఇప్పటికే మీరు చూస్తే మనకు కొన్ని అవార్డులు కూడా వచ్చాయి. ఆ అవార్డులను మీరు చూసినప్పుడు, ఆల్ ఇండియా లెవల్లో మొన్నే సిబిఐపి అవార్డ్ వచ్చింది. Government of India conferred the CBIP Award. వాటర్

రిసోర్స్ డిపార్ట్‌మెంటుకి Optimum and Efficient Utilisation of Water Resources in Godavari Delta అవార్డ్ ఇచ్చారు. పట్టిసీమ ప్రాజెక్టు మీద Limca Book అవార్డ్ ఇచ్చారు. ఇంకోప్రక్క ఎన్‌టిఆర్ జలసిరి కార్యక్రమానికి పంచాయితీరాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌కి Award ఇచ్చారు. ఇలాంటి అవార్డ్స్ కూడా మనకు రావడం జరిగింది. ఆ సందర్భంలో మీరు చూస్తే నిన్న మొన్న కొంత మంది మాట్లాడుతున్నారు. I am very clear. ఎందుకంటే పట్టిసీమ ప్రాజెక్టు విషయంలో, ఆరోజు ఈ ప్రభుత్వం ఒక దృఢసంకల్పంతో ముందుకు తీసుకుపోకపోయి ఉంటే, ఈరోజు ఇక్కడ ఉండే మనందరికీ త్రాగేదానికి కూడా నీళ్లొచ్చేవి కాదు. అదే జరక్కపోయి ఉంటే ఆ నీళ్లు గోదావరి డెల్టాకు రాకపోయి ఉంటే, గోదావరి డెల్టాలో వాడే నీళ్లు శ్రీశైలంలో పొదుపు చేయకుండా అక్కడ నీళ్లు గనుక వాడకపోయి ఉంటే, రాయసీమ పంటలు ఏండిపోయేవి. ప్రతి సంవత్సరం శ్రీశైలం దగ్గరకు రాయలసీమ వాళ్లు వెళ్లి మాకు నీళ్లు ఒదిలిపెట్టే వరకు ఇక్కడ్నుంచి పవర్ జనరేషన్ చేయడానికి వీల్లేదని, నీళ్లు విడుదల చేయడానికి వీల్లేదని, అక్కడ గొడవ పెట్టుకునేవాళ్లు. అట్లాగే ఇక్కడి వాళ్లు మాకు నీళ్లు లేకపోతే మాకు సమస్యలొస్తాయని, మాకు ఫస్ట్ రైట్ ఉంది, మాకు నీళ్లివ్వాలని ఇక్కడివాళ్లు అడిగేవాళ్లు. వాటన్నింటి సమస్యల పరిష్కారం కోసం ఈరోజు పట్టిసీమను పూర్తి చేసిన తర్వాత అందరికీ లాభం జరిగింది. ఇక్కడ చూస్తే కృష్ణా డెల్టా సైక్లోన్ కంటే ముందు పంట వస్తోంది. మంచినీళ్లొచ్చాయి. పంట దిగుబడి కూడా బంపర్ దిగుబడి వచ్చింది. కృష్ణా డెల్టా రైతాంగం చాలా హ్యాపీగా ఉన్నారు. రాయలసీమలో ఫస్ట్ టైమ్ మేము నీళ్లు చూశామని ఎంత ఆనందంగా ఉన్నారంటే, ఎక్కడ చూసినా ఒక సముద్రం మాదిరిగా నీళ్లు కనబడే పరిస్థితి వచ్చింది. దేనివల్ల వచ్చింది? పట్టిసీమ ద్వారా వచ్చింది. పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలని కోరుకుంటున్నారు. కానీ ఇటీవలి కాలంలో ఇక్కడ చూస్తుంటే, రకరకాలుగా మాట్లాడుతున్నారు. నిన్న ఈ హౌస్‌లో మీరు చూస్తే, ఇంతకు మునుపు కూడా కోర్టులో వేశారు. శ్రీ వాసిరెడ్డి శ్రీనివాస్ అయితే కోర్టులో వేసి, ఈ రిట్ పిటీషన్ వేసిన తర్వాత వాళ్ల ఇష్ట ప్రకారం చేస్తే, చాలా.. నీళ్లు చెప్పిన ఆరోపణలన్నీ అక్కడ పెట్టారు. కోర్టులో చాలా స్పష్టంగా మాట్లాడుతూ నీళ్లు చెప్పిందేమంటే, Tender with premium up to 5% excess over ECB will be accepted and payments will be made accordingly as per the condition of contract. Tender premium above 5% excess over IBM also will be accepted subject to condition that payments will be restricted up to 5% excess of work done. ఇలాంటివన్నీ పెట్టి, చివరికి వచ్చేసరికి ఎక్కువ డబ్బులిచ్చారని లేకపోతే ఎక్కువ క్వాంటిటీ చూపించారని ధరలు ఎక్కువ ఇచ్చారని, రకరకాలుగా చెబితే, అన్ని విన్న తర్వాత కోర్టు చాలా స్పష్టంగా మీరు చెప్పింది కరెక్ట్ కాదని మొత్తం కొట్టేశారంటే, మళ్లీ వచ్చి

అదే ఆరోపణలు ఇక్కడ చేశారంటే వాళ్లను ఏమనాలి? వీళ్లను గురించి ఏమి సమాధానం చెప్పాలో నాకు అర్థం కావడం లేదు. ఇక్కడ చూస్తే కోర్టులో చెప్పింది.

12.20 PM

Mr.C.Damodar Reddy, Learned Counsel for the Petitioner vehemently submitted that changing of tender conditions and or relaxing the tender conditions subsequently was wrong and illegal and on this ground alone, the writ petition deserves to be allowed.

The submission in our opinion deserves to be rejected outright. If the petitioner genuinely wanted to make such grievances, he could have approached this court when the conditions were relaxed .For the reasons best known to him, he did not approach the court making such grievances at that stage.

We are satisfied that it cannot be said that the impugned conditions were incorporated only to favour the fourth respondent who was admittedly not in picture when the concerned authorities took decision to relax the condition. as reflected in the letter dated 7-1-2015.

In the circumstances, the Writ Petition is dismissed. Consequently pending Miscellaneous Applications shall also stand closed. అంటే, ఇంత క్లియర్‌గా చెప్పిన తరువాత అదే ఆరోపణలను తీసుకువచ్చి మళ్లీ వాళ్లు ఈరోజున మాట్లాడే పరిస్థితికి వచ్చారంటే ఏమి చెప్పాలో అర్థం కావడం లేదు. ఒకసారి కాదు, పోలవరం పైన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వరకు వెళ్లారు. వేరే రాష్ట్రాలను రెచ్చగొట్టారు. అదే సమయంలో పట్టిసీమ పైన అక్కడ రైతులను రెచ్చగొట్టారు. పట్టిసీమ ప్రాజెక్టు వచ్చినప్పుడు ఇదే వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆ పార్టీ రైతు సంఘం నాయకులు ఈస్ట్, వెస్ట్ గోదావరి జిల్లాలకు వెళ్లి వీళ్లు ఈ నీళ్లన్నీ రాయలసీమ ప్రాంతానికి తీసుకుపోతున్నారు, ఈ ప్రాంతం ఎడారిగా మారిపోతుంది, మీరు ఆలోచించమంటే ఆ రోజున ఇక్కడ ఎమ్మెల్యేలందరూ వచ్చి చెబితే, ఆ ఒక్క మాట మా ఎమ్మెల్యేలందరికీ చెప్పడం జరిగింది. మొదటి రైట్ ఎప్పుడు గోదావరికే ఉంటుంది. నీళ్లు లేనట్లైతే ఒక నీటి చుక్కను కూడా ఇక్కడ నుంచి బయటకు తీసుకుపోయే అవకాశం ఉండదు. ఉభయ గోదావరి జిల్లాలోని రైతాంగానికి రెండు పంటలకు నీళ్లు ఇచ్చిన తరువాత మిగిలిన వాటర్ రాయలసీమ ప్రాంతానికి ఇస్తామంటే, ప్రతిపక్షపార్టీ నాయకులను ఛీ కొట్టే పరిస్థితికి వచ్చారు. ఈ రాష్ట్రంలో ఇక్కడ నీళ్లు ఉన్నప్పుడు నీళ్లు లేని ప్రాంతానికి నీళ్లు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, కనీసం ఆలోచన కూడా లేకుండా వీళ్లు ఆ విధంగా ప్రయత్నించారంటే ఎంత దుర్మార్గమో మనం ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పి కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. ఎప్పుడు కూడా రాజకీయలు వేరు. అభివృద్ధి వేరు. నిన్నటి వరకు బి.జె.పి. వాళ్లు బాగున్నారు. నిన్న ఇక్కడ

మాట్లాడలేదు. ఈరోజు ఉన్న పళంగానే పట్టిసీమలో వీళ్లకు అవినీతి కనబడింది. కాగ్ రిపోర్టు గురించి మాట్లాడుతున్నారు. కానీ, నేను అడుగుతున్నాను. ఈరోజున C&AG ఎన్నో రిపోర్టులను కూడా మీ గవర్నమెంట్ పైన, కేంద్ర ప్రభుత్వం పైన ఇస్తోంది. మీరు అన్నింటి పైన సి.బి.ఐ. ఎంక్వైరీ వేస్తారా అని అడుగుతున్నాను. అదే మాదిరిగా కోర్టుకు కూడా పోయారు. కోర్టుకు పోయిన తరువాత కూడా మళ్లీ మీరు పదే పదే ఆరోపణలు చేస్తున్నారంటే ఇదెక్కడి రాజకీయం అని నేను అడుగుతున్నాను. ఈరోజున పట్టిసీమ రాకూడదు. పట్టిసీమ పనిచేయకూడదు. పురుషోత్తపట్నం రావడానికి వీలు లేదు. పోలవరం నిర్మాణం జరగకూడదు. పోలవరానికి ఎన్ని అడ్డంకులు వీళ్లు క్రియేట్ చేస్తారు? నిన్న, మొన్న కూడా చూశాం. కొంత మంది క్వశ్చన్స్ అడుగుతున్నారు. ప్రతి వారం పోలవరానికి సంబంధించిన నిర్మాణ పనులను అన్నింటినీ ఆన్‌లైన్‌లో పెడుతున్నాం. ఎక్కడ దాపరికం లేదు.

ఈరోజున ఎవరైతే డెవలపర్ పనులు చేయడానికి ముందుకు వచ్చాడో, ఇప్పుడు చేసే పని నిమిత్తం వచ్చిన కాంట్రాక్టర్ వచ్చాడు. First contractor ను ఎవరు పిలిచారు? కాంగ్రెస్ హయాంలో పిలిచారు. పిలిచిన తరువాత కొన్ని సార్లు కోర్టుకు వెళ్లారు. 2009 వ సంవత్సరం రాజశేఖరరెడ్డి గారు బతికి ఉండంగానే కాంట్రాక్టర్‌ను క్యాన్సిల్ చేశారు. అంత వరకు ఇచ్చిన పనులన్నీ క్యాన్సిల్ చేసి క్రొత్త కాంట్రాక్టరుకు పనులను ఇవ్వాలనుకున్నప్పుడు ఆయన చనిపోతే, అక్కడ ప్రారంభమైతే, చివరకు గవర్నమెంట్ పోయే సమయంలో కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వంలో 2013వ సంవత్సరంలో ఇచ్చారు. అప్పటికి మూడు సార్లు కోర్టుకు పోయారు. అక్కడ నుంచి కాంట్రాక్టర్ వచ్చిన తరువాత All India level లో service providers అందరూ ఇబ్బందుల్లో పడటం, ఆయన కూడా ఇబ్బందుల్లో పడటం జరిగింది. నేను ప్రతి సోమవారం పోలవారం గా మార్చుకుని రివ్యూ చేసినప్పటికి కూడా సరైన ఫలితాలు రాకపోతే, అప్పటి వరకు నా మీద blame చేశారు. ఆ కాంట్రాక్టర్‌ను మేం సపోర్ట్ చేస్తున్నామని ఒక నింద మోపారు. నేను ఎప్పుడైతే ఆ కాంట్రాక్టర్‌ను మార్చి టెండర్ పిలిచి పనులను వేరేవాళ్లకు అప్పజెప్పుతానంటే మళ్లీ నేను వేరే వాళ్లను సపోర్ట్ చేస్తున్నానని చెప్పే పరిస్థితికి వచ్చారు. కానీ, ఆరోజు కేంద్ర మంత్రి గారిని పిలిచి మాట్లాడి ఈ కాంట్రాక్టర్ అయితే పనులు చేయగల్గుతాడు, రేట్లు పెంచి పనులు చేయలేమంటే ఆయన కూడా ఆ విషయమై మాట్లాడి ఇప్పుడుంటే నవయుగ కంపెనీ వాళ్లు ఎవరైతే ఉన్నారో వాళ్లకు పనులు అప్పగించడం జరిగింది. వాళ్లు ఒకటే ఆలోచించారు. వాళ్లు మా దగ్గరకు వచ్చి ఒక మాట చెప్పడం జరిగింది. మేం లాభాల కోసం ప్రాజెక్టు పనులను చేయడం లేదు. ఈ ప్రాజెక్టు పనులను మేం పూర్తిచేస్తే మాకు మంచి పేరు వస్తుంది. ఈ రాష్ట్రంలో పుట్టాం. ఈ ప్రాజెక్టును పూర్తిచేస్తే మాకు కూడా ఈ రాష్ట్ర ప్రయోజనాల్లో గానీ, ఈ రాష్ట్రానికి చేసిన మేలులో మాకు

కూడా కొంచెం పేరుంటుంది, పెద్ద ప్రాజెక్టు కాబట్టి మేం పనులను పూర్తిచేసినట్లైతే మాకు క్రెడిట్ వస్తుందని చెబుతూ పనులు చేయడానికి ముందుకు రావడం జరిగింది.

(ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు)

కానీ, ప్రతిపక్షం మళ్లీ ఈరోజున ఇష్టానుసారంగా మాట్లాడి ఈ ప్రాజెక్టును ఏ విధంగా sabotage చేయాలనే పరిస్థితికి వస్తున్నారంటే మీరు ఎక్కడకు పోతున్నారని నేను అడుగుతున్నాను. మొన్నే మీరు చూశారు. ఈ రాష్ట్రంలో ఒక కుట్ర జరిగే పరిస్థితి కనబడుతోంది. పోలవరం పైన, ల్యాండ్ అక్విజిషన్ పైన, 2013 భూసేకరణ చట్టం ప్రకారం మనం చేస్తున్నాం. 2000 యాక్ట్ చాలా స్పష్టంగా చెప్పింది. ఏవైతే Revised Estimates ఇచ్చారు. Rehabilitation & Resettlement గానీ, లేకపోతే Land Acquisition గానీ, ఈ Revised Act ప్రకారం అక్కడ ఎవరైతే ల్యాండ్ పోగొట్టుకుంటారో, ఎవరికైతే పునరావాసం కావాలో వాళ్లకు లిబరల్‌గా నష్టపరిహారం ఇవ్వాలని చాలా స్పష్టంగా యాక్ట్‌లో చెప్పారు. ఆ యాక్ట్ ప్రకారం నిర్వాసితులకు నష్టపరిహారం సొమ్ము ఇస్తే నిన్నో, మొన్నో ఒక పేపర్‌లో వార్తా కథనం వచ్చింది. పనికట్టుకుని ఆర్టికల్స్ వరుసగా వ్రాశారు. అంటే, ఏమిటి మీ ఉద్దేశం? ఈ ప్రాజెక్టు రాకూడదనా? ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుపడుతుందనా? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బాగుపడితే మీరుచూసి ఓర్వలేకపోతున్నారా? మీ ప్రాంతంలో పంటలు బాగా పండితే, రైతాంగం సస్యశ్యామలంగా ఉంటే ప్రజలు మీ మాట వినరని ఏమైనా భయమా? నాకు అర్థం కావడం లేదు.కానీ, పోలవరం నిర్మాణం పూర్తి అయితే ఎన్ని మార్పులు వస్తాయి? ఎన్ని ఇబ్బందులు తొలుగుతాయి? నిన్నే పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ నేనేదో ఒప్పుకున్నానని మాట్లాడుతున్నారు. నేను ఎట్లా ఒప్పుకుంటానండి? రూ. 33 వేల కోట్లు. ఇంత వరకు రిప్లై ఇవ్వలేదు ఆయన. ఇందులో ఇంకా రూ. 28 వేల కోట్లు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ క్రింద ఖర్చు పెట్టాల్సి ఉంది. అదే విధంగా అక్కడ ల్యాండ్ అక్విజిషన్‌కు గానీ ఖర్చు చేయాల్సి ఉంది. ఇది ఖర్చు పెట్టాల్సి వస్తే ఆ డబ్బులు నేను ఒప్పుకుంటానని ఆ విధంగా ప్రాజెక్టు తీసుకుని వేరే వాళ్లకు ఇస్తాననే విధంగా మాట్లాడుతున్నారు. నేను ప్రాజెక్టు తీసుకోవాలా? నేను టెండర్ వేయాలా? ఇచ్చిన టెండర్, ఆరోజు కాంగ్రెస్ పార్టీ గవర్నమెంట్‌లో టెండర్ ఇచ్చారు. కానీ, ఆరోజు కాంట్రాక్టర్‌ను మారిస్తే, మళ్లీ లిటిగేషన్‌లో పడితే, 20-30 సంవత్సరాలకు ప్రాజెక్టు నిర్మాణం పని పోతుంది. నేను తీసుకోలేదు. నేను ఈ ప్రాజెక్టు నిర్మాణం పనిని పూర్తిచేయమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆరోజున నీతి అయోగ్ చెప్పింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమైతేనే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులను పూర్తిచేస్తుంది. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉండే ప్రాజెక్టు. కాబట్టి వాళ్లు చేస్తేనే నిర్మాణం పూర్తి చేసుకుంటారని చెప్పడం జరిగింది. ఆ కారణంగానే మనకు ఆ ప్రాజెక్టు ఇస్తే వారానికి నాలుగైదు గంటలు కష్టపడి ఒక స్థాయికి ప్రాజెక్టు నిర్మాణాన్ని తీసుకు వచ్చాం. నిర్మాణ పనులను 54% కు తీసుకువచ్చాం. అన్ని ఏజెన్సీస్‌ను పెట్టాం.డబ్బులు వస్తే 2019 వ సంవత్సరం నాటికి ఎట్టి పరిస్థితుల్లోనైనా గ్రావిటీతో పోలవరం ప్రాజెక్టు

నుంచి నీటిని ఇవ్వాలని, ప్రాజెక్టు నిర్మాణాన్ని అనుకున్న సమయానికి పూర్తిచేయాలని ఒక ధృడ సంకల్పంతో ప్రభుత్వం ముందుకుపోతుంది.

(ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు)

నదుల అనుసంధానం. పోలవరంప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేయడం మన ముందున్న లక్ష్యాలు. ఇప్పుడు మీరు చూస్తే, పవిత్ర సంగమాన్ని ఏర్పాటుచేశాం. రేపు మహా సంగమాన్ని ఏర్పాటుచేసి రాష్ట్ర ప్రజల రుణం తీర్చుకోవాలని మేం ముందుకు పోతున్నాం. కానీ, వీళ్ల ఉద్దేశం ఇప్పటివరకు మీరు చూస్తే దేశ వ్యాప్తంగా మొత్తం 16 జాతీయ ప్రాజెక్టుల పరిస్థితిని చూడండి. కేంద్ర ప్రభుత్వం బ్రహ్మాండంగా ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడుతుందని అంటున్నారు. రకరకాలుగా మాట్లాడుతున్నారు. నేను ఈ సభ ద్వారా వీళ్లందరికీ ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు ఎక్కడైనా ఈ 16 జాతీయ ప్రాజెక్టులల్లో జరిగిన ప్రగతిని ఒకసారి చూసిన తరువాత మీరు రాష్ట్ర ప్రయోజనాలను ఆకాంక్షించే వ్యక్తులైతే ఇప్పటికైనా వ్యతిరేకంగా మాట్లాడకుండా ఉండాలి. ఇంకా కూడా మీరు మాట్లాడతారంటే మీ ఉద్దేశాలు ప్రజలు అర్థం చేసుకుని ఇలాంటి నాయకులను ఛీ కొట్టే పరిస్థితి రావాలి.

అధ్యక్షా, ఈరోజున మీరు జాతీయ ప్రాజెక్టుల ప్రగతిని చూస్తే అర్థం అవుతుంది. Kulsi dam project in Assam మొత్తం నిర్మాణాన్ని 2014 వ సంవత్సరంలో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించబడింది. కానీ, ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం ఒక పైసా కూడా ఖర్చు చేయలేదు. కానీ, పోలవరం ప్రాజెక్టులో మనం ఖర్చు పెట్టింది, Government of India లెక్కలిచ్చింది రూ. 4,947.00 కోట్లు అయితే ఇప్పటి వరకు మనం ఖర్చు పెట్టింది రూ. 12,600.00 కోట్లు పోలవరం నిర్మాణానికి మనం ఖర్చుపెట్టాం. (ఆ సందర్భంగా సభలో సభ్యులు బల్లలు చరిచారు)

ల్యాండ్ అక్విజిషన్ గానీ, మన వాటా గానీ, వాళ్ల వాటా గానీ, వాళ్లిచ్చింది గానీ, ఇంకా వాళ్లు ఇవ్వాల్సింది గానీ మొత్తం కలిపి ఇంతవరకు పోలవరంప్రాజెక్టు నిర్మాణానికి రూ. 12,600.00 నుండి రూ. 12.700.00 కోట్ల వరకు ఖర్చు చేయడం జరిగింది. అదే విధంగా Noa-Dihing Dam Project in Arunachal Pradesh State లో ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం ఒక పైసా కూడా ఖర్చు చేయలేదు. ఆ ప్రాజెక్టు 2013 సంవత్సరంలో జాతీయ ప్రాజెక్టుగా గుర్తించబడింది. అదే విధంగా Upper Siang Hydroelectric Project in Arunachal Pradesh విషయంలో కేంద్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిన మొత్తం నిల్. అదే విధంగా Renuka Dam Project in Himachal Pradesh నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం ఖర్చుచేసిన మొత్తం నిల్. అదే విధంగా Jispa HC Project in Himachal Pradesh నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేసింది నిల్. అదే మాదరిగా Kishau Multi Purpose Project నిర్మాణానికి కేంద్రం ఇంత వరకు ఖర్చుచేసింది నిల్. అదే మాదిరిగా Ujh Multipurpose Project in Jammu &

Kashmir నందు ప్రాజెక్టును 2013 లో ప్రారంభిస్తే ఇంతవరకు కేంద్రం ఇచ్చింది నిల్. అదే మాదిరిగా Bursar Hydro Electric Project in Jammu and Kashmir నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు ఇచ్చింది నిల్. అదే మాదిరిగా Gosi Khurd Irrigation Project in Maharashtra State నిర్మాణానికి గాను కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు రూ. 2,987.00 కోట్లు ఖర్చు పెట్టింది. ఇది 2007-08 సంవత్సరానికి సంబంధించిన ప్రాజెక్టు ఎస్టిమేట్స్. అదే విధంగా Ken-Betwa Link Project in Madhya Pradesh State లో నిర్మాణానికి 2015-16 సంవత్సరం నుంచి కేంద్ర ప్రభుత్వం ఒక పైసా కూడా ఖర్చు పెట్టలేదు. అదే మాదిరిగా Shahpur Kandi Dam Project in Punjab State నందు రూ.26 కోట్లు ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం నిర్మాణాం నిమిత్తం ఖర్చు పెట్టడం జరిగింది.

12.30 PM

పంజాబ్‌లో సెకండ్ రావి-వ్యాస్ ప్రాజెక్టుకు ఏమీ ఖర్చుచేయలేదు. ఉత్తరప్రదేశ్‌లో సర్‌యు నహర్ పరియోజన ప్రాజెక్టుకు మొత్తం రూ. 7270 కోట్లు కావాలంటే, రూ. 1159 కోట్లు ఖర్చుచేశారు. ఉత్తరాఖండ్‌లోని లఖ్వార్ మల్టీపర్పస్ ప్రాజెక్టు కోసం రూ. 3966 కోట్లు కావాలంటే, ఒక్క పైసా కూడా ఖర్చుచేయలేదు. పశ్చిమ బంగలో టీస్తా బ్యారేజి ప్రాజెక్టుకు రూ. 2985 కోట్లు అవసరమైతే, రూ. 172 కోట్లు ఖర్చుచేశారు. అంటే, వారి ఉద్దేశం ఈ ప్రాజెక్టు కూడా ఆవిధంగా కావాలని కోరుకుంటున్నారా? ఆ విధంగా ఆశిస్తున్నారా?

అధ్యక్షా, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాజా గణాంకాల ప్రకారం మొత్తం రూ. 13201 కోట్లు ఖర్చుచేయడం జరిగింది. రూ. 5342 కోట్లు పోలవరం ప్రాజెక్టు ద్వారా నిధులిచ్చారు. రూ. 5135 కోట్లు జాతీయహోదా రాకముందే మనం ఖర్చుచేశాము. ఆ తర్వాత రూ. 8065 కోట్లు ఖర్చుచేశాము. తేది. 12.03.2018 నాడు రూ. 400 కోట్లు వచ్చింది. ఆ మొత్తాన్ని కూడా లెక్కించాము. రూ. 2723 కోట్లు మనకు రావలసి ఉంది. నిన్న రూ. 1400 కోట్లు రిలీజ్ చేశామని చెప్పారు. ఇంకా మా అక్కౌంట్‌కు ఆ మొత్తం రాలేదు. ఆ మొత్తం రూ. 1400 కోట్లు వస్తే, ఇంకా రూ. 1300 కోట్లు ఇవ్వాలి. రోజురోజుకీ ఇంకా పనులు పెరుగుతున్నాయి. ఇవి కాకుండా, డి.పి.ఆర్.-2 ను రివైజ్ చేయాలి. మొత్తం ఈ ప్రాజెక్టు మీద ఇంకా రూ. 42 వేలకోట్లు కేంద్రప్రభుత్వం ఇవ్వవలసిన అవసరముంది. అప్పుడే మొత్తం ల్యాండ్ అక్విజిషన్, ఆర్ అండ్ ఆర్, ప్రాజెక్టు హెడ్ వర్క్స్ మొదలైనవన్నీ పూర్తయ్యే పరిస్థితి వస్తుంది. వాస్తవాలు ఈ విధంగా ఉంటే, ఎవరి పాటికి వారు మాట్లాడడం, ప్రతిరోజు కావాలని ఆరోపణలు చేయడం, ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని ప్రయత్నించడం, ఇది చాలా దుర్మార్గమైన కుట్ర. నేను దీనిని చాలా తీవ్రంగా ఖండిస్తున్నాను. రాష్ట్ర ప్రజలందరూ కూడా ఆలోచించుకోవలసిన అవసరముంది. పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి ఒక వరం.

తరతరాలుగా గోదావరి నీరు సముద్రంలోకి పోతోంది. ఈరోజు ఈ ప్రాజెక్టును పూర్తిచేసుకుంటే రాష్ట్రంలో కరవు అనే మాట ఉండదు. ఏ రాష్ట్రానికి లేని విధంగా 2 కోట్ల ఎకరాల భూమిని సాగుచేసుకునే అవకాశం మొట్టమొదటిసారిగా మన రాష్ట్రానికి వస్తుంది. ఈ ప్రాజెక్టు ద్వారా వ్యవసాయాన్ని సస్యశ్యామలంగా చేయవచ్చు. పరిశ్రమలకు నీరు ఇవ్వవచ్చు, క్లీన్ వాటర్‌ను త్రాగడానికి ఇవ్వవచ్చు.

అధ్యక్షా, భూగర్భజలాలను కూడా మార్చుకుంటాము. అన్ని పనులు చేస్తాము. ప్రతిచోట స్మార్ట్ వాటర్ గ్రిడ్స్‌ను పెట్టుకుని "నీరు అందుబాటులో ఉండాలి – తక్కువ ఖర్చుతో రావాలి" అనే నినాదంతో ముందుకు పోతామని వరల్డ్ వాటర్ డే సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు వైకుంఠపురం బ్యారేజికి రూ. 2200 కోట్లు ఖర్చవుతుంది. ఈ ప్రాజెక్టు అమరావతికి త్రాగునీరు ఇవ్వడానికి పూర్తిగా ఉపయోగపడుతుంది. వీటన్నింటికీ త్వరలోనే టెండర్లను పిలుస్తున్నాము. కర్నూలు జిల్లాలో ఆలూరు, డోన్, పత్తికొండకు రూ. 230 కోట్లు ఖర్చవుతుంది. 35 చెరువులకు నీళ్లు వస్తాయి. మూలపల్లి స్కీమును నిన్ననే మంజూరుచేశాము. దానికి రూ. 45 కోట్లు ఖర్చవుతుంది. ఇది కూడా ఐదారు చెరువులు, తిరుపతి వరకూ నీళ్లు వచ్చే అవకాశముంటుంది. వైకుంఠపురం బ్యారేజి నుంచి ఎస్.ఎస్.పి. కుడి ప్రధాన కాలువ వరకూ ఫేజ్–1 గోదావరి, పెన్నా లింకు క్రింద లైడార్ సర్వే పూర్తయింది. వచ్చే సోమవారానికి ఈ సర్వే అంతా పూర్తవుతుంది. వెలిగొండ టన్నెల్–1, టన్నెల్ –2 కోసం ఈరోజే టెండర్లు పిలుస్తున్నారు. వీలైనంత త్వరగా వీటన్నింటినీ పూర్తిచేయాలని ముందుకు పోతున్నాము. ఎవరూ అనవసరంగా అభివృద్ధికి అడ్డుపడవద్దని, లేనిపోని సమస్యలు సృష్టించవద్దని ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నేను మరొక్కసారి విజ్ఞప్తిచేస్తున్నాను.ఈ రాష్ట్రంలో ఉండే మీరే లేనిపోని ఆరోపణలు చేసి రాష్ట్రప్రయోజనాలను దెబ్బతీయడం చాలా దుర్మార్గం. మీరు రాజకీయాల ద్వారా ప్రజలకు సేవచేస్తామని చెబుతున్నారు. అలాంటి సమయంలో మీరు చేసే పనులవల్ల రాష్ట్రానికి మేలా లేదా నష్టమా అనేది మీరే ఆలోచించుకోవలసిన అవసరముంది. ప్రతిరోజు అడ్డంపడుతున్నారు. అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. నేను చాలా స్పష్టంగా ఏమి చెప్పానంటే, టెక్నాలజీని కూడా ఉపయోగించి ఒక నీతివంతమైన, సమర్థవంతమైన పరిపాలన ఎవరైనా ఇస్తున్నారా అని అడిగితే మొదటిస్థానంలో మన ప్రభుత్వం ఉంటుంది.

అధ్యక్షా, ప్రపంచం నలుమూలల నుంచి పెట్టుబడిదారులు మనవద్దకు వస్తున్నారంటే, ఒక్క పైసా అవినీతి లేదు కాబట్టి ఎక్కడికక్కడ రియల్ టైమ్‌లో క్లియర్ చేస్తున్నాము కాబట్టి ఇబ్బందులేవీ లేవు కాబట్టి మనపై ఒక విశ్వాసంతో వారు ముందుకు వస్తున్నారు. మనం కూడా టెక్నాలజీని ఉపయోగించి, ఏ పేదవాడికి కూడా ఎక్కడా ఇబ్బంది లేకుండా పెన్షన్ గానీ, రేషన్ గానీ, బీమా గానీ, రేపు పెళ్లికానుక గానీ, స్కాలర్‌షిప్పులు గానీ, ఏ పథకమైనా సరే ఒక్క పైసా అవినీతి లేకుండా ఈ ప్రభుత్వం చేయగలుగుతుందని నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నా మీద ఆరోపణలు చేసే వాళ్లకు నేను ఒకటే చెబుతున్నాను. రూ. 500 లు, రూ. 2000 ల నోట్లు రద్దుచేసి ప్రతి ఒక్క ట్రాన్సాక్షన్ ఆన్‌లైన్‌లో చేయాలని నేనే ఈ దేశంలో మొట్టమొదటిసారిగా చెప్పాను. ఆ విధంగా చేయాలని మరలా డిమాండు చేస్తున్నాను. ఎందుకంటే, ఆరోపణలు చేసుకోవడం కాదు, ఎవరికి ఎంత చిత్తశుద్ధి ఉన్నదనేది ముఖ్యం. వారి దగ్గర 5 వందలు, 2 వేల రూపాయల నోట్లు లేకపోతే వాటిని పంచే పనే ఉండదు. వంద లేదా రెండు వందల రూపాయల నోట్లు కట్టలుకట్టలుగా తీసుకుపోయినా వారు పంచలేరు. రాజకీయాల్లో అవినీతిని ప్రక్షాళన చేయాలంటే సేవే కొలమానంగా ఉండాలి. సభలో ఉన్న శాసనసభ్యులు రాత్రింబవళ్లు పనిచేస్తున్నారు. ఒక్కొక్కసారి ఎవడో ఒకడు బాంబే నుంచి లేదా బెంగళూరు నుంచి కట్టలమూటతో దిగుతాడు. దాంతో మనం భయపడే పరిస్థితి, ఎందుకు మనం భయపడాలని నేను అడుగుతున్నాను. మనం చేసే సర్వీసుపైన, ప్రజలకిచ్చే మెరుగైన పాలనపైన మనం ఓట్లు అడిగే పరిస్థితి ఉండవలసిన అవసరముంది. మేము ఎక్కడెక్కడో రూ. 25 కోట్లు ఒక నియోజకవర్గానికి పెట్టేశామని కొంతమంది పెద్దమనుషులు చెబుతున్నారు. అది ఉంటే వాళ్లకే అప్పజెబుతాను. వాళ్లనే తీసుకోమంటున్నాను. ఊరికే ఆరోపణలు చేయడం కాదు. ఏవైనా ఆరోపణలు చేసినపుడు ఒక పద్ధతి, హుందాతనం, సమాచారం ఉండాలి. మొన్న మాట్లాడారు, మీకు ఎవరు చెప్పారని నేను అడిగాను, చెప్పాలి కదా? సాక్షి పేపర్‌లో వచ్చింది చూసుకుని వీళ్లు మాట్లాడుతున్నారు.

అధ్యక్షా, ఇప్పుడు ఈ మూడు పార్టీలు ఒక్కటయ్యారు. తెలుగు వారి కోసం, తెలుగు జాతికోసం మనం పోరాడుతుంటే, మేము వ్యతిరేకులమా చెప్పండి. ఒకాయన మాట్లాడుతూ, నేను ప్రధానమంత్రిని కలుస్తానని అంటున్నాడు. ఆ విజయసాయిరెడ్డికి సిగ్గు కూడా లేకుండా నేను ప్రధానమంత్రిని కలిశాను, కలుస్తాను, కలుస్తూనే ఉంటానని నిన్న కూడా చెబుతున్నాడు. అంటే, ఒక దొంగ, అవినీతిపరుడు, నేరస్థుడు పోయి మనమీద కేసులు పెట్టేవరకూ ప్రధానమంత్రి సహకారం తీసుకున్నానంటే, ఏమనాలని నేను అడుగుతున్నాను. వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఏమి మాట్లాడుతున్నారంటే, కేసులు పెట్టిస్తామని అంటున్నారు. మరొకపక్క బి.జె.పి. వాళ్లు కూడా అదే మాట్లాడుతున్నారు. అంటే, మేము కేసులకు భయపడతామా, భయపడ్డామాండి? నీతివంతంగా ఉన్నాము. ఎవరికీ భయపడని పార్టీ తెలుగుదేశం పార్టీ. భయపడే సమస్యే లేదు. మేము ఎంత ఇచ్చామో వైట్ పేపర్ రిలీజ్ చేస్తామని ఒకాయన చెబుతాడు. నేను అదే అడుగుతున్నాను, మన రాష్ట్రానికి ఏమిచ్చారో చెప్పమనండి. విభజన చట్టంలో వారిచ్చిన హామీలు ఏమి నెరవేర్చారో చెప్పమనండి. మరొకపక్క ఆరోజు రాజ్యసభలో వారు ఏమి హామీలిచ్చారో, అవి ఎంతవరకు చేశారో చెప్పమని నేను అడుగుతున్నాను. ఇదివరకే దానికిచ్చాము, దీనికిచ్చాము అని అంటే, అందరికీ ఇచ్చారు, మనం డబ్బులు ఖర్చుపెట్టిన దానికి ఇచ్చారు తప్ప మరొకటి కాదు.

అధ్యక్షా, ఇంకొకపక్క 100 ప్రశ్నలు నన్ను అడుగుతున్నారు. 100 కాదు, 1000 ప్రశ్నలు అడగమనండి. ఏమీ బాధలేదు. ఈ రాష్ట్రానికి అన్యాయం జరిగింది. ఆనాడు కాంగ్రెస్‌పార్టీ చేసినపుడు రాష్ట్ర పునర్విభజన చట్టం బిల్లును సభలో పెట్టారు. ఆ తర్వాత రాజ్యసభలో ఈ బిల్లును పాస్ చేయడం కోసం హామీలిచ్చారు. అవన్నీ కూడా సమీక్షించి, వీటన్నింటినీ చేశామని స్పష్టంగా చెప్పాలని నేను పదేపదే డిమాండు చేస్తున్నాను. నేను డిమాండు చేసిన దానిని వదలిపెట్టి నామీద ఆరోపణలు చేయడం, ఎదురుదాడి చేయడం ఇదెక్కడి దౌర్భాగ్యం? ఇది ప్రజాస్వామ్యమా లేక ఇదేనా కోఆపరేటివ్ ఫెడరలిజమ్? నేను న్యాయం కోసం, రాష్ట్రప్రజల హక్కుల కోసం పోరాడుతుంటే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ విషయం కూడా ప్రజలకు చెప్పవలసిన అవసరముంది. నేను ఆరోజు ప్యాకేజికి ఒప్పుకున్నానని వీళ్ల ప్రచారం చేస్తున్నారు. రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న అంశాలను ఉన్నవి ఉన్నట్లుగా చేయాలని నేను చెప్పాను. ప్రత్యేకహోదాను అమలు చేయాలని మనం కోరాము. వారు మనకు అసత్యం చెప్పారు. ఆరోజు అర్థరాత్రి అరుణ్ జైట్లీగారు నాకు ఫోన్ చేసినపుడు, రేపు అసెంబ్లీ ఉంది మేము గట్టిగా ఉండవలసి వస్తుందంటే, 14వ ఆర్థిక సంఘంలో ఎవరికీ మేము ఇవ్వడం లేదు, ఏ రాష్ట్రానికి కూడా ఇవ్వం. మీకు ప్రత్యేకంగా చట్టంలో ఉండేవన్నీ ఇస్తామని ఆరోజు చెప్పారు.

12.40AM

ఆరోజు అరుణ్‌జైట్లీ గారు అర్ధరాత్రి నాకు ఫోన్ చేసినప్పుడు నేను ఏమి చెప్పాను, రేపు అసెంబ్లీ ఉంది నేను గట్టిగా ఉండాల్సి వస్తుందని చెప్పాను. ఆరోజు చెప్పినవన్నీ యథాప్రకారం మీరు చూస్తే, స్పెషల్ స్టేటస్‌లో వచ్చేటివన్నీ ఇస్తామంటే మనం ఒప్పుకున్నాం. ఏమయింది అధ్యక్షా ఒక్కటి కూడా ఇవ్వలేదు. ఈ రోజు మళ్లీ ఏం చెప్పారు నార్త్‌ఈస్టర్న్ స్టేట్స్‌కు 90:10 శాతంతో ఏవైతే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్ ఉన్నాయో అవన్నీ extend చేశారు. నేను ఆమాటే అడిగాను మాకు ఇవ్వను అన్నారు వేరే వాళ్లకు ఎవ రికీ ఇవ్వలేదు అన్నారు మాకు ఒక్కరికే ప్రత్యేకంగా ఇస్తామన్నారు.

ఈ రోజున నార్త్‌ఈస్టర్న్ స్టేట్స్‌కు ఇచ్చారు. ఆ సదుపాయం మాకు ఎందుకు ఇవ్వరు అని అడు గుతున్నాను. మనం అడిగితే మీరొక స్పెషల్ పర్పస్ వెహికల్ పెట్టుకోండి మీకు డబ్బులు ఇస్తాము మీ అకౌంట్‌లో మీరే ఎఫ్‌ఆర్‌బీఎం చూపించండి తరువాత ఎప్పుడో మేము కడుతాం అనే పరిస్థితి వస్తే ఇదె క్కడి న్యాయం సార్. ఆ విషయమే నేను అడిగాను అదే సమయంలో నిన్నా మొన్న పార్లమెంట్‌లో మంత్రి మాట్లాడుతూ మరలా ఒకసారి మాట్లాడి 14వ ఆర్థిక సంఘం ఎక్కడా చెప్పలేదు అని చెప్పారు. 14వ ఆర్థిక సంఘం చైర్మన్ చెప్పారు. మెంబర్ చెప్పారు, వాళ్ల మంత్రి రాజ్య సభలో చెప్పారు. ఇవన్నీ మీరుఉల్లంఘించిన విధానాలు కాదా అని అడుగుతున్నాను.నేను అడిగింది స్పెషల్ స్టేటస్ ఇవ్వమన్నాను.

మీరు ఎవ్వరికీ ఇవ్వమంటే నేను ఆరోజు ఒప్పుకున్నది.. మీరు మాకే ప్రత్యేకంగా ఇస్తామంటే కనీసం అవన్నా ఇవ్వమన్నాను.

నాలుగు సంవత్సరాలు అయింది ఇవ్వలేదు. మొన్న బడ్జెట్‌లో చూశాం ఇవ్వలేదు. అన్యాయం జరిగినప్పుడు అయిదవ సంవత్సరం కూడా చూస్తే ఇంకా అడగాలి, నిలదీయాలి అనే ఉద్దేశంతో మనం గట్టిగా అడిగితే తప్పా అధ్యక్షా. ఈ రాజకీయ పార్టీలు ఎవ్వరూ అడుగలేదు మొట్టమొదటి సారిగా అన్యాయం జరిగిందని బడ్జెట్ చూసిన వెంటనే గట్టిగా అడిగిన ఏకైక పార్టీ ఒకే పార్టీ తెలుగుదేశం పార్టి.

(చప్పట్లు)

ఆరోజు పొగిడారు. బడ్జెట్ బ్రహ్మాండంగా ఉంది అని పొగిడిన వ్యక్తులు వీళ్లు వీరు మాట్లాడుతారు. రెండ వది అధ్యక్షా ఈ దేశంలో ఒకటి గుర్తు పెట్టుకోవాలి. అవినీతిని నిర్మూలించాలను కున్నప్పుడు ప్రధాన ముద్దాయిలు ఎ-1, ఎ-2లు మీ ఆఫీసులో కూర్చోండ పెడితే.. ప్రధానమంత్రి ఆఫీసుకు వెళితే.. దొంగల మాదిరి కూర్చునే పరిస్థితికి వస్తే... దానిని ఏమంటారు అధ్యక్షా అదే నేను అడుగుతున్నాను. అంటే ఈ రోజు వాళ్లతో కలిసి.. నేరస్తులతో కలిసి నామీద కేసులు పెడుతారా మీరు? ఏమవుతుందండీ కేసులు పెడితే? ఎందుకు పెడుతారు? అంత అధైర్యపడిపోతానా? రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడిన ప్పుడు ఎప్పుడూ పిరికితనం ఉండదు అధ్యక్షా.

అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ పెట్టింది తెలుగు వారి అభివృద్ధి కోసమే. తెలుగు వారి భవిష్యత్తు కోసం పెట్టారు తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడటం కోసం పెట్టిన పార్టీ. నేను అందుకనే ఒక మాట చెప్పాను ఆత్మ విశ్వాసంతో ముందుకు పోదామని చెప్పాను. భయపడే సమస్యే లేదు. కానీ ఈ రోజు జరిగే కుట్ర చూస్తే.. నేను మొదటి నుండి చెబుతున్నాను, ఆ స్టేట్స్‌కు మాత్రం స్పెషల్ స్టేటస్‌లో రెండు ఇస్తున్నారు ఇంకొక ప్రక్కన పారిశ్రామిక ప్రోత్సాహకాలు మాత్రం వేరేవిగా ఇస్తున్నారు. అది మీరు ప్రత్యేకంగా ఇస్తున్నారు మాకు కూడా ఇవ్వమన్నాను.

ఇక్కడ మాట్లాడే వ్యక్తులు ఏమి మాట్లాడుతున్నారంటే ఏదొక విధంగా లాలూచీ రాజకీయాలు చేస్తున్నారు కాబట్టి స్పెషల్ స్టేటస్ ఇస్తే సరిపోతుందని తప్పుడు ప్రచారం చేస్తూ వస్తున్నారు. దీనివల్ల రాష్ట్రం కూడా నష్టపోతుంది ఈ రోజు రేపో అవి కూడా మీకు పెడుతాం అధ్యక్షా, ఏవైతే ఆ రాష్ట్రాల్లో పారి శ్రామిక ప్రోత్సాహకాలను ప్రత్యేకంగా ఇచ్చారు అవి కూడా పెడుతాం. ఇది సమయం కాదు కాబట్టి నేను చెప్పడం లేదు అవి కూడా వస్తాయి.

నేను అక్కడ ఇచ్చినవి ఇవ్వమన్నాను. అక్కడ ఇచ్చినవి ఇవ్వమంటే మన మీద ప్రతి ఒక్క రోజు ఎదురు దాడి చేసి ఈ రోజు కూడా పార్లమెంట్‌లో మీరు చూస్తే నిరాసే మిగిలింది. ఇన్ని రోజులుగా మీరు చర్చించడం లేదు కనీసం ఎందుకు అవిశ్వాస తీర్మానం ఇచ్చారో ఆలోచించడం లేదు. ఎందుకిచ్చాము అధ్యక్షా మీరు కనీసం సమీక్ష చేసి న్యాయం చేయలేదు కాబట్టి చివరి అస్త్రంగా అవిశ్వాస తీర్మానం ఇస్తే అన్నీ రాజకీయ పార్టీలు సపోర్టు చేసినా మీరు దానిని కూడా చేపట్టే పరిస్థితుల్లో లేరంటే ఏ విధంగా న్యాయం చేస్తారని అడుగుతున్నాను. అందుకనే అధ్యక్షా ఈ రోజు ఈ సభ ద్వారా ప్రతి ఒక్కరినీ విజ్ఞప్తి చేస్తున్నాను పోలవరం ప్రాజెక్టు ఈ రాష్ట్ర ప్రజల యొక్క చిరకాల కోరిక.

1940లోనే దీనికి ఎస్టిమేట్స్ తయారు చేశారు. 40నుండి ఈరోజుకు 58-60 సంవత్సరాలు అయింది కాలయాపన జరిగింది. ఈ రోజు ఒక హోప్ వచ్చింది. ఇదొక జీవ నాడి, రాష్ట్రానికి వరం. దీనిని వదులు కోవడానికి ఏ రైతు కూడా ఇష్ట పడే పరిస్థితిలో ఉండడు. ఎవరైనా సరే ఈ రాష్ట్రం ఈ ప్రాజెక్టు పట్ల కావాలని sabotage చేసే పరిస్థితి వస్తే మాత్రం చాలా గట్టిగా పోరాడే పరిస్థితి వస్తుంది. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. బురద జల్లే కార్యక్రమాలు మానండి.. ప్రతి ఒక్క కాంట్రాక్ట్ కూడా మీరు చూస్తే, రూ.33వేల కోట్లు మనం ఇచ్చేది పూర్తిగా ల్యాండ్ అక్విజిషన్ రిహాబిలిటేషన్ అండ్ రీ-సెటిల్ మెంట్.. ఎవరండీ వీళ్లు గిరిజనులు కొంతమంది గిరిజనేతరులు... అది కూడా 2013 బిల్లులో గిరిజనేత రులు కాని గిరిజనులు కాని మొత్తం తొంభై శాతం ఎస్సీలు, ఎస్టీలు ఉన్నారు. వాళ్లకు ఇవ్వమని క్లియర్‌గా చెప్పాను. అది చట్ట ప్రకారం ఇస్తారు, అప్పటికీ వారు అంటున్నారు. ముందు ఇచ్చిన వాళ్లు కూడా మేము నష్టపోయాము అంటే అది కుదరదు లేనిపోయిన సమస్యలు తీసుకు రావద్దండి సహకరించ మని మనం కోరే పరిస్థితికి వచ్చాం.

ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోడానికి 2013 కంటే ముందే ఎస్టిమేట్స్ అవి ఈ రోజు పెరిగాయి జీఓ నంబరు 22 ఇచ్చాము. ఆ జీఓ నంబరు 22 కూడా అన్ని ప్రాజెక్టులకు ఇచ్చాము. జీఓ నంబరు 22 ఇచ్చినా దీనిలో 14-15 శాతం తక్కువుగా కోట్ చేస్తే మనం ఇచ్చే డబ్బులు, అక్కడ పెట్టే డబ్బులు చాలా కపోతే వాళ్లు ఏమి చేయలేని పరిస్థితి వస్తే, కొత్త సర్వీసు ప్రొవైడర్ తీసుకువచ్చి ఆయన సమర్థతతో ఈరోజు పూర్తి చేస్తామనే పరిస్థితికి వచ్చారు. నష్టం వచ్చినా పరవాలేదు రాష్ట్ర ప్రయోజనాల కోసం చేసిన పేరు ఉంటుందని ముందుకు వచ్చే పరిస్థితి వచ్చింది.

ఈ కాంట్రాక్టరు కూడా మనం పెట్టింది కాదు ఆ రోజు కేంద్ర మంత్రి చొరవ తీసుకుని ఈ కాంట్రాక్టరును కూడా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ఫైనలైజ్ చేశారు, అక్కడ సెక్రటరీ అందరూ

ఫైనలైజ్ చేశారు. తరువాతమనం కూడా ముందుకు తీసుకువెళ్లాం తప్ప ఇంకొకటి కాదు. మళ్లీ ఒకసారి ఈ యొక్క ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో ఉండే ప్రతి ఒక్కరిని ఒకటే కోరుతున్నాను. నీటి పరిరక్షణే మీ బాధ్యత కరవు రహిత రాష్ట్రంగా తయారు చేసుకోవడం మనందరి కర్తవ్యం. అదే సమయంలో మీ ఊరిలో ఉండే వాటర్‌ను మీ ఊరికి వచ్చిన వాటర్‌ను భూగర్భ జలాలుగా మార్చుకుని వాటరు వాడుకోవడం నదుల అనుసంధానం ద్వారా వచ్చే వాటర్‌ను సమర్థవంతంగా ఇంటికి తెచ్చుకోవడం అదే మాదిరిగా పోలవరం పైన పట్టిసీమ పైన జరిగే కుట్రలు కుతంత్రాలు మీరు ఎప్పటికప్పుడు అధ్యయనం చేయడం ఒక వేళ ఎవరైనా కావాలని చేస్తే మాత్రం రాష్ట్రం అంతా ఒకటే చెబుతున్నాను అధ్యక్షా, జరగరానిది జరిగితే ప్రజలు ఊరుకున్న పరిస్థితి రాదు, రైతులు మాత్రం ఊరుకునే పరిస్థితి రాదు ఆ విషయాన్ని మీరు గుర్తు పెట్టుకోవాలి. ఈ నాయకులందరూ గుర్తుంచుకోవాల్సిందిగా మరొక్కసారి కోరుకుంటూ ఈ యొక్క ప్రపంచ వాటర్ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరిలో అవగాహన తేవడనికి ఈ శాసనసభ అన్నీ విధాలా ప్రయత్నం చేయాలని మరొక్కసారి కోరుకుంటూ 52 ప్రాజెక్టులు పూర్తి చేస్తాం నదుల అనుసంధానం చేస్తాం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం మహా సంగమానికి శ్రీకారం చుట్టి రాష్ట్ర చరిత్రలో ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుడతామని మరొక్కసారి మీకు హామీ ఇస్తూ సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా.. (చప్పట్లు)

MR.SPEAKER: Now short discussion on “Integrated Irrigation Development in the State”.

మిస్టర్ స్పీకర్ : వర్మ గారూ..

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ (పిఠాపురం): ధన్యవాదాలు అధ్యక్షా, ప్రపంచ జల దినోత్సవ సందర్భంగా ఈ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు కాని తాగునీరు కాని అన్నీ కూడా ప్రగతి పథంలో నడిపిస్తూ, ఈ సంవత్సరం బడ్జెట్‌లో సాగు నీటికి సంబంధించి రూ.16,778కోట్లు..

(ఈ సందర్భంలో సభానాయకులు మరియు ముఖ్యమంత్రి సభ నుండి బయటకు వెళ్లారు)

బడ్జెట్‌లో కేటాయించినందుకు అపర భగీరథుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలుపుకుంటూ రాష్ట్ర రైతాంగం అభివృద్ధే ముఖ్యంగా అదేవిధంగా రైతులు ఏదైతే ఎన్నో సంవత్సరాలు నుండి అప్పుల ఊబిలో ఉండి ఈ రాష్ట్ర అభివృద్ధికి, రైతుల అభివృద్ధికి గత ప్రభుత్వాలు ఏవిధంగా సహకరించకపోయినా అప్పుల ఊబిలో ఉండి ఆకలి చావులతో చనిపోతున్న రైతాంగాన్ని ఆదుకోడానికి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు రుణమాఫీ పెట్టడం జరిగింది.

రూ.24వేల కోట్లు తో రైతులకను రుణ మాఫీ నుండి విముక్తి చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు.

ఈ రాష్ట్రంలో వంశధార కాని, నాగావళి కాని, గోదావరి కాని కృష్ణా, పెన్నా కాని ఈ అయిదు నదులను కూడా మహా సంగమం చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం, ప్రయత్నం చేయడం ఎంతైనా ప్రశంసనీయమని తెలియజేయడం జరుగుతుంది. ఇదే కాకుండా ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 29 ప్రాజెక్టులను పూర్తి చేసినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇదే కాకుండా నీరు-చెట్టు కార్యక్రమంలో రూ.500 కోట్లు బడ్జెట్ ఇచ్చి గత బడ్జెట్ కంటే 350 శాతం ఎక్కువుగా ఇచ్చి ఈ రాష్ట్రంలో ఉన్న రైతులకు ఉపయోగపడే విధంగా తాగునీటికి ఉపయోగపడే విధంగా భూగర్భ జలాలు పెరిగే విధంగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నీరు-చెట్టు కార్యక్రమం పెద్ద ఎత్తున ముందుకు తీసుకు పోతున్నారు.

12.50PM.

ఇంకుడు గుంతలు గాని, పంట చెరవులు గాని, గొలుసుకట్టు చెరువులు గాని, ఇవన్నిటికీ కూడా నీటిని ఒడిసిపట్టాలనే ఉద్దేశంతో పని చేస్తున్నందుకు మన ప్రభుత్వానికి... చాలా భూగర్భ జలాల విషయంలో ఇది వరకూ ఎన్నడూ లేనివిధంగా నీరు పైకి రావడం కూడా జరిగిందని తెలియజేయటం జరుగుతోంది. అంతేకాకుండా రైతాంగానికి రుణమాఫీ చేసి అప్పుల ఊబిలోంచి బయటకు తీసుకురావడమే కాకుండా, ఈ రైతులు బాగుపడేందుకు సాగునీరు ఇవ్వాలని చెప్పి ముఖ్యమంత్రిగారు ఆదేశించటం, అందులో భాగంగా ఈరోజు గోదావరి, కృష్ణా నదుల అనుసంధానంలో భాగంగా పట్టిసీమ రావడం జరిగింది. ఈ పట్టిసీమ వలన కృష్ణా, పశ్చిమగోదావరి, గుంటూరు, ప్రకాశం జిల్లాల రైతాంగాన్నంతా కూడా కృష్ణా, గోదావరి నదులను అనుసంధానం చేసి రూ.1600 కోట్లతో పట్టిసీమను సకాలంలో పూర్తిచేసి, ఈ జిల్లాల రైతాంగాంతానికి అంతటికీ కూడా సుమారు 30,000 కోట్ల విలువ గల పంటను కాపాడిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడిగారిదేనని తెలియజేస్తున్నాను.

ఈ పట్టిసీమను మొదలుపెట్టినప్పుడు ప్రతిపక్ష నాయకుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు ఎప్పటికప్పుడు ఈ పట్టిసీమ ముందుకు వెళ్లకూడదు, పట్టిసీమ వేస్ట్, దీనివల్ల ఉపయోగం లేదు అని చెప్పి ఎన్నోసార్లు జగన్మోహన్‌రెడ్డిగారు అడ్డుపడటం, అదేవిధంగా కోర్టులో కేసులు కూడా వేయడం జరిగిందని చెప్పి తెలియజేస్తున్నాను. ఇవాళ పట్టిసీమను చూసి ఆ రైతాంగం కళ్లల్లో ఆనందం చూసి

ఈరోజు ప్రతిపక్షం ఓర్వలేని పరిస్థితిలో ఉందని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. ఇదేకాకుండా సుదీర్ఘ పాదయాత్రలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు తూర్పు గోదావరి జిల్లాలో పాదయాత్ర చేసినప్పుడు మెట్ట ప్రాంతం అయిన మా ఏరియా పిఠాపురం, తుని, జగ్గంపేట, పత్తిపాడు, పెద్దాపురం నియోజకవర్గాల్లో పాదయాత్ర చేసినప్పుడు, మా నియోజకవర్గంలోనే మల్లవరం రైతులు చంద్రబాబునాయుడిగారిని కౌగిలించుకొని నీళ్లు లేక మేం ఎంతో ఇబ్బందిపడుతున్నాం, పంటలు లేక పొలాలు అమ్ముకొంటున్నాం, పిల్లల పెళ్లిళ్లు చేయలేకపోతున్నాం, పిల్లలకు చదువు చెప్పించుకోలేకపోతున్నాం, మాకు ఏదోవిధంగా సాగునీరు ఇవ్వాలి, మాకు రెండు పంటలు పండే భాగ్యం కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరడం జరిగింది. అందులో భాగంగానే, చాలామంది ముఖ్యమంత్రులుంటారు, పదవులు ఎక్కుతారు, ప్రజల్ని మరిచిపోతారు. కానీ మన ముఖ్యమంత్రి మరి ఆరోజు ఏదైతే అక్కడ ఆ రైతులు బాధపడి విన్నవించుకున్నారో ఆ రైతాంగానికి అందరికీ కూడా ఈ 5 నియోజకవర్గాలు, మెట్ట ప్రాంతమైన తూర్పు గోదావరి జిల్లాలో అందరికీ కూడా సాగునీరు ఇవ్వాలనే ఉద్దేశంతో పురుషోత్తపట్నాన్ని ఏలేరు, గోదావరి నదుల అనుసంధానం ద్వారా సుమారు రెండు లక్షల ఎకరాల పంటను కాపాడిన ఘనత గౌరవ ముఖ్యమంత్రిగారిదే. సుమారు దగ్గరదగ్గర 1500 కోట్ల విలువైన పంటలను లాభాల దిశలోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిగారిదేనని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇవాళ రెండో పంట పండుతుందంటే పురుషోత్తపట్టణం నుంచి మొన్న పంపు చేసిన మూడు టిఎంసీల నీరు యాడ్ అవ్వడంతో ఈరోజు మెట్ట ప్రాంతంలో రెండవ పంట పండుతుంది. అంతేకాకుండా ఇటు స్టీల్‌ప్లాంట్‌కు నీరే కాకుండా, విశాఖపట్నానికి డ్రింకింగ్ వాటర్ ఏదైతే ఉందో దానికి కూడా నీరు ఇచ్చే పరిస్థితి ఉంది. అంతేకాకుండా ఏలేరు ప్రాజెక్టులో ఏదైతే 9, లేదా 10 టిఎంసీలు నీరు నిండుతుందో, ఏదైతే కెపాసిటీ 24 టిఎంసీలు ఉందో మరి ఆ బ్యాలెన్స్ పూర్తిచేయడానికి ఈ పురుషోత్తపట్నం ద్వారా దగ్గరదగ్గర 15 టిఎంసీలు పంపింగ్ చేసి మెట్ట ప్రాంతాన్ని ఆదుకునే కార్యక్రమం చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఇదే మెట్ట ప్రాంతంలో వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు పాదయాత్ర చేశారు. ఆయన వచ్చాడు, ఏదైనా సాగునీరు వచ్చే ప్రాజెక్టులు వస్తాయని ప్రజలు ఆశిస్తే ఆయన చేసిన పని ఏంటంటే 10,000 ఎకరాలు SEZ కు రైతుల భూములు లాక్కొని ఇచ్చిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడి తండ్రి రాజశేఖరరెడ్డిగారిదేనని తెలియజేస్తున్నాను. భూములు పోయాయి గానీ నీళ్లు రాలేదు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు వచ్చిన తర్వాత పురుషోత్తపట్నంతో రైతులందరూ కూడా ఆనందంగా

ఉన్నారని చెప్పి తెలియజేస్తున్నాను. ఏదైతే ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరానికి ఈ బడ్జెట్‌లో రూ.9,000 కోట్లు ముఖ్యమంత్రిగారు కేటాయించడం నిజంగా ఆయనకు రైతుల మీద ఉన్న ఎనలేని ప్రేమ, పక్షపాతి ధోరణి అని చెప్పి, ఎందుకంటే రైతులు ఎదగాలి అనే ఆలోచనతో ఈరోజు రూ.9,000 కోట్లు పోలవరానికి ఇచ్చినందుకు ఈరోజు రాష్ట్ర ప్రజలందరూ కూడా ఆనందంగా ఉన్నారు. ఏదైతే బహుళార్థసాధక ప్రాజెక్టు అయిన ఈ పోలవరానికి ఆరోజు ముఖ్యమంత్రిగారు 7 మండలాలు కలపాలని పట్టుదలతో లేకపోతే, ఈరోజు ప్రత్యేక హోదా గురించి ఏవిధంగా బాధపడుతున్నామో అదే 7 మండలాలు కలవకపోయినట్లయితే పోలవరం ప్రాజెక్టు కూడా ముందుకు వెళ్లలేని పరిస్థితి వచ్చేది. అదేరోజు ముఖ్యమంత్రిగారు పీఠం ఎక్కాలి, కుర్చీ ఎక్కాలి అనే ఆలోచన చేసి ఉంటే మాత్రం రాష్ట్ర ప్రజలందరూ ఇబ్బంది పడేవారు. ముఖ్యమంత్రిగారి దూరదృష్టితో ఆరోజు 7 మండలాలను కలపడం వల్లనే ఈరోజు పోలవరం ముందుకు వెళ్తుందని చెప్పి తెలియజేస్తున్నాను. ఇప్పటివరకూ పోలవరం...

(బెల్)

ఒక్క రెండు నిమిషాలు సమయం ఇవ్వండి అధ్యక్షా. ఇప్పటివరకూ పోలవరం అయితే 2004 నుంచి 2014 వరకూ 5 శాతం మాత్రమే పనులు అయ్యాయి. 10 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో వాళ్లు ఖర్చు పెట్టినది కూడా రూ.5,135 కోట్లే. మరి ఈరోజు చంద్రబాబునాయుడుగారు వచ్చాక 50 శాతం పనులు పూర్తయ్యాయి. అంతేకాకుండా ముఖ్యమంత్రిగారు ప్రతీ "సోమవారాన్ని పోలవారం"గా మార్చుకుని ప్రతీ రోజూ రివ్యూ చేయడమే కాకుండా ఇప్పటికి 48సార్లు ఇన్‌స్పెక్షన్ చేయడమే కాకుండా, 21సార్లు ప్రాజెక్టు దగ్గరకు వెళ్లిన చూసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిగారిదే. ప్రతిపక్ష నాయకుడు ఏ రోజూ కూడా అసలు ఈ పోలవరం ఆంధ్రప్రదేశ్‌లో ఉందో లేదో కూడా అతనికి తెలియని పరిస్థితి. ఏ రోజూ కూడా జగన్మోహన్‌రెడ్డిగారు ఆ ప్రాజెక్టు చూడలేదు అని చెప్పి తెలియజేస్తున్నాను. ఇటువంటి ప్రాజెక్టు రాష్ట్రంతోనే సాధ్యం అని నీతి ఆయోగ్ చెప్పడం వలనే కేంద్రప్రభుత్వం మనకు ఇవ్వడం జరిగింది. అందువలనే పోలవరం ముందుకు వెళ్తుందని కూడా నేను తెలియజేస్తున్నాను. ఇప్పటివరకూ రాష్ట్ర ప్రభుత్వం రూ.7,431 కోట్లు మన నిధులు ఖర్చు పెడితే, కేంద్రం తిరిగి ఇచ్చినది రూ.4,324 కోట్లే. ఇంకా రూ.3,000 కోట్లు రావలసి ఉందని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు 2019 కల్లా గ్రావిటీ ద్వారా నీళ్లు ఇవ్వాలనే దృఢ సంకల్పంతో ఈ రాష్ట్రానికి సాగునీరు ఇబ్బంది లేకుండా, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో ఈ పోలవరంతో నడిపించాలని ప్రకటన చేయడం, కష్టపడటం జరుగుతోంది. మరి అదేవిధంగా కేంద్రమంత్రి గడ్కరీ గారు కూడా ఈ ప్రాజెక్టుని 2019కు పూర్తి చేస్తామని ప్రకటన

అయితే చేశారు గానీ, మనకు నిధులు ఇవ్వడంలో మాత్రం చాలా ఇబ్బంది కల్పిస్తున్నారు తప్పితే, ఏదైనా అడంగడి గానీ ఆ నిధులు ఒక్కటి మాత్రం అడక్కండి అని చెప్పడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

అలాగే ఆర్ అండ్ ఆర్, ల్యాండ్ అక్విజిషన్ రూ.33,000 కోట్లుకు సంబంధించి ఇప్పటివరకూ కేంద్రం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించి 1,,000ఎకరాలకు గాను, 102,000 ఎకరాలు ఇప్పటికే మన తెలుగుదేశం ప్రభుత్వం సేకరించిందని చెప్పి తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Yes, please conclude.

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మః అయిపోయింది సర్, ఒక్కటే ఉంది. ప్రోగ్రెస్ ప్రకారం పేమెంట్ ఇస్తామన్నారు. UCలు ఇచ్చినా సరే ఇప్పటివరకూ పేమెంట్ రిలీజ్ చేయట్లేదు. దేనికీ కూడా ప్రోగ్రెస్‌కు అవసరం లేదు, ఆర్ అండ్ ఆర్ ఏదైతే రెడీగా ఉందో, ల్యాండు అక్విజిషన్ దానికి రూ.33,000 కోట్లు ఎప్పుడు ఇస్తారో, ఎలా ఇస్తారో, ఎన్ని రోజుల్లో ఇస్తారో కేంద్రప్రభుత్వం ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని నేను తెలియజేస్తున్నాను.

అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ మీద ప్రత్యేకమైన అభిమానం ఉంది గానీ ఆ ఒక్కటే అడక్కండీ అని చెప్పి ఇటు ఆర్ అండ్ ఆర్‌కు గాని, పోలవరానికి గాని డబ్బులు రిలీజ్ చేయకుండా ఇబ్బందిపెట్టడం ఎంతవరకు న్యాయం అని చెప్పి నేను అడుగుతున్నాను.

మరి ఇక్కడి బిజెపి వాళ్లు అయితే చక్కని కబుర్లు చెబుతున్నారు గానీ ఢిల్లీ వెళ్లినప్పుడు వాళ్లని చూసేసరికి వీళ్లకి భయమేసి, రాష్ట్రం గురించి మర్చిపోయి, ఏమీ అడగలేని పరిస్థితిలో బిజెపి పార్టీ ఉందని తెలియజేస్తున్నాను. మరి కొత్తగా వచ్చిన పార్టీ మాకు లెక్కలు కావాలని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర లెక్కలు తీసుకొని మరీ కేంద్రప్రభుత్వం ఇంకా సుమారు రూ.75,000 కోట్లు ఇవ్వాలి, ఎందుకు రాలేదు, ఎందుకు అడగటం లేదని మనతో అనటం. ఇప్పుడు కేంద్రాన్ని అడగటానికి ఆ పార్టీ నాయకులు భయపడుతున్నారని చెప్పి తెలియజేస్తున్నాను. ఏదైతే రాష్ట్ర ప్రయోజనాల గురించి తెలుగుదేశం పార్టీ పోరాడుతుందో, ఢిల్లీలో ఉన్న మన బిజెపి ఎంపీలు కూడా, మన తెలుగుదేశం ఎంపీలు పోరాడుతుంటే కనీసం వెళ్లి వాళ్లకు మద్దతు కూడా ఇవ్వలేని పరిస్థితిలో బిజెపి నాయకులు ఉన్నారు. మీరు ఈ రాష్ట్రానికి చెందినవారా మరి ఎక్కడైనా జమ్మూ కశ్మీర్‌కు చెందారా అని కూడా మనకు తెలియని పరిస్థితి ఉంది. ఇవన్నీ చూస్తుంటే, మనం ఏదైతే పోలవరం గురించి గానీ, చట్టంలో ఉన్న అంశాల గురించి గానీ అవిశ్వాస తీర్మానం పెట్టామో, మనకంటే ముందు వైసీపీ అవిశ్వాస తీర్మానం పెట్టింది. వైసీపీ ఎంపీలంతా ప్రధానమంత్రి ఆఫీసులో కూర్చుంటే మనకు అనుమానం వచ్చి, ఎప్పుడైతే చంద్రబాబునాయుడుగారు

మనకు రావలసిన నిధులు రావట్లేదో వెంటనే అవిశ్వాసం పెట్టారు. యావత్ భారతదేశపు ప్రతిపక్షం అంతా కూడా, ఎంపీలంతా కూడా ఈరోజు అవిశ్వాసానికి మద్దతు పలికినా సరే, మన రాష్ట్రం మీద కక్ష కట్టి మనకు నిధులు రాకుండా చేయటం జరుగుతోంది. ఇది చాలా దారుణమైన విషయం అని చెప్పి తెలియజేస్తున్నాను.

ఏదిఏమైనా సరే, పోలవరం గాని, పురుషోత్తపట్నం పూర్తి చేశాం, పట్టిసీమ పూర్తిచేశాం. ఎన్నో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ చంద్రబాబునాయుడిగారి నాయకత్వంలో పూర్తిచేయడం జరిగింది. వైసీపీ సభ్యులు ఈరోజు సభలో లేకుండా... రాష్ట్ర ప్రజలు... ఇవాళ ప్రతిపక్ష సభ్యులు సభకు ఎందుకు రావడం లేదంటే, చంద్రబాబునాయుడుగారు సాగునీరు ఇస్తున్నారు, వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు ఇస్తున్నారు, రైతులకు రుణమాఫీ చేస్తున్నారు. అదేవిధంగా వ్యవసాయానికి సంబంధించి రైతులకు అన్ని రకాల విత్తనాలు ఇస్తున్నారు. ప్రశ్నించడానికి ఇక సమస్యలేం ఉన్నాయి, ప్రతిపక్షానికి సమస్యలు కూడా లేవు.

1.00 PM

జగన్మోహన్ రెడ్డి గారి పాదయాత్రకు జనం రావడం లేదో, కనీసం జనాన్ని తోలండి మాకు, పాదయాత్ర ఇబ్బంది అవుతుందని ఎమ్మెల్యేనందరిని కూడా జగన్మోహన్ రెడ్డి గారు పాదయాత్రకు ఉపయోగించు కుంటున్నారు తప్పితే ప్రజల సమస్యలు ఏమున్నాయో, సభకు రాకుండా, సభను అవమానపరిచారు. అటువంటి సభ్యులందరికి కూడా జీతాలు కట్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత అన్ని జిల్లాలకు ఇరిగేషన్ ప్రాజెక్టులు చాలా త్వరగా ముందుకుపోతున్నాయి. రైతులందరూ చాలా ఆనందంగా ఉన్నారు. రైతులే కాకుండా ఈ ఇరిగేషన్ ప్రాజెక్టుల వల్ల రైతు కూలీలు, వ్యవసాయంపై ఆధారపడిన వాళ్లందరూ చాలా ఆనందంగా ఉన్నారు. ఇన్ని ప్రాజెక్టులు చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని చూసి, ఈ నదుల అనుసంధానం అన్నది భారతదేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా చేసిన వ్యక్తి అపరభగీరథుడు నారా చంద్రబాబు నాయుడు గారని తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : నిన్న దాకా ప్రవేశపెట్టబడిన 19 డిమాండ్లపై గౌరవసభ్యులు మాట్లాడారు. వాటికి గౌరవమంత్రివర్యులు సమాధానాలు చెబుతారు. Now, I request Minister for Women and Child Welfare.

శ్రీమతి పరిటాల సునీతమ్మ (రాప్తాడు) : అధ్యక్షా, మహిళా శిశు సంక్షేమ శాఖకు గత సంవత్సరం కంటే 70 శాతం అధికంగా ఈ సంవత్సరం బడ్జెట్‌ను కేటాయించడం జరిగింది. 2017 -18 సంవత్సరంలో రూ.1,173 కోట్లు కేటాయిస్తే 2018-19 సంవత్సరానికి రూ.3,00,796.74 లక్షలు (రూ.3,007.96 కోట్లు) కేటాయించింది. దీన్ని బట్టి చూస్తే, ఈ ప్రభుత్వానికి మహిళా, శిశు సంక్షేమం పట్ల ఉన్న శ్రద్ధను తెలియజేస్తుంది.

బరువు తక్కువగా ఉన్న పిల్లలకు, రక్తహీనత ఉన్న మహిళలకు ప్రత్యేక పోషక ఆహారాన్ని అదనంగా అందించడానికి ఈ బడ్జెట్‌లో కొత్తగా రూ.360 కోట్లు కేటాయించారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న చిన్న పిల్లలకు, గర్భిణీ, బాలింత మహిళలకు ఏడు రకాల ఆహారపదార్థాలు Nutri Basket లను, చంద్రన్న గిరిపోష్టిక అనే కొత్త పథకం క్రింద అందించడానికి రూ.48 కోట్లు కేటాయించారు. కిశోర బాలికలకు పోషకాహారాలు అందించే 'సబల' పథకం ప్రస్తుతం నాలుగు జిల్లాల్లో మాత్రమే అమలవుతున్నది. 2018-19 ఆర్థిక సంవత్సరంలో ఈ సబల పథకాన్ని మరొక ఆరు జిల్లాలకు విస్తరించి మొత్తం 10 జిల్లాల్లో అమలు చేయడానికి రూ.60 కోట్లు కేటాయించడం జరిగింది.

'అన్న అమృత హస్తం' పథకానికి గత బడ్జెట్‌లో రూ.53 కోట్లు కేటాయిస్తే ప్రస్తుత బడ్జెట్‌లో 267 శాతం అధికంగా రూ.195 కోట్లు కేటాయించడం జరిగింది. స్కూల్ మరియు కాలేజీలలో చదువుకొనే ఆడపిల్లలకు మరియు ఎస్‌హెచ్ మహిళలకు Sanitary Napkins అందించడానికి ఈ బడ్జెట్‌లో కొత్తగా రూ.127 కోట్లు కేటాయించడం జరిగింది. హిజ్రాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారు గౌరవప్రదంగా జీవించడానికి ఈ బడ్జెట్‌లో కొత్తగా రూ.20 కోట్లు కేటాయించడం జరిగింది.

చివరగా ఈ ప్రభుత్వం మహిళలు, చిన్నపిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమం కోసం 70 శాతం బడ్జెట్‌ను పెంచుతూ ప్రతిపాదించిన రూ.3,00,796.74 లక్షలు (రూ.3,007.96 కోట్లు) కేటాయింపును ఆమోదించాల్సిందిగా సభను కోరుతున్నాను.

MR.SPEAKER: Now, Minister for Finance.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖ మంత్రి): అధ్యక్షా, Health Demand కు సంబంధించినంత వరకు గౌరవ సభ్యులు కొన్ని సూచనలు ఇచ్చారు. ఆ సూచనలు దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో వాటన్నింటినీ.. ప్రజలకు సంబంధించిన ఇష్యూలు కాబట్టి వాటిని అమలు చేయడానికి ప్రయత్నాలు చేస్తాం. గత సంవత్సరం రూ.7,000 కోట్ల పైచిలుకు బడ్జెట్ పెడితే దానికంటే ఎక్కువ ఖర్చు పెట్టాం. అదేవిధంగా ఈ సంవత్సరం దగ్గరదగ్గర రూ.8,700 కోట్ల

పైచిలుకు బడ్జెట్‌ను Medical & Health కు పెట్టాం. దీనికి ప్రధానమైన కారణం చూస్తే, Health Care అనేది చాలా ముఖ్యమైన విషయం. Happy Society ఉండాలనుకున్నప్పుడు మూడు కాంపోనెంట్స్ చాలా ప్రధానమైనవిగా ఉండాలి. మొదటిది హెల్త్ అతి ప్రధానమైనది తరువాత వెల్త్ కూడా ఉండాలి. ఈ హెల్త్, వెల్త్‌తోపాటు satisfactory levels పెరగాలంటే కొంత ఆర్థికంగా ముందుకు వెళ్లాలి. ఈ రెండింటితోపాటు నాలెడ్జ్ కూడా ఉండాలి, ఇంటెలెక్ట్. మొదటి నుంచి హాపీ సొసైటీకి కావలసిన ప్రధానమైన మూడూ Health, Wealth and Intellect.

హెల్త్‌కు సంబంధించినంతవరకు చూస్తే ఓవరాల్‌గా human development index లో అతి ప్రధానమైనది హెల్త్. ఎందుకంటే చైల్డ్ దగ్గర నుంచి పెద్దవాళ్ల వరకు కూడా ఆరోగ్యానికి సంబంధించిన సౌకర్యాలను సమకూర్చాల్సిన అవసరం ఉంది. హెల్త్‌లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడానికి నిన్న, ఇవాళ కూడా సమాధానాలు చెప్పాను. ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కావాలంటే రూరల్ హెల్త్ కేర్ అనేది చాలా ప్రధానమైన అంశంగా తీసుకోవడం జరిగింది. బడ్జెట్ అలోకేషన్ దగ్గరదగ్గర రూ.8,000 కోట్లు పైన ఉందో అందులో అతి ప్రధానంగా రూరల్ హెల్త్‌కు ఖర్చు పెట్టడానికి ప్రధానంగా చూస్తున్నాం. రూరల్ హెల్త్‌లో ఉండే ప్రైమరీ హెల్త్ సెంటర్స్ గానీ 50 బెడెడ్ హాస్పిటల్స్‌ను 100 బెడెడ్‌గా చేయడానికి, ఇప్పటికే మెడికల్ స్టాఫ్, పారామెడికల్ స్టాఫ్, డాక్టర్ల నియామకానికి అనుమతులు ఇచ్చాం. కొన్ని పెద్ద హాస్పిటల్స్‌లో పనిచేసే స్పెషలిస్టులు ఎవరైతే ఉన్నారో.. ఎందుకంటే కార్పోరేట్ హాస్పిటల్స్‌లో వారికి చాన్సెస్ ఉన్నాయి కాబట్టి, అక్కడ చాలా హెవీ జీతాలు ఇస్తున్నారు కాబట్టి, ప్రభుత్వ హాస్పిటల్స్‌లో పనిచేయడానికి రావడం లేదు. వీలైనంతవరకు జీతాలు కూడా రివైజ్ చేసి అటు అర్బన్ ఏరియాల్లో, ఇటు రూరల్ ఏరియాల్లో హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెంచడానికి అన్ని రకాలైన చర్యలు తీసుకుంటున్నాం. హాస్పిటల్స్‌లలో ఎక్కడెక్కడైతే స్టాఫ్ లేరో పారామెడికల్స్, డాక్టర్స్‌ను రిక్రూట్ చేయడానికి కొంతవరకు అనుమతులు ఇచ్చాం. ఇంకా డిమాండ్ ఉంది, ఆ డిమాండ్ ప్రభుత్వ పరిధిలో ఉంది.

భవిష్యత్తులో హెల్త్‌లో అన్ని సమస్యలు కూడా communicable diseases గానీ, గిరిజన ప్రాంతాలలో ఉన్న అనేక రకాలైన జబ్బులు ఉన్నాయి. మలేరియా, టీబి, ఎయిడ్స్ ఇంకా ఇతర జబ్బులు రిపీట్ కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొని perfect health conditions human beings కు ఉండేటట్లుగా చర్యలు తీసుకుంటున్నాం.

మైనారిటీ వెల్ఫేర్ కూడా ఎప్పుడూ, ఏ ప్రభుత్వం కూడా కేటాయించని నిధులు మైనారిటీ వెల్ఫేర్‌లో ఇవ్వడం జరిగింది. గతంలో ఇచ్చిన దానికంటే ఇప్పుడు చాలా ఎక్కువ అమౌంట్ ఇచ్చాం. దీనిలో అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారు. మన సమాజంలో అందరికంటే బాగా ఇబ్బందికరమైన సెక్షన్ ఏది ఉందంటే మైనారిటీ సెక్షన్. ఆ మైనారిటీలల్లో ముఖ్యంగా ముస్లీమ్స్, క్రిస్టియన్స్, recognized Christians or converted Christians, చాలావరకు క్రిస్టియన్స్ ఎస్సీ వెల్ఫేర్ క్రిందకు వచ్చినా, అదేవిధంగా ఈ మైనారిటీలలో ఎక్కువ మంది ముస్లీమ్స్ వస్తారు. చాలా వెనుకబడిన వాళ్లు, చిన్న చిన్న వృత్తులు చేసుకొనే వాళ్లు, unorganized sector ఉన్నారు కాబట్టి వీళ్లకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి దాదాపు రూ.820 కోట్లు బడ్జెట్ పెట్టడం జరిగింది. మైనారిటీ వెల్ఫేర్‌ను కూడా ఈ ప్రభుత్వం వంద శాతం కేర్ తీసుకుంటుంది.

మ.1.10

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ ఫర్ ఎనర్జీ

శ్రీ కిమిడి కళా వెంకటరావు (ఎచ్చెర్ల): అధ్యక్షా, విద్యుచ్ఛక్తికి సంబంధించి ఈదేశంలోనే నంబరు-1 రాష్ట్రంగా మన రాష్ట్రం ఉందని చెప్పుకోవడానికి ఏమాత్రం సందేహం లేదు. దానికి కారణం ఈ విద్యుచ్ఛక్తి సంస్కరణల మీద గౌరవ ముఖ్యమంత్రిగారు 1998 నుంచీ ఆయన చేస్తున్న కృషి, కష్టం, ఆయనకు ఉండే విజన్ వల్ల ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తిని 24x7 ఇవ్వగలుగుతున్నాం. ప్రపంచంలో ఉండే నాణ్యమైన విద్యుత్ సరఫరా ఏదైతే ఉందో ఆ విధంగా ప్రపంచ ప్రమాణాలకు సరి పోయే విధంగా విద్యుచ్ఛక్తిని పరిశ్రమలకు గానీ, హౌస్‌హోల్డ్స్‌కి గానీ, అదేవిధంగా అన్ని రకాలైన వినియో గదారులకు కూడా 24గంటలు సరఫరా చేయాలి, మిగులు విద్యుత్ ఉండాలనే పద్ధతిలో ఆయన చేసిన సంస్కరణలు ఏవైతే ఉన్నాయో అవి చాలా చక్కగా, వాటివల్ల ఫలితాలు కూడా వస్తున్నాయి. APSEBగా ఉండే ఈ సంస్థని డిస్కంలుగా, పంపిణీ సంస్థల కింద మార్చుకొని, జనరేషన్ సంస్థని వేరేగా పెడుతూ,వీటి అన్నింటికి మధ్య అనుసంధానంగా ఉత్పత్తి అయ్యేటట్లు విద్యుత్‌ని సరఫరా చేసి డిస్కంలకు అందించడం కోసం ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఒకటి పెట్టి, ట్రాన్స్‌కో, జెన్‌కో అండ్ డిస్కంలు ఈవిధంగా మొదటి రిఫార్మ్స్‌లో ఆయన తీసుకున్న నిర్ణయాలు వల్ల ఈ దేశంలో గత రెండు, మూడు సంవత్సరాల్లో 36 అవార్డులను అటు వరల్డ్ బ్యాంకు ద్వారా గానీ, ఇటు ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ద్వారా గానీ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా గానీ, ఏషియా బ్యాంకు గాని, ఇలాంటి అవార్డ్స్ విద్యుత్ రంగంలో 37 ఉంటే, అందులో 28, 29 అవార్డులు మనకు వచ్చాయంటే, ఈ రంగంలో మన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు చేస్తున్న కృషికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఇదేగాకుండా 2014వ సంవత్సరం నుంచి 24x7 కరెంటుని మనం ఇవ్వగలుగుతున్నాం. గతంలో 22లక్షల మిలియన్ యూనిట్స్ ప్రతీరోజు మనకు తక్కువగా ఉండేది, దానివల్ల పరిశ్రమలకు హాలిడే ఉండేది. అదేవిధంగా ఇంటికి కరెంటుని కట్ చేయడం ఉండేది. స్కూల్ పిల్లలు చదువులు ఉన్నా, ఎగ్జామ్స్ ఉన్నా కూడా పవర్ కట్స్ అటోమెటిక్‌గా అమలు అయిపోయేవి. అలాంటి పరిస్థితి నుంచి రెండు మూడు నెలల్లో 24గంటలు కరెంటు ఇచ్చేటువంటి పరిస్థితి తీసుకువచ్చిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమని చెప్పి సభ్యులందరికీ మనవి చేస్తున్నాను. ఇదేగాకుండా ఈరోజున 2014వ సంవత్సరంలో మనం అధికారంలోకి వచ్చినప్పుడు 8,307 మెగా వాట్లు ఉన్న ఉత్పత్తి నుంచి ఈరోజున 17,520 మెగా వాట్లకు పెంచడం జరిగింది. ఈ సామర్థ్యంని పెంచడం కోసం థర్మల్ పవర్ స్టేషన్స్‌ని పూర్తిచేయడం కోసం విండ్‌పవర్, సోలార్ పవర్‌కి హితోదికమైన అవకాశాలు కల్పించి day and night officers ను పనిచేయించటం వల్ల ఈవిధంగా రెట్టింపు సామర్థ్యాన్ని తీసుకువచ్చి 8,307మెగా వాట్ల నుంచి 17,520 మెగావాట్లు జెన్‌కో తీసుకురాగలగింది అంటే అది ఆంధ్రప్రదేశ్ సామర్థ్యం, గౌరవ ముఖ్యమంత్రిగారి విజన్ అని చెప్పి తమరి ద్వారా గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. ఇదేగాకుండా, ఉత్పత్తి చేయడమే కాదు, దీని వాడకంలో ఇండస్ట్రీలు గానీ, ఉత్పత్తి అయిన కరెంటుని వినియోగం చేస్తున్నందున ప్రొడక్టివిటీ పెరిగి తద్వారా రాష్ట్ర అభివృద్ధిలో, దేశ అభివృద్ధిలో మనం భాగస్వాములు అవుతున్నాం. అందువల్ల 8.7శాతంతో భారతదేశంలో మొదటి రాష్ట్రం కింద మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉందని, అదేవిధంగా ఎక్కువ యుటిలిటీ మరియు ఎక్కువ ఉత్పత్తిని తీసుకువచ్చిన రాష్ట్రం కూడా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమేనని తమరి ద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. అదేవిధంగా ఇంతకుముందే మనం మాట్లాడుకున్నాం. జనరేషన్ అయిన విద్యుత్‌లో అభివృద్ధి కొరకు 22శాతాన్ని ఎక్కువగా ఉపయోగించిన పరిస్థితి ఉందన్న విషయాన్ని మనం గమనించాలి.

ఇదేగాకుండా రూ. 30,000 కోట్లతో ఈరాష్ట్రంలో పవన విద్యుత్, అలాగే సోలార్ విద్యుత్‌లో పెట్టుబడులు పెట్టడం జరిగింది. అవేగాకుండా థర్మల్ పవర్ స్టేషన్స్‌లో కొంత పెట్టుబడులు పెట్టడం జరిగింది. రేపు రాబోయే పోలవరం ప్రాజెక్టులో 4వేల కోట్ల రూపాయల పైచిలుకుతో 960మెగావాట్ల పైచిలుకు అక్కడ కూడా hydro electricity ని ఉత్పత్తి చేసే ప్రాజెక్టుని కూడా అక్కడ టేకప్ చేయడం జరిగింది. విండ్, సోలార్, థర్మల్ స్టేషన్స్, ఇవేగాకుండా hydro electricity production కూడా ఉంటే బాగుంటుంది, పోలవరంలో చాలా వాటర్ అందుబాటులో ఉంటుంది కాబట్టి అది కూడా పనికి వస్తుందనే ఉద్దేశంతో దానిని కూడా ప్రభుత్వం టేకప్ చేసిందని చెప్పి తమరి ద్వారా సభ్యులందరికీ నేను

మనవి చేస్తున్నాను. ఇదేగాకుండా ఉత్పత్తి అయిన విద్యుత్‌ని అటు విద్యుత్ సైడ్ నుంచి గాని, సోలార్ సైడ్ నుంచి గాని జెన్‌కో కంపెనీకి సంబంధించి గానీ గతంలో ట్రాన్స్‌మిషన్స్ అన్నీ ఉండేవి. వీటన్నింటినీ evacuate చేయడం కోసం వాటి గురించి కూడా 777కోట్ల రూపాయలతో సోలార్ ప్రాజెక్టుకి సంబంధించి evacuation projects ని చేపట్టడం జరుగుతుంది. అదేవిధంగా ట్రాన్స్‌కో EHT కింద సబ్ స్టేషన్స్ అండ్ లైన్స్, సభ్యులందరూ గత పది రోజులుగా మాట్లాకునేది క్వశ్చన్ అవర్‌లో వస్తుండేది గానీ, ట్రాన్స్‌ఫార్మర్స్ పాడవకుండా ఉండాలని, ఎక్కువ లైన్స్ వల్ల అవి ఫెయిల్ అవుతున్నాయనే పద్ధతి ఏదైతే ఉందో దానిని కూడా మీట్ అవడం కోసం 637 Asian Development Banksలో లోను తీసుకొని దీనిని కూడా ఏపి ట్రాన్స్‌కో ద్వారా చేపట్టడం జరిగింది. అదేవిధంగా డిస్కంలు కూడా అందులో పనిచేస్తున్నాయని చెప్పి తమరి ద్వారా సభ్యులందరికీ మనవి చేస్తున్నాను. దీనివల్ల ఎక్కువ కనెక్షన్స్ ఏవైతే పెరుగుతున్నాయో ఆ కనెక్షన్ ద్వారా వాడబడేటువంటి కరెంటు డిమాండ్‌కి తగ్గట్టుగా ట్రాన్స్‌ఫార్మర్స్, అదేవిధంగా సబ్‌స్టేషన్స్ 33కెవిఏ, 132కెవిఏ, 220 కెవిఏ, 400 కెవిఏ సబ్‌స్టేషన్స్ ఇప్పుడు పనిచేస్తున్నాయి. ఇంకొక రెండు, ఈనెలాఖరు కల్లా రెండింటిని మళ్లీ access చేయడం జరుగుతుంది. ఉత్తరాంధ్రలో ఒకటి, రాయలసీమలో మరొకటి. ఇంకా రెండు మూడు అండర్ కన్‌స్ట్రక్షన్స్‌లో ఉన్నాయి. ఇట్లా వేవెరియస్ లెవల్స్‌లో నాణ్యమైన విద్యుత్‌ని, కంటిన్యూగా వచ్చేటువంటి విద్యుత్‌ని, అదేవిధంగా affordable అంటే దీనిని మనం కొనుక్కోవడానికి సహజమైన, సరసమైన ధరల్లో ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో పనిచేస్తూ ఈ విధంగా industrialists ని ఇతర రాష్ట్రాల నుంచి ఆకర్షించడానికి గానీ, అదేవిధంగా విదేశాల నుంచి వచ్చిన వాళ్లు ఇక్కడకు రావడానికి ఈ విద్యుత్ చాలా అవసరమని దీనిమీద ముఖ్యమంత్రిగారు ప్రత్యేకమైన దృష్టి పెట్టి ఈవిధంగాఉత్పత్తిలో గానీ, పంపిణీలో గానీ అదేవిధంగా కింద లెవల్ నుంచి హౌస్‌హోల్డ్స్ తీసుకుంటే ఎక్కడా కూడా disturbance లేకుండా పథకాలు తీసుకువస్తూ దానికి కావాల్సిన నిధులను కూడా చేసుకుంటూ ముందుకు సాగుతున్నాం. ఇంకా కింద లెవల్‌లో, పాత వైర్లు గానీ ఇంకా సబ్‌స్టేషన్స్ రిక్వైర్‌మెంట్, ఈ ట్రాన్స్‌ఫార్మర్స్ ఎక్కువగా అడుగుతున్నారు. వాటి మీద ఎక్కువ దృష్టి పెట్టి త్వరితగతిన చేయడానికి ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా అందరికి తెలియజేసుకుంటున్నాను. ఎనర్జీని ఉత్పత్తి చేయడమే కాదు, వాడుకోవడమే కాదు, efficient గా నాణ్యత కలిగిన కరెంటుని ఇస్తూ efficient గా దీనిని వాడుకోవాల్సిన పరిస్థితి ఉంది. ఇప్పుడే వాటర్ డే జరుపుకున్నాం. అంతర్జాతీయ వాటర్ డే గురించి ముఖ్యమంత్రిగారు మాట్లాడారు.

మ.1.20

అలాగే కరెంటుకు సంబంధించి కూడా విద్యుత్ పొదుపు గురించి ట్యూబ్‌లైట్ల గురించి కూడా ఒక పథకం తీసుకొచ్చి చాలా ట్యూబ్‌లైట్లు ఇచ్చాం. అదే విధంగా రెండు కోట్ల ఎల్ఈడీ లైట్లు కూడా ఇచ్చాం. అదే విధంగా ఐఎస్ఐ మోటార్లు వాడితే కరెంటు ఆదా అవుతుంది కాబట్టి పాత మోటార్ల స్థానంలో ఐఎస్ఐ మోటార్లు వాడాలని రైతులను ప్రోత్సహిస్తున్నాం. తద్వారా ఆర్థికశాఖ మంత్రిగారికి కూడా భారం తగ్గుతుంది. వారు మాకు బడ్జెట్‌లో ఎక్కువ కోతలు విధిస్తుంటారు. విచ్చలవిడిగా వాడకుండా జాగ్రత్తగా ఉండమని చెబుతుంటారు. ఎనర్జీ ఎఫిషియన్సీతోబాటు ఎనర్జీ సేవింగ్ కూడా ఉండాలి కాబట్టి విద్యుత్ ఆదా చేయాలని ప్రయత్నం చేస్తున్నాం. అదే విధంగా ఐఎస్ఐ ఫ్యాన్లు వినియోగించేలా వినియోగదారులను ప్రోత్సహిస్తున్నాం. ప్రభుత్వం నుంచి సబ్సిడీ ఇచ్చి ఐఎస్ఐ విద్యుత్ పరికరాలు వినియోగించేందుకు ప్రోత్సహిస్తున్నామని మీద్వారా తెలియజేస్తున్నాను. ఆ విధంగా చేస్తూ విద్యుత్ రంగంలో ఓవరాల్‌గా అభివృద్ధిని సాధిస్తూ జనరేషన్, ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్‌లో మన రాష్ట్రం దేశంలో మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 24X7 కరెంటు ఇవ్వగలుగుతున్నామంటే ఆంధ్రప్రదేశ్ ప్రజలు చంద్రబాబు నాయుడుగారి మీద నమ్మకంతో ప్రభుత్వం ఏర్పాటైనది కాబట్టి, రాష్ట్ర విభజన తర్వాత వారైతేనే రాష్ట్రానికి దిశా నిర్దేశం జరుగుతుందని భావించి తెలుగుదేశం పార్టీని ఎన్నికలలో గెలిపించారు. అన్ని శాఖలకు విద్యుత్ శాఖతో సంబంధం ఉంటుంది. విద్యుత్ రంగంలో గౌరవముఖ్యమంత్రిగారికున్న విజన్ బాగా ఉపయోగపడింది. ప్రజలు ఆశించిన విధంగా పనిచేస్తూ 24X7 నాణ్యమైన, నమ్మకమైన కరెంటు తక్కువ ధరలో ఇవ్వగలుగుతున్నాం. గత రెండు సంవత్సరాల నుంచి గౌరవ ముఖ్యమంత్రిగారు విద్యుత్ ఛార్జీలు తగ్గుతాయి తప్ప పెరగవని చెబుతున్నారు. దీనికంతటికీ కారణం ప్రజలు ఏమి ఆశించి చంద్రబాబు నాయుడుగారిని ముఖ్యమంత్రిగా ఎన్నుకొన్నారో ఆ విధంగా పనిచేస్తూ ఈ రాష్ట్రాభివృద్ధికోసం, విద్యుత్‌శాఖకు దిశా నిర్దేశం చూపిస్తూ ముందుకు ముఖ్యమంత్రిగారు నడిపిస్తున్నందుకు మరోసారి ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజెస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, ఈరోజు ప్రపంచ జలదినోత్సవం. 25వ ప్రపంచ జలదినోత్సవంగా ప్రపంచ దేశాలన్నీ జరుపుకుంటున్నాయి. అదే విధంగా ఈ గౌరవసభల డిమాండ్స్ మీద ప్రపంచ జలదినోత్సవం రోజున డిమాండ్స్ గిలెటిన్ కాకుండా డిమాండ్స్ మీద చర్చ జరగడం, సభ్యుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పే అవకాశం మాకు ఇచ్చినందుకు రాష్ట్ర ప్రజలు కూడా ఆలోచిస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షం సభకు హాజరుకాకుండా ఇన్ని లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ సభలో ఆమోదం పొందుతుంటే కనీసం చర్చలో పాల్గొనకుండా వారుంటున్నారు. ప్రజలు అధికారపక్షంగా మాకు, ప్రతిపక్షంగ వారికి ఓటు వేశారు. కానీ వారు వారి బాధ్యతను నిర్వర్తించకుండా రోడ్లపై తిరుగుతూ ప్రభుత్వాన్ని, ప్రభుత్వాధినేతను, మమ్మల్ని తిట్టే కార్యక్రమంలో ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు ఉన్నారు తప్ప వారి పార్టీ సభ్యులను సభకు కూడా హాజరుకానీయకుండా, వారి బాధ్యతను కూడా వారిని నిర్వర్తించకుండా వారు ప్రవర్తిస్తున్నారు. ఇటువంటి వ్యక్తులకు ఎందుకు ఓటు వేయాలని రాష్ట్రంలో

చర్చ జరుగుతున్నది. సభకే రానివారికి ఓటు ఎందుకు వేయాలని ప్రజలు ఆలోచిస్తున్నారు. ఏది ఏమైన ప్పటికీ బడ్జెట్‌లో జలవనరులశాఖ డిమాండ్స్ మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవా దాలు తెలియజేస్తున్నాను.

గత నాలుగు సంవత్సరాలుగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు దూరదృష్టితో 40 సంవత్సరాల రాజకీయ అనుభవమున్న వ్యక్తి రాబోయే కాలంలో వచ్చే నష్టాలను ముందుగానే గమ నించి ఎగువ రాష్ట్రాలు కృష్ణానదిపై ఎక్కడికక్కడ ఆనకట్టలు నిర్మించి నీటిని నిలుపుతున్నారు కాబట్టి వర్షాలు ఆలస్యమైనా మనకు ఇబ్బంది లేకుండా ఆ దిశలో వారు పనిచేస్తున్నారు. ఆ విధంగా గోదావరి జలాలను కృష్ణాకు తరలించి పవిత్ర సంగమం దగ్గర కలిపి ఆ నీటిని కృష్ణా పరివాహక ప్రాంతానికి అందించి తద్వారా మిగిలే నీటిని శ్రీశైలంనుంచి రాయలసీమకు తరలించి ఆ కరవు ప్రాంతమంతా కష్టా లనుంచి బయటపడుతుందని ఆలోచించి ఆ విధంగా పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో కూడా ప్రతిపక్ష పార్టీ సభ్యులు అడ్డం పడ్డారు. ఈ సంవత్స రంలో చేయగలమో, లేదో, ముందుకెళ్ళగలమో, లేదో అని ఆలోచించారు. అక్కడ భూమికోసం పట్టిసీమ ప్రాంతానికి వెళ్లినపుడు అక్కడ ప్రజలు అయ్యా, మేం చాలాసార్లు తాటిపూడి, పుష్కర ఎత్తిపోతల పథకాల కోసం భూమిని ఇచ్చాం, మరలా భూములు ఇవ్వాలంటే మాకు ఇబ్బంది అవుతుందని వారు చెబితే వారికి నచ్చజెప్పి ఒక సంవత్సర కాలం విధించి జనవరిలో ఆ కార్యక్రమాన్ని ప్రారంభించి టెండర్లు పిలిచి మార్చి నెలలో 29వ తేదీన పట్టిసీమ ప్రాజెక్టుకు చంద్రబాబు నాయుడుగారు శంకుస్థాపన చేశారు.

ఆ ప్రాజెక్టు నిర్మాణానికి రెండు కంపెనీలు పోటీపడ్డాయి. ఎల్ అండ్ టి, మెగా ఇంజనీరింగ్ లిమి టెడ్‌లు పోటీపడితే గతంలో ఉన్న 5శాతం క్యాప్‌ను కూడా తీసివేసి సంవత్సర కాలంలో గోదావరి నది గట్టున చేయాలని చెప్పాం. గతంలో తాటిపూడి, పుష్కర పథకాలు ఒక సంవత్సర కాలంలో పూర్తి కాలేదు. అటువంటి పరిస్థితిలో టెండరు డాక్యుమెంట్‌లోనే స్పష్టంగా తెలియజేసి అందుకు సంబంధించి డయాఫ్రం వాల్ టెక్నాలజీకి అనుమతించగా ఎల్ అండ్ టి సంస్థ 28.9శాతంతో కోట్ చేయగా, మెగా ఇంజనీరింగ్ లిమిటెడ్ 21.9శాతం వారు కోట్ చేశారు. ఆ విధంగా ఆన్‌లైన్ టెండర్ విధానంలో టెండరు ఫైనలైజ్ అయిన తరవాత మార్చి 29న పనులు ప్రారంభించడడం జరిగింది. ఆగస్టు 15న జాతికి అంకితం చేయడం, సెప్టెంబర్ 16వ తేదికి 5 పంపులతో సుమారుగా 4.4టీఎంసీలు తీసుకురా వడం, మధ్యలో మరో 4.4టీఎంసీలు కలుపుకొని మొత్తం 8.8టీఎంసీలు ఇవ్వడంవలన కృష్ణా డెల్టాలో కృష్ణా, పశ్చిమ గోదావరి,గుంటూరు, ప్రకాశం జిల్లాలోని కారంచేడు వరకు మొదటి సంవత్సరం నీరి వ్వడం జరిగింది. మొదటి సంవత్సరం భూసేకరణతో మొత్తం రూ.1600కోట్లు ఖర్చు అయితే మొదటి సంవత్సరంలోనే రూ.2500కోట్ల విలువైన పంటలను కాపాడాం. రెండో సంవత్సరం 55టీఎంసీలు తర లించి సుమారు రూ.5500కోట్ల విలువైన పంటనల కాపాడాం. మూడవ సంవత్సరం 105టీఎంసీలు తరలించి కృష్ణాకు తరలించి ప్రకాశం బ్యారేజ్ దగ్గర 90టీఎంసీలు, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాలో

15టీఎంసీలు మొత్తం కలిపి 105టీఎంసీలు ఈ ప్రాంతానికి రావడంవలన రాయలసీమలో పోతిరెడ్డి పాడు దగ్గర, తెలుగుగంగ దగ్గర, హంద్రీ-నీవా దగ్గర, గాలేరు-నగరి దగ్గర సుమారు 140టీఎంసీలు ప్రాంతాలకు నీరివ్వడం వలన ఉపముఖ్యమంత్రి కె.ఇ.కృష్ణమూర్తి గారి పత్తికొండ నియోజకవర్గానికి నీరివ్వడంవలన డోన్ నియోజకవర్గాలలో బ్రహ్మాండంగా హంద్రీ-నీవా నీరు ఉపయోగించుకుంటున్నారు. ఆ ప్రాంతంలోని చెరువులన్నింటికీ నీరివ్వడంకోసం రూ.221కోట్ల ఖర్చుతో వచ్చే నెలలో ముఖ్యమంత్రిగారి చేతుల మీదుగా ప్రారంభం చేయబోతున్నాం. డిసెంబర్ 2018కల్లా నీరిచ్చే కార్యక్రమం జరుగుతుంది. వారికి దశాబ్దాల కల. అధ్యక్షా,గతంలో ఎన్టీ రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పత్తికొండలో రిజర్వాయర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మీరు గతంలో నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నారు. ఇపుడు నేను జలవనరుల శాఖ మంత్రిగా ఉండగా, శ్రీ కె..ఇ.కృష్ణమూర్తిగారు ఉపముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గత మూడు నెలల క్రితం ఆ రిజర్వాయర్‌ను ప్రారంభించాం. శ్రీ కె..ఇ.కృష్ణమూర్తిగారి తండ్రి మాదన్నగారి పేరు మీద ఆ రిజర్వాయర్‌కు నామకరణం చేశాం. మూడు దశాబ్దాల కల అయిన తెలుగు గంగను, హంద్రీ-నీవాను పూర్తిచేసే దిశగా చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో ముందుకెళుతున్నాం. గాలేరురు-నగరి ప్రాజెక్టును కుడా ముందు తీసుకెళుతున్నాం. పట్టిసీమ గురించి కాగ్ రిపోర్టులు చూపిస్తూ విష్ణుకుమార్ రాజు గారు ఆరోపణలు చేస్తున్నారు. కాగ్ రిపోర్టులో కేవలం అబ్జర్వేషన్ ఇచ్చారు. పిఎసి రిపోర్టును సభకు సమర్పించాలి. ఆ కార్యక్రమం చేయకుండా పిఎసి కమిటీ చైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్ గారు వారికి అనుగుణంగా ప్రభుత్వం మీద బురదజల్లే కార్యక్రమం చేస్తున్నారు. కమిటీ రిపోర్టును శాసనసభకు సమర్పించాలి కానీ సభకు సమర్పించలేదు.

1.30 PM

అధ్యక్షా, నిన్న గౌరవ సభ్యులు మాట్లాడుతూ ఈ సాంప్రదాయక టెక్నాలజీ, ఆధునిక టెక్నాలజీని వినియోగించడం వలన ప్రభుత్వం పై భారం పడిందని ఆరోపణలు చేశారు. పంప్ హౌస్ గానీ, pressure main గానీ, డెలివరీ సిస్టమ్స్ అన్నీ డిజైన్‌లో వచ్చే మార్పులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుని పేమెంట్స్ చేశాము తప్ప ఎక్కడా అదనపు చెల్లింపులు చెల్లించలేదని గౌరవ సభకు మీద్వారా తెలియచేస్తున్నాను. Approved design cost లో కూడా హెచ్చుతగ్గులకు అనుగుణంగా చెల్లింపులు చేస్తామని టెండరు షెడ్యూల్‌లో నిబంధనలకు అనుగుణంగా చేయడం జరిగింది తప్ప ఎక్కడా ఎటువంటి తప్పు జరగలేదని మీద్వారా తెలియచేస్తున్నాను. ఈ డిజైన్స్ మొత్తం సి.ఇ.సి.డి. వారి పరిశీలనలో వాళ్ల అనుమతితోనే ఆమోదించారు. ఇవన్నీ అక్కడున్న పరిస్థితులను బట్టి గానీ లేదా సైట్ కండిషన్లు దృష్టిలో పెట్టుకుని డయాఫ్రంవాల్ టెక్నాలజీని తీసుకువచ్చారు. దాని ప్రకారమే ఎక్కువైతే ఎక్కువ చెల్లించాం. తక్కువైతే రికవరీ చేశాం. అదే విధంగా రూ.254.23 కోట్లు చెల్లించాం. టెండరు షెడ్యూల్‌లో నిబంధనల ప్రకారమే చెల్లించాం తప్ప టెండర్లకి విరుద్ధంగా ఎక్కడా చేయలేదు. అధ్యక్షా, ఇంకో దాంట్లో బావి తవ్వకం గానీ, ఈ టెండరు పనులు observed data అనే దానిమీద నిన్న కామెంట్ చేశారు. సైటులో ఎంత పని జరిగితే అంత పని Board of Chief Engineers కూర్చుని దాని ప్రకారం

pressure mein లో చెల్లించింది రూ.745.39 కోట్లు. Observed data లో సైటు కండిషన్‌లో అక్కడ ఎంత పని జరిగితే అంత చేయడం వలన రూ.80.55 కోట్లు తగ్గించాం. పెరిగిన చోట పెరిగినట్లు చెల్లించాం. తగ్గిన చోట తగ్గినట్లు చెల్లించాం. రూ.106 కోట్లు దుర్వినియోగం జరిగింది అని ఏదైతే ఆరోపించారో దానిని ఖండిస్తున్నాను.

అధ్యక్షా, 30 పంపుల బదులు 24 పంపులు, 30 x 240 క్యూమిక్స్ నీళ్లు ఇవ్వాలి. అంటే 8500 క్యూసెక్కుల నీళ్లు.. ఆ 30 పంపుల బదులు 24 పంపులకు తగ్గించి ఒక్కో పంపు 10 క్యూమిక్స్ 355 క్యూసెక్కుల చొప్పున తగ్గించడం జరిగింది. దాని వలన pressure line సంఖ్య తగ్గింది. దూరం తగ్గింది. దానివలన ఆదా జరిగింది. హెడ్ వర్క్స్ 30 పంపులు పెట్టాల్సిన చోట 24 పంపులు పెట్టడం వలన అదనపు వ్యయం తగ్గింది. ఇవన్నీ చాలా క్లియర్‌గా సైటు కండిషన్‌లో అక్కడున్న పొజిషన్‌లో ఏదైతే ఆరోజు టెండరు డాక్యుమెంటులో షెడ్యూల్‌లో చెప్పామో దాని ప్రకారమే చేయడం వలన ఇవాళ రైతాంగానికి సంబంధించిన భూమి తీసుకోవడం తగ్గింది. దూరం తగ్గింది. హెడ్ వర్క్స్‌లో 30 పంపుల బదులు 24 పంపులు పెట్టడం వలన మనం తీసుకు వెళ్లాల్సిన నీటి పరిమాణాన్ని బట్టే ఇవన్నీ జరిగాయని మీద్వారా తెలియచేస్తున్నాను. డయాఫ్రం వాల్ టెక్నాలజీలో కూడా ఒక క్యూబిక్ మీటర్‌కి ఏదైతే టెక్నికల్‌గా Board of Chief Engineers చెప్పారో దాని ప్రకారమే 220 మీటర్ల పొడవు, 33 మీటర్ల వెడల్పులో పంపు హౌస్ కట్టాం. ఒక్కొక్క పంపు దగ్గర దగ్గర 8.4, 21.8, 30 మీటర్లు దగ్గర దగ్గర 100 అడుగుల పైగా భూగర్భంలోకి వెళ్లి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని కేవలం ఐదున్నర నెలల్లో 5 పంపుల ద్వారా నీళ్లు తీసుకుని వచ్చి పంటలను కాపాడితే మీరు చెరువులో మట్టి తీసిన దానికి లెక్కగట్టి డయాఫ్రం వాల్ టెక్నాలజీలో ఏ ఆధునిక ట్రెంచెస్ ఉన్నాయో, కట్టర్స్ ఉన్నాయో అక్కడ చేసిన కాంక్రీటు స్ట్రక్చర్‌ని కూడా కట్ చేసి ఆ నీటిని తీసుకు రావాలి. సుమారు 4 అడుగుల మందం గోడను కట్ చేయాలి. అది కూడా 100 అడుగుల లోపల నుండి ఆ మట్టిని తీయాలి. అవన్నీ కూడా చేస్తే దానిని పట్టుకుని మీరు ఎందుకు రూ.21,353 కోట్లు కట్టారు, దీంట్లో ఏదో జరిగిపోయింది, కాబట్టి మీమీద సిబిఐ ఎంక్వైరీ వేయాలి, సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలి అన్నారు. ఇందాక ముఖ్యమంత్రి గారు చెప్పారు. డివిజనల్ బెంచ్ యాక్టింగ్ చీఫ్ జస్టిస్ ఎవరున్నారో, డివిజనల్ బెంచ్ నాయకత్వంలో వీళ్లు ఎక్కువ చెల్లింపులు చేశామని, ఎక్కువ డబ్బులు కట్టామని కోర్టుకు వెళితే హైకోర్టు కూడా దానిని కొట్టేయడం జరిగింది. అంత స్పష్టంగా ఉంటే సిటింగ్ జడ్జితో విచారణ చేయాలి, సిబిఐతో ఎంక్వైరీ చేయాలి, ఇటువంటి ఆరోపణలు నిరాధారంగా చేశారు. దీనిని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.

అధ్యక్షా, సంక్షేమ సెస్ రూ.14.20 కోట్లు చెల్లించడం సరికాదని అన్నారు. ఏదైతే లేబర్‌సెస్ చెల్లించామో అది ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే చేశాం తప్ప ఎటువంటి నిబంధనలు అతిక్రమించలేదు. ప్రభుత్వ మెమోలో ఏమి ఉన్నాయో, కోర్టు జడ్జిమెంట్స్ ఏవైతే ఉన్నాయో దాని

ప్రకారమే జరిగింది. సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ చెల్లింపు కూడా చాలా స్పష్టంగా నిబంధనలు ఏవైతే ఉన్నాయో కాంట్రాక్టు నిబంధనలకు అనుగుణంగా చెల్లించామే తప్ప ఎక్కడా అధికంగా చెల్లించలేదు. టెండరు ప్రీమియం ఏదైతే రూ.199 కోట్లు ఎక్కువ కట్టామంటున్నారో దానిమీద హైకోర్టు స్పష్టంగా తీర్పు ఇచ్చింది. నిరాధారమైన అవాస్తవ ఆరోపణలు చేసి ప్రభుత్వాన్ని అల్లరి చేయాలని, బురద చల్లాలని ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు గానీ, నిన్న సభలో మాట్లాడిన సభ్యులు గానీ చేసిన ఆరోపణలను నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇవాళ బడ్జెట్‌లో రూ.15,632,,17,000 మేజర్ ఇరిగేషన్ కింద డబ్బు కేటాయించారు. రూ.1356,30,15,000 మైనర్ ఇరిగేషన్ కింద కేటాయించారు. ముఖ్యమంత్రి గారికి, ఆర్థిక మంత్రి గారికి మీద్వారా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

పవిత్ర సంగమం ద్వారా గోదావరి, కృష్ణను ఏ విధంగా కలిపామో మహా సంగమం ద్వారా రేపు రాబోయే రోజుల్లో వంశధార, నాగావళి అనుసంధానం చేస్తున్నాం. నాగావళి, గోస్తని, చంపావతి, వేగావతి ఈ నాలుగు నదులను కూడా అనుసంధానం చేస్తున్నాం. అధ్యక్షా, తుని ప్రాంతానికి చెందిన రామకృష్ణుడు గారిని అభినందించాలి. ఆర్థిక ఇబ్బందులున్నాయి. అయినప్పటికీ రైట్ కెనాల్‌కు పట్టిసీమ ద్వారా నీళ్లిచ్చాం, మా ప్రాంతమంతా అటు జ్యోతుల నెహ్రూ గారు గానీ, వరపుల సుబ్బారావు గానీ, ఉప ముఖ్యమంత్రి రాజప్ప గారు గానీ, వర్మ గారు గానీ, తుని ప్రాంతానికి చెందిన 40 సంవత్సరాలు రాజకీయం నడిపిన రామకృష్ణుడు గారు పట్టుబట్టి రూ.1600 కోట్లు ముఖ్యమంత్రి గారితో మంజూరు చేయించి పోలవరం లెఫ్ట్ కెనాల్‌లో 53వ కిలోమీటరు వరకు పురుషోత్త పట్నం లిఫ్టు ద్వారా ఈ సంవత్సరం ఏలేరు రిజర్వాయరుకి నీళ్లు తీసుకు వెళ్లారు. దానివలన గోదావరి డెల్టాలో నీటి ఇబ్బందులున్నప్పటికీ కూడా ఏలేరు రిజర్వాయరు సిస్టమ్‌లో ఎటువంటి నీటి ఇబ్బంది లేకుండా రెండవ పంట బ్రహ్మాండంగా పండించుకుంటున్నారు. వచ్చే సీజనులో 2 లక్షల ఎకరాలు ఏలేరు రిజర్వాయరు కింద, పురుషోత్తపట్నం క్రింద బ్రహ్మాండంగా ఈ మూడు, మూడున్నర సంవత్సరాల్లో ఈ కార్యక్రమాలన్నీ మనం జయప్రదం చేసుకున్నాం. మీరు కూడా నాగార్జున సాగర్ కెనాల్స్ ఆధునీకరించాలని, కింద ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలని పల్నాడు ప్రాంతం గాని, నర్సరావుపేట ప్రాంతం గానీ, సత్తెనపల్లి గానీ ఏదైతే గుంటూరు జిల్లాలో రైట్ కెనాల్ క్రింద 13 లక్షల ఎకరాలు, లెఫ్ట్ కెనాల్ కింద 2 లక్షల ఎకరాలు మొత్తం ఈ 15 లక్షల ఎకరాలు సాగయ్యేందుకు నాగార్జున సాగర్ కెనాల్స్ ఆధునీకరణకు కూడా మీరు రైతాంగం తరపున మా అధికారులను కూడా పిలిపించి మాట్లాడారు.

మొన్న సోమవారం పోలవారం నాడు ముఖ్యమంత్రి గారు ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ కూడా మీరు కాలువ ఆధునీకరణ పనులు కూడా చేయండి, ఈ సీజనులోనే ఈ నాలుగు నెలల్లోనే ఆ పనులను పూర్తి చేయమని ఆదేశించారు. తప్పకుండా నాగార్జున సాగర్ ఆధునీకరణ పనులు కూడా వేగవంతం చేస్తాం. గోదావరి డెల్టాలో పెండింగ్ పనులన్నీ కూడా ఈ సంవత్సరంలో టేకప్ చేస్తాం. పెన్నా

కూడా పెండింగ్ పనులున్నాయి. వాటిని కూడా టేకప్ చేస్తాం. నెల్లూరులో కూడా సంగం బ్యారేజీ, నెల్లూరు బ్యారేజీ పనులు కూడా ఈ సంవత్సరం జాతికి అంకితం చేస్తాం.

అధ్యక్షా, రెండు డ్యాములు ఎప్పుడో మహానుభావుడు సర్ ఆర్థర్ కాటన్ గారు నెల్లూరు ఆనకట్ట కట్టారు. సంగం ఆనకట్ట కట్టారు. ఇవాళ మరలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా సుమారు రూ.1000 కోట్లు నెల్లూరు జిల్లాలో ఖర్చు పెట్టి నెల్లూరు బ్యారేజీని జాతికి అంకితం చేస్తున్నాం. సంగం బ్యారేజీని జాతికి అంకితం చేస్తున్నాం.ఇందాక ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా వెలిగొండ టన్నెల్ కూడా ఈ వారంలో టెండర్లు పిలుస్తున్నాం. ఎట్టి పరిస్థితుల్లో వచ్చే నెలలోనే పనులు వేగవంతం చేసే విధంగా ఇద్దరు కొత్త కాంట్రాక్టర్లను రెండు టన్నెల్స్‌లో ముందుకు తీసుకు వెళుతున్నాం. ఆపక్క నుంచి రెగ్యులేటరీ నిర్మాణం చేసి అటు నుంచి కూడా టన్నెల్‌ను వేగవంతం చేస్తున్నాం. ప్రకాశం జిల్లా రైతుల గుండె చప్పుడు వెలిగొండ టన్నెల్, ఆ మొదటి టన్నెల్ ద్వారా ఈ సంవత్సరమే నీళ్లిస్తాం. వచ్చే ఫిబ్రవరి నాటికి రెండో టన్నెల్ పూర్తి చేస్తాం.

1.40 PM

ఆ విధంగా వెలుగొండ ప్రాంత ప్రజలు, ప్రకాశం జిల్లా ప్రజలు, నెల్లూరు జిల్లా, కడప జిల్లాల మెట్ట ప్రాంతాల రైతాంగానికి అది వరం లాంటి ప్రాజెక్టు. దానిని కూడా పూర్తి చేస్తామని, ముందుకు తీసుకెళతామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. అంతేకాకుండా ఇవాళ పవిత్ర సంగమం గోదావరి-కృష్ణాను ఏ విధంగా కలిపామో, రేపు రాబోయే రోజుల్లో గోదావరి - పెన్నా అనుసంధానానికి కూడా టెండర్లను పిలుస్తున్నాము. ఏదైతే గోదావరి నీళ్లను మనం ఇక్కడ వైకుంఠపురం బ్యారేజీ నిర్మాణం చేసుకొని దానికి కూడా ఈ వారంలో టెండర్లను పిలుస్తున్నాము. ఇక నుంచి నీళ్లను ఒక ఆరు నుంచి ఏడు లిఫ్టులు తీసుకుంటాము. 60 కిలో మీటర్లు ఏదైతే సత్తెనపల్లి మీ ప్రాంతంలో (గౌరవ సభాపతిని ఉద్దేశించి) ఈ కాలువ నీళ్లను అక్కడ పెట్టి కృష్ణమ్మ వచ్చే లోపల గోదావరి తల్లి, మీ అందరి ఆశయం మీ అందరి సంకల్పం, మీరు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం వల్ల, మొన్న నర్సరావుపేటలో ఏదైతే ఆయన ఉత్సవాలకు వచ్చినప్పుడు ఆ మాట హామీనిచ్చారు. త్వరలో టెండర్లను పిలుస్తానని ఆ విధంగా కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా ఏదైతే మీరు అడిగారో ఏదైతే ముఖ్యమంత్రిగారు చెప్పారో ఆ కల సాకారం కాబోతుంది. ఆ విధంగా గోదావరి - పెన్నా అనుసంధానం వల్ల ఆ నీళ్లన్నీ రేపు రాబోయే రోజుల్లో బొల్లాపల్లి రిజర్వాయర్ గానీ, బొల్లాపల్లి రిజర్వాయర్ నుంచి గ్రావిటీ ద్వారా అటు సోమశిల గాని, కండలేరుకు కూడా నీళ్లు తీసుకెళ్లాలనే ఒక మహా సంకల్పంతో ఒక మహా సంగమాన్ని ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో జరగబోతోంది.

అదేవిధంగా ఇవాళ ఉత్తరాంధ్ర కోస్తాంధ్ర కార్యక్రమాలను గురించి చెప్పాను. రాయలసీమ రతనాలసీమ కాబోతోంది. ఏదైతే రాయలసీమ ఇవాళ ఆ ప్రాంతమంతా పోతిరెడ్డిపాడు గానీ, తెలుగుగంగ గానీ, ఆ రోజుల్లో రాజశేఖరరెడ్డిగారు, ఆ రోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు గానీ, వీళ్ల తండ్రులు, తాతలు, ముత్తాతలు వీళ్లంతా కూడా తెలుగు గంగకు ఎన్‌టి రామారావు గారు శంఖుస్థాపన చేస్తే ఆయన కారుకి అడ్డంపడ్డారు. ఆ రోజుల్లో మీరు మంత్రిగా ఉన్నారు మీకు కూడా తెలుసు అధ్యక్షా, ఆ మహానుభావుడు సెక్రటేరియట్‌కి వెళుతుంటే ఆయన కారుకి అడ్డంగా కూర్చున్నారు. ఏ నీళ్లిస్తావ్? ఇది అయ్యేపనేనా? మాకు అవుతుందా? అన్నారు. ఈరోజు ఇవన్నీ వాస్తవాలు కావని మా మీద ఏ విధంగానైతే ఆరోపణలు చేస్తున్నారో, వీళ్ల తండ్రులు తాతలు కూడా 30 ఏళ్ల క్రితమే ఎన్‌టి రామారావు గారి కారుకి అడ్డం పడ్డారు. ఎన్‌టి రామారావు గారి మీద ఎన్నో అసత్య ఆరోపణలు చేశారు. అయినా సరే ఆ మహానుభావుడు వెనకడుగు వేయలేదు. మహా మేధావి శ్రీరామకృష్ణయ్య గారు గుంటూరు జిల్లా వాస్తవ్యుడు, ఆయన్ని ఒక స్పెషల్ సెక్రటరీగా ఇరిగేషన్ డిపార్ట్‌మెంటుకి పెట్టి, టిఆర్ ప్రసాద్‌గారిని సెక్రెటరీగా నియమించి, వాళ్లందరీ సహకారంతో ఆ రోజుల్లో తెలుగు గంగను పూర్తి చేశారు. ఎంజిఆర్ గారు, ఎన్‌టిఆర్ గారు వీళ్లందరూ ఇందిరాగాంధీ గారిని ఒప్పించి ఆ తెలుగు గంగకు శంఖుస్థాపన చేసి ఆ నీళ్లు ఆ రోజుల్లో పైపుల ద్వారా తీసుకెళ్లాలంటే నో.. నో.. ఎట్టి పరిస్థితుల్లో కాలువలు త్రవ్వాలి భూగర్భ జలాలు ఇంకాలి నా ప్రాంతం రాయలసీమ బాగుపడాలి. రామారావు గారు రెండు సీట్లలో గెలిచారు. ఇక్కడ గుడివాడ నుండి హిందూపురం నుండి ఆయన శాసనసభ్యుడిగా గెలిస్తే, నో.. నేను గుడివాడను ఉంచుకోవడం లేదు హిందూపురం ఉంచుకోవాలి, హిందూపురం ఉంచుకున్నట్లయితే ఆ వెనుకబడ్డ ప్రాంతం బాగుపడుతుంది. ఒక ముఖ్యమంత్రిగా నేను ఆ ప్రాంతానికి నీళ్లు తీసుకెళ్లాలని ఆ మహానుభావుడి మానసపుత్రికలే, తెలుగుగంగ, గాలేరు-నగరి, హంద్రీనీవా. ఆ మూడు ప్రాజెక్టుల గురించి ఆ మహానుభావుడు చెబుతుంటే, చిన్నప్పుడు మేము ఇంజనీరింగ్ చదువుకొని ఆ మహానాడుకు వెళుతుంటే, ఆ మహానాయకుడు రామారావు గారు ఆ పేర్లను పిలుస్తుంటే, ఆ రోజుల్లో ఒల్లు జలధరించేది. మనందరికీ తెలుసు, తెలుగు గంగ గురించి చెబుతావుండేవారు. హంద్రీనీవా ప్రాజెక్టును హంద్రీ.....నీవా...... అని దీర్ఘం తీసి చెప్పేవాడు. గాలేరూ...... నగరి .... అని దీర్ఘం తీసి చెప్పేవాడు. ఆ మహానుభావుడు ఆ రోజుల్లో ఆయన వేసిన పునాదే ఇవాళ చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా రూ.52 వేల కోట్లు, ఇంత కష్టకాలంలో ఇంత ఆర్థిక ఇబ్బందుల్లో చంద్రబాబు నాయుడు గారు ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు గారు, ఉపాధి హామీ నిధులు కానివ్వండి, ఆ రూరల్ డెవలప్‌మెంట్ నిధులు కానివ్వండి, ఇరిగేషన్ డబ్బులన్నీ ఖర్చు పెట్టి, రూ.52 వేల కోట్లను ఇప్పటి వరకు ఖర్చుపెట్టామంటే, ప్రభుత్వం జలసంరక్షణ మీద, పెండింగ్ ప్రాజెక్టుల మీద, ప్రాజెక్టులను పూర్తి

చేయడంలో ఏ విధంగా ముందుకెళుతుంతో గమనించాల్సిందిగా తమరి ద్వారా రాష్ట్ర ప్రజలను కోరుతున్నాను.

తెలుగుగంగను పూర్తి చేస్తాం. హంద్రీనీవా నీళ్లను గొల్లపల్లి రిజర్వాయర్‌కి తీసుకెళ్లాము. ఆ గొల్లపల్లి రిజర్వాయర్ వల్ల కొరియా వాళ్లు వచ్చారు. ఆరోజు నీళ్లు వస్తాయంటే నమ్మలేదు. ఆ గొల్లపల్లి రిజర్వాయర్‌ని చూసిన తర్వాత రూ.13,500 కోట్లు పెట్టుబడి పెట్టి రేపు 2019లో కియాకార్ అనంతపురం జిల్లాలో తయారవుతుంది. జాతికి అంకితం చేస్తున్నారు.

అదే విధంగా ఆ 10 లక్షల కార్లు తయారు కావడానికి, ఒక కొరియన్ సిటీనే అక్కడికి వచ్చిందంటే అందుకు కారణం, హంద్రీనీవా నీళ్ల వల్ల, కృష్ణా జలాల వల్ల గొల్లపల్లికి నీళ్లు రావడం వల్ల అనంతపురం జిల్లాకు నీళ్లు రావడం వల్ల ప్రతి రైతు కూడా ఇవాళ గర్వంగా చెబుతున్నాడు. రూ.5 లక్షలు చేయని పొలం ఇవాళ రూ.5 కోట్లకు అడుగుతున్నారు. కియా కార్ల ఫ్యాక్టరీ ఎదురుగా ఆ ప్రాంతంలో ఉన్న వేల ఎకరాలను కోటి, రెండు కోట్లు నుంచి అయిదు కోట్ల వరకు భూముల ధరలు పలుకుతున్నాయంటే అందుకు కారణం ఒక చుక్క నీరు.. ఇవాళ వరల్డ్ వాటర్ డే సందర్భంగా నీటి యొక్క ప్రాముఖ్యత గురించి, జలం యొక్క గొప్పతనం గురించి మనం చెప్పుకోవాలి. ఆ నీళ్లే అక్కడకు రాకపోతే, ఆ కియా కార్ల ఫ్యాక్టరీనే లేదు. ఆ కియా టౌన్‌షిప్పే లేదు. నాయకుడి యొక్క ముందుచూపు, పట్టుదల వల్ల, ఆయన కాలవల మీద ప్రాజెక్టుల దగ్గర పడుకొని ఆ పనులను పరిగెత్తించడం వల్ల ఆ నీళ్లొచ్చాయి. ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి గారు మొన్న సుప్రీంకోర్టుకు పంపించి కేసేపించారు. వారిని ఏమనాలి? పులివెందులకు నీళ్లిస్తే ఓర్వలేడు, అవుక్ టన్నెల్ పూర్తి చేస్తే ఓర్వలేడు, గండికోటకు నీళ్లు తెస్తే ఓర్వలేడు, పైడిపాలెం రిజర్వాయర్‌కి నీళ్లిస్తే నన్ను లస్కర్ అంటాడు, లేదు చిత్రావతికి నీళ్లస్తే మేము గేట్ల దగ్గర కాపాల ఉండే లష్కర్లంటాడు, చిత్రావతిలో ఒక టిఎంసి నీళ్లను ఒదిలి 10 వేల బోర్లను ఛార్జ్ చేస్తే మమ్మల్ని అవినీతి పరులంటాడు. ఈ విధంగా జగన్మోహన్‌రెడ్డి గారు 10 సంవత్సరాల పాటు వాళ్ల తండ్రి అధికారంలో ఉన్నప్పుడు పూర్తి చేయలేని ప్రాజెక్టులన్నీ ఇవాళ పూర్తి చేస్తున్నాము. అలాగే హంద్రీనీవా విషయంలో హైకోర్టుకెళ్లి అడ్డం పడ్డారు. ఆరు నెలలు. సుప్రీంకోర్టుకెళ్లి అడ్డం పడ్డారు. సుప్రీంకోర్టుకెళ్లి మా అధికారులు సమాధానమిచ్చిన అనంతరం రేపు 23 నుంచి హంద్రీనీవా పనులను ప్రారంభించ బోతున్నాం.

ఏదైతే పల్లె రఘునాథరెడ్డి గారి నియోజకవర్గంలో పుట్టపర్తిలో ఆగిపోయిన పనులన్నీ రేపు 23న మళ్లీ ప్రారంభిస్తున్నాం. ఆ పనులను ఒక వారంలో పూర్తి చేసి పైడిపాలెం రిజర్వాయర్ గానీ మారాల గానీ

మదనపల్లి గానీ తంబళ్లపల్లి గానీ పలమనేరు గానీ చిత్తూరు గానీ కుప్పంగానీ ఈ ప్రాంతాలకు ఈ ఏప్రిల్‌లో నీళ్లు తీసుకెళుతున్నాం. మొన్ననే మహానుభావుడు ఎన్‌టి రామారావు గారి నియోజకవర్గమైన హిందుపురం నుండి బాలకృష్ణగారు గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి నీళ్లొదిలారు. ఆ మహానుభావుడు ప్రాతినిధ్యం వహించిన హిందూపురం నియోజకవర్గంలో లేపాక్షి ఉత్సవాలు ఈ నెల 31న జరగబోతున్నాయి. ఆ ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా హంద్రీనీవా నీళ్లను ఆ రోజు విడుదల చేస్తున్నాం. ఏప్రిల్ 15 కల్లా హిందూపురంకు నీళ్లు తీసుకెళుతున్నాం. మే నెలలో మడకసిరకు నీళ్లు తీసుకెళుతున్నాం. పిసిసి అధ్యక్షులుగా పని చేసిన వాళ్లు పెద్ద పెద్ద మాటలు మాట్లాడేవాళ్లు. మడకసిరకు నీళ్లు తెస్తాం, కళ్యాణదుర్గానికి నీళ్లు తెస్తాం, రాయదుర్గానికి నీళ్లు తేస్తామని. ఆ విధంగా 10 సంవత్సరాలు కబుర్లు చెప్పారు. వాళ్ల వల్ల ఎవరివల్ల కాలేదు. ఇవాళ చంద్రబాబు నాయుడుగారు మడకసిరకు నీళ్లు తీసుకెళుతున్నారు, హిందూపూర్‌కి నీళ్లు తీసుకెళుతున్నారు, లేపాక్షికి నీళ్లు తీసుకెళుతున్నారు. అలాగే బైరవాన్‌తిప్ప పెరూర్ డ్యామ్ గురించి పరిటాల రవి గారు ఎన్నో సంవత్సరాలుగా ఆయన శాసనసభ్యుడుగా ఉన్నప్పుడు మంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు గారిని రామారావు గారిని అడిగారు. మరి చంద్రబాబు నాయుడు గారు ఆ ప్రాంతానికి పాదయాత్ర సందర్భంలో వెళ్లినప్పుడు సునీతమ్మకు ఆ ప్రాంతంలో హామీనిచ్చారు. అమ్మా తప్పకుండా మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. పెరూర్‌డ్యామ్ చేస్తానని చెప్పారు. ఆ మాటకు అనుగుణంగా దాదాపు రూ.900 కోట్లు పైగా ఆ పెరూర్ డ్యామ్‌కి డబ్బులిచ్చి ఈ నెలలో టెండర్లను పిలుస్తున్నాం. కొత్త సంవత్సరం జనవరి,2019 కల్లా పెరూర్ డ్యామ్‌కి ఆ ప్రాంతం మొత్తం, పెనుకొండ గానీ, రాప్తాడు గానీ, ఆ ప్రాంత చెరువులు గానీ, కాలువలు గానీ అన్నింటికీ కృష్ణా జలాలు వెళ్లబోతున్నాయి. మా సోదరుడు కాలవ శ్రీనివాసులు గారు మూడు దశాబ్దాలు పార్లమెంటు సభ్యుడిగా, శాసనసభ్యుడిగా గత 20 సంవత్సరాల్లో అడగని రోజు లేదు. మా ప్రాంతానికి నీళ్లు కావాలి... మా ప్రాంతానికి నీళ్లు కావాలని, కానీ ఇవాళ పార్లమెంటు సభ్యుడిగా శాసన సభ్యుడిగా సాధించలేనిది, ఇవాళ మంత్రిగా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి దగ్గరదగ్గర రూ.1000 కోట్లను వెచ్చించి, కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతంలో హనుమంతరాయ చౌదరిగారుగానీ ఇటు కాలవ శ్రీనివాసులుగారుగానీ ఆ ప్రాజెక్టును సాధించుకోవడం వల్ల బైరువాన్‌తిప్ప అది కూడా ఈ నెలలో టెండర్లను పిలుస్తున్నాము. వచ్చే నెలలో ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా శంఖుస్థాపన చేసి జనవరి 19 సంక్రాంతి కల్లా ఆ ప్రాంతానికి కూడా కృష్ణా జలాలను తీసుకెళ్లతాము.

1.50PM

ఆ విధంగా అనంతపురం జిల్లాలో మొత్తం అన్ని ప్రాంతాలకు కూడా కృష్ణా జలాలను నడిపిస్తున్నాం.జిల్లాలో ఏవైతే వెయ్యి చెరువులున్నాయో వాటిలో బ్యాలెన్స్ చెరువులు ఏవైతే ఉన్నాయో వాటికి సంబంధించిన distributaries అన్ని పనులను పరుగెత్తిస్తాం. అట్లాగే చిత్తూరు జిల్లాకు కూడా నీళ్లు ఇచ్చే కార్యక్రమం చేయడం జరుగుతోంది. ఇందాక నేను చెప్పాను. కడప జిల్లాకు కూడా కర్నూలు జిల్లాలోని అవుకు టన్నెల్ ద్వారా, గండికోట ద్వారా, చిత్రావతి ద్వారా, పైడిపాలెం ద్వారా, ఇటు సర్వారాయ సాగర్, మానుకొండ సాగర్ దాకా నీళ్లు తీసుకెళ్లాం.పులివెందులకు నీళ్లు తీసుకువెళ్లడం వల్ల ఇవాళ అక్కడి రైతులు ఎకరానికి రూ. ఐదారు లక్షల వరకు బ్రహ్మాండంగా ఆదాయం వచ్చే పరిస్థితి నెలకొంది. ఇవాళ వాళ్లు బాగా సంపాదించుకుంటున్నారు. ఆ ప్రాంతంలో చీని, పూల మొక్కల వల్ల బ్రహ్మాండంగా రైతాంగం పంటలను పండించుకుంటూ ఆనందంగా ఉంటున్నారు. కడప జిల్లా రైతాంగం కూడా ఇవాళ 30 నుంచి 40 టి.ఎం.సి.ల నీరు ఆ ప్రాంతంలోని చెరువుల నిండా, రిజర్వాయర్ల నిండా, కాలువల నిండా నీళ్లు ఉండటం వల్ల హార్టికల్చర్ హబ్ అవుతుంది. ఈ ప్రాంతం అంతా బాగుపడుతుంది, మా జీవితాలు బాగుపడుతున్నాయని ఆ ప్రాంత రైతాంగం చెబుతోంది. రాయలసీమ ప్రాంతంలోని కర్నూలు, కడప, చిత్తూరు గానీ, అనంతపురం జిల్లా గానీ అన్ని జిల్లాల్లో నీళ్లు సమృద్ధిగా లభ్యం కావడం వల్ల రైతాంగం మంచి పంటలను పండించుకుంటూ ఆనందంగా ఉన్నారు. కాబట్టి తప్పకుండా మనం ఆమోదించుకునే బడ్జెట్‌తో ముున్ముందు ఈ పెండింగ్ పనులన్నీ కూడా వేగవంతం చేస్తాం. అట్లాగే పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కూడా దగ్గర దగ్గర రూ. 13,201.00 కోట్లు ఖర్చు పెట్టాం. మనం అధికారంలోకి వచ్చిన తరువాత దగ్గర దగ్గర ఆ ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టుగా కేంద్ర ప్రభుత్వంచే ప్రకటించబడిన తరువాత రూ. 8,065.00 కోట్లు ఇప్పటి వరకు ఖర్చు చేశాం. సుమారు రూ. 5,342.00 కోట్లు కేంద్ర ప్రభుత్వం రీఎంబర్స్ చేసింది. ఇంకా రావల్సిన డబ్బు కూడా రూ. 2,723.00 కోట్లు ఉంది. మొన్నే ఆర్థిక శాఖ వారు రూ. 1,400.00 కోట్లు రిలీజ్ చేశారని మాకు సమాచారం పంపించారు. ఆ మొత్తం కూడా రాబోయే వారం రోజుల్లో రాబోతున్నాయని కూడా మేం ఆశిస్తున్నాం. తప్పకుండా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఎటువంటి అవరోధాలు కల్పించకుండా అందరు సహకరించాలని కూడా మీ ద్వారా కోరుతున్నాను. తప్పకుండా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 2019 సంవత్సరానికంతా పూర్తిచేసి గ్రావిటీతో నీళ్లు తీసుకురావాలనే సంకల్పం ప్రభుత్వానికి ఉంది. అందులో భాగంగా స్పిల్‌వే కాంక్రీట్ పనులను కూడా నవయుగ కంపెనీ వాళ్లు గత వారం రోజులు రోజుకు 3 వేల క్యూబిక్ మీటర్ల చొప్పున వారం రోజులు కూడా క్రమం తప్పకుండా మొత్తం 21 వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులను చేశారు. అదే విధంగా గత రెండు రోజులుగా 4 వేల క్యూబిక్ మీటర్లకు కాంక్రీట్ పనులు వెళ్లాయి. ఈ రెండు సంవత్సరాల్లో ఎప్పుడు కూడా ఈ విధంగా కాంక్రీట్ పనులు జరగలేదు.

అధ్యక్షా, ఇవాళ 4 వేల క్యూబిక్ మీటర్ల టార్గెట్‌ను మనం దాటాం. రాబోయే రోజుల్లో ఈ నెలలోనే లక్ష క్యూబిక్ మీటర్లకు దాటాలని లక్ష్యం పెట్టుకున్నాం. 2018 డిశంబర్ మాసాంతానికి పోలవరం ప్రాజెక్టు గేట్లు పెట్టాలి. మార్చి 2019 నాటికి గేట్ల పనులను పూర్తి చేసి, నవంబర్ మాసంలో గోదావరి జల ప్రవాహం తగ్గగానే డయాఫ్రమ్ వాల్ పనులన్నీ కూడా జర్మనీ దేశానికి చెందిన బావర్ కంపెనీ, ఎల్ అండ్ టి కంపెనీ ఆధునిక యంత్రాలను తీసుకువచ్చి గోదావరి గర్భంలో పనులు చేయబోతున్నారు. గర్వంగా చెబుతున్నాను. ఒక్క పంట కూడా ఆపకుండా, ఒక రబీ పంట కూడా ఆపకుండా, గోదావరి నది క్రింద ఈ సంవత్సరంలో కూడా మా అధికారులు చెప్పారు. నీటి ఇబ్బందులున్నాయని వారు చెప్పారు. కానీ, అధికారులను ఒప్పించి ఇవాళ పది లక్షల ఎకరాల్లో ఇటు ఆక్వా గానీ, అటు వరి పంటను కూడా కాపాడుతున్నాం. ఈ నెల రోజులు కూడా మరిన్ని జాగ్రత్తలు తీసుకుని 2018 ఏప్రిల్ 10 వ తారీఖు వరకు రూ. 17 కోట్లు పంపులు, మోటర్లు పెట్టుకోవడానికి కూడా రైతులకు అవకాశం ఇచ్చాం. సీలేరు నుంచి కూడా జాగ్రత్తగా నీటిని తీసుకువస్తున్నాం. గోదావరి క్రింద రెండవ పంటను కూడా జాగ్రత్తగా కాపాడతాం.

అట్లాగే పోలవరంప్రాజెక్టుకు సంబంధించిన డయాఫ్రమ్ వాల్ పనులను కూడా ఇవాళ 3.60 కిలో మీటర్ల గోదావరి 75 మీటర్లకు వచ్చింది. ఎక్కడ 3.60 కిలోమీటర్ల వెడల్పు ఉన్న గోదావరి ఇవాళ మహా గోదావరి, ప్రచండ గోదావరి ఆ గోదావరి తల్లి సహకరించి పోలవరం డయాఫ్రమ్ వాల్ పనులను చేయడానికి గానూ ప్రస్తుతం 75 మీటర్ల వెడల్పుకు వచ్చింది. ఆ 75 మీటర్ల వెడల్పు కూడా ఈ నీళ్లు రెండవ పంటకు గానూ 2018 ఏప్రిల్ మాసం 10వ తారీఖు దాకా నీళ్లు ఇచ్చి గోదావరి ప్రవాహాన్ని కూడా మళ్లీ డయాఫ్రమ్ వాల్ పనుల మీదకు మారుస్తున్నాం. ఆ పనిని కూడా బావర్ కంపెనీకి ఇస్తే, డయాఫ్రమ్ వాల్ పనులు కూడా మే మాసాంతానికంతా వాళ్లు క్లియర్ చేసి ఎటువంటి అదనపు ఆర్థిక భారం మన మీద పడకుండా పోలవరం డ్యామ్‌లో ఎల్ అండ్ టి మరియు బావర్ కంపెనీలు పనులు చేస్తున్నాయి. గోదావరి ప్రవాహం తగ్గగానే వెంటనే Earth cum Rock fill Dam పనులను కూడా ప్రారంభం చేస్తాం. అది కూడా 150 అడుగుల ఎత్తు లేపాలి. ఇటు స్పిల్‌వే, గేటు పనులను కూడా ప్రస్తుతం పూర్తి స్థాయిలో జరుగుతున్నాయి. గేట్లు కూడా ప్యారలల్‌గా అన్నీ రెడీ చేస్తున్నాం. ఎప్పుడైతే ఈ బ్లాక్స్ పిల్లర్స్ పైకి రాగానే ఆ 52 బ్లాక్స్ 48 గేట్లు పెట్టాల్సి ఉంటుంది. ఒక్కో గేటు 500 టన్నుల బరువు ఉంటుంది. ఈ పనులన్నీ జరుగుతున్నాయి. రాష్ట్రంలో 13 జిల్లాల్లోని రైతాంగానికి కూడా చెబుతున్నాం. ప్రతి జిల్లాకు ఒక బస్సు ఇచ్చి, పదమూడు జిల్లాల నుంచి మొత్తం 13 బస్సుల్లో సుమారు 650 మంది రైతులు, రైతు ప్రతినిధులందరు కూడా పోలవరం డ్యామ్ సైట్‌కు వెళ్లి అక్కడ జరుగుతున్న పోలవరం ప్రాజెక్టు పనులను చూడటానికి ఆర్టీసి బస్సుల ద్వారా ప్రభుత్వ ఖర్చుతో పంపిస్తున్నాం. ఈ సంవత్సర కాలంలో కూడా రైతాంగం అంతా వెళ్లి పోలవరం ప్రాజెక్టు పనులను చూడటం జరుగుతోంది.

అధ్యక్షా, నాగార్జున సాగర్ డ్యామ్ నిర్మాణం జరిగేటప్పుడు మేం పుట్టలేదు. మీరు ఆరోజుల్లో యువకులుగా గానీ, మీరు ఆ పనులను చూసి వచ్చి ఉంటారు. నందికొండ ప్రాజెక్టు మన జీవితాలు

మారుస్తుందని జానపదకారులు పెద్దయెత్తున ప్రచారం ఆనాడు చేసేవాళ్లు. ఆనాడు ఆ ప్రాజెక్టు రావడం వల్ల జొన్నలు, రాగులు, సజ్జలు తినే మనం వరి అన్నం తిన్నాం. మళ్లీ ఇవాళ పోలవరం ప్రాజెక్టు రావడం వల్ల జాతీయ ప్రాజెక్టుగా మన గుండె చప్పుడుగా 18 కోట్ల మంది తెలుగు వాళ్లు దేశ విదేశాల్లో, వివిధ రాష్ట్రాల్లో, ఖండాతరాల్లో 18 కోట్ల మంది తెలుగు ప్రజల గుండె చప్పుడు కూడా పోలవరం ప్రాజెక్టు. ఆ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేసుకోవాలనే ఉద్దేశంతో మనం ముందుకు వెళ్తున్నాం. ఎప్పటికప్పుడు సమాచారం పోలవరం ప్రాజెక్టు ఆధ్వర్యంలో వాళ్లు చూసుకుంటున్నారు. మొన్నే ఎక్స్‌పర్ట్ కమిటీ వచ్చి చూసింది. ఆ కమిటీ కూడా నిర్మాణ పనులపై సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. పనులు ఇంకా వేగవంతం అవుతాయని కమిటీ ప్రతినిధులు తమ సంతృప్తిని వ్యక్తం చేసి రాజమండ్రిలో ఒక సమావేశాన్ని పెట్టి వెళ్లారు.

అధ్యక్షా, ఎంత బాధగా ఉందంటే, శర్మ అని విశాఖపట్టణంలో ఒకరు, ఉండవల్లి అరుణ్ కుమార్ రాజమండ్రి నుండి ప్రతి వారం, ప్రతి రెండు, మూడు రోజులకు ఒకసారి తప్పుడు సమాచారాన్ని యూట్యూబుల్లో పెట్టడం జరుగుతోంది. పత్రికా సమావేశాలను పెట్టడం. సాక్షి పత్రిక వాళ్ల ఛానల్‌లో నాలుగు రోజులు ప్రసారం చేశారు. వెస్ట్ గోదావరి జిల్లాలో జిల్లా కలెక్టర్ గారు కాటంనేని భాస్కర్ గారు నిజాయితీగా 150 అడుగులకు భూ సేకరణను పూర్తిచేసి నిర్వాసితులకు డబ్బులు చెల్లించాడు. అలాగే ఈస్ట్ గోదావరి కలెక్టర్ కూడా కష్టపడి ఆ లెవెల్స్ అన్నింటికి కూడా కష్టపడి పనిచేస్తున్నారు. నాలుగురోజుల పాటు కథనాల మీద కథనాలు వ్రాసి, అవన్నీ ఇంగ్లీషులో మళ్లీ ట్రాన్స్‌లెట్ చేసి, విజయసాయి రెడ్డి గారు వాటిని ఆధారంగా చేసుకుని ఢిల్లీ స్థాయిలో కంప్లైంట్స్ పెట్టడం జరిగింది. మమ్మల్ని జైలులో పెట్టిస్తాడంట. మమ్మల్ని బోన్ ఎక్కిస్తాడంట.

ఒక అవినీతిపరుడు, 13 సి.బి.ఐ. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసుల్లో ముద్దాయిగా ఉన్న విజయసాయి రెడ్డి గారు ఒక ముఖ్యమంత్రిని, మమ్మల్ని బోన్ ఎక్కిస్తాడంట. మమ్మల్ని జైలుకు పంపిస్తానని ఉత్తర కుమారుని ప్రగల్భాలు పలుకుతున్నాడంటే దేశ ప్రజలు నివ్వెర పోతున్నారు. రాష్ట్ర ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ఇవాళ ఇంత దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారు. భూ సేకరణ, ల్యాండ్ అక్విజిషన్, నిర్వాసితులు, గిరిజనులు వాళ్లకు సంబంధించిన డబ్బు అంతా నేను ఒక చెక్కు కూడా ఇవ్వలేదు. విష్ణు కుమార్ రాజు గారు కూడా ఒక చెక్కు ఇవ్వలేదు. లేదా అక్కడున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎం.పి.లు కూడా నిర్వాసితులకు ఒక చెక్కు ఇవ్వలేదు. మనం నిర్వాసితులకు ఇచ్చిన ఈ రూ. 3 వేల కోట్లు డైరెక్టుగా ఆన్‌లైన్లో నిర్వాసితుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలో పడ్డాయి. ఉదాహరణకు ఒక రైతుకు ఐదెకరాల భూమి ఉంటే, పోలవరం ప్రాజెక్టు క్రింద ఆ భూమి పోవడం వల్ల నిర్వాసితునికి నష్టపరిహారం క్రింద రూ. 50 నుంచి రూ. 55 లక్షల వరకు అందింది. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఎకరానికి రూ. 1.00 లక్ష నుంచి రూ. 1.30 లక్షల వరకు నష్ట పరిహారం క్రింద ఇస్తే ఆ మొత్తం కూడా ఆనాడు దళారుల పాలైంది. సగం డబ్బులు దళారులు తినేసేవాళ్లు. ఏడు గ్రామాలు డ్యామ్ సైట్లో ఉంటే, పది సంవత్సరాల పాటు ముగ్గురు ముఖ్యమంత్రులు ఉండినప్పటికి కూడా

డ్యామ్ సైట్‌ను ఖాళీ చేయించలేకపోయారు. కాబట్టి ఇన్ని దుర్మార్గాలు జరుగుతున్నాయి. ఇవన్నీ మా ఆవేదన క్రింద ఎందుకు తెలియజేస్తున్నానంటే ఇవాళ ఇంత దుర్మార్గంగా బయట మీడియాలో, ఛానల్స్‌లో అరుణ్ కుమార్ గారు గానీ, శర్మ గారు గానీ యూట్యూబ్‌ల్లో గానీ, మీడియా ద్వారా గానీ ఒక తప్పుడు ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. సాక్షి పత్రిక, ఛానల్ లో వ్రాయడం, ప్రసారం చేయడం, ఆ సమాచారాన్ని ఇంగ్లీషులో ట్రాన్స్‌లెట్ చేసి అవన్నీ ఢిల్లీలో కంప్లైంట్స్ పెట్టి ఏదో ఒక విధంగా ఎంక్వైరీ చేయించాలి, సి.బి.ఐ. ఎంక్వైరీ వేయించాలి, ప్రాజెక్టు నిర్మాణ పనులను ఆపాలి, పోలవరం ప్రాజెక్టు పనులు ఆపాలనే కుతంత్రాలతో, కుట్రలతో వాళ్లు ముందుకు పోతున్నారు. ఎందుకంటే, అనుకున్న సమయానికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే, వీళ్లకు పుట్టగతులుండవు. కనీసం వాళ్ల పార్టీ తరఫున నిల్చునే అభ్యర్థులు కూడా ఎన్నికల్లో దొరకరు. కాబట్టి పోలవరం డ్యామ్ పనులను ఆపాలనే ఒక దుర్మార్గమైన కుట్ర వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు గానీ అందరూ చేస్తున్నారు. కాబట్టి నేను మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసేదేమిటంటే, పోలవరం ప్రాజెక్టు పనులు అనుకున్న సమయానికి పూర్తి అవ్వాలని, 2019 నాటికి గ్రావిటీతో నీళ్లు తేవాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోంది కాబట్టి ఇవాళ ఈ Water Day సందర్భంగా నాకు ఈ అవకాశం ఇచ్చి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన డిమాండ్స్ మీద, ఇరిగేషన్ సబ్జక్ట్ మీద మాట్లాడే సదావకాశాన్ని కల్పించినందుకు మీకు, రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ నీటి సంరక్షణ ప్రతిజ్ఞను కూడా మీరు చేయాలని, మమ్మల్నందరిని కూడా ఈ జల సంరక్షణ కార్యక్రమంలో నీరు చెట్టు, నీరు ప్రగతి కార్యక్రమం క్రింద పెద్దయెత్తున 116 రోజులు ఉద్యమం జరుగుతుంది. అందులో భాగంగా చెక్‌డ్యామ్స్ నిర్మాణం గానీ, ఏదైతే 8 మీటర్ల పైబడి ప్రాంతం, 15 మీటర్ల పైబడి ప్రాంతం, 20 మీటర్ల పైబడి భూగర్భ జలాలున్న ప్రాంతాలన్నీ కూడా ఇవాళ గౌరవ శాసన సభ్యులకు ఇస్తున్నాం. జిల్లా కలెక్టర్లకు ఇచ్చాం. మా అధికారులకు పంపిస్తున్నాం. 2018 ఏప్రిల్, మే మాసంలో ప్రతి జిల్లాకు గౌరవ ముఖ్యమంత్రి గారు రాబోతున్నారు. ప్రతి జిల్లాలో నిర్వహించే ఈ జల సంరక్షణ కార్యక్రమంలో వారు భాగస్వామ్యులవుతున్నారు. అందుకనే గౌరవ సభ్యులనందరినీ మీ ద్వారా కోరుతున్నాను.

2.00 PM

పెద్దయెత్తున ఏవైతే బకాయిలున్నాయో, ఆ రూ. 1000 కోట్లు కూడా త్వరలోనే చెల్లిస్తాము. ముఖ్యమంత్రిగారు కూడా ఆదేశాలిచ్చారు. తప్పకుండా నీరు-చెట్టు బకాయిలన్నీ కూడా త్వరలోనే చెల్లిస్తాము. ప్రజలంతా కూడా భాగస్వాములవ్వాలి. ఏవైతే నీటిసంఘాలున్నాయో ఆ సంఘాల సభ్యులు కూడా ఈ రెండు, మూడు నెలలు కష్టపడి పెద్దఎత్తున భాగస్వాములవ్వాలి. జూన్ నెలలో నీటిసంఘాలకు కూడా ఎన్నికలను నిర్వహించబోతున్నాము. ఎందుకంటే, దానికి సంబంధించిన చట్టాలన్నీ కూడా ఈ గౌరవ సభలో మీరు కూడా అనుమతించి మాకు ఆ చట్టాలన్నీ కూడా క్లియర్ చేశారు. ఆ విధంగా జల సంరక్షణ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ కూడా భాగస్వాములవ్వాలని మీద్వారా

అందరినీ కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, శెలవుతీసుకుంటున్నాను.

MR. SPEAKER: Minister for B.C.Welfare.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా, రాష్ట్రంలో సగభాగం బలహీనవర్గాలు ఉన్నాయి. బలహీనవర్గాలు అంటే తెలుగుదేశం పార్టీ , తెలుగుదేశం పార్టీ అంటే బలహీనవర్గాలు. 1983 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కష్టాల్లో, సుఖాల్లో తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్న ఏకైక వర్గం ఏదంటే బలహీనవర్గాలని మనమంతా ఒప్పుకోవాలి. అయితే, దురదృష్టవశాత్తూ గత 10 సంవత్సరాలు రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉండడం, బలహీనవర్గాలు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీకి అవి అండగా ఉంటాయని, లేకలేక ముఖ్యమంత్రిగా అవకాశం వచ్చిందని రాజశేఖరరెడ్డి గారు బలహీనవర్గాలను ఉక్కుపాదంతో అణచివేసిన సంగతిని ఒకసారి మనం గుర్తుచేసుకోవాలి. ఆవిషయాన్ని రాష్ట్రప్రజలకు కూడా తెలియజేయాలి. ఎందుకంటే, ఆ 10 సంవత్సరాలు బడ్జెట్ కేటాయింపుల్లో గానీ, కేటాయించిన నిధులు విడుదల చేయడంలో గానీ, ఖర్చుచేయడంలో గానీ ఆనాడు చాలా నిర్లక్ష్యం చేశారు. అయితే, అదృష్టవశాత్తూ, 2014 సంవత్సరంలో బలహీనవర్గాల ఆశీర్వాదంతో శ్రీ చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత బారువడ్డీతో సహా బలహీనవర్గాలకు నిధులను కేటాయించాము. ఇదేదో ప్రసంగంలో చెప్పడం కాదు, ఇవన్నీ వాస్తవాలు. గత 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రూ. 9497 కోట్లు బలహీనవర్గాలకు కేటాయించి రూ. 8490 కోట్లు రిలీజ్ చేసి రూ. 7815 కోట్లు ఖర్చుచేయడం జరిగింది. ఆ 10 సంవత్సరాల్లో 50 శాతం జనాభా ఉన్నటువంటి బీసీలకు రూ. 7815 కోట్లు ఖర్చుచేశారంటే, సరాసరి చూసుకుంటే ఒక సంవత్సరానికి రూ. 780 కోట్లు ఖర్చుచేశారు. గత మూడున్నర సంవత్సరాలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీ నారా చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో రూ. 15998 కోట్లు బలహీనవర్గాలకు కేటాయించి రూ. 15587 కోట్లు రిలీజ్ చేసి మొన్న ఫిబ్రవరి నాటికి రూ. 12867 కోట్లు బలహీనవర్గాలకు ఖర్చుచేయడం జరిగిందంటే, బలహీనవర్గాలకు తెలుగుదేశం పార్టీకి ఉన్న అవినాభావ సంబంధాన్ని ఒకసారి గుర్తుచేస్తున్నాను. సరాసరి తీసుకుంటే, కాంగ్రెస్ హయాంలో ఒక సంవత్సరానికి బలహీనవర్గాల కోసం రూ. 781 కోట్లు ఖర్చుచేస్తే, గత మూడున్నర సంవత్సరాల్లో తెలుగుదేశం పార్టీ హయాంలో ఒక సంవత్సరానికి రూ. 3216 కోట్లు ఖర్చుచేసినటువంటి విషయాన్ని కూడా ఒకసారి గుర్తుచేసుకోవాలి. అంటే, మేము 400 శాతం అదనంగా బలహీనవర్గాల కోసం ఖర్చుపెట్టాము.

అధ్యక్షా, ఎవరైతే స్కాలర్‌షిప్పుల కోసం దరఖాస్తు చేసుకున్నారో వారందరికీ స్కాలర్‌షిప్పులను శాచ్యురేషన్ మోడ్‌లో మంజూరు చేయడం జరుగుతోంది. గతంలో సంవత్సరాల వారీగా అవి వచ్చేవి

కాదు. అప్పట్లో మూడు లేదా నాలుగు సంవత్సరాల వరకూ బకాయిలు ఉండేవి. మేము మూడు నెలలకు ఒకసారి బకాయిలు లేకుండా స్కాలర్‌షిప్పులను ఇస్తున్నాము. ఇంకా, మరొక అడుగు ముందుకు వేసి ఈసంవత్సరం నుంచి ప్రతినెలా స్కాలర్‌షిప్పులను ఇవ్వాలని ఒక పోర్టల్ పెట్టుకుని ఆ పోర్టల్ ద్వారా మధ్యవర్తులు లేకుండా నేడు స్కాలర్‌షిప్పులు, ఫీజు రీఎంబర్స్‌మెంట్‌ను ఇవ్వడం కోసం ప్రయత్నించడం జరుగుతోంది. ఇ.బి.సి.లకు కూడా గతంలో ఎన్నడూ లేని విధంగా సుమారుగా రూ. 650 కోట్లు ఫీజు రీఎంబర్స్‌మెంటు కోసం చెల్లించాము.

అధ్యక్షా, హాస్టళ్లన్నీ కూడా శిథిలావస్థలోకి వెళ్లాయి. అక్కడ పిల్లలు చాలా అవస్థలు పడుతుంటే హాస్టళ్లన్నీ మరమ్మత్తులు చేయించాము. ఆ హాస్టళ్లలో ఉన్న పిల్లలకు అన్ని విధాలా సహకరించాలని భోజనం కోసం ఖర్చుచేస్తున్న నిధులు సరిపోవడం లేదని అవి కూడా పెంచడానికి నిర్ణయం తీసుకుని హాస్టళ్లన్నీ కూడా బాగా నడుపుతున్నాము. అదేవిధంగా కళాశాల హాస్టళ్ల విషయంలో కూడా చేస్తున్నాము. మన రాష్ట్రంలో 20 గురుకుల పాఠశాలలు బాలురకోసం, 20 గురుకుల పాఠశాలలు బాలికల కోసం మొత్తం 40 గురుకుల పాఠశాలలు ఉన్నాయి. మొన్ననే 9 గురుకుల పాఠశాలలు మంజూరుచేశాము. వాటిలో 6 పాఠశాలలు ఎక్స్‌క్లూజివ్‌గా మత్స్యకారుల పిల్లల గురించి కేటాయించాము. ఈరోజు మన రాష్ట్రంలో ప్రతి ఒక్క నియోజకవర్గానికి ఒక గురుకుల పాఠశాల ఉండాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారి నిర్ణయం మేరకు ఈ సంవత్సరం కూడా 65 గురుకుల పాఠశాలలు మంజూరుచేశాము. ఈ సంవత్సరంలో రాష్ట్రంలో ఉన్న మొత్తం 175 నియోజకవర్గాల్లో ఒక్కొక్క నియోజకవర్గంలో ఒక గురుకుల పాఠశాల చొప్పున ఏర్పాటుచేయడం కోసం ప్రయత్నిస్తున్నామని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలోని బీసీ స్టడీ సర్కిళ్లన్నీ నామమాత్రంగా ఉన్నాయి. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 30 కోట్లు కేటాయించి మళ్లీ ఆ స్టడీ సర్కిళ్లన్నీ పనిచేసే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నాము. విదేశీవిద్య మరియు విద్యోన్నతి కార్యక్రమాలు చాలా బాగా అమలవుతున్నాయి. విదేశీవిద్య పథకం కొన్ని దేశాలకే పరిమితమైందని ఇంకా కొన్ని దేశాలు ఆ పథకంలో చేర్చితే బాగుంటుందని చాలామంది సభ్యులు చెబితే, మొన్ననే ఇంకా కొన్ని దేశాలు కలిపి ఎవరైతే పేదవారు విదేశాల్లో ఇంజనీరింగ్ విద్య గానీ, మెడిసిన్ గానీ, ఎం.బి.ఏ. వంటి మేనేజ్‌మెంట్ కోర్సులు గానీ, ఏ కోర్సు చదువుకున్నా సరే రూ. 10 లక్షలు ఇచ్చి విదేశాల్లో చదువుకునే అవకాశం కూడా మన రాష్ట్ర విద్యార్థులకు కల్పిస్తున్నాము.

అధ్యక్షా, ధనవంతుల పిల్లలు పోటీపరీక్షల కోసం కోచింగ్‌ను ఢిల్లీలో లేదా హైదరాబాదులో తీసుకుంటున్నారు. చాలా మంచి అకాడమీల్లో కోచింగ్ తీసుకుని పోటీపరీక్షలు వ్రాస్తున్నారు. ధనవంతుల పిల్లలు ఎక్కడైతే కోచింగ్ తీసుకుంటున్నారో పేద విద్యార్థులకు కూడా అదే కోచింగ్

సెంటర్లలో కోచింగ్‌ను ఇప్పించి వారిని పోటీపరీక్షలకు పంపించడం కోసం తగిన చర్యలు తీసుకుంటున్నాము.

అధ్యక్షా, ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక బీసీభవన్ కావాలని చాలామంది అడుగుతున్నారు. కొంతమంది మండలానికి ఒక బీసీభవన్ కావాలని అడుగుతున్నారు. అయితే, మొదటి దశలో రూ. 5 కోట్లు కేటాయించి ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌లో అధునాతనమైన బీసీభవన్‌లను నిర్మించాలని పూర్తిస్థాయిలో నిర్ణయం తీసుకున్నాము. ఇప్పటికే 6 జిల్లాల్లో బీసీభవన్‌లను ప్రారంభించడం జరిగింది. మొన్ననే మరో 3 జిల్లాల్లో బీసీభవన్‌ల కోసం స్థలాన్ని కూడా ఏర్పాటుచేయడం జరిగింది. ఈ నెలలోనే రాష్ట్రంలోని 13 జిల్లాల్లో వీలైనంత త్వరగా మంత్రులతో, శాసనసభ్యులతో శంకుస్థాపన చేయించి మొదటి దశలో రూ. 5 కోట్లు ఖర్చుచేసి బీసీభవన్‌లను కూడా నిర్మిస్తామని నేను తెలియజేస్తున్నాను. చాలామంది శాసనసభ్యులు బీసీభవన్‌లను నియోజకవర్గాలకు, మండలాలకు, గ్రామాల్లో కూడా నిర్మించాలని అడుగుతున్నారు. అందువల్ల ఒక పాలసీను తీసుకువచ్చాము. నియోజకవర్గం హెడ్‌క్వార్టర్‌కు రూ. 50 లక్షలు, మండలం హెడ్‌క్వార్టర్‌కు రూ. 25 లక్షలు, గ్రామపంచాయితీకు రూ. 10 లక్షలు కేటాయిద్దామని, బీసీభవన్‌ల కోసం ఎక్కువ నిధులు ఇవ్వడం కోసం ప్రయత్నిస్తున్నాము. ఆ జీవోను కూడా మొన్ననే జారీచేశాము. చాలా మంది శాసనసభ్యుల నుంచి రిక్వెస్ట్‌లు కూడా ఉన్నాయి. ఆ భవనాలు కూడా మంజూరుచేయడానికి అన్ని విధాలా సహకరిస్తాము.

అధ్యక్షా, బీసీ సబ్‌ప్లాన్ నిధులు గత సంవత్సరం రూ. 10 వేల కోట్లు ఖర్చుపెడితే, ఈ సంవత్సరం రూ. 12 వేలకోట్లు కేటాయించడం జరిగింది. మరొక విషయం గుర్తుపెట్టుకోవాలి. అత్యంత వెనుకబడిన కులాలు మన రాష్ట్రంలో 37 కులాలు ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ 37 కులాలకు ఒక్క పైసా కూడా ప్రభుత్వం నుంచి అందలేదు.

2.10 PM

ఈ మధ్యన ముఖ్యమంత్రి గారు ఈ కులాలన్నింటినీ కలిపి మోస్ట్ బ్యాక్ వర్డ్ క్లాసెస్ కిందకు తీసుకు వచ్చి వారికి ఒక ఫెడరేషన్ పెట్టి వారికి కూడా రూ.60కోట్లతో ఆర్థిక సహాయం అందించే కార్యక్ర మాలన్నీ చేస్తున్నాం. అదే విధంగా బీసీ కార్పోరేషన్.. పది సంవత్సరాలు కేవలం ఉద్యోగస్తులు జీతాలు తీసుకోవడం, కాగితాల మీద ఉత్తర ప్రత్యోత్తరాలు జరిపారు తప్ప ఒక్క బీసీకి కూడా ఒక లోన్ ఇవ్వలేదు. ఈ మూడున్నర సంవత్సరాల్లో ప్రత్యేకమైన దృష్టి సారించాము సమస్యలు చాలా ఉన్నాయి మనమైతే చాలా ఆతృతతో పనిచేస్తున్నా బ్యాంకులు సహకరించడం లేదు. బ్యాంకులు సహకరిస్తే ఇంకా మనం ఎక్కువగా మనం ఖర్చుపెట్టడానికి అవకాశం ఉంటుంది. అయినా సరే మొన్ననే ముఖ్యమంత్రి గారు స్టేట్ లెవల్ బ్యాంకర్స్ మీటింట్ పెట్టి ఆ సమావేశంలో ఒక డెసిషన్ తీసుకుని జనవరి నెలలో జరిగిన

జన్మభూమి కార్యక్రమంలో ఒక్క 12వ తేదీనే 1.20 లక్షల యూనిట్స్ ఏకతాటిన ఒకే రోజు బలహీన వర్గాలకు ఇచ్చి చరిత్ర సృష్టించిన విషయాన్ని కూడా ఒక సారి గుర్తు చేస్తున్నాను.

ఏవైతే టార్గెట్స్ ఇచ్చాము, మండలాల వారీగా, నియోజకవర్గాల వారీగా ఎక్కడైతే ఫుల్‌ఫిల్ కావడం లేదో అవన్నీ ప్రత్యేకంగా కలెక్టర్స్‌తో సమావేశం పెట్టి అవన్నీ ఫుల్ ఫిల్ చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం రెండు కొత్త పథకాలకు కూడా శ్రీకారం చుట్టాం. ఒకటి చంద్రన్న పెళ్లి కానుక ఎవరైతే బీసీలు ఉన్నారో వారు పెళ్లి చేసుకోవాలంటే చాలా అవస్థలు పడుతున్నారు. ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రి గారు ఆలోచన చేసి ఉగాది నుండి ఎవరైతే బీసీలు పెళ్లి చేసుకుంటారో పెళ్లి రోజే రూ.35వేలు ఇవ్వడానికి ఈ రోజు ముఖ్యమంత్రి గారు నిర్ణయించారు. అందుకు ఈ బడ్జెట్‌లో వంద కోట్లు కేటాయించాం.

బీసీల్లో చాలా వరకు చేతి, కుల వృత్తులు ఉన్నాయి. వారిని గురించి 2003లో ఆరోజు ముఖ్యమంత్రి గారు ఆదరణ కార్యక్రమం పెట్టారు. చాలా వరకు తక్కువ తక్కువ ఖర్చుతో ఆరోజు పనిముట్లు , పరికరాలు ఇచ్చి వారికి ఆర్థిక సహాయం చేసి అన్నీ విధాల సహకరించారు. పది సంవత్సరాలో ఆదరణ పథకం అటకు ఎక్కించారు. దానిని గురించి మాట్లాడ లేదు. మళ్లా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం రూ.750 కేటాయించాం. మొన్ననే విజయవాడలో బ్రహ్మాండమైన ఎగ్జిబిషన్ నిర్వహించి ఒక సమావేశం పెట్టాం. ముఖ్యమంత్రి గారు మొబైల్ ఎగ్జిబిషన్ పేరుతో ఈ ఎగ్జిబిషన్‌ను ఒక చోటనే కాకుండా మండలాలకు డివిజన్స్‌కు పంపించి ఈ పరికరాలు అన్నీ కూడా ఎవరైతే ఆదరణలో చేతి వృత్తులు కుల వృత్తుల వారు ఉన్నారో వారందరికీ చూపించి ఏదో మనం ఇచ్చినవి వారు తీసుకోవడం కాకుండా వారు నచ్చినటువంటివి వారు సెలక్షన్ చేసుకున్న పనిముట్లను ఇవ్వమని ఆదేశాలు ఇచ్చారు దానికి కూడా ఈ కార్యక్రమం కింద ఈ సంవత్సరం తీసుకుంటున్నామని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

ఈ మధ్యన బీసీలు, కాపులు.. ఒక సమస్య వచ్చింది కాపులను బీసీల్లో చేరుస్తామంటే బీసీలకు అన్యాయం జరుగుతుందని కొంత మంది తప్పుడు ప్రచారం చేశారు. మళ్లా ఒక సారి రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీలు అందరికీ నేను తెలియజేస్తున్నాను. ఏదైతే కాపులను గత శాసనసభలో చట్టం చేశాము అయిదు శాతం రిజర్వేషన్ ఇస్తూ వారికి రాజకీయంగా రిజర్వేషన్లు లేవని చెప్పి ఆ అయిదు శాతం కూడా ఉన్నటువంటి బీసీలకు ఎక్కడా నష్టం లేకుండా వారికి అదనంగా అయిదు శాతం ఇవ్వమని షెడ్యూల్ 9లో పెట్టమని కేంద్రప్రభుత్వానికి పంపించాము. దానివలన బీసీలకు ఎక్కడా కూడా నష్టం జరుగదని మరొక్కసారి ఈ సందర్భంగా మీ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను.

ఈ రోజు ఈ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుంది. గత 2017-18లో రూ.10వేల కోట్లు సబ్ ప్లాన్‌లో పెడితే ఈ సంవత్సరం రూ.12,200 కోట్లు బీసీ సబ్ ప్లాన్‌లో పెట్టాం. గత సంవత్సరం రూ.5,013కోట్లు వెనుకబడిన తరగతుల శాఖకు కేటాయిస్తే ఈ సంవత్సరం రూ.6,213కోట్లు ఈ

సంవత్సరం బడ్జెట్‌లో పెట్టాం. అదనంగా 23శాతం పెట్టాం. చంద్రన్న పెళ్లి కానుకకు రూ.100కోట్లు పెట్టాం ఆదరణ పథకం గురించి రూ.750కోట్లు పెట్టాం ఇంకొక విషయం అధ్యక్షా 11ఫెడరేషన్లు ఉన్నాయి అధ్యక్షా ఏవైతే నాయి బ్రాహ్మణులు కానీ టాడీ ట్యాపర్స్ కాని ఇటువంటివి 11 ఫెడరేషన్స్ ఉన్నాయి. పది సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో రూ.19కోట్లు ఖర్చు పెట్టారు అధ్యక్షా. ఫెడరేషన్స్‌కు పది సంవత్సరాల కాంగ్రెస్ హయాంలో రూ.10కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం రూ.683కోట్లు పది ఫెడరేషన్స్‌కు కేటాయించి ఖర్చు చేయడం జరుగుతుంది. అంటే గత ప్రభుత్వాలకు ఈ ప్రభుత్వానికి తేడా చూడాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ముఖ్యమంత్రి గారు నమ్మకం విశ్వాసంతో ఈ కార్యక్రమాన్ని నాకు అప్పగించారు. నేను కూడా ప్రత్యేకమైన దృష్టి పెట్టి యాభై శాతం ఉన్న బీసీలు పూర్తిగా తెలుగుదేశం పార్టీని ఆదరిస్తున్న వీరికి అన్నీ విధాలా సహాయం చేయడానికి పూర్తి స్థాయిలో కృషి చేస్తాం. అధ్యక్షా గతంలో కేటాయింపులే తప్ప ఖర్చు చాలా తక్కువుగా ఉండేది. ఈ సంవత్సరం ప్రతి పైసా కూడా ఖర్చుపెట్టే పరిస్థితి వచ్చింది. అందువల్లే ఆర్థిక శాఖ మంత్రి గారు బీసీ శాఖ బాగా ఖర్చుపెట్టింది కాబట్టే మళ్లీ 25-27 శాతం అదనంగా నిధులు ఇచ్చారు. ఈ సంవత్సరం కొత్త స్కీమ్స్‌కు కూడా నిధులు ఇచ్చాం. తప్పనిసరిగా ఈ డబ్బులు ఖర్చుపెట్టి బీసీలను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలియజేస్తున్నాను. అదేవిధంగా కాపు కార్పోరేషన్ చాలా మంది కాపులను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. వారి గురించి ఎవరూ పట్టించుకోలేదు. మొన్న ఎన్నికల్లో మాట ఇచ్చాము ఇచ్చిన మాట ప్రకారం కార్పోరేషన్ ఏర్పాటు చేశాం. మొదటి సంవత్సరం ఆర్థిక సమస్యలు ఉంటే రూ.100కోట్లు కేటాయించాము. రెండవ సంవత్సరం రూ.1000 కోట్లు మొన్న రూ.1000 కోట్లు మళ్లీ ఇప్పుడు కూడా రూ.1000 కోట్లు కేటాయించి కాపులను ఆర్థికంగా సామాజికంగా పైకి తీసుకు రావడానికి ఆర్థిక సహాయం అందిస్తున్నాము అధ్యక్షా. అయితే ఇంకొక కొత్త నిర్ణయం తీసుకున్నాం మీ ద్వారా రాష్ట్రంలో ఉన్నటువంటి కాపు సోదరులకు శాసనసభ్యులకు కూడా తెలియజేస్తున్నాం. మొన్నటి వరకు ఫీజు రీయంబర్స్‌మెంట్ కాని స్కాలర్‌షిప్స్ కాని కాపులకు లేకపోతే నేను ఈ శాఖను తీసుకున్న తరువాత ముఖ్యమంత్రి గారికి చెప్పి మొన్ననే జీఓ ఇచ్చాం. ఈ సంవత్సరం నుండి ఎవరైతే కాపు విద్యార్థినీ విద్యార్థులు ఉన్నారో వారికి స్కాలర్‌షిప్స్, ఫీజు రీయంబర్స్‌మెంట్ కూడా ఈ సంవత్సరం ఇస్తున్నామని తెలియజేస్తున్నాను. వారికి కూడా జిల్లా కేంద్రాలో రూ.5.00 కోట్లు ఖర్చుతో కాపు భవనాలను నిర్మించేందుకు నిర్ణయం చేశామని వారికి తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి రెండే రెండు కులాలు అధ్యక్షా. ఒకటి పేద వాడు రెండు ధనవంతుడు ఏ కులంలోనూ అయినా సరే ఉన్న పేద వానికి ఆర్థిక సహాయాన్ని అందించాలి.

వారికి కూడా స్వతంత్ర ఫలాలు అందించాలని ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకుని కాపులను గురించి కాపు కార్పోరేషన్ పెట్టాము. బ్రాహ్మణులను గురించి బ్రాహ్మణ కార్పోరేషన్ పెట్టాము. ఎవరైతే వైశ్యాస్ ఉన్నారో వారికి కూడా మొన్ననే రూ.30కోట్లు కేటాయించాం వారికి కూడా ఒక కార్పోరేషన్ ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి గారు సూత్ర ప్రాయంగా అంగీకరించారు. ఇవన్నీ కాకుండా ఇంకొక

నిర్ణయం కూడా ముఖ్యమంత్రి గారు తీసుకున్నారు. మొన్ననే చాలా మంది సభ్యులు చెప్పారు వీళ్లంద రకూ చేస్తున్నారు ఇంకా కొన్ని కులాలు ఉన్నాయి నేను ఆ కులాల పేర్లు చెప్ప అవసరం లేదు ఆ కులాల్లో కూడా పేదవారు ఉన్నారు వారికి కూడా న్యాయం చేయడంటే ముఖ్యమంత్రి గారు ఎకనామికల్లీ బ్యాక్వ ర్డ్ (ఈబీసీ) అని చెప్పి వారికి కూడా ఒక కార్పోరేన్ పెట్టి ఎవరైతే మిగిలిన కూలాల్లో ఉండే పేదవారికి కూడా ఈ సహాయాలు అందించడానికి ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఆ కార్యక్రమం కూడా తీసు కుంటున్నాం.

తప్పనిసరిగా పేదరికమే పరమావదిగా తీసుకుని పేదరికమే ప్రాధాన్యతగా తీసుకుని ఏ కులంలో ఉన్నా సరే పేదవాడిని న్యాయం చేయాలి పేదవాడికి స్వతంత్ర ఫలాలు అందాలని ఈ ముఖ్యమంత్రి అందరికీ న్యాయం చేయాలని అందుకు ఈ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఈ సంవత్సరం ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ఆర్థిక శాఖా మంత్రి గారి బీసీలకు అదనంగా డబ్బులు కేటా యించారు. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీ వర్గాల తరఫున ముఖ్యమంత్రి గారిని ఆర్థిక శాఖా మంత్రి గారిని అభినందిస్తూ, ఈ రోజు ఏదైతే డిమాండ్స్ ఉన్నాయో ఆ డిమాండ్లను సభ్యులందరూ ఏకగ్రీ వంగా ఆమోదించమని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ ఫర్ అగ్రికల్చర్..

శ్రీ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి (వ్యవసాయ శాఖామంత్రి): అధ్యక్షా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో రైతాంగం ముందుకు పోతున్నారు. రైతు సంక్షేమం కోసం రైతే ముందు అని మన ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా దీనికి ప్రాధాన్యతను ఇస్తున్నారు. దీనివలన గత మూడున్నర సంవత్సరాల్లో బయట రాష్ట్రాల కంటే వ్యవసాయ రంగంలో పెద్ద ఎత్తున ప్రగతి సాధిస్తున్నాం దానికి ఉదా హరణ ఏమిటంటే ఈ మొదటి ఆరు నెలలులో 25.60 శాతం వృద్ధి రేటు సాధించడం మిగతా రాష్ట్రాల అన్నింటి కంటే మనం ముందున్నాము అనేది దేశంలో 2 శాతం ఉంటే మనం 25.06 శాతం గా ఈ రోజు గ్రోత్ రేటు సాధించుకున్నాం.

2.20PM.

దాంట్లో కూడా ఒకసారి చూసుకుంటే మత్స్య శాఖ 42.73శాతం, ఉద్యానశాఖ 18. శాతం, వ్యవసాయ శాఖ 17.44శాతం, పశుసంవర్ధకం 13.68 శాతం మనం సాధించుకున్నాము. అనేక పంటల్లో మనం ముందున్నాం. ఈరోజు మొక్కజొన్నలో ద్వితీయ స్థానంలో, వరిలో మూడవ స్థానంలో, పత్తి, చెరకులో నాల్గవ స్థానంలో ఉన్నాం. హార్టీకల్చర్లో అన్నింటికంటే మనం ముందు ఉన్నామని నేను తెలియజేస్తున్నాను.

ఈరోజు పంటల దిగుబడి పెరుగుతోంది. విస్తీర్ణం కూడా పెరుగుతోంది. వాటికి కావలసిన మార్కెటింగ్ సౌకర్యం కూడా కల్పించి, పంటకు గిట్టుబాటు ధర లేనప్పుడు Minimum Support Price (MSP) తో మనం రైతులను ఆదుకొంటున్నాము. గత 5 సంవత్సరాలలో 2014-15కు ముందు కేవలం రూ.385 కోట్లు ప్రభుత్వం ఖర్చు పెట్టి 1,15,000 మెట్రిక్ టన్నులు మాత్రమే ఆ ప్రభుత్వంలో 5 సంవత్సరాల్లో రైతులు పండించిన ఉత్పత్తులను ప్రొక్యూర్ చేయటం జరిగింది. Whereas ఈ మూడున్నర సంవత్సరాల్లో మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.2,187 కోట్లు ఖర్చు చేసి 7,51,450 టన్నులు ప్రొక్యూర్‌మెంట్ రికార్డు స్థాయిలో సాధించాము. అయితే ఈరోజు కేంద్రప్రభుత్వం...

ఇప్పుడు ఉదాహరణకు 45,000 టన్నుల కందులు కొనమని కేంద్రప్రభుత్వం చెప్పింది. అంతకు మించి కొనలేమంది. మళ్లీ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒకటికి రెండు సార్లు వాళ్లని అభ్యర్థిస్తే 12,000 టన్నులు పెంచింది. ఈరోజు మన ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం తీసుకున్నారు. ఒక లక్ష మెట్రిక్ టన్నుల కందులు నాఫెడ్ సపోర్ట్ ఉన్నా లేకపోయినా రైతులను ఆదుకునే విషయంలో మీరు ముందుకుపొండి, ప్రతీ రైతు 25 క్వింటాళ్లు కందులు తెస్తే మీరు కొనండీ అని చెప్పడం జరిగింది. ఈరోజు వేరుసెనగ, అదేవిధంగా శనగ కూడా రెండు లక్షల టన్నులు మనం కొనటానికి నిర్ణయం తీసుకున్నాం. ఆల్‌రెడీ 20,000 టన్నులు కొనుగోలు చేయటం జరిగింది. వేరుసెనగ అయినా, కందులు అయినా, సెనగ అయినా, మినుములు అయినా, లాస్ట్ ఇయర్ పసుపు, మిరపకు మనం సపోర్ట్ ఇచ్చినా, ఈరోజు నెల్లూరులో ప్యాడీ ఎప్పటికప్పుడు ప్రొక్యూర్‌మెంటు యధావిధిగా జరిగిపోతుంది. ఈవిధంగా రైతులను ఆదుకునేదాంట్లో మనం ముందున్నాం.

అదేవిధంగా రైతులకు కూడా టెక్నాలజీ ఉపయోగపడాలనే ఉద్దేశంతోనే e-crop booking system ను మనం introduce చేశాం. అందువలన తేలికగా రాష్ట్రంలో ఏ రైతు అయినా సరే ఒకసారి ఆధార్ నంబరును ఎంటర్ చేస్తే ఫలానా రైతు, ఫలానా సర్వే నంబరులో ఇంత ఎక్స్‌టెంట్‌లో ఈ పంట వేశాడనే సిస్టాన్ని ఈరోజు మనం అడాప్ట్ చేసుకున్నాం. దానిని బేస్ చేసుకుని రైతులకు అందించాల్సిన ఇన్‌పుట్స్ కానీయండి, సబ్సిడీలు కానీయండి ఇవన్నీ కూడా ఆన్‌లైన్లో మనం తెలుసుకునే పరిస్థితి ఈ రాష్ట్రంలో మనం తెచ్చుకున్నాం.

అది ఒక్కటే కాకుండా భూసార పరీక్షలు కూడా. భూసార పరీక్షల్లో దేశంలో మనం ముందు ఉన్నామని చెప్పి ఈ సభ ద్వారా నేను ధైర్యంగా చెప్పగలుగుతున్నాను. ఈరోజు మూడు దశల్లో, మొదటి విడతలో 54,00,027మందికి భూసార పరీక్షల సర్టిఫికేట్లు మనం ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా

సెకెండ్ ఫేజ్‌లో 10,11,000 పత్రాలు రైతులకు అందజేశాము. దానిని కూడా Bill and Melinda Gates Foundation తో మనం టయ్యప్ చేశాము. శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా మనం కేవలం ఇప్పుడు మట్టిని తీసుకుని దానిని పరీక్షలు చేస్తున్నాం. కొత్త టెక్నాలజీ Bill and Melinda Gates Foundation, ఆఫ్రికా దేశంలో ఏదైతే వాడుతుందో మనదేశంలో కూడా ఆ సిస్టాన్ని ఇంట్రడ్యూస్ చేయడానికి వాళ్లతో మనం టయ్యప్ చేసుకున్నాం.

అదేవిధంగా సాయిల్ హెల్త్ కార్డులు ఏవైతే ఉన్నాయో, వాటిని బేస్ చేసుకుని లోపాలు ఏవైతే ఉన్నాయో, వాటిలో కూడా ఫస్ట్ టైం ఆంధ్రప్రదేశ్ ఉంది. ఏ రాష్ట్రంలో లేని విధంగా micronutrients 100%, మనం సబ్సిడీ కింద సూక్ష్మ పోషక పదార్థాలు ఇవ్వడంలో కూడా ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకున్నారు. దాదాపు రూ.80 కోట్లు లాస్ట్ ఇయర్ పెట్టి జింక్ సల్ఫేట్, జింక్‌బోరాన్ వీటన్నిటికీ కూడా 100 శాతం మనం సబ్సిడీ పెంచిన విషయాన్ని మీద్వారా తెలియజేస్తున్నాను.

విత్తనాల సరఫరా విషయంలో రాజీ లేకుండా చేసుకుంటూ పోతున్నాం. రాయలసీమలో ఈ కరవు ప్రాంతాల్లో కరవు వచ్చిన సందర్భంలో 100 శాతం ఫ్రీగా కూడా మనం రూ.25.31కోట్లు ఖర్చుపెట్టి 31,595 క్వింటాళ్లు micronutrients 100% ఉచితంగా ఇచ్చాం. మొదటిసారి 100 శాతం ఇచ్చాము. ఈరోజు ఈ కరవు ప్రాంతాల్లో విత్తనాలు కూడా నూరు శాతం మనం సరఫరా చేయటం జరిగిందని చెప్పి నేను తెలియజేస్తున్నాను.

ఈరోజు మెగాసీడ్ పార్క్ కూడా అందరికీ తెలిసిన విషయమే. ముఖ్యమంత్రిగారు శంకుస్థాపన చేశారు. ఆ కార్యక్రమం కూడా ముందుకుపోతుందని చెప్పి తెలియజేస్తున్నాను. ఈ బడ్జెట్‌లో రూ.100కోట్లు మనం కేటాయించుకున్నాము. వ్యవసాయ రుణాల్లో కూడా మనం ముందున్నాం. 2017-18వ సంవత్సరంలో ఈ ఖరీఫ్‌లో 97 శాతం రుణాలు రైతులకు అందించగలిగాం. ఈ దీర్ఘకాలిక రుణాల్లో 75 శాతం వాళ్లు గ్రౌండ్ చేశారు. అది కూడా మొన్న SLBC meeting లో 100 శాతం రీచ్ అయ్యేదానికి చర్యలు తీసుకోమని ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇవ్వటం జరిగిందని తెలియజేస్తున్నాను.

అయితే వచ్చేదంతా ఏంటంటే కౌలు రైతులు వాళ్లు పొలం కౌలుకు ఇచ్చి, ఆ పెట్టుబడి పెట్టి బెనిఫిట్స్ వాళ్లకు రావటం లేదు. స్వల్ప వడ్డీతో రుణాలు రావటం లేదు, ఇన్‌పుట్ సబ్సిడీ రావటం లేదు, విత్తనాల సబ్సిడీ రావటం లేదు అని అంటున్నారు. భూమి యజమానుల పేరు మీద ఉంది, ఇక్కడ వీళ్లు కష్టపడి పనిచేస్తున్నారనే ఉద్దేశంతో మొదటిసారి మనం Loan Eligibility Certificates (LECs)

ఇస్తున్నాం, COCs ఇస్తున్నాం. అందుకనే చరిత్రలో 7,60,000 మంది కౌలు రైతులకు రూ. 2,692 కోట్లు ఇచ్చాం. అంతకుముందు రూ.100 కోట్లు, రూ.150 కోట్లు, రూ.200 కోట్లు దాటని మొత్తాన్ని ఈరోజు రూ.2,692 కోట్లు మనం కేటాయించుకున్నాం. ఈ యాంత్రీకరణ విషయంలో కూడా ఈ సంవత్సరం మనం mechanisationలో ముందుకుపోతున్నాం.

రైతురథంలో మాగ్జిమమ్ 12,800 పైగా ట్రాక్టర్లను, పెద్ద ట్రాక్టర్లు, చిన్న ట్రాక్టర్లు, రోటవేటర్స్ కలిపి ఈరోజు రైతాంగానికి మనం అందజేశాము. Harvesters, Transplanters, రోటవేటర్స్ ఇవన్నీ, ఏమి అడిగితే వాటన్నిటినీ కూడా యంత్రాలను మనం సబ్సిడీ రూపంలో ఇస్తున్నాము. ఇది లాస్ట్ ఇయర్ రూ.146.63 కోట్లు ఉంటే ఈ సంవత్సరం రూ.258.16 కోట్లు దీనికి కేటాయించిన విషయాన్ని మీద్వారా తెలియజేస్తున్నాను.

మొన్న మనం Agriculture Business Entrepreneurs ను పిలిచాము. అంటే స్టార్టప్స్.. ఎవరైనా వ్యవసాయరంగానికి అనుబంధ పనిముట్లు, యంత్రాలు తయారుచేసే పరిశ్రమలు పెడతామంటే వాళ్లని ప్రోత్సహించడానికి విజయవాడలో one day Summit పెట్టాము. దాంట్లో 11 సంస్థలు రూ.148 కోట్లతో drip & sprinklers వాటి manufacturing units ముందుకొచ్చాయి. అదేవిధంగా రెండు Agri related industries నెల్లూరులో రూ.275 కోట్లతో పెట్టేదానికి ముందుకువచాయన్న విషయాన్ని నేను తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఈరోజు మనం ఫస్ట్ టైం, పట్టిసీమ వల్ల అడ్వాన్స్‌డుగా కృష్ణా, ప్రకాశం బ్యారేజీ కింద జులై నెలలోనే నార్లకు నీళ్లు ఇచ్చే పరిస్థితి తెచ్చాం. గోదావరి డెల్టాలో కూడా జూన్ 1వ తేదీకే నీళ్లు విడుదల చేశాం. అందువల్ల ముందుగా ప్రాజెక్టులు పెట్టే పరిస్థితి కూడా తెచ్చిన విషయాన్ని నేను తెలియజేస్తున్నాను. ఈరోజు మనం కరవు నివారణకు ప్రత్యేకమైన ప్రణాళిక ఏర్పాటుచేసుకున్నాము.

ఈ విత్తనాల సరఫరా విషయంలో, ఉచితంగా విత్తనాలు ఇవ్వటంలో గాని, అదేవిధంగా Andhra Pradesh Drought Mitigation Project (APDMP) ఈరోజు 5 జిల్లాల్లో అంటే రాయలసీమ ప్లస్ ప్రకాశం జిల్లాలకు 5 సంవత్సరాల్లో రూ.1042 కోట్లు... International Fund for Agricultural Development (IFAD) కూడా మనకు రూ.528 కోట్లు నిధులు ఇచ్చింది. దానికి మనం మ్యాచింగ్‌గా NREGS గాని, స్టేట్ ఫండ్స్ గాని కలిపి రూ.1042 కోట్లతో ఈరోజు Andhra Pradesh Drought Mitigation Project (APDMP) "ఆంధ్రప్రదేశ్ కరవు నివారణ ప్రాజెక్టు"ను కూడా మనం మొదలుపెట్టామని చెప్పి నేను మీకు తెలియజేస్తున్నాను. అదేవిధంగా Andhra Pradesh Integrated

Irrigation & Agriculture Transformation Project రూ.1600 కోట్లతో రెండు లక్షల మంది రైతు కుటుంబాలకు ఖర్చు పెట్టేందుకు, చెరువుల అభివృద్ధికి, ఫైనల్‌గా ఈ రూ.1600 కోట్లల్లో వ్యవసాయరంగానికి రూ.450 కోట్లు, అదేవిధంగా 1211 చెరువు ప్రాంతాల ఆయకట్టులోని 1,47,000 హెక్టార్ల వ్యవసాయ భూమికి లబ్ధి చేకూర్చే విధంగా, overall గా రూ.1600 కోట్లతో ఈ Andhra Pradesh Integrated Irrigation & Agriculture Transformation Project కూడా మనం implement చేస్తున్నాం. దీనికి World Bank funding చేస్తుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

2.30 PM

ఇంకా మనం అనేక కొత్త కొత్త పద్ధతులను తీసుకొచ్చాం. రెయిన్ గన్స్ గానీ, ఇతర రాష్ట్రాల కంటే మనం ముందున్నాం. ప్రకృతి వ్యవసాయం, natural farming and organic farming విషయంలో ఈరోజు 399 క్లస్టర్స్ పెట్టాం. 1,63,000 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాం. దీనికి బయట నుంచి, ఇతర దేశాల నుంచి ఇంటర్నేషనల్ సంస్థలు కూడా ముందుకు వచ్చాయి. Azim Premji Rs.100 crores 5 years ఈ ప్రాజెక్ట్ ఖర్చుపెట్టడానికి వచ్చారు. మొదటి సంవత్సరం ఆల్‌రెడీ రూ.20 కోట్లు రిలీజ్ చేశారు. United Nations Environment Programme (UNEP), International Fund for Agricultural Development (IFAD) అనేక సంస్థలు సేంద్రీయ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయాలను చూసి వాళ్లు ముందుకు రావడం జరిగింది. UNEP & ZBNF Office Vijayawada, Guntur లో ఉందో అందులో మాకు ఒక వింగ్ కావాలని, మా సిబ్బంది ఇక్కడ ఉండి ప్రాజెక్ట్‌ను ప్రోత్సహించే దానికి అడిగారు కనుక వాళ్ల సిబ్బంది ఉండడానికి ఒక పోర్షన్‌ను అలాట్ చేశామని తెలియజేస్తున్నాను.

ఉద్యానవన శాఖ గురించి చెప్పాలంటే ఈరోజు దాదాపు 41 లక్షల ఎకరాల్లో హార్టీకల్చర్ పంటల విస్తీర్ణం ఉంది. అందులో 245 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి మనకు వస్తుంది. సంతోషించాల్సిన విషయం ఏమంటే ఆంధ్రప్రదేశ్‌లో మిరప, కోకో, నిమ్మ, ఆయిల్‌పాం, బొప్పాయి, టమోటా ఉత్పత్తిలో భారతదేశంలో మనం మొదటి స్థానంలో ఉన్నాం. జీడి మామిడి, మామిడి, బత్తాయి ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉన్నాం. సుగంధద్రవ్యాలలో దేశంలో మొదటి స్థానంలో ఉన్నాం. అందుకే ముఖ్యమంత్రి అగ్రికల్చర్ కంటే హార్టీకల్చర్‌లో రైతాంగానికి అదనంగా ఆదాయం ఉంటుందనే ఉద్దేశంతో 41 లక్షల ఎకరాల నుంచి కోటి ఎకరాలకు టార్గెట్ పెట్టుకోండని ముఖ్యమంత్రి గారు చెప్పారు.

ఈరోజు 2017-18లో 18 శాతం మొదటి త్రైమాసికంలో గ్రోత్ రేటు తీసుకున్నాం. 2018-19 లో 25 శాతం జీవీఏకి టార్గెట్‌గా పెట్టుకున్నాం. హార్టీకల్చర్ రైతులకు 2018-19 లో బడ్జెట్ రూ.1,517.88 కోట్లు కేటాయించామని తెలియజేస్తున్నాను. రుణ ఉపశమనంలో దాదాపు 2,23,000 మంది పండ్ల తోటల రైతులకు రూ.384.47 కోట్లు ఇవ్వడం జరిగింది. Overall debt redemption లో రూ.14,300 కోట్లు ఆల్‌రెడీ మూడు దఫాల్లో రైతులకు ఇచ్చాం. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.4,100 కోట్లు నాల్గవ ఇన్‌స్టాల్‌మెంట్ కోసం రైతు రుణ విముక్తి పథకంలో కేటాయించుకున్నాం. గౌరవ శాసనసభ్యులకు తెలియజేస్తున్నాను. ఇవి కొన్ని జిల్లాల్లో జరిగినాయి. కొరవ జిల్లాల్లో తేదీ ఇచ్చి, శాసనసభ సమావేశాలు అయిన తరువాత ఫిర్యాదుల దినం ఆలస్యం లేకుండా ప్రారంభిస్తాం. ఏ జిల్లాల్లోనైనా రైతులు కొన్ని బ్యాంకులల్లో సిబ్బంది పొరపాట్ల వల్ల, జరిగిన లోపాల వల్ల, వాటన్నింటినీ రెక్టిఫై చేసుకుంటూ వస్తున్నాం. ఇప్పటివరకు తొమ్మిది లక్షల ఫిర్యాదులు వస్తే, ఆ మిస్టేక్స్‌ను రెక్టిఫై చేసి ఇంచుమించు రూ.600 కోట్లు రైతుల ఖాతాల్లో ట్రాన్స్‌ఫర్ చేసిన విషయాన్ని నేను తెలియజేస్తున్నాను.

ఇన్‌పుట్ సబ్సిడీ విషయానికి వచ్చినపుడు ఇప్పటికీ మూడున్నర సంవత్సరాల్లో మూడువేల చిల్లర కోట్ల రూపాయలు ఇన్‌పుట్ సబ్సిడీని రైతులకు ఇచ్చాం. గత సంవత్సరం రూ.1,900 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చిన విషయాన్ని నేను తెలియజేస్తున్నాను. ఇందులో Weather Based అంటే వాతావరణ ఆధారిత ఇన్సూరెన్స్, ఉదాహరణకు వేరుశెనగకు రూ.6,800 ఉంటే దానికి ఇన్‌పుట్ సబ్సిడీ హెక్టారుకు రూ.15,000 ముఖ్యమంత్రి గారు నిర్ణయించి సహాయం చేయడం జరిగింది. అదేవిధంగా ఇరిగేటెడ్ ఏరియాల్లో హెక్టారుకు రూ.13,500 ఉంటే దానిని హెక్టారుకు రూ.15,000 నిర్ణయం చేసి ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తున్నాం. Maximum State Government Funds add చేసి ఇస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం ఉంటే, అలా కాకుండా, మనం కొన్ని సార్లు కేంద్ర ప్రభుత్వం కంటే ఎక్కువ నిధులు ఖర్చుపెడుతున్నామని తెలియజేస్తున్నాను.

కూరగాయలు, పూలు ఉత్పత్తి పెంచడానికి 4,50,000 చదరపు మీటర్లల్లో Poly Houses, Shade Net Houses లను ప్రోత్సహిస్తున్నాం. పందిళ్లు, తీగ జాతి కూరగాయలు, Trellis ద్వారా tomato, mulching ద్వారా కూరగాయల సాగు వంటి నూతన పద్ధతుల ద్వారా ఉత్పత్తిని 35 శాతం, రైతు నికర ఆదాయాన్ని 35 శాతం పెంచడానికి కూడా మనం ప్రోత్సహిస్తున్నామని తెలియజేస్తున్నాను. ఉదాహరణకు మనం తీసుకుంటున్న చర్యలలో post harvesting losses తగ్గించడానికి కోత అనంతరం నష్టాలు తగ్గించడానికి ఇంచుమించు 45,000 టన్నుల సామర్థ్యం కలిగిన కోల్డ్ స్టోరేజ్

గోడౌన్స్, అదేవిధంగా48,000 టన్నుల ప్యాకింగ్ సామర్థం కలిగిన Pack Houses, 24,000 టన్నుల ప్యాకింగ్ సామర్థం కలిగిన పండ్లను మాగపెట్టడానికి గదులు, 4,200 టన్నుల సామర్థం కలిగిన మిని ప్రాసెసింగ్ యూనిట్లు కూడా మనం ఏర్పాటు చేస్తున్నాం. రైతులకు సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహించాం. ఈ సామర్థ్యం కూడా ఏర్పాటు చేసేదానికి మనం కృషి చేశామని నేను తెలియజేస్తున్నాను.

అదేవిధంగా PPP-IHD ఉత్పత్తిదారుల సంఘాల భాగస్వామ్యంతో Public, Private Partnership Integrated Horticulture Development ను అమలు చేస్తూ ఉత్పత్తి, నాణ్యతా ప్రమాణాలు పెంచడానికి రూ.385.55 కోట్ల ప్రాజెక్ట్ విలువలతో ప్రతిపాదనలను కూడా తయారుచేశాం. వాటిని కూడా త్వరగా అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాం.

విజయవాడ, విజయనగరంలో ఈ Pack Houses ద్వారా అక్కడ ఉత్పత్తి అయిన మల్లెపూవుల్ని దుబాయ్‌కు, మొదటిసారిగా ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి సువర్ణరేఖ మామిడి దక్షిణ కొరియాకు ఎక్స్‌పోర్ట్స్ చేస్తున్నాం. కడప, అనంతపూర్ జిల్లాల్లో 2,100 మెట్రిక్ టన్నుల అరటిపండ్లు ఇరాన్, ఇరాక్, గల్ఫ్ దేశాలకు మనం ఎగుమతి చేస్తున్నాం.

ప్రకాశం జిల్లాలో త్రిపురాంతకం, గుంటూరు జిల్లాలో వినుకొండ ప్రాంతాలలో రక్షిత సేద్య సమూహాలను ఏర్పాటుచేశాం. ఐటీసీ వాళ్ల భాగస్వామ్యంతో మార్కెట్ సౌకర్యం కూడా కల్పిస్తున్నాం. తూర్పు గోదావరి జిల్లాలో కొబ్బరి ప్యాక్ హౌసెస్‌లు, coconut Dehusking and drawings units, కర్నూలు జిల్లాలో ఉల్లి నిల్వ కేంద్రాలను కూడా మనం ఏర్పాటుచేస్తున్నామని తెలియజేస్తున్నాను.

ఈవిధంగా హార్టీకల్చర్‌లో Micro Irrigation Project (MIP) క్రింద బిందు, తుంపర్ల సేద్యంలో మనం ముందున్నాం. దాదాపు 23 లక్షల ఎకరాల్లో Drip and Sprinklers Culture Micro Irrigation లో మనం ముందుకు పోతున్నాం. దేశంలో బిందు సేద్యంలో మనం మొదటి స్థానంలో ఉన్నాం. తుంపర్ల సేద్యంలో గుజరాత్ తరువాత మనం రెండవ స్థానంలో ఉన్నామని తెలియజేస్తున్నాను. దానికోసం కేంద్ర ప్రభుత్వం రూ.420 కోట్లు కేటాయించింది. మనం రూ.720 కోట్లు, మొత్తం కలిపి రూ1,140 కోట్లు ఎంఐపీ క్రింద, ఎంతమంది రైతులొచ్చినా ఈ Drip Irrigation లో చాలా ఎక్కువగా నిధులను ఖర్చు పెడుతున్నాం. వారికి గరిష్టంగా సబ్సిడీలు కూడా ఇస్తున్నామని తెలియజేస్తున్నాను.

ప్రజాప్రతినిధులు, వారి వారి నియోజకవర్గాల్లో ఉన్న రైతాంగానికి సహాయంచేసి, సబ్సిడీలు వంద శాతం అందేలా చూడాలి. ఎస్సీలకు వంద శాతం సబ్సిడీలు ఇస్తున్నాం. మిగతా చిన్న రైతులకు 90 శాతం ఇస్తున్నాం, మిగతా పెద్ద రైతులకు, వేరే కులాల్లో ఉన్న రైతులకు 70 శాతం ఇస్తున్నాం. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం.

2.40PM

ఈదేశం మొత్తంలో ఈ పట్టుదారం ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ రెండవస్థానంలో ఉంది. ఒక ఎకరా సెరికల్చర్ చేస్తే రూ.1,25,000 నికర ఆదాయం వస్తుంది. దాంట్లో మన లక్ష్యం ఏమిటంటే 2018-19 సంవత్సరానికి 10వేల ఎకరాల్లో మల్బరీ తోటలు నాటేందుకు 52600మెట్రిక్ టన్నుల పట్టుగూడుని ఉత్పత్తి చేయాలని 7195మెట్రిక్ టన్నుల పట్టు దారాన్ని ఉత్పత్తి చేయాలని, 939.74కోట్ల విలువైన జివిఏ స్థూల ఆదాయానికి మనం టార్గెట్‌గా పెట్టుకున్నాం. 2018-19 పట్టు పరిశ్రమల శాఖకి రూ.175.12కోట్లు ఈరోజు బడ్జెటులో మనం కేటాయించుకున్నాం. ఫైనల్‌గా ఈనాడు మనం ఈ మూడున్నర సంవత్సరాల్లో enormous changes తెచ్చాం. రైతాంగానికి నాణ్యత కలిగిన విత్తనాలను సరఫరా చేయడం కోసం మెగా సీడ్ పార్కుని శంఖుస్థాపన చేశాం, ఆ కార్యక్రమం మొదలైపోయాయి, దానిని demonstration plots కూడా మొదలు పెట్టాం. విత్తనాల దగ్గర నుంచి మైక్రో న్యూట్రియన్స్ వాళ్లు పండించిన ఉత్పత్తులు కొనుగోలు చేసేదాంట్లో నాఫెడ్ కేంద్రప్రభుత్వం అన్ని విధాలా సహకరించక పోయినా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ముఖ్యమంత్రి గారు ఎక్కడైనా ప్రాబ్లం వస్తే అక్కడ సహకరించే విధంగా ఉదాహరణకు లాస్ట్ ఈయర్ మే జూన్‌ల్లో మామిడి, పండ్ల తోటలు, చీనిచెట్లు ఉండే దగ్గర మొత్తం ఎండిపోయే పరిస్థితి వచ్చింది, మళ్లీ ఆ మొక్క వేసి ఆ ఫలితం రావాలంటే నాలుగు సంవత్సరాలు వస్తుందంటే రైతులు వచ్చి చెప్పినప్పుడు కడప, అనంతపురం, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు వందకోట్ల రూపాయలు మనం కేటాయించాం. ట్యాంకర్లు పెట్టి మీరు నీళ్లు తొడుకోవాలని 80శాతం ప్రభుత్వం ఫ్రీగా ఇచ్చింది, 20శాతం రైతులను పెట్టుకోమని అన్నాను. అట్లా ఎక్కడ రైతు సమస్య ఉందంటే అక్కడ మనం ముందు ఉన్నామని తెలియజేస్తున్నాను. ఫస్ట్ ఇండిపెండెంట్ ఇండియాలో ఈ డెబ్భై సంవత్సరాల చరిత్రలో రాష్ట్ర ప్రభుత్వం నిధుల నుంచి debt redemption లో రూ.24500కోట్లు ఈరోజుకి రూ.14500కోట్లు పది శాతం వడ్డీతో ఇస్తున్నాం. మూడవ ఇన్‌స్టాల్‌మెంట్ రూ.3600కోట్లు అంచనా వేశాం. నాల్గవ ఇన్‌స్టాల్‌మెంట్ పదిశాతం వడ్డీ కలిపి రూ.4100కోట్లు ఈరోజున ఇస్తున్నాం. కొంతమంది రోడ్లమీద తిరిగేవారు, శాసనసభకి రానివారు, రైతు కష్టాలు తెలియనివారు, పుట్టుకతో విదేశాల నుంచి తెచ్చి చాలా విలాసవంతమైన భవనాలు చిన్న కుటుంబానికి లక్షా పదివేల చదరపు అడుగుల

భవనాలు 29ఎకరాల్లో ఇక్కడ, హైదరాబాదులో అన్ని ప్రాంతాల్లో పదవీ రాగానే ఎక్కడినుంచో ఊడిపడి పోతే వేల కోట్లు, వాళ్లకు ఏమి కష్టాలు తెలుస్తాయంట... ఏవిషయంలో రైతులకు మీరు ఏమి చేశారు. ప్రతీ రోజు మాట్లాడితే రైతుని మోసం చేశామంటే రూ.14300కోట్లు crisis లో ఉన్న ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంట్ నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం నుంచి డబ్బులు ట్రాన్స్ఫర్ చేసింది. దాంట్లో ఒక్క తెలుగు దేశం రైతులు ఉండరా, అమౌంట్ మనం వాళ్ల అకౌంట్ల్లోకి ట్రాన్స్ఫర్ చేస్తున్నాం, ఇవి అమౌంట్ డ్రా చేసి పంపకం కాదని, ఇవన్నీ వాస్తవం కాదా అని నేను అడుగు తున్నాను. ఈరోజు ఇన్పుట్ సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఫిక్స్ చేసింది రూ.6800 per hectare whether based input subsidy కి పెడితే మనం 15వేల రూపాయలు ఇచ్చేది కంటికి కనిపించడం లేదా అని అడుతున్నాను. రెండు గంటలు, మూడు గంటలు కరెంటు ఇవ్వలేని దిక్కులేని పరిస్థితి నుంచి ఏడు గంటలు డే టైం ఇస్తున్న విషయం మీకు కనిపించలేదా... ఏ విషయంలో పక్కన ఉన్న రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణా, కర్నాటక,తమిళనాడు, కేరళ, సౌత్ ఇండియాలో ఉండే ఇతర రాష్ట్రాల కంటే ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు రైతులకి మెరుగైన సేవలు అందిస్తున్నామా లేదా అని మీకు దమ్ముంటే వివరాలు చెప్పండీ అంతేగానీ ఊరికే ఊకదంపుడు ఉపన్యాసం రైతులకు అన్యాయం ఏమి చేశారంటే ... ఏమి చేశారని చెప్పాలి... శాసనసభకు వచ్చి ఉంటే చెప్పి ఉండేవాళ్లం ప్రతి పక్ష నాయకుడుకి వినే ఓపిక ఉంటే, అర్థం చేసుకునే ఓపిక ఉంటే ఈ వేదికపైన చెప్పి ఉండేవాళ్లం. శాసనా లు చేయాల్సినవాళ్లు, చట్టాలు చేయాల్సిన వాళ్లు, ప్రజల యొక్క సమస్యలకు అత్యున్నతమైన వేదిక, ఒక సారి ప్రజలు నిన్ను ఎన్నుకొని పంపించినప్పుడు నేను ఆ శాసనసభకు పోను అన్నప్పుడు, ఎందుకు ప్రజలు నీకు ఓటు వేయాలి? నువ్వు ఎందుకు శాసనసభ్యుడిగా ఉండాలి? మీరు ఎందుకు జీతాలు తీసుకోవాలి? మీకు ప్రోటోకాలు ప్రభుత్వం ఎందుకు పాటించాలి? మీరు ఎందుకు శాసనసభని బహిష్క రించాలి దానికి అర్థమేమిటి అని అడుగుతున్నాను? ఒక సిద్దాంతం ఏమిటంటే గెలిచిన వాళ్లు శాసనస భలో ప్రభుత్వంలో ఉంటారు, ఓడిపోయిన వాళ్లు రోడ్లలో ఉండాలని చెప్పి ఒక చట్టం చేసేస్తే రాజ్యాంగ పరమైన మార్పులు చేసేస్తే సరిపోతుందేమో అని అనిపిస్తోంది. ఒక చట్ట సభలో శాసనసభ్యత్వం విలువ తెలియని వాళ్లు ఈరోజు ప్రతిపక్షంలో ఉండటం నిజంగా దురదృష్టకరం. ఏది ఏమైనా చంద్రబాబునా యుడు గారి నాయకత్వంలోఎన్ని ఫైనాన్షియల్ క్రైసిస్ ఉన్నా రైతుల విషయంలో రాజీ పడకుండా రైతుల్ని సపోర్టు చేసేందుకు ఈ ప్రభుత్వం ముందు ఉంటుందని చెప్పి తెలియజేసుకుంటూ ఆ డిమాండ్స్ అన్ని మీరు ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ ఫర్ సోషల్ వెల్ఫేర్

శ్రీ నక్కా ఆనంద బాబు (వేమూరు) : థ్యాంక్యూ అధ్యక్షా, పేదరికాన్ని శాశ్వతంగా నిర్మూలిస్తే తప్ప దేశానికి దళిత బడుగు, బలహీన వర్గానికి నిజమైన స్వాతంత్ర్యం లభించినట్టు కాదని చెప్పి ఆనాడు నమ్మి అనేక సంక్షేమ కార్యక్రమాలకు స్వీకారం చుట్టిన వారు ఎన్టీరామారావు గారు అయితే నేడు చంద్ర బాబునాయుడు గారు డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ గారు చెప్పినట్లు "ఆశయాలను ఆచరణలోపెడితే మనిషి మహనీయుడు అవుతాడని" చెప్పి అనేక మహోన్నతమైన కార్యక్రమాలకి నాంది పలికి దళిత జనుల పక్షపాతిగా పనిచేస్తున్నటువంటి నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు. ఈరోజు గత నాలుగు సంవత్సరాల నుంచి ముఖ్యంగా ఎస్సీలకు, ఎస్టీలకు ప్రధానంగా ఈరాష్ట్రంలో 17.8శాతంగా ఉన్న దళితులకు సంబంధించి గత నాలుగు సంవత్సరాల్లో రూ.29,025కోట్ల ఎస్సీ నిధుల కింద కేటాయించి రూ.28,25.కోట్లు ఖర్చుపెట్టిన ప్రభుత్వం. ఈసంవత్సరం 14శాతం బడ్జెట్‌లో పెంపుదల చేస్తూ రూ.11228కోట్లు ఈరోజున బడ్జెట్‌లో కేటాయింపులు చేసి ఆయా వర్గాలను అన్ని రకాలుగా ఆర్థికంగా, సామాజికంగా విద్యాపరంగా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. ఈరోజున సాంఘిక సంక్షేమానికి చూస్తే బడ్జెటులో అత్యధిక కేటాయింపులు. గత సంవత్సరం బడ్జెటులో కంటే రూ.586.35కోట్లు అదనపు కేటాయింపులు చేసి మొత్తం రూ.4,278.78కోట్లు ఇవాళ వెల్ఫేర్‌కి ఖర్చుపెడుతున్న ప్రభుత్వం తెలుగు దేశం ప్రభుత్వం. అందులో అనేక కార్యక్రమాలు.

వెల్ఫేర్‌కి సంబంధించి విద్య. విద్యకు సంబంధించి గతంలో సోషల్ వెల్ఫేర్‌కి సంబంధించి ఈ స్కాలర్‌షిప్పులు Pre metric గానీ, పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పులు గానీ గత నాలుగు సంవత్సరాల కాలంలో మొత్తం రూ.1877.72కోట్ల రూపాయలు ఖర్చు చేశాం. దళిత విద్యార్థులు 11,57,175మందికి ఉపకార వేతనాలు అందించడం జరిగింది. ఈ సంవత్సరం స్కాలర్‌షిప్పులకు సంబంధించి రూ.553.27కోట్లు ఖర్చు పెట్టబోతున్నాం.

అదేవిధంగా రెసిడెన్షియల్ స్కూల్స్‌కి సంబంధించి సొసైటీ. ఒక నాణ్యమైన విద్యా ప్రమాణాలు పెంపొందించేయాలనే లక్ష్యంతో ఆనాడు 1984వ సంవత్సరంలో రెసిడెన్షియల్ వ్యవస్థకి శ్రీకారం చుట్టిన నాయకుడు శ్రీ నందమూరి ఎన్టీరామారావు గారు. ఆ స్కూల్స్‌ని బలోపేతం చేసుకొని మరి ఈరోజు మరింత సమర్థవంతంగా 188 సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ని అనేక రకాలుగా అభివృద్ధి పథంలో

ముందుకు తీసుకువెళుతున్నాం. వాటికి సంబంధించి రెసిడెన్షియల్ స్కూల్స్ వ్యవస్థని ఈరోజు ప్రత్యేకంగా పదివందల యాభై కోట్ల రూపాయలు గత సంవత్సరం బడ్జెట్‌లో కేటాయింపుల కంటే 40శాతం అధనంగా కేటాయింపులు చేసి ఈ స్కూల్స్‌ని బలోపేతం చేయబోతున్నాం. ఈ స్కూల్స్‌కి సంబంధించి infrastructure, construction, buildings కూడా మరో రూ.150కోట్లు బడ్జెట్‌లో కేటాయింపులు చేశాం. అనేక విజయాలు సాధిస్తున్నారు. రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు కార్పొరేట్ స్కూల్స్‌కంటే దీటుగా దేనిలో కూడా మేము తక్కువ కాదని చెప్పి ఈరోజున తొమ్మిది మంది పిల్లలు ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన ఘనత ఈరోజు రెసిడెన్షియల్ సొసైటీకి వచ్చింది.

(సభ్యులు బల్లలు చరిచారు)

అదేవిధంగా మూడు గిన్నిస్ బుక్స్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిన ఘనత ఈవాళ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ సొసైటీకి వచ్చిందంటే అది చంద్రబాబునాయుడుగారి యొక్క ఘనత.

మ.2.50

వారిని ప్రోత్సహించిన విధానం, వారికి అన్నిరకాలుగా సహకరిస్తున్నందున ఈ ప్రభుత్వానికి అన్ని విధాలుగా మంచి పేరు వచ్చిందని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఆర్థికంగా అన్ని విధాలుగా సహకారం అందించడంకోసం అనేక కార్యక్రమాలను ప్రభుత్వం చేస్తున్నది. ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రుణాలందించడానికి బడ్జెట్‌లో అత్యధిక కేటాయింపులు చేశాం. గత సంవత్సరంకంటె ఈ సంవత్సరం రూ.1105.77కోట్లు ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించబోతున్నాం. ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా గతంలో రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఆ తరవాత కాంగ్రెస్ పార్టీ పాలనలో జిల్లాలలో ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యాలయాలకు తాళాలు వేశారు. గత మూడు సంవత్సరాలలో లక్ష మందికి పైగా రుణాలందించాం. బ్యాంక్ లింకింగ్ రుణాలు కాని, బ్యాంకుతో సంబంధం లేని రుణాలు గానీ కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా నిధులు తీసుకొచ్చి ఎన్ఎస్‌ఎఫ్‌డిసి కానీ ఎన్ఎస్‌పిఎఫ్‌డిసి నుంచి రుణాలను తీసుకొచ్చి వారికిచ్చి వారిని అన్ని రకాలుగా ప్రోత్సహించడం జరిగింది. వారి కాళ్లమీద వారు నిలబడేందుకు ప్రోత్సాహం అందించడం జరిగింది.

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు చెందిన 26లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్‌ను గత నాలుగు సంవత్సరాలుగా అందించడం జరిగింది. 2017-18లో రూ.159కోట్లు ఈ పథకం కోసం కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం ఎస్సీ కుటుంబాలకు సంబంధించి రూ.148.65కోట్లు ఈ పథకం కోసం కేటాయించడం జరిగింది. ఆ పథకం ద్వారా రాష్ట్రంలో 26లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. జగ్జీవన్ జ్యోతి పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు నెలకు 75 యూనిట్లవరకు ఉచితంగా ఇవ్వడంవలన ఎస్సీ కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. అదే విధంగా ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం కింద ఈ సంవ

త్సరం రూ.20కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించాం. గత మూడు సంవత్సరాలుగా 1612 మందికి రూ.31.7కోట్లు ఖర్చు చేసి గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, సివిల్ సర్వీసుల పరీక్షలకు హాజరయ్యేవారికి శిక్షణ కల్పించాం. వారికి ప్రభుత్వోద్యోగాలు పొందడంకోసం ప్రభుత్వం ఈ విధంగా ఖర్చు పెట్టి ఎస్సీలను ప్రోత్సహిస్తున్నది.

ఎస్సీలు విదేశాలలో విద్య నభ్యసించాలంటే ఒక కలగా మిగిలిపోయే పరిస్థితుల్లో డా.బి.ఆర్.అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా పథకం కింద ఇప్పటివరకు 317 మందికి విదేశాలలో విద్యనభ్యసించేందుకు ప్రభుత్వం పంపించింది. ఈ సంవత్సరం ఇప్పటికి రూ.21.55కోట్లు ఖర్చు చేశాం, ప్రస్తుత బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.33కోట్లు కేటాయించాం.

అదే విధంగా స్కిల్ డెవలప్‌మెంట్ కింద అనేక కార్యక్రమాలు చేస్తున్నాం. ఇప్పటివరకు 5401 మందికి శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి అవకాశాలు కలుగజేస్తున్నాం. అదే విధంగా ఎస్సీల పిల్లలు కార్పోరేట్ పాఠశాలలో చదివేందుకు వీలుగా బెస్ట్ అవైలబుల్ స్కూల్‌ను ఎంపికచేసి ఇప్పటివరకు 32,489 మందికి కార్పోరేట్ పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించడం జరిగింది. ఈ సంవత్సరం ఆ పథకానికి రూ.42.57కోట్లు కేటాయించాం.

అంబేడ్కర్ స్టడీ సర్కిళ్లు విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి నగరాలలో నడుస్తున్నాయి. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, బ్యాంకింగ్ పరీక్షలు, సివిల్ సర్వీసుల పరీక్షలకు హాజరయ్యేవారికి అంబేడ్కర్ స్టడీ సర్కిళ్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. గత నాలుగు సంవత్సరాలలో 3670 మందికి శిక్షణ ఇవ్వడానికి రూ.24.8కోట్లు ఖర్చు పెట్టాం. ఈ సంవత్సరం రూ.15కోట్లు కేటాయించి ఈ స్టడీ సర్కిళ్లను మరింత బలోపేతం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం.

ఈ సంవత్సరం నూతనంగా చేపడుతున్న కార్యక్రమాలలో చంద్రన్న పెళ్లికానుక పథకం కింద రూ.100కోట్లు కేటాయించాం. నూతనంగా పెళ్లి చేసుకోబోతున్న దళిత యువతీయువకులకు, ఆర్థికంగా ఉన్న యువతీయువకులకు ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో మహదాశయంతో చంద్రబాబు నాయుడు తీసుకున్న కార్యక్రమం చంద్రన్న పెళ్లి కానుక.

అదే విధంగా సంప్రదాయ చర్మకారుల జీవనోపాధి వృద్ధి కొరకు రూ.60కోట్లు కేటాయించాం. లిడ్‌క్యాప్ ద్వారా మరో రూ.40లక్షలు కేటాయించాం, డప్పు కళాకారులకు పింఛనుకోసం రూ.12లక్షలు కేటాయించాం. సంక్షేమంకోసం ఈ విధంగా కృషి చేస్తూ అన్ని రకాలుగా అన్ని అవకాశాలు అందిపుచ్చుకునే విధంగా ఉన్నతవర్గాలు ఏవిధంగా ఉంటారో, గ్రామా, పట్టణాలలో ఎలా ఉంటాయో అదే పరిస్థితులు దళితవాడలలో కూడా ఆ విధంగా సౌకర్యాలు కలుగజేయాలనే ఉద్దేశంతో దళితవాడలలో సిసి రోడ్లు, డ్రెయిన్లు నిర్మించడం జరుగుతున్నది. దాదాపు 5వేల కిలోమీటర్ల నిడివైన సిమెంట్ రోడ్లు దళితవాడలలోనిర్మించడానికి రూ.1450కోట్లు ఖర్చుపెట్టాం. మిగిలిన దళితవాడలలోకూడా రాబోయే రోజులలో

మొత్తం సిసి రోడ్లు వేయడం జరుగుతున్నది. అంతేకాకుండా చంద్రబాబు నాయుడు గారు దళితులపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులు నివారించడం కోసం జస్టిస్ కె.పున్నయ్యగారి అధ్యక్షతన కమీషన్ చేసిన 42 సిఫార్సులను ఆమోదించి భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఎక్కడా లేని విధంగా ఎస్సీ, ఎస్టీ కమీషన్ నియమించిన మహనీయడు చంద్రబాబు నాయుడుగారు. ఇపుడు డా.బి.ఆర్. అంబేద్కర్‌గారి ఆశయాలకు అనుగుణంగా వారి 125వ జయంతి ఉత్సవంలో తెలియజేసిన విధంగా నూతన రాజధానిలో 20 ఎకరాల స్థలంలో అంబేద్కర్ స్మృతివనం నిర్మించి అందులో 125 అడుగుల ఎత్తుతో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేయబోతున్నాం. అందులో మ్యూజియంతోబాటు ధ్యాన మందిరం, అంబేద్కర్‌గారి పదివేల రచనలతో లైబ్రరీ ఏర్పాటుచేయడం కోసం అంబేద్కర్‌గారి జయంతి అయిన ఏప్రిల్ 14వ తేదీన చంద్రబాబు నాయుడుగారి చేతుల మీదుగా శంకుస్థాపన జరగబోతోంది. దళితవాడలలో మేం దళితతేజం తెలుగుదేశం కార్యక్రమంలో మేం దళితవాడలలో పర్యటిస్తున్నపుడు దళిత ప్రజానీకం మమ్మల్ని విపరీతంగా ఆదరిస్తున్నారు. వారిని ఓటు బ్యాంకులుగా వాడుకున్న పార్టీలు గతంలో ఉన్నాయి. ఈరోజు దళితులు మన ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాల పట్ల ముగ్ధులై ముఖ్యమంత్రిగారిని వేనోళ్ల కొనియాడుతున్నారు. రాబోయే రోజులలో ఏ పార్టీకి కూడా దళితుల ఆదరణ ఉండదు. కనీసం వారివైపు కన్నెత్తి చూసే పరిస్థితి ఉండదు. దళితవాడలలో అటువంటి పార్టీలకు బుద్ధి చెప్పే రోజు అతి దగ్గరలో ఉంది.

గతంలో ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించి వారి స్వప్రయోజనాలకు వాడుకున్న పరిస్థితులను చూశాం. మేం ఎస్సీలకు రెసిడెన్షియల్ పాఠశాలలు తీసుకొచ్చాం, ఎస్సీ, ఎస్టీ కమీషన్‌ను నియమించాం. ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం, ఎస్సీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా ఋణాలివ్వడం జరుగుతున్నది. గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు, రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం గానీ దళితులకు కొత్తగా ఒక కార్యక్రమం తెచ్చినది కూడా లేదు. నిజంగా చిత్తశుద్ధితో దళితుల అభివృద్ధికోసం కృషిచేస్తున్న నాయకుడు చంద్రబాబు నాయుడుగారు, తెలుగుదేశం ప్రభుత్వమని తెలియజేస్తున్నాను. చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తూ సంక్షేమ రంగాలకు చేసిన కేటాయింపులను సభ ఆమోదం తెలుపవలసిందిగా మీద్వారా కోరుతున్నాను. ఎస్సీ సంక్షేమానికి సంబంధించి నేను ప్రవేశపెట్టిన డిమాండ్‌ను ఆమోదించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

3.00 PM

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ ఫర్ ట్రైబల్ వెల్ఫేర్.

శ్రీ నక్కా ఆనంద బాబు : అధ్యక్షా, సమాజంలో ముఖ్యంగా మన రాష్ట్రంలో 5.53 శాతంగా ఉన్న గిరిజనులు అనేక ఇబ్బందులు, కష్టాలు, అవిద్యతో బాధపడుతూ, శారీరక రుగ్మతలతో బాధపడుతున్నటు వంటి గిరిజనులను అన్ని రకాలుగా విద్యాపరంగా, వైద్య పరంగా, సామాజిక పరంగా అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్లడం కోసం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో అనేక

కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మొదటిసారి గిరిజనుల యొక్క ఇతిబాధలను గుర్తించిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం. అన్న నందమూరి తారకరామారావు గారి హయాంలోనే వారికి నిజంగా గుర్తింపు, గౌరవం లభించింది. ఈరోజున గిరిజన ప్రాంతాల్లో పర్యటిస్తుంటే దేవుడిలాగా ఎన్టి రామారావు గారిని కొలుస్తుంటారు. గిరిజన ప్రాంతాల్లో వైద్యాలయాలు, పిహెచ్సీలు గానీ, సిహెచ్సీలు గానీ, సబ్ సెంటర్లు గానీ వెలిశాయంటే అవి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాకే. వాళ్లకు విద్య కోసం గురుకుల వ్యవస్థ సృష్టింప బడిందంటే అది ఎన్టి రామారావు గారు వచ్చాకే.

అధ్యక్షా, ఈరోజున చంద్రబాబు నాయుడు గారి హయాంలో అనేక కార్యక్రమాలు తీసుకుంటున్నాం. కొన్ని వేల గ్రామాలు unconnected habitations దాదాపుగా 8 వేలకు పైగా ఉంటే వాటిలో 4000 గ్రామాలకే రోడ్డు సౌకర్యం ఉంది. మిగిలిన 4000 గ్రామాల్లో 2700 గ్రామాలకు ఈరోజున కనెక్టివిటీ తీసుకుని రావడానికి గత మూడు నెలల నుంచి ఇతోధికంగా కృషి చేస్తున్నాం. నారా లోకేష్ గారి నాయకత్వంలో పంచాయతీరాజ్ శాఖ, ట్రైబల్ వెల్ఫేర్, టిఎస్పీ నిధులు, ఎన్ఆర్ఈజిఎస్ నిధులు మ్యాచింగ్తో మొత్తం జూన్ నెలాఖరుకి ఆ రోడ్లు మొత్తం కనెక్టివిటీ తీసుకు రాబోతున్నాం. రూ.150 కోట్లు ఖర్చు పెట్టి వారికి తాగడానికి డ్రింకింగ్ వాటర్ ఫెసిలిటీ కూడా తీసుకుని వచ్చాం. గిరిజన సంక్షేమానికి సంబంధించి రూ.2129.13 కోట్లు గత సంవత్సరం కంటే రూ.313.80 కోట్లు ఎక్కువగా అంటే 17.29 శాతం ఈరోజున గిరిజన సంక్షేమానికి ఖర్చు పెట్టబోతున్నాం. ముఖ్యంగా గిరిజనులకు సంబంధించి విద్య మీద ఖర్చు పెడుతున్నది రూ.1288.10 కోట్లు. విద్యాపరంగా వాళ్లు పైకి వస్తే తప్ప వారు అన్ని ఫలాలను, ఫలితాలను అందుకోలేరనే ఒక మంచి ఆశయంతో మొత్తం వెల్ఫేర్ బడ్జెట్లో 65.30 శాతం విద్యకు ఖర్చు పెడుతున్నాం. ట్రైకార్ ద్వారా వాళ్లకు రుణాలు అందించేందుకు అన్ని రకాలుగా వారిని ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో రూ.5 కోట్లు ట్రైకార్కు కేటాయించి ముందుకు తీసుకు వెళుతున్నాం. గిరిజనుల సంక్షేమంలో రెసిడెన్షియల్ స్కూళ్లకు సంబంధించి రూ.250 కోట్లు ఈ సొసైటీకి కేటాయించి విద్యాపరంగా వారిని అన్ని రకాలుగా ముందుకు తీసుకు వస్తున్నాం. వారికి కూడా జగ జీవన్ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ సౌకర్యం కలుగజేస్తున్నాం. నూతనంగా గిరిజనులకు సంబంధించి అనేక కార్యక్రమాలు తీసుకుంటున్నాం. కాఫీ తోటల పునరుద్ధరణకు రూ.34.46 కోట్లు ఖర్చు పెడుతున్నాం. మైదాన ప్రాంతంలోని గిరిజనుల అభివృద్ధి కోసం రూ.6.90 కోట్లు గతంలో బడ్జెట్ కంటే 0.29 శాతం ఎక్కువ. గిరిపుత్రికా కళ్యాణ పథకం ద్వారా గత సంవత్సరం రూ.7.50 కోట్లు ఖర్చు పెడితే ఈ సంవత్సరం రూ.8.23 కోట్లు కేటాయించడం జరిగింది. గత సంవత్సరం కంటే ఇది రూ.0.73 కోట్లు అదనం. ఎన్టిఆర్ విద్యోన్నతి పథకం కింద సివిల్ సర్వీసెస్కు వెళ్లే విద్యార్థులకు గత నాలుగు సంవత్సరాల్లో రూ.5 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. గిరిజన ప్రాంతాల్లో విద్యుదీకరణకు, వ్యవసాయ పంపుసెట్ల విద్యుదీకరణకు రూ.20 కోట్లు కేటాయించడం జరిగింది. కమ్యూనిటీ ఆరోగ్య కార్యకర్తల వేతనాలు చెల్లించడం కోసం రూ.3.98 కోట్లు కేటాయించడం జరిగింది. గిరిజన ప్రాంతాల్లో అటవీ హక్కుల పరిరక్షణ చట్టం అమలు చేయడం కోసం

రూ.3.68 కోట్లు ఖర్చు పెడుతున్నాం. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల ఆర్థిక సహకార సంస్థ ట్రైకార్, గిరిజన విద్యుత్ సంస్థ ట్రిప్‌కో సంస్థలకు సహాయం చేయడం కోసం రూ.55.50 కోట్లు ఖర్చు పెడుతున్నాం.

గిరిజనుల సంక్షేమం కోసం నూతనంగా అనేక కార్యక్రమాలు తీసుకున్నాం. గిరిజన ప్రాంతాల్లో ఫైబర్ నెట్ కనెక్టివిటీ కోసం బడ్జెట్‌లో రూ.90 కోట్లు కేటాయించాం. గిరిజనుల్లో ఉన్న పౌష్టికాహార లోపాలను అధిగమించడం కోసం ఫుడ్ బాస్కెట్ స్కీమును కొత్తగా తీసుకు వస్తున్నాం. దానికి రూ.40 కోట్లు కేటాయించి ఫుడ్ బాస్కెట్ స్కీము ద్వారా పోషకాహార లోపాలను తొలగించడం కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలియచేస్తున్నాను. అటవీ ఫల ఉత్పత్తులను నిలువ చేయడం కోసం వారి గిడ్డంగుల నిర్మాణానికి రూ.50 కోట్లు కేటాయించాం. భూమి లేని నిరుపేదల కొరకు భూమి కొనుగోలు పథకానికి రూ.25 కోట్లు కేటాయించాం. ఈ విధంగా సంక్షేమ రంగంలో గిరిజనుల సంక్షేమానికి ఇతోధికంగా కృషి చేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపడం కోసం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో అనేక రకాలుగా కృషి చేస్తున్నాం. వారికి విద్యాపరంగా, ఆర్థికంగా, ఆరోగ్యపరంగా, రక్షణ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటూ వారిలో ఉన్న అవిద్యను పారదోలి వారు సమాజంలో అందరితో సమానంగా బ్రతకడం కోసం, అన్ని రకాల సమాన అవకాశాలు కల్పించడం కోసం ఈ ప్రభుత్వం ఇతోధికంగా కృషి చేస్తుందని తెలియచేస్తూ గిరిజన సంక్షేమం కోసం నేను ప్రవేశ పెట్టిన సంక్షేమ బడ్జెట్‌ను ఆమోదించవలసిందిగా తమరిద్వారా సభను కోరుతున్నాను.

MR.SPEAKER: Minister for Sports and Youth Services.

శ్రీ కొల్లు రవీంద్ర (మచిలీపట్నం): అధ్యక్షా, క్రీడలు మరియు యువజన సేవలకు సంబంధించిన డిమాండ్స్ మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.ముఖ్యంగా ఈ సమాజంలో క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరముంది. ఇవాళ ఆరోగ్యపరంగా సంతోషకరమైన సమాజ నిర్మాణం జరగాలంటే క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరముంది. దానిని గమనించి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో Sports Authority of Andhra Pradesh అనే సంస్థను ఏర్పాటు చేసుకుని దానిద్వారా ఇవేళ అన్ని ప్రాంతాల్లో పెద్దయెత్తున క్రీడలను ప్రోత్సహించుకుంటున్నాం. ముఖ్యంగా రాష్ట్ర విభజన జరిగిన తరువాత main infrastructure అంతా తెలంగాణ ప్రాంతంలో ఉండటం, ఆంధ్ర రాష్ట్రం కూడా చాలా నిర్లక్ష్యం కాబడింది. దానిని గమనించి ముఖ్యంగా ఒక క్రీడా పాలసీని కూడా తీసుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంచి క్రీడాకారులున్నారు. గ్రామీణ స్థాయిలో కూడా క్రీడాకారులున్నారు. వాళ్లను ఎక్కువ ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఒక పాలసీని తీసుకుని, ఆ పాలసీ ద్వారా క్రీడలను ప్రోత్సహించుకుంటూ ముందుకు పోతున్నాం. ముఖ్యంగా ఎవరైతే క్రీడాకారులున్నారో వాళ్లను

ప్రోత్సహిస్తూ, కోచెస్‌కి కూడా ఈ పాలసీలో పింఛన్లు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని తీసుకున్నాం. ఎన్‌టిఆర్ క్రీడా వికాస కేంద్రాలని 175 నియోజక వర్గాల్లో ప్రతీ నియోజక వర్గంలో ఒక క్రీడా వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం. అదేకాకుండా గ్రామీణ స్థాయిలో ఏదైతే స్కూల్ ప్లే ఫీల్డ్స్ ఉన్నాయో వాటిని కూడా ఇవేళ అభివృద్ధి చేస్తూ **MGNREGS** తో టైఅప్ చేసుకుని ఒక్కొక్కటి రూ.5 లక్షల చొప్పున కేటాయించి ఈ ప్లే ఫీల్డ్స్‌ని పెద్ద యెత్తున అభివృద్ధి చేస్తూ ముందుకు తీసుకు వెళుతున్నాం. ఎన్‌టిఆర్ క్రీడా వికాస కేంద్రాన్ని ప్రతీ నియోజక వర్గంలో రూ.2 కోట్లతో ఏవిధంగా అయితే స్థాపిస్తున్నామో దానిని భవిష్యత్తులో మండల స్థాయిలో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. చాలా ముఖ్యమైన కార్యక్రమాలు తీసుకుంటున్నాం.

అధ్యక్షా, Physical literacy కూడా పెద్దయెత్తున తీసుకుంటున్నాం. జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను మనం ప్రోత్సహించడం కోసం అకాడమీలను ఏర్పాటు చేశాం. 10 అకాడమీలను ఏర్పాటు చేసి, 16 క్రీడలకు సంబంధించి ఇప్పటికే 6 అకాడమీలను ఏర్పాటు చేయడం, 4 వాటర్ స్పోర్ట్స్‌కు సంబంధించిన అకాడమీలను ఏర్పాటు చేస్తున్నాం. దానిద్వారా పెద్దయెత్తున జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన క్రీడాకారులు పాల్గొనే కార్యక్రమాలు చేస్తున్నాం. అవేకాకుండా కొన్ని ఈవెంట్స్ కూడా మనం కండక్ట్ చేస్తున్నాం. అసోసియేషన్లకు మనం కొంత స్పాన్సర్‌షిప్ ఇచ్చి వాళ్లకు మనం కూడా కొంత ఫైనాన్షియల్ సపోర్ట్ చేసి వాళ్ల ద్వారా కూడా కొన్ని క్రీడలను ఏర్పాటు చేస్తున్నాం. అందులో భాగంగానే మొన్న ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో Senior National Athletic Championship చాలా విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అలాగే Junior National Athletic Championship కూడా ఈ రకంగానే పెద్ద యెత్తున ఏర్పాటు చేసుకోవడం జరిగింది. చాలా పెద్దయెత్తున దీనిని ముందుకు తీసుకు వెళుతున్నాం. ఎందుకంటే మొన్న 5వ జన్మభూమిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్నిచోట్ల జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు పిలుపునిస్తే దాదాపుగా 71 లక్షల మంది వివిధ వయస్సులకు సంబంధించిన వాళ్లు ఈ క్రీడలలో పాల్గొనడం ఇది ఒక శుభ పరిణామం. ఈ విధంగా మనం పెద్ద యెత్తున కార్యక్రమాలను తీసుకు వెళుతున్నాం. మనం కొంత ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని అనడానికి ఉదాహరణ గతంలో పుల్లెల గోపీచంద్ గారికి కొంత భూమిని కేటాయించడం వలన ఈరోజు అంతర్జాతీయ స్థాయిలో ఒలంపిక్స్‌లో పి.వి.సింధు మెడల్ సాధించిందంటే ఆ ఘనత మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిదని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు గమనిస్తున్నారు. దానికోసం ఈ అకాడమీలను ఏర్పాటు చేసుకుని వారిని ముందుకు తీసుకు వెళుతున్నాం. గత సంవత్సరం రూ.195 కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తే ఈ సంవత్సరం దాదాపుగా రూ.300 కోట్లు క్రీడల నిమిత్తం ఈ బడ్జెట్‌లో కేటాయించుకున్నాం. ఈ రకంగా క్రీడలను అభివృద్ధి చేసుకుంటున్నాం. యువజన సర్వీసులకు కూడా ఈరోజు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాం. ఈ ప్రపంచంలో ఎవరికీ లేనంత యువశక్తి భారతదేశానికే ఉంది. దాదాపుగా మన రాష్ట్రంలో 35 శాతం మంది యువత ఉన్నారు.

3.10 PM

వాళ్లను చక్కటి మార్గంలో నడిపించాలనే ఉద్దేశంతో చక్కటి కార్యక్రమాలను తీసుకొని ముందు కెళుతున్నాము. అందులో భాగంగానే ఆర్మీ రిక్రూట్‌మెంట్‌లోగానీ, వైమానిక దళాల్లో గానీ వాళ్లకు కొన్ని శిక్షణా కర్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాం. అలాగే రెడ్‌క్రాస్ సంస్థతో టైఅప్ చేసుకొని విపత్తు నిర్వహణ మరియు ప్రథమ చికిత్స కార్యక్రమాల్లో వారికి కొంత శిక్షణనిస్తున్నాం. అదేవిధంగా అంతర జిల్లా Youth Exchange Programmesని మిగతా రాష్ట్రాలతో చేసుకుంటూ, జిల్లాలతో చేసుకుంటూ ముందుకు తీసుకెళుతున్నాము. అదేవిధంగా మిషన్ మౌంట్ ఎవరెస్ట్ అనే కార్యక్రమాన్ని తీసుకొని ప్రోత్సహిస్తే, ట్రైబల్‌కి సంబంధించిన పిల్లలు ఈ మౌంట్ ఎవరెస్ట్‌ను అధిరోహించి వాళ్లలో కూడా ఒక ఆత్మస్థైర్యాన్ని ఈ ప్రభుత్వం కల్పిస్తోంది. ఇదేకాకుండా యూత్ సర్వీసెస్ ద్వారా స్పోర్ట్స్ కిట్స్ కూడా అందజేస్తున్నాము. వచ్చే నెలలో 16 అంశాలకు సంబంధించి, ఒక్కొక్కటి 20 కిట్‌ల చొప్పున అన్ని జిల్లాల్లో ఆయా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రుల ద్వారా ప్రతి నియోజకవర్గానికి స్పోర్ట్ కిట్స్‌ని అందించబోతున్నాము. ఇదేకాకుండా నిరుద్యోగ యువతకు.. ఎందుకంటే గత ప్రభుత్వం యూత్‌ని చాలా నిర్లక్ష్యం చేసింది. ఇవాళ్ల పెద్దయెత్తున స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసి దాని ద్వారా వాళ్లలో స్కిల్స్‌ని పెంపొందించుకునే విధంగా కార్యక్రమాలను చేసుకుంటూ ముందుకెళుతున్నాం. తద్వారా రేపు రాబోయే కాలంలో, నిరుద్యోగ యువతకు ట్రైనింగ్స్ ఇచ్చి, ఇవాళ ముఖ్యమంత్రి గారి కృషితో చాలా సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లోకి వస్తున్నాయి, ఇండస్ట్రీస్ వస్తున్నాయి. వాటిల్లో ట్రైనింగ్స్ ఇచ్చి ఆయా సంస్థలో, ఇండస్ట్రీస్‌లో వాళ్లను ఉద్యోగులుగా చేయడమే కాకుండా, ఇవాళ నిరుద్యోగ యువత గురించి ముఖ్యమంత్రి గారు కొంత ఆలోచన చేసి నిరుద్యోగ భృతిని ఇవ్వాలని, గత సంవత్సరం రూ.500 కోట్లను కేటాయిస్తే ఈ సంవత్సరం రూ.1000 కోట్లను బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. వీటి మీద ముఖ్యమంత్రి గారు ఆల్‌రెడీ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ పలు దఫాలుగా కూర్చొని చర్చించి ఏ విధంగా ఇవ్వాలనే విషయంలో ఒక డేటాను ప్రిపేర్ చేసి త్వరలో ముఖ్యమంత్రి గారితో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి అతిత్వరలోనే అన్-ఎంప్లాయిడ్ యూత్‌కి తప్పకుండా నిరుద్యోగ భృతిని ఇచ్చేందుకు ఈ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలియజేసుకుంటూ, ఏదైతే ఇవాళ స్పోర్ట్స్‌కి, యూత్ సర్వీసెస్‌కి కేటాయించిన ఈ డిమాండ్స్‌ని సభ్యులందరూ ఆమోదించాల్సిందిగా కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం) : ధన్యవాదాలు అధ్యక్షా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ గృహ నిర్మాణ కార్యక్రమాల అమలుకు ఇస్తున్న ప్రధాన్యం అట్లాగే పాటిస్తున్న పారదర్శక విధానాలు వీటన్నింటి మీద ఈరోజే సభలో చర్చించడం జరిగింది. ఈ బడ్జెట్ మీద రిప్లై అనేది ఒక మంచి

సాంప్రదాయం. ఎందుకంటే మనం చూస్తున్నాం, పార్లమెంటులో కూడా ఈరోజు పద్దులన్నీ Guillotine అవుతున్న పరిస్థితిని చూస్తున్నాము. కానీ ఒక మంచి సాంప్రదాయాన్ని కొనసాగించాలనే ఉద్దేశంతో శాసనసభలో బడ్జెట్ పద్దుల మీద సమగ్రంగా చర్చలు చేయడం వాటికి మంత్రులతో సమాధానాలను ఇప్పించడమనేది ఒక మంచి సాంప్రదాయం. దీనికి మనస్ఫూర్తిగా మీకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కానీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం దానిని పాస్ చేసుకోవడం అత్యంత కీలకం. ప్రధాన ప్రతిపక్షానికి చాలా అవకాశాలుండే సమావేశాలు ఇవి. బడ్జెట్ పద్దుల మీద గానీ లేదా ఈ ఆర్థిక సంవత్సరంలో చేసిన ఖర్చుల మీద గానీ, ప్రతిపాదించిన బడ్జెట్ మీద గానీ, అనేక నిర్మాణాత్మకమైన సూచనలు సలహాలు ఇవ్వడంతోబాటు కట్ మోషన్స్ పెట్టి ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం ఉంటుంది. కానీ అలాంటి రాజ్యాంగం ప్రసాదించిన అవకాశాలను వేటిని ఉపయోగించుకోకుండా చట్టసభల గౌరవాన్ని కాపాడకుండా, ఈరోజు శాసనసభ సమావేశాల్లో అత్యంత కీలకమైన బడ్జెట్ సమావేశాలను బహిష్కరించాలనే నిర్ణయం తీసుకోవడమనేది అత్యంత బాధాకరం, దురదృష్టకరం, అప్రజాస్వామ్యకమని తమరికి మనవి చేసుకుంటూ, గత ఆర్థిక సంవత్సరంలో నేను గతంలో చెప్పినట్లు గ్రామీణ గృహ నిర్మాణ కార్యక్రమాల కోసం రూ.2,970.48 కోట్లను ఖర్చు చేయడం జరిగింది. 3,73,559 ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టి 2,70,119 ఇళ్లను పూర్తి చేయడం జరిగింది. అట్లాగే ఈ సంవత్సరం బడ్జెట్‌లో మాకు చాలా రెట్టింపు చేసి వెసులుబాటును కల్పించడం జరిగింది. ఎందుకంటే రూ.3,679.53 కోట్లను కేటాయించారు. దీనివల్ల మరింత వేగంగా ఈ కార్యక్రమాలను ముందుకు సాగించడంతోబాటు సకాలంలో లబ్ధిదారులకు బిల్లులను చెల్లించే వెసులుబాటు కలుగుతుంది. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం రెట్టింపు బడ్జెట్‌ను కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, ఆర్థిక శాఖామంత్రి గారికి తమరి ద్వారా కృతజ్ఞతలను తెలియజేసుకుంటున్నాను. ప్రధానంగా గ్రామీణ గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో నివసించే పేదలకు రూ.1,50,000 యూనిట్ ధరతో ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతోంది. అట్లాగే పట్టణాలలో నివసించే పేదలకు బిఎల్‌సి పథకం క్రింద రూ.2,50,000 సబ్సిడీనిచ్చి రూ.3,50,000 యూనిట్ ధరతో ఇంటిని నిర్మించి ఇస్తున్నాము. ఇవి కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పేరుతో రూ.2 లక్షల యూనిట్ కాస్ట్‌తో ఇల్లు నిర్మించి ఇవ్వడం జరుగుతోంది. ఈ మూడు కార్యక్రమాలు అట్లాగే 2014కి పూర్వం మంజూరై వివిధ దశల్లో ఆగిపోయిన 13,28,965 ఇళ్ల నిర్మాణ కార్యక్రమాలను ప్రీ-ఎన్‌టిఆర్ పేరుతో పూర్తి చేయడానికి కార్యక్రమాలను రూపొందించాం. గడిచిన ఈ నాలుగు సంవత్సరాల కాలంలో 4,20,541 ఇళ్లను పూర్తి చేయడం జరిగింది. ఇంకా 9,08,424 ఇళ్లను పూర్తి చేయాల్సి ఉంది. దీంట్లో ప్రీ ఎన్‌టిఆర్ అంటే 2014వ సంవత్సరానికి ముందు మంజూరై వివిధ దశల్లో ఆగిపోయిన ఇళ్లు. అటువంటివి 4,40,426

ఇళ్లు ఉంటే దాంట్లో 1,99,480 ఇళ్లను పూర్తి చేయడం జరిగింది. దీని కోసం 2,409.46 కోట్లను ఖర్చు చేయడం జరిగింది. అంతేకాకుండా 2015-16, 2016-17, 2017-18 ఈ మూడు ఆర్థిక సంవత్సరాల కాలం చేపట్టిన ఇళ్లు వివిధ కార్యక్రమాల క్రింద హుదూద్ సైక్లోను, ఎన్‌టిఆర్ స్పెషల్ హౌసింగ్, ఎన్‌టిఆర్ రూరల్ హౌసింగ్, ఎన్‌టిఆర్ అర్బన్ హౌసింగ్ (బిఎల్‌సి) పిఎంఎవై గ్రామీణ్, ఇవన్నీ కలుపుకుంటే 2017-18కి 6,88,539 ఇళ్లను మనం శాంక్షన్ చేసుకున్నాము. ఇళ్ల నిర్మాణ కార్యక్రమాలను వేగవంతం చేయాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి గారు 2018-19 ఆర్థిక సంవత్సరానికి మంజూరైన రెండు లక్షల ఇళ్లను కూడా ఈ ఆర్థిక సంవత్సరంలోనే మంజూరు చేయడం జరిగింది. అవి కలుపుకుంటే అదనంగా మరో రెండు లక్షల ఇళ్లు జత అవుతాయి. ఈ 6,88,539 ఇళ్లు అంటే 2015-16 నుంచి 2017-18 వరకు ఈ మూడు ఆర్థిక సంవత్సరాల్లో మంజూరైన 6,88,539 ఇళ్లలో 2,21,061 ఇళ్లను పూర్తి చేయడం జరిగింది. ఇంకా4,67,479 ఇళ్లను మనం పూర్తి చేసుకోవాల్సిన అవసరం ఉందని తమరికి సవినయంగా మనవి చేసుకుంటున్నాను. ఎందుకంటే ఇది చాలా విస్తృతమైన కార్యక్రమం, అప్పుడప్పుడు పలు సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నప్పటికీ చాలా వేగంగా అమలు చేస్తున్న కార్యక్రమం. దాదాపు ఒక 14 నుండి 16 విభాగాలకు ఉపాధి హామీ నిధులను అనుసంధానం చేసి, అత్యంత ఎక్కువగా ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేసుకుంటున్న శాఖ గృహ నిర్మాణ శాఖ. గత సంవత్సరం సుమారు రూ.400 కోట్లు ఉపాధి హామీ నిధులను మేము వినియోగించుకోవడం జరిగింది. అట్లాగే దాదాపు రూ.700 కోట్ల పై బడిన పనులను ఇప్పటికే పూర్తి చేయడం కూడా జరిగింది.

3.20 PM

ఈ లబ్ధిదారులకు వెసులుబాటు కల్పించే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో ఇటీవలి కాలంలో అనేక నిర్ణయాలను కూడా తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా నేను ఉదయం చెప్పినట్లు ఇంటి నిర్మాణం విస్తీర్ణం 750 చదరపు అడుగులకు పెంచడం జరిగింది. గతంలో 400 చ.అ. ఉండేది 500 చ.అ., 500 చ.అ. నుంచి 750 చ.అ.లకు పెంచాం.అట్లాగే ఎక్కడైనా గ్రామీణ ప్రాంతాల్లో అన్నదమ్ములు గానీ, బంధువులు గానీ కలిసి నివసిస్తుంటారు. అట్లాంటి చోట ఉమ్మడి గోడ ఉంటే దాన్ని కూడా పర్మిట్ చేయాలనే నిర్ణయం తీసుకుని ఆ ప్రకారంగా వాటికి కూడా రెండు ఇండ్లు కట్టుకుని మధ్యలో ఉమ్మడి గోడ ఉంటే దానికి కూడా మనం బిల్లులు చెల్లించడం జరుగుతోంది. ఈ ఇండ్ల నిర్మాణం పట్టణ ప్రాంతాల్లో రూ. 3.00 లక్షల ఆదాయం ఉన్నవాళ్లకు ప్రభుత్వం నిర్మించి ఇవ్వడం జరుగుతోంది కాబట్టి వాళ్లకు తగినంత స్థలం అట్లాగే పట్టణ ప్రణాళికా విభాగం నిబంధనలకు అనుగుణంగా విస్తీర్ణం ఉండదు కాబట్టి పట్టణ ప్రాంతాల్లో, నగరాల్లో నివసించే నిరుపేదలకు బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్ నుంచి కూడా మినహాయింపు చేస్తూ ఉత్తర్వులు కూడా ఇవ్వడం జరిగింది. వాటిని

క్షేత్రస్థాయిలో అమలు కూడా చేస్తున్నాం. ఈ సంవత్సరం మా శాఖకు ప్రభుత్వం కేటాయించిన నిధులతో పాటు రూ. 6,189.71 కోట్లు వివిధ ఆర్థిక సంస్థలైన హడ్కో లేదా బ్యాంకులు తదితర సంస్థల నుంచి రుణ రూపంలో పొందడానికి కూడా మాకు అనుమతి ఇవ్వడంతో పాటు గతంలో వివిధ దశల్లో నిర్మాణాలు ఆగిపోయిన ఇండ్ల నిర్మాణ కార్యక్రమానికి ఒక్కో ఇంటికి రూ. 25 వేల చొప్పున అదనంగా ఇవ్వడానికి గానూ ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్‌లో రూ. 500.00 కోట్లు కేటాయించడం జరిగింది. చాలా పకడ్బందిగా ప్రతి ఇంటి నిర్మాణాన్ని జియో ట్యాగింగ్ చేస్తూ వివిధ దశల్లో ఆ గృహ నిర్మాణ కార్యక్రమాలను నేరుగా ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా పర్యవేక్షిస్తూ, వాటిని ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలన చేస్తూ, బిల్లులు చెల్లించడం జరుగుతోంది. నరేగా రూపంలో మనం తీసుకుంటున్నవి, ఎన్.టి.ఆర్.హౌసింగ్ పేరుతో ఒక్కో ఇంటి పైన మనం రూ. 1.50 లక్షలు నిర్మాణం నిమిత్తం ఖర్చుపెడుతున్నాం. రూ. 95 వేలు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో లబ్ధిదారుడికి అందజేస్తుంది. మరో రూ. 55 వేలు ఉపాధి హామీ పథకం నిధులను మనం పొందుతున్నాం. దాంట్లో 90 రోజుల పనిదినాలకు గానూ రూ. 17,460.00 లు, అట్లాగే ఇటుకల తయారీ కోసం రూ. 25,540.00 లు, వ్యక్తిగత మరుగుదొడ్డికి గానూ రూ. 12 వేలు తీసుకోవడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే P.M.A.Y. గ్రామీణులైతే రూ.58,260.00 లు నరేగా డబ్బును మనం పొందడం జరుగుతోంది. ఈ సంవత్సరంలో ఇప్పటికే సుమారు మూడు లక్షల సంఖ్యలో గృహాలను నిర్మించాం. ఇంకా 2019 జనవరి మాసాంతానికి 10 లక్షల ఇండ్ల నిర్మాణం రాష్ట్రం మొత్తం మీద పూర్తిచేయాలనే ఒక సదాశయంతో మేం ముందుకు సాగుతున్నాం. 2018 అక్టోబర్ 02 వ తారీఖున ప్రపంచ ఆవాస్ దినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక లక్ష ఇండ్లను ఆ ఒక్క రోజునే ప్రారంభింపజేసుకుంటున్నాం. ఒక ఉత్సాహపూరితమైన వాతావరణంలో, ఊరూర ఒక పండుగలాగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నాం. గౌరవ ముఖ్యమంత్రి గారు రాజధాని నగరం నుంచి నిన్ననే దాన్ని ప్రారంభం చేశారు. చాలా మంచి కార్యక్రమం. మేం దాన్ని గిన్నీస్ రికార్డ్ కోసం కూడా ప్రయత్నం చేస్తున్నాం. ఒక రాష్ట్రంలో ఒకే రోజు లక్ష ఇండ్లను ప్రారంభం చేయడమనేది ఒక చరిత్ర. ఈ రకంగా అడుగడుగున పేదవాడికి సహాయ పడటానికి అట్లాగే వాళ్ల సొంత ఇంటి కలను నెరవేర్చడానికి తద్వారా ఈ రాష్ట్రంలో ప్రజల ఆస్తులను పెంచడానికి ప్రయత్నం చేస్తోంది. ఎందుకు ఈ మాట చెబుతున్నానంటే, ప్రభుత్వం వంద రూపాయలు ఖర్చు పెడితే, ఎనభై రూపాయలో లేకపోతే, తొంభై రూపాయలో, అరవై రూపాయలో ఆస్తి రూపంలో మనకు కనిపిస్తుంది. కానీ, ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి వంద రూపాయలు రూ. 120/- లు గానో, రూ. 150/- లు గానో కనిపించే ఆస్థి ఒక్క గృహ నిర్మాణంలోనే మనం చూస్తాం. అంటే, మనం చేసే ఖర్చుకన్నా ఆస్థుల విలువ చాలా ఎక్కువగా ఉంటోంది. తద్వారా సామాన్యులకు, దిగువ మధ్య తరగతి కుటుంబాల వారికి ఎంత గానో మేలు జరుగుతోంది. కాబట్టి సభ్యులు అనేక సందర్భాల్లో అనేక రకాలు సూచనలు, అట్లాగే అమలులో ఎక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులుంటే వాటిని కూడా సభ దృష్టికి తీసుకువస్తున్నారు. వాటిని ఎప్పటికప్పుడు పరిశీలన చేసి పరిష్కరించాడానికి తగిన చర్యలు తీసుకుంటున్నాం.

అధ్యక్షా, 2014 సంవత్సరం తరువాత చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యారు కాబట్టి ఆయన మీద ఉన్న నమ్మకంతో లేదా స్థానికంగా ఉండే ప్రజాప్రతినిధుల మీద ఉండే నమ్మకంతో అనుమతులు లేకుండా చాల ఇండ్లను కట్టుకున్నారు. అట్లాంటివి రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 1.86 లక్షల ఇండ్లు ఉన్నట్టు ప్రాథమికంగా ఒక సమాచారం ఉంది. కానీ, ఎన్ని ఉన్నా వాటికి కూడా ఎంతో కొంత డబ్బు ఇవ్వాలనేది ముఖ్యమంత్రి గారి యొక్క సంకల్పం. ప్రజాప్రతినిధులందరి కోరిక మేరకు ముఖ్యమంత్రి గారు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ జాబితాలన్ని కూడా జిల్లాలకు పంపించాం. మండల స్థాయి మల్టీ డిసిప్లినరీ టీమ్స్‌ను ఏర్పాటుచేసి తద్వారా వాటినన్నింటి పైన తనిఖీ చేయడం జరుగుతుంది. ఆ ప్రక్రియ జరుగుతోంది. కాబట్టి జిల్లాల నుంచి ఎప్పుడైతే నివేదికలు అందుతాయో వాటిని ఆధారంగా చేసుకుని ఆయా ఇండ్లకు ఎంత మొత్తం ఇవ్వాలనేది గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక నిర్ణయం తీసుకుంటారు. జిల్లాల నుంచి ఇంకా పూర్తి వివరాలు రానందువల్ల దాని మీద ఇంకా ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. తప్పకుండా చాలా మంది ఉదయం కూడా అడిగారు. చాలా చోట్ల ఇండ్ల స్థలాలు కూడా లేవు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని కూడా చాలా మంది సభ్యులు అడిగారు. మొట్టమొదటిసారిగా గృహ నిర్మాణ శాఖకు ఇండ్ల స్థలాల సేకరణ కోసం, భూ సేకరణ కోసం ఈ సంవత్సరం బడ్జెట్‌లో ప్రత్యేకంగా ప్రభుత్వం రూ. 500.00 కోట్లు కేటాయించడం జరిగింది. తప్పకుండా ఎక్కడ అవసరమైతే అక్కడ స్థలాల సేకరణకు కూడా ఈసారి నిధులు మంజూరు చేసి, గౌరవ సభ్యులు ఆయా నియోజకవర్గాల్లో పేద ప్రజలను మరింత బాగా ఆదుకోవడానికి ప్రభుత్వం పక్షాన తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కూడా మీ ద్వారా గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

2017-18 ఆర్థిక సంవత్సరంలో గృహ నిర్మాణ శాఖ సాధించిన ప్రగతి కార్యక్రమాలను గురించి క్లుప్తంగా వివరించాం. అట్లాగే 2018-19 సంవత్సరంలో ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖకు కేటాయించిన బడ్జెట్ వివరాలనన్నింటిని కూడా సభ ముందుంచడం జరిగింది. దయతో గౌరవ సభ్యులందరూ ఈ 2018-19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను ఆమోదించి గ్రామీణ ప్రాంతాల్లో అట్లాగే పట్టణాల్లో మా శాఖ ద్వారా జరుగుతోన్న గృహ నిర్మాణ కార్యక్రమాలకు చేదోడువాదోడుగా నిలవాలని మీ ద్వారా గౌరవ సభ్యులందరినీ కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(ఆ సందర్భంలో సభలో సభ్యులు బల్లలు చరిచారు)

MR. SPEAKER: Minister for Municipal Administration.............

డా. పొంగూరు.నారాయణ (పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి): అధ్యక్షా,ఈ రాష్ట్రంలో 110 మునిసిపాలిటీలున్నాయి. వాటిల్లో 1 కోటి 43 లక్షల జనాభా ఉంది. ఇది మొత్తం రాష్ట్ర జనాభాలో 29.60%. అయితే, 2011 వ సంవత్సరంలో ఇది 24% ఉండింది. ఇప్పుడు 29.60%. ఇది

2021 వ సంవత్సరానికి 35% కు పెరుగుతుందని అంచనా వేస్తున్నాం. అంటే, రోజురోజుకు అర్బన్ ఏరియాలో పాపులేషన్ పెరుగుతుంది. ఇది కేవలం మన ఒక్క రాష్ట్రంలోనే కాదు. మన దేశంలోనే కాదు. ప్రపంచం మొత్తం మీద ఇట్లే పెరుగుతుంది. అయితే, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా అర్బన్ ఏరియాస్‌ను డెవలప్ చేయాలనే ఉద్దేశంతో ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 7,740.80 కోట్లు ప్రతిపాదించడం జరిగింది. గత సంవత్సరం అయితే ఆ మొత్తం రూ. 5,207.00 కోట్లుగా బడ్జెట్ కేటాయింపులు ఉండినవి. అంటే గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రూ. 2,533.33 కోట్లు బడ్జెట్‌ను అధికంగా ప్రభుత్వం మునిసిపల్ పరిపాలన శాఖకు కేటాయించడం జరిగింది. ఇది గత సంవత్సరం కేటాయింపుల శాతంతో చూస్తే, 49% అధికంగా బడ్జెట్ కేటాయింపులున్నాయి. ఈరోజున అర్బన్ ఏరియాస్ డెవలప్ కావాలంటే, అర్బన్ అథారిటీస్‌ను డెవలప్ చేయాలని ప్రభుత్వం భావించి అందులో భాగంగా రాష్ట్రంలో మొత్తం ఐదు అర్బన్ అథారిటీస్‌ను తీసుకురావడం జరిగింది. కర్నూలు, అనంతపురం, నెల్లూరు, గోదావరి అర్బన్ అథారిటీ ఏరియా, మచిలీపట్నం వంటివి. అయితే, ఈ అర్బన్ అథారిటీస్ యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే, ఎక్కడైతే టౌన్స్ డెవలప్ అవుతుంటాయో ఆ ఏరియాలో, ఎక్కడైతే ఇండస్ట్రీస్ రావడానికి పాజిబిలిటీ వస్తుందో ఆ ఏరియాలో trunk infrastructure అయినటువంటి రోడ్లు,డ్రైన్స్, ఎలక్ట్రిసిటి, storm water, sewerage water తో పాటు ఈ యొక్క పార్క్స్‌ను డెవలప్ చేయడమే వాటి యొక్క మైన్ ఉద్దేశం. అందుకనే వాటికి యాక్చువల్‌గా రూ. 20.00 కోట్లు ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని ప్రపోజ్ చేయడం జరిగింది. అదే విధంగా అమరావతి క్యాపిటల్ సిటి 217 చదరపు కిలోమీటర్లు.

3.30 PM

ఈ 217 చదరపు కిలోమీటర్ల ఏరియాలో ల్యాండ్ పూలింగ్ ద్వారా 33 వేల ఎకరాలను తీసుకోవడం జరిగింది. ముఖ్యమంత్రి గారి యొక్క పిలుపుతో కేవలం 58 రోజుల్లో 33 వేల ఎకరాలను రైతులిచ్చి ప్రపంచ రికార్డు సృష్టించారు. అయితే, ఆనాడు ఈ భూమిని తీసుకునేటపుడు కొన్ని ప్యాకేజీల గురించి వారికి చెప్పడం జరిగింది. అందులో అన్నింటికంటే ముఖ్యంగా యాన్యుటీ, యాన్యుటీ అంటే ఏ రైతులైతే భూమిని ఇచ్చారో వారికి 10 సంవత్సరాల వరకూ ఎకరాకు జరీబు అయితే రూ. 50 వేలు, జరీబు కాకుండా ఉంటే రూ. 30 వేలు ఇస్తామని చెప్పడం జరిగింది. దానికి ఈ బడ్జెట్‌లో రూ. 166.53 కోట్లు కేటాయించడం జరిగింది. రైతుకూలీలందరికీ పెన్షన్లు రూ. 2500 లు చొప్పున 10 సంవత్సరాలు ఇవ్వాలని ఆనాడు చెప్పడం జరిగింది. దానికోసం రూ. 65.60 కోట్లు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగింది.

అధ్యక్షా, రాష్ట్రంలో లక్ష కంటే ఎక్కువ జనాభా ఉండే సిటీలు 33 ఉన్నాయి. ఇవన్నీ అమృత్ పథకంలోకి వచ్చాయి. ఈ అమృత్ పథకంలో డ్రైనేజి, సెవరేజి, త్రాగునీరు, రహదారులు, పార్కుల కోసం స్పెషల్ డ్రైవ్ చేసి మన రాష్ట్రంలో దాదాపు రూ. 2500 కోట్లతో పనులను చేపట్టడం జరిగింది. మన రాష్ట్రంలో ఆ పనులు గత రెండు సంవత్సరాల నుంచి జరుగుతున్నాయి. దీనికి గాను ప్రత్యేకంగా ఈ

సంవత్సరం రూ. 490 కోట్లు ప్రతిపాదించడం జరిగింది. అయితే, గత సంవత్సరం దీనికోసం రూ. 300 కోట్లు పెట్టాము. అమృత్ స్కీముకు 63 శాతం అధికంగా నిధులను ప్రతిపాదించడం జరిగింది.

అధ్యక్షా, కేంద్రప్రభుత్వం స్మార్ట్ సిటీ కాన్‌సెప్ట్‌ను తీసుకువచ్చింది. మన రాష్ట్రంలో విశాఖపట్నం, తిరుపతి మరియు కాకినాడను స్మార్ట్‌సిటీలుగా సెలక్ట్ చేయడం జరిగింది. మొదటి దశలో విశాఖపట్నం మరియు కాకినాడను, రెండవ దశలో 2016-17 సంవత్సరంలో తిరుపతిని స్మార్ట్ సిటీగా ఎంపిక చేయడం జరిగింది. ఆ తర్వాత 2017 సంవత్సరంలో అమరావతి స్మార్ట్‌సిటీగా ఎంపికైంది. దీనికి గాను రూ. 800 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. మన రాష్ట్రప్రభుత్వం కూడా కేంద్రప్రభుత్వంతో సంబంధం లేకుండా కొన్ని సిటీలను స్మార్ట్‌సిటీలుగా చేయాలని ముఖ్యమంత్రి గారు ప్రతిపాదించడం జరిగింది. వాటిలో మొత్తం 6 సిటీలు అనంతపురం, కర్నూలు, ఏలూరు, నెల్లూరు, ఒంగోలు మరియు శ్రీకాకుళం ఉన్నాయి. ఈ 6 సిటీలను పూర్తిగా రాష్ట్రప్రభుత్వం యొక్క నిధులతో అభివృద్ధి చేసేవిధంగా రూ. 150 కోట్లు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగింది. సెవరేజ్ సిస్టమ్, స్టామ్‌వాటర్ ఎక్కడైతే రీమోడలింగ్ చేయవలసి ఉందో దానికోసం ప్రత్యేకంగా రూ. 300 కోట్లు కేటాయించాము. గత బడ్జెట్‌లో అయితే అది రూ. 100 కోట్లు పెట్టాము. గత బడ్జెట్‌కు, ఈ బడ్జెట్‌కు 200 శాతం ఈ పథకం కోసం ప్రత్యేకంగా పెంచడం జరిగింది.

అధ్యక్షా, ఎ.పి.ఎమ్.డి.పి. ద్వారా ప్రపంచబ్యాంకు అసోసియేషన్‌తో బేసిక్ సర్వీసులను అభివృద్ధి చేయడం జరుగుతోంది. ఆ ప్రాజెక్టు కూడా 2018 సంవత్సరానికి పూర్తి కావలసి ఉంది. దానికోసం నేడు రూ. 156.28 కోట్లు కేటాయించడం జరిగింది. గత సంవత్సరం అయితే ఆ ప్రాజెక్టు కోసం రూ. 145 కోట్లు కేటాయించడం జరిగింది. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 7.5 శాతం అధికంగా నిధలు కేటాయించడం జరిగింది. స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్‌కు రూ. 168.8 కోట్లు ప్రతిపాదించడం జరిగింది. తేది. 02.10.2019 నాటికి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని భారతదేశం మొత్తంలో పూర్తిచేయాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి పిలుపునివ్వడం, మనరాష్ట్రంలోని 110 మునిసిపాలిటీలలో 02.10.2016 నాటికే ఓ.డి.ఎఫ్.ను డిక్లేర్‌చేసి భారతదేశ ప్రధాని యొక్క ప్రశంసలు పొందడం జరిగింది. ఇప్పుడు ఓ.డి.ఎఫ్. ప్లస్ దిశగా మనం పనిచేయడం జరుగుతోంది. దీనికోసం స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేయడం కోసం రూ. 40 కోట్లు, కమ్యూనిటీ టాయిలెట్లు, పబ్లిక్ టాయిలెట్ల కోసం రూ. 20 కోట్లు కేటాయించడం జరిగింది. ఇళ్ల నుంచి, ఆఫీసుల నుంచి, ఆసుపత్రుల నుంచి వచ్చే చెత్త, చెదారాన్ని సాలిడ్ వేస్ట్ అంటారు. దీనిని సక్రమంగా మెయిన్‌టెన్ చేయడానికి, వాహనాలు కొనుగోలు చేయడానికి మరొక రూ. 100 కోట్లు ప్రతిపాదించడం జరిగింది. మనం ఎంత చేసినా ప్రజల్లో అవేర్‌నెస్‌ను క్రియేట్ చేయాలి. ఆ అవేర్‌నెస్‌ను క్రియేట్ చేయడం కోసం, శిక్షణ ఇవ్వడం, మొదలైన వాటికోసం రూ. 8.8 కోట్లను కేటాయిస్తూ, మొత్తంగా స్వచ్ఛాంధ్రప్రదేశ్‌కు రూ. 168.8 కోట్లు ప్రతిపాదించడం జరిగింది.

అధ్యక్షా, మనరాష్ట్రంలో 89 లక్షల మంది డ్వాక్రా మరియు మెప్మా మహిళలు ఉన్నారు. 110 మునిసిపాలిటీలలో 20 లక్షలమంది మెప్మా మహిళలు ఉన్నారు. ఒక మంచి లక్ష్యంతో ప్రతి ఒక్కరి కనీస ఆదాయం రూ. 1.20 లక్షలు సంవత్సరానికి రావాలని అంటే నెలకు రూ. 10 వేలు ఆదాయం రావాలని గౌరవ ముఖ్యమంత్రి గారు దిశానిర్దేశం చేశారు. 2014 సంవత్సరంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చినపుడు వారియొక్క సగటు ఆదాయం సంవత్సరానికి రూ. 36 వేలు. ఈరోజు ముఖ్యమంత్రి గారు ఇచ్చిన టార్గెట్ సగటు ఆదాయం కాక కనీసం రూ. 1.20 లక్షలు సంవత్సరానికి ఆదాయం రావాలని, ఈ బడ్జెట్‌లో సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ప్రోగ్రాములకు గానీ, కెపాసిటీ బిల్డింగ్ అండ్ ట్రైనింగ్‌కు గానీ, షెల్టర్ ఫర్ అర్బన్ హోమ్‌లెస్‌కు గానీ, సపోర్ట్ ఫర్ స్ట్రీట్ వెండర్స్‌కు గానీ, వీటన్నింటి కోసం రూ. 552.45 కోట్లు ప్రతిపాదించడం జరిగింది. గత సంవత్సరం అయితే అది కేవలం రూ. 100 కోట్లు మాత్రమే ఉంది. అంటే, రూ. 452 కోట్లు ఈ సంవత్సరం అధికంగా, అంటే 452 శాతం అధికంగా మెప్మా మహిళలకు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

అధ్యక్షా, ప్రత్యేకంగా చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారికి బ్యాంకుల ద్వారా వడ్డీలేని రుణాలను ఏర్పాటుచేస్తున్నాము. రూ. 43.08 కోట్లు ప్రత్యేకంగా వడ్డీలేని రుణాలకోసం ప్రతిపాదించడం జరిగింది. విజయవాడ, విశాఖపట్నం మెట్రోరైలు ప్రాజెక్టులు పిపిపి మోడల్‌లో చేయడానికి అన్నివిధాలా ముందుకు వెళుతున్నాము.

అధ్యక్షా, అర్బన్ ఏరియాలో పేదలు, నిరుపేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, 300 చదరపు అడుగులు, 365 చదరపు అడుగులు, 430 చదరపు అడుగులు ఈ మూడు రకాల మోడల్స్‌ను ఈరోజు మంచి క్వాలిటీతో ఇంటర్నల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో, ఎక్స్‌టర్నల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో, సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో భారతదేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలో, ఇంతవరకూ నిర్మించని విధంగా, కనీవినీ ఎరుగని విధంగా నేడు ముఖ్యమంత్రి గారి యొక్క ఆదేశాలతో ఇళ్లను నిర్మిస్తున్నాము. దానికి గాను ఈ సంవత్సరం రూ. 1000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ కాలనీలు నేడు అర్బన్ ఏరియాలో చాలా ఎక్కువగా ఉన్నాయి. ప్రధానంగా, సిటీల్లో తీసుకుంటే, స్మార్ట్ సిటీలు, క్వాలిటీ ఆఫ్ లైఫ్ కావాలంటే, ముందుగా ఎస్సీ, ఎస్టీ కాలనీలన్నింటినీ మోడిఫై చేయాలి. వాటికి బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ప్రొవైడ్ చేయాలి. రహదారులు, డ్రైన్లు, స్టామ్‌వాటర్, డ్రింకింగ్ వాటర్, లైట్లు, పాఠశాలలు, ఆసుపత్రులు ఏర్పాటుచేయడం కోసం నేడు రూ. 600.56 కోట్లు ఎస్సీ కాలనీలకు, రూ. 10 కోట్లు ఎస్టీల కోసం బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగింది. గత సంవత్సరం ఎస్సీ కాలనీల కోసం రూ. 269 కోట్లు, ఈ సంవత్సరం 600.56 కోట్లు ప్రతిపాదించాము. అంటే, దాదాపు రూ. 340 కోట్లు ఈ సంవత్సరం అదనంగా పెట్టాము. ఈ మొత్తం గత సంవత్సరం కంటే 126 శాతం అధికంగా ఉంది. ఎందుకంటే, పేదలు, నిరుపేదలైనటువంటి ఆ ఎస్సీ, ఎస్టీ కాలనీలకు మనం

బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను సమకూర్చగలిగితే నిజంగా పట్టణాల యొక్క రూపురేఖలు మారతాయి. అందుకే దానికి అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో మొత్తం 2500 మునిసిపలు పాఠశాలలు ఉన్నాయి. వాటిలో రూ. 2.50 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే, ఈ ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆ మునిసిపలు పాఠశాలలన్నీ నిర్వీర్యమై అక్కడ ఎటువంటి సౌకర్యాలు లేవు. అందుకే బేసిక్ ఫెసిలిటీస్ ఇవ్వడానికి మరియు వారికి కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఎటువంటి విద్యను అందిస్తున్నారో అటువంటి నాణ్యమైన విద్యను అందించడానికి ప్రత్యేకంగా రూ. 50 కోట్లు ఈ సంవత్సరం బడ్జెట్‌లో పెట్టడం జరిగింది. గత సంవత్సరం రూ. 29 కోట్లు ముఖ్యమంత్రి గారు దానికోసం స్పెషల్ ఫండ్ ఇచ్చారు. గత సంవత్సరం బడ్జెట్‌లో దానికోసం కేటాయించలేదు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 50 కోట్లు కేటాయించడం జరిగింది.

అధ్యక్షా, స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ద్వారా అనేక మౌలిక వసతులు, రోడ్లు, డ్రైనేజి, సీవరేజి, స్టామ్‌వాటర్, డ్రింకింగ్ వాటర్, లైట్లు ఇవ్వడానికి రూ. 178.92 కోట్లు ప్రతిపాదించడం జరిగింది. అదేవిధంగా, ఉదయాన్నే పనులకు వెళ్లే పేదలు, నిరుపేదలైన కూలీలు, రిక్షా కార్మికులు, ఆటో కార్మికులు లాంటివారు ఎటువంటి ఇబ్బంది పడకుండా మంచి ఆహారం తీసుకోవడం కోసం అన్నా క్యాంటీన్లను ఏర్పాటుచేస్తున్నాము. 200 అన్నా క్యాంటీన్లను జూన్ నెలలో ప్రారంభిస్తున్నాము. దానికోసం ప్రత్యేకంగా రూ. 200 కోట్లు ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగింది.

3.40PM

ఈరోజు మన రాష్ట్రంలో 24 నగర పంచాయితీలు ఉన్నాయి. వాటి పరిస్థితి చాలా దీనా స్థితిలో ఉంది. వాళ్లకు వచ్చే ట్యాక్సెస్ చాలా తక్కువుగా ఉన్నాయి. 24 నగర పంచాయితీల్లో బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెంచడం కోసం ఈ సంవత్సరం ప్రత్యేకంగా బడ్జెట్‌లో రూ.75కోట్లు ప్రపోజ్ చేశాం గత సంవత్సరం అయితే బడ్జెట్‌లో ఎటువంటి స్పెషల్ అలాట్‌మెంట్ లేదు. అదేవిధంగా గ్రేడ్-3 మున్సిపాలిటీస్ కూడా వాళ్ల పరిస్థితి చాలా దీనా స్థితిలో ఉంది. అటువంటివి 22 ఉన్నాయి వాళ్లకు కూడా రూ.44కోట్లు బడ్జెట్‌లో ప్రత్యేకంగా పెట్టడం జరిగింది. ఇంజనీరింగ్ డిపార్టుమెంట్‌కు రూ.82.85కోట్లు టౌన్ ప్లానింగ్‌కు రూ.171కోట్లు మొత్తం ఈ యెక్క బడ్జెట్‌ను రూ.7,740.80 కోట్లుతో ప్రతిపాదిస్తున్నాను. ఈ యొక్క డిమాండ్ నంబరు 17, 2018-19 బడ్జెట్‌ను సభ ఆమోదించాల్సిందిగా కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ ఫర్ సివిల్ సప్లైస్..

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట): అధ్యక్షా ఆహార మరియు పౌర సరఫరాల శాఖకు చెందినటువంటి డిమాండ్ నంబరు 38 మీద మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు. జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం 01-04-2015 నుండి ప్రజాపంపిణీ పథకం కింద బీపీఎల్ మరియు ఏఏవై కార్డు దారులకు ఈ రాష్ట్రంలో రూ.4.10కోట్ల మందికి కేజి రూపాయి చొప్పన ఒక్కొక్క రకు అయిదు కిలోల బియ్యం పంపిణీ చేస్తున్నాం. చంద్రబాబు గారి ప్రభుత్వం ఏర్పడిన తరువాతనే నాలుగు కేజీలు ఉన్నటువంటి దానిని ఒక్కొక్కరికీ అయిదు కేజీల చొప్పన కిలో రూపాయకు పంపిణీ చేయడం జరుగుతుంది. అదే విధంగా ఏఏవై కార్డులకు కాని బీపీఎల్ కార్డులకు కాని మనకు కావల్సింది 2,25,591మెట్రిక్ టన్నులు అయితే భారత ప్రభుత్వం మనకు ఇస్తున్నది 1,54,145 మెట్రిక్ టన్నులు భారత ప్రభుత్వం మనకు కిలో రూ.3/-చొప్పన ఇస్తున్నారు.

మిగిలిన 1,54,145 పోను 45,009 మెట్రిక్ టన్నులను మనం ముప్పై ఒకటి అరవై మూడు రూపాయలకు భహిరంగంగా మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నాం. ఆ విధంగా మనకు రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజున మనకు 9,17,323 అంత్యోదయ కార్డులు ఉంటే తెల్ల కార్డులు 1,35,030 కార్డులు ఉన్నాయి. మొత్తం చూసుకుంటే 1,44,47,551రేషన్ కార్డులు ఉన్నాయి. ఏఏవై కాని తెల్ల కార్డులు కాని యూనిట్స్ చూసుకుంటే 4,10,19,560యూనిట్స్ ఈ విధంగా చూసుకుంటే అధ్యక్షా 12 శాతం సేవింగ్ పోతే మనకు 23,21,820 టన్నుల బియ్యాన్ని ఈ యొక్క ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్నాము. ఆ విధంగా అధ్యక్షా ఈ రోజు భారత ప్రభుత్వం కూడా మనకు రూ.3000/-లను టన్నుకు ఇస్తున్నారు. ఆ విధంగా అంత్యోదయా కార్డులు 9,17,000లకు గాను ప్రతీ కార్డుకు కూడా 35కేజిల చొప్పున మనం పంపిణీ చేస్తున్నాం ఒక్క రూపాయి చొప్పున. అదేవిధంగా సంక్షేమ హాస్టల్స్‌కు కూడా మనం పంపిణీ చేస్తున్నాము. 6,59,706 మంది వినియోగ దారులు ఉంటే 10,132 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రూ.254కోట్లా 88 లక్షలు కేటాయించడం జరిగింది. ప్రజాపంపిణీలో ఈ యొక్క ప్రైస్‌కు వచ్చేటప్పుడుకు రూ.3000కోట్లు కేవలం దానికి సబ్సిడీ మీద ఇచ్చేటువంటి రైస్‌కు కేటా యించడం జరిగింది.

అదేవిధంగా రాగులు చూసుకుంటే 16,800 మెట్రిక్ టన్నుల రాగులను బియ్యానికి బదులు కార్డుకు మూడు కిలోల చొప్పున వినియోగదారులకు కిలో రాగులు ఒక్క రూపాయి చొప్పున అనంత పురం చిత్తూరు జిల్లాల్లో కూడా పంపిణీ చేస్తున్నాం. దానికి రాష్ట్ర సబ్సిడీ కూడా 18,450 రూపాయలు టన్నుకు ఇచ్చి సుమారు రూ.30కోట్లా 90లక్షలు రాయితీ భరించడం జరుగుతోంది. అదేవిధంగా గిరి జన ప్రాంతాల్లో ఎస్టీ కుటుంబాలకు కందిపప్పు కూడా పంపిణీ చేస్తున్నాం. 1-16-2016 నుండి ఏజన్సీ

ప్రాంతాల్లో వారి జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు కార్డుకు కిలో కందిపప్పు చొప్పున గౌరవ ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు పంపిణీ చేయడం ప్రస్తుతం అయితే మనం తెల్ల రేషన్ కార్డు దారులందరుకు కిలో కందిపప్పు ప్రతి నెల మార్చి నుండి పంపిణీ చేయడం జరుగుతుంది. ఆ విధంగా మొత్తం 6,000మెట్రిక్ టన్నులు పంపిణీ చేస్తున్నాం.

అదేవిధంగా పంచదార కూడా ఏఏవై కార్డులకు ఏమో కేజి చొప్పన ఇస్తున్నాము. దానికి కేంద్ర ప్రభుత్వం రూ.18.50 పైసలు మాత్రమే ఇస్తుంది. మిగిలిన కార్డులన్నింటికి రాష్ట్ర ప్రభుత్వమే.. పంచదార కోత విధించింది కేంద్రప్రభుత్వం ఒక్క ఏఏవై కార్డుకు తప్ప మిగిలిన రూ.1.35కోట్ల కార్డులకు మన రాష్ట్ర ప్రభుత్వమే భరించి అర కిలో చొప్పున ప్రతి నెల కూడా జనవరి నుండి పంపిణీ చేస్తున్నాం. అదే విధంగా కిరోసిన్ కూడా కేంద్ర ప్రభుత్వం కోత విధించింది రాష్ట్ర ప్రభుత్వమే కొన్ని వర్గాలకు ఇవ్వాలనేటువంటిది మనం నిర్ణయం కూడా తీసుకోవడం జరిగింది. ఆవిధంగా ఈ రోజు చౌక ధరల దుకాణాలు అన్నా విలేజ్ మాల్స్ ద్వారా ఈ యొక్క పంచదార తోపాటు చంద్రన్న విలేజ్ మాల్స్‌ను మనం కూడా అర్బన్ సెమీ అర్బన్‌లో కొన్ని ప్రమోట్ చేయడం జరిగింది.

ఆ విధంగా కొన్ని గ్రూప్స్ రిలయన్స్ కాని, ఫ్యూచర్ గ్రూప్స్ ఫ్యూచర్ ప్లాన్ అయితే 6,500 షాపులు అర్బన్ సెమీ అర్బన్‌లో ప్రారంభం చెయ్యాలి వాటి ద్వారా 20 శాతం మార్కెట్‌లో ఉన్న ధర కన్నా తక్కువకు అందించాలి దాని వలన వినియోగదారులకు డీలర్స్‌కు ఆదాయ మార్గాలు పెంచాలనే దానితో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదే విధంగా ఈ యొక్క చంద్రన్న సంక్రాంతి కానుక రంజాన్ తోఫా క్రిస్‌మస్ కానుక. దానిలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఆరు రకాల వస్తువులను అరకిలో కందిపప్పు అర లీటరు పామాయిల్, అరకిలో శనగలు, అరకిలో బెల్లం, కిలో గోదుమ పిండి, వంద మిల్లీ లీటర్లు నెయ్యి. అంటే ఒక హ్యాండ్ బ్యాగ్‌తో కలుపుకుని ఏడు రకాల వస్తువులను తెలుగుదేశం ప్రభుత్వం చంద్ర బాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన దగ్గర నుండి రంజాన్, క్రిస్‌మస్, సంక్రాంతి కానుకలను అందించడం జరుగుతోంది. ఆ విధంగా ఈ రోజు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత దీపం పథకం నకు రూ.350కోట్లు కేటాయించి ఈ రోజు రాష్ట్రంలోని టాచెడ్ హౌసెస్‌కు తప్ప ప్రతి ఇంటికి గ్యాస్ ఉండాలని చెప్పి రూ.350కోట్లులో రూ.270 కోట్లు జనరల్ కింద రూ.60 కోట్లు ఎస్సీలు రూ.60కోట్లు ఎస్టీల కింద బీపీఎల్ కుటుంబాలకు ఈ యొక్క కనెక్షన్స్ అన్నీ ఇవ్వడం జరిగింది.

ఇంకా మిగిలిపోయిన 3.50 లక్షల ఇళ్లు టాచెడ్ హౌసెస్ కు మాత్రం కిరోసిన్ సరఫరా చేయబ డుతుంది. వారు కూడా ఇళ్ల నిర్మాణం చేసుకుంటే వారికి ఏరోజు ఇల్లు నిర్మాణం చేసుకుంటే ఆరోజు

వారికి కూడా గ్యాస్ కనెక్షన్ అందించడం జరుగుతుంది. ఆ విధంగా అధ్యక్షా దీపం పథకంలో రూ.106 కోట్ల రూపాయలు తిరిగి కేటాయించారు. 2018-19నకు జనరల్ కింద రూ.64కోట్లు ఎస్సీ కింద రూ.12కోట్లు అదే విధంగా రూ.30కోట్ల రూపాయలు టీఎస్పీ కింద కేటాయించడం కూడా జరిగింది. ఆ విధంగా దీపం ఎల్పీజీలో నాలుగువేలు ఉంటే రూ.75వేలు ఎస్సీ కిందా 30వేలు టీఎస్పీకింద లక్ష కనెక్షన్లు గిరిజన ఎల్పీజీ ప్యాకేజి కింద ప్రతిపాదించడం జరిగింది. 2018-19 రూ.140కోట్లు కేటాయించారు. అందులో జనరల్ కింద రూ.98కోట్లు ఎస్సీఎస్పీ కింద 12 టీఎస్పీ కింద 30కోట్లు దీపానికి రన్నింగ్ ఇయర్‌కు కూడా కేటాయించడం జరిగింది.

ఆ విధంగా వినియోగ దారులకు అవగాహన కింద 13 జిల్లాలో 2,522 వినియోగ దారుల క్లబ్బులను ఏర్పాటు చేసి16 జిల్లాల సమాచార కేంద్రాలను కూడా పనిచేయుసున్నాయి. 665 మండల స్థాయి వినియోగదారుల సమాచార కేంద్రాలను కూడా స్థాపించడం జరిగింది. అదేవిధంగా వినియోగదారుల సంక్షేమ నిధిని కూడా ఏర్పాటు చేశాము. 2018-19లో వినియోగ దారుల సంక్షేమ నిధి కూడా రూ.2.00కోట్లు కేటాయించాము. వినియోగ దారుల అవగాహనా కార్యక్రమాన్ని బలపరుచుటానికి 2018-19 కి 29లక్షలా 25వేల రూపాయలు కేటాయించాము. ఆ విధంగా టార్గెటెడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం (టీపీడీఎస్) కార్యకలాపాలను కూడా కంప్యూటరీకరణ చేసేందుకు బడ్జెట్‌లో రూ.24.31కోట్లు కేటాయించడం అయినది. అదే విధంగా జాతీయ ఆహార భద్రతా చట్టం కింద 176కోట్ల 02లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

3.50PM.

అదేవిధంగా ఈరోజు కేంద్ర సహాయం 2015-16 అనగా 2016వరకూ కూడా బడ్జెట్ అంచనాలు మొత్తం కూడా రూ.176 కోట్లు అయితే రూ.173.58కోట్లు కేటాయించడం జరిగింది. అదేవిధంగా ఈరోజు ఆహార కమిషన్‌ను కూడా ఏర్పాటుచేశారు. తేదిః12.04.2017లో ఆంధ్రప్రదేశ్ ఆహార కమిషన్‌ను ఏర్పాటుచేసి దాంట్లో ఛైర్‌పర్సన్, 5మంది సభ్యులు, ఒక మెంబరు సెక్రటరీని కలిపి కమిటీని ఏర్పాటుచేయడం, ఆహార భద్రతా చట్టం అమలును వారు పరిశీలించటం, సుమోటో కేసులు లేదా ఏమైనా ఉల్లంఘనలు ఉన్నా ఫిర్యాదులు స్వీకరించే బాధ్యత కూడా ఎప్పటికప్పుడు వాళ్లు సమీక్షంచటం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ ఆహార రాష్ట్ర కమిషన్‌కు కూడా రూ.9.81 కోట్లు కేటాయించడం జరిగింది.

అన్నిటికంటే ముఖ్యమైనది తూనికలు మరియు కొలతలు. ఈ శాఖ ఈరోజున చంద్రబాబునాయుడిగారి నాయకత్వంలో పబ్లిక్‌లో బాగా ఒక ఇమేజ్‌ను తీసుకురావడం జరిగింది. పెట్రోలు బంకుల్లో పెట్రోలు, డీజిలు కొలతల్లో తేడాలు లేకుండా నియంత్రించడం జరిగింది. ఎరువుల బస్తాల్లో తూకంలో వ్యత్యాసం లేకుండా కంట్రోల్ చేశాము. గ్యాస్‌లో కూడా వంట గ్యాస్ గాని, మామూలుగా కమర్షియల్‌లో కూడా తూకాల్లో తేడాలు లేకుండా చేయటం జరిగింది. అదేవిధంగా ఈరోజు గోల్డ్ షాపుల్లో కూడా. ఇతర తూనికలు, కొలతలు ఎక్కడైతే ఉన్నాయో అన్నిటినీ ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వినియోగదారులకు నష్టం లేకుండా ఈ ప్రభుత్వంలో అన్ని రకాల చర్యలూ తీసుకోవడం జరిగింది. అదేవిధంగా ఈ మాల్స్‌లో కూడా, మాల్స్‌లో, థియేటర్స్‌లో ఎక్కడా కూడా pre packed dealer price లేకుండా అన్ని రకాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఈరోజు ఈ యొక్క ప్రభుత్వంలో ధాన్యం అన్నిటికన్నా మించి, గత సంవత్సరం సుమారు 65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయటం జరిగింది. 48 గంటల్లో పేమెంట్ ఇచ్చి చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం ఒక చరిత్ర సృష్టించడం జరిగింది. కేవలం 48 గంటల్లో చెల్లించడం జరిగింది. అదేవిధంగా ఈ సంవత్సరం ఇప్పటివరకు 40,40,000 టన్నులు నిన్నటి వరకూ కూడా కొనుగోలు చేయటం జరిగింది. 48 గంటల్లో పేమెంట్ ఇచ్చాము. ఈరోజు చూసుకుంటే రూ.100 కోట్లు లోపు తప్ప పేమెంట్ కూడా పెండింగ్ లేదు. ఆవిధంగా వినియోగదారుల కమిషన్ మరియు జిల్లా వినియోగదారుల ఫోరమ్ కూడా ఏర్పాటుచేశాం. ఆ విధంగా 13 జిల్లాల్లో విస్తరించబడి 17 పూర్తి స్థాయి జిల్లా ఫోరమ్స్ పనిచేస్తున్నాయి. అదేవిధంగా 2018-19 సంవత్సరానికి రూ.12.78కోట్లు కేటాయించాము. ఆవిధంగా ఈ యొక్క Food & Civil Supplies పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయటంలో గాని... ఈరోజు కేంద్రప్రభుత్వం పంచదారకు, కిరోసిన్‌కు పూర్తి కోత విధించినా ఈరోజు చంద్రబాబునాయుడిగారి ప్రభుత్వంలో బియ్యంతోపాటు పంచదారను జనవరి నుంచీ ఇస్తున్నాం, కందిపప్పును మార్చి నుంచీ ఇస్తున్నాం, కిరోసిన్ కొన్ని వర్గాలకు ఇవ్వాలని నిర్ణయించటం జరిగింది. కొత్త కార్డులు కూడా మొన్న 2.40 లక్షలు ఇచ్చాము. ఇంకా కొన్ని split cards కూడా ఇవ్వమని డిమాండ్ ఉంది. అదీ కూడా ముఖ్యమంత్రిగారితో మాట్లాడి ఇవ్వటం జరుగుతుంది. ఆవిధంగా రాబోయే రోజుల్లో మినుములు, పెసలు, మిరపకాయలు కూడా వర్కౌట్ చేస్తున్నాము. ఈవిధంగా ఆరేడు రకాలైన essential commodities ఇచ్చేదానికి ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. 4.10 కోట్ల యూనిట్లు ఎవరైతే ఉన్నారో వారందరికీ కడుపు నిండా మూడు పూటలా అన్నం పెట్టే ఈ Food & Civil Supplies శాఖ అన్నిరకాల essential commodities అందుబాటులో ఉండే విధంగా ఈ బడ్జెట్

కేటాయించటం జరిగిందని మీద్వారా తెలియజేస్తూ, ఈ రూ. 3578 కోట్లు డిమాండ్ ఏదైతే ఉందో దీనిని సభ్యులందరూ ఆమోదం తెలుపవలసిందిగా మీద్వారా కోరుతున్నాను.

(ఈ సందర్భంలో సభ్యులంతా బల్లలు చరిచారు)

MR. SPEAKER: Now, the question is:

"That the Government be granted a sum not exceeding Rs.5144,31,74,000/- under Demand No.11 – Roads and Buildings. "

"That the Government be granted a sum not exceeding Rs.15632,,17,000/- under Demand No.33 – Major and Medium Irrigation. "

"That the Government be granted a sum not exceeding Rs.1356,30,15,000/- under Demand No.34 – Minor Irrigation. "

"That the Government be granted a sum not exceeding Rs.5144,51,20,000/- under Demand No.35 – Energy, Infrastructure and Investment. "

"That the Government be granted a sum not exceeding Rs.9972,16,43,000/- under Demand No.27 – Agriculture. "

"That the Government be granted a sum not exceeding Rs.1743,68,76,000/- under Demand No.28 – Animal Husbandry and Fisheries.

"That the Government be granted a sum not exceeding Rs.208,11,87,000/- under Demand No.30 – Cooperation. "

"That the Government be granted a sum not exceeding Rs.3578,24,95,000/- under Demand No.38 – Civil Supplies Administration.

"That the Government be granted a sum not exceeding Rs.3679,53,28,000/- under Demand No.18 – Housing."

"That the Government be granted a sum not exceeding Rs.4278,78,36,000/- under Demand No.21 – Social Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.2129,12,64,000/- under Demand No.22 – Tribal Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.13,16,57,000/- under Demand No.23 – Backward Classes Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.1101,90,21,000/- under Demand No.24 – Minority Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.3007,96,74,000/- under Demand No.25 – Women, Child and Disabled Welfare. "

"That the Government be granted a sum not exceeding Rs.21612,30,33,000/- under Demand No.12 – School Education. "

"That the Government be granted a sum not exceeding Rs.2530,58,48,000/- under Demand No.13 – Higher Education."

"That the Government be granted a sum not exceeding Rs.818,02,21,000/- under Demand No.14 – Technical Education."

"That the Government be granted a sum not exceeding Rs.1676,46,000/- under Demand No.15 – Sports and Youth Services."

"That the Government be granted a sum not exceeding Rs.8463,51,47,000/- under Demand No.16 – Medical and Health."

(PAUSE)

The motion was adopted and the Demands were granted.

MR. SPEAKER : Now, the House is adjourned to meet again at 9.00 a.m. tomorrow.

(The House then adjourned at 3.59 p.m. to meet again at 9.00 a.m. on Friday, the 23rd March, 2018.)

“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”